19-11Pg1exHMNWJQE:Layout 1 1/1/02 7:21 AM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం fb.com/vaartha
PUBLISHED FROM VISAKHAPATNAM ,VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
19-11-2023 ఆదివారం సంపుటి : 29 సంచిక : 289, పేజీలు : 10+4 వెల : 8.00

గాజాలో 12వేలు దాటిన మృతులు 5లో

ధూమపానంతో యేటా 13 లక్షల కేన్సర్ మరణాలు!

# ఆలయాల్లో అవినీతికి చెక్

● ప్రత్యేక చర్యలు చేపట్టిన ప్రభుత్వం ● కనకదుర్గమ్మ ఆలయానికి రూ. 225 కోట్లు
● అర్చకులకు కనీస వేతనాలు ● ప్రతి గుడిలో సిసి కెమెరాలు: సిఎం జగన్



**విజయవాడ,నవంబరు 18,ప్రభాతవార్తప్రతినిధి:** దేవాలయాల్లో అవినీతిని నియంత్రించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా చర్యలను చేపట్టింది. ఇప్పటికే టెంపుల్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అన్నారు. ఈ వ్యవస్థను పకడ్బందిగా అమలు చేసేందుకు చర్యలు తీసుకుంది. సిస్టమ్ అమలు పూర్తి పర్యవేక్షణను ఏర్పాటు చేసింది. దేవాదాయ శాఖాధికారులతో సిఎం జగన్ తరచు ఇంట్రాక్ట్ అవుతున్నారు. ఈ సందర్భంగా జగన్ అధికారులతో మాట్లాడుతూ దేవాలయాలు మన సంస్కృతి, సంప్రదాయాలకు, అత్యున్నత భావజాలానికి వారసత్వ సంపదలన్నారు. వీటి విశిష్టతను కాపాడుకోవడంతో పాటుగా మరింతగా అభివృద్ధి చేయాల్సి వుందన్నారు.
ఆధ్యాతికత చింతనకు, అలౌకిక భావనానంద చింతనకు ఇవినిలయాలన్నారు. వీటిఅభివృద్ధితో పాటుగా కార్యనిర్వాహణ ఎంతో ముఖ్యమన్నారు. దేవాలయాలకు సంబంధించిన సమాచారంలో పారదర్శకత ఉండాలన్నారు. ఎక్కడా అవినీతికి అవకతవకలకు అవకాశం ఉండకూడదన్నారు. ఆలయాలకు వచ్చే ఆదాయం, అక్కడ దైవపరమైన అన్ని సేవలు, దేవాయాల సమాచారం, ఆన్‌లైన్ సర్వీసులు, యాత్రికులకు అవసరమైన సేవలు, దేవాలయాల ప్రొఫైల్స్, ఆస్తుల నిర్వహణ, క్యాలెండరు, అర్జిత, ఇతర సేవలు, పర్వదినాల నిర్వహణ, ఆదాయం, ఖర్చుల వివరాలు, డాష్‌బోర్డు, సిబ్బంది వివరాలు అన్నికుడా టెంపుల్ మేనేజ్‌మెంట్ వ్యవస్థలో ఉంటాయని తెలిపారు. సిఎం జగన్ ఆదేశాలతో దేవాలయాల్లో అన్ని వసతుల కల్పనతో పాటుగా భద్రత కోసం సిసి కెమెరాల వ్యవస్థను అందుబాటులోకి తీసుకుని వచ్చింది. దేవాలయాల్లో భక్తులకు ఇబ్బంది కలుగకుండా సదుపాయాలు అందుబాటులో ఉంచేందుకు సిఎం జగన్ సూచనలను అనుసరించి ఏర్పాట్లు చేసారు. ముఖ్యంగా ఆలయాలపై భద్రతా వర్గాలు నిరంతర నిఘా ఉండాలన్నారు. ప్రతి దేవాలయంలోను విద్యుత్తు, మంచినీటి సమస్యల తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నారు. ఆలయాల పవిత్రను కాపాడే దిశలో చర్యలు తీసుకోవాలని దేవాదాయశాఖ అధికారులకు సిఎం ఆదేశాలు జారీ చేసారు. ఫలానా దేవాలయంలో సదుపాయాల కొరత వుందనే విమర్శలు పదే. పదే తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని వైఎస్ జగన్మోహనరెడ్డి ఆదేశించారు.
దేవాలయాలకు సంబంధించి కార్యనిర్వాహణపై ఎటువంటి విమర్శలకు, అభియోగాలకు తావుండ కూడదన్నారు. ఇందులో భాగంగానే ఏ ఆలయంపై అభియోగాలు వచ్చిన ప్రభుత్వం అత్యంత కఠినంగా వ్యవహరిస్తోందన్నారు. నిష్పాక్షికంగా విచారణను నిర్వహిస్తోందన్నారు. ఈ విషయంలో ఉపేక్షకు తావులేదన్నారు. ఆలయాల పవిత్రతకు ఇబ్బంది కలిగించినప్పటికి సహించేది లేదన్నారు. రాష్ట్రంలో ఆలయాల అభివృద్ధికి పూర్తి ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో అత్యంత పురాతనమైన, ప్రాచీనమైన ఆలయాలకు పూర్వ ≫2





శనివారం విశాఖలోని ఎఎస్ రాజా గ్రౌండ్స్‌లో జరిగిన సామాజిక సాధికార బస్సుయాత్ర బహిరంగ సభలో పాల్గొన్న మంత్రి సిదిరి అప్పలరాజు, విశ్వరూప్ తదితరులు. అసంఖ్యాకంగా తరలివచ్చిన జనం



# నువ్వా..నేనా!

## నేడే వరల్డ్ కప్ మహా సంగ్రామం

### ఉత్కంఠ భరితంగా మ్యాచ్

### భారత్, ఆస్ట్రేలియా మధ్య హోరాహోరీ

### ఆసిస్‌ను చావు దెబ్బ కొట్టేందుకు రోహిత్ సేన సిద్ధం

**హైదరాబాద్, నవంబరు 18, ప్రభాతవార్త:** ఎప్పుడా ఎప్పుడా అని క్రికెట్ ప్రియులు ఎదురు చూస్తున్న వరల్డ్ కప్ మహా సంగ్రామానికి సర్వం సిద్ధమైంది. భారత్, ఆస్ట్రేలియా జట్ల మధ్య ప్రతిష్టాత్మకంగా హోరా హోరీగా పోరు జరుగనుండడంతో ఈ పోరులో విశ్వకప్ విజేత ఎవరనేది తీవ్ర ఉత్కంఠగా మారింది. ఈ తుది పోరులో అమీతుమీ తేల్చుకునేందుకు రెండు జట్టు సర్వ శక్తులూ ఒడ్డుతున్నాయి. దీంతో యావత్ భారత్‌తో పాటు, ప్రపంచ దేశాల కళ్లన్నీ అహ్మదాబాద్ నరేంద్ర మోడీ స్టేడియంలో ఆదివారం మధ్యాహ్నం 2 గంటలకు ప్రారంభమవుతున్న 2023 వరల్డ్‌కప్ టైటిల్ పోరు మీదే ఉన్నాయి. భారత్ విజయం కోసం 130 కోట్ల మంది ప్రజలు, పలు ప్రపంచ దేశాలు టెన్షగా ఎదురు చూస్తున్నాయి. వరల్డ్ కప్ ట్రోఫీని దక్కించుకునేందుకు ఇరు జట్లు ఢీ అంటే ఢీ అనేలా తలపడను న్నాయి. ఏమాత్రం ఏమరు పాటు లేకుండా ముచ్చటగా మూడోసారి ప్రపంచ కప్‌ను గెలిచేందుకు రోహిత్ సేన వ్యూహాలకు పదును పెడుతోంది. రోహిత్ జట్టు వరల్డ్ కప్‌ను సాధించాలని యావత్ భారత్ మొత్తం ఆకాంక్షిస్తూ ఆ క్షణాల కోసం నిరీక్షిస్తోంది. ఇప్పటికే 1983, 2011 ఐసీసీ క్రికెట్ వరల్డ్ కప్ ట్రోఫీని కైవసం చేసుకున్న భారత్ ఇప్పుడు మూడోసారి విశ్వకప్ విజేతగా నిలపాలని కెప్టెన్ రోహిత్ శర్మ నేతృత్వంలోని జట్టు పట్టుదలతో ఉంది. ఇందుకు తన చిరకాల శత్రువు ఆస్ట్రేలియాపై కసి తీర్చుకుని విశ్వకప్ విజేతగా నిలవాలనే పట్టుదలతో ఫైనల్ మ్యాచ్‌కు సిద్ధమైంది. గతంలో వివిధ సందర్భాలో ఆసిస్ చేతిలో ఓటమిని చవి చూసిన భారత్ జట్టు ఈ సారి దాన్ని దెబ్బకు దెబ్బ తీయాలని కంకణం కట్టుకుంది.

# నాలుగున్నరేళ్లలో మెరుగైన పాలన

### జగన్ హయాంకు, చంద్రబాబు హయాంకు తేడా చూడండి: మంత్రి విశ్వరూప్

### జగన్ హయాంలో పది హార్బర్లు, నాలుగు పోర్టులు: మంత్రి అప్పలరాజు

### తూర్పులో విజయవంతంగా సామాజిక, సాధికార బస్సుయాత్ర, సభకు వేలాదిగా తరలివచ్చిన ప్రజలు

**విశాఖజిల్లా (ఆరిలోవ) నవంబరు 18, ప్రభాతవార్త :** ఎటు చూసినా జనమే.. అందరి ముఖాల్లో ఆనందమే, ఆటోలు, టాటా మ్యాజిక్ వ్యాన్‌లు, ట్రాక్టర్లు, కార్లు, బైకులు ఇలా అందుబాటులో ఉన్న వాహనాలపై కొందరు ... నడకదారిలో మరికొందరు.. ఆరిలోవ చివరి బస్టాండ్ నుంచి మొదలుకొని వేల సంఖ్యలో బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు, సామాజిక వర్గానికి చెందిన ప్రజలు వైఎస్సాఆర్ అభిమానులు, ప్రజా ప్రతినిధులు ఏఎస్ రాజా గ్రౌండ్స్‌లో బహిరంగ సభకు చేరుకున్నారు. విశాఖ పార్లమెంట్ సభ్యుడు, తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త ఎంవివి సత్యనారాయణ ఆధ్వర్యంలో సామాజిక సాధికరయాత్ర భారీ ర్యాలీ నడుమ విజయవంతంగా జరిగింది. ఆరిలోవ లాస్ట్ బస్టాప్ నుంచి ఎంవిపి ఏఎస్ రాజా గ్రౌండ్ వరకు పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో భారీ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా తోటగరువు జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో నాడు-నేడు పనులను రీజనల్ కో-ఆర్డినేటర్ వైవి సుబ్బారెడ్డి, అనిల్ కుమార్ యాదవ్, మంత్రి గుడివాడ అమర్నాథ్, వరదు కళ్యాణి, ధర్మశ్రీ, ఎమ్మెల్సీ వంశీకృష్ణ శ్రీనివాస్, మేయర్ గొలగాని హరివెంకట కుమారి పరిశీలించారు. అనంతరం పెదగదిలి జంక్షన్ వద్ద ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అక్కడనుండిప్రారంభమైన బస్సు యాత్ర హనుమంతవాక జాతీయ రహదారి ≫2

# 'సెర్ప్' కార్యక్రమాలకు 3 స్కోచ్ అవార్డులు

### వైఎస్ఆర్ పెన్షన్ కానుకకు ప్లాటినం అవార్డు

**విజయవాడ(గన్నవరం), నవంబరు 18, ప్రభాతవార్త :** గ్రామీణాభివృద్ధిశాఖ, గ్రామీణపేదరికి నిర్మూలనా సంస్థ(సెర్ప్) చేస్తున్న కార్యక్రమాలకు మూడు స్కోచ్ అవార్డులు దక్కాయి. డిల్లీలో స్కోచ్‌గ్రూప్ నిర్వహించిన జాతీయస్థాయి సమావేశంలో దేశంలోని వివిధ రంగాల్లో ప్రతిభ కనపరచిన ప్రాజెక్టులకు అవార్డులు అందచేసారు. మన రాష్ట్రం నుండి వైఎస్ఆర్ పెన్షన్ కానుక ప్లాటినం అవార్డు దక్కింది. వైఎస్ఆర్ చేయూత మహిళా మార్ట్‌లకు బంగారు పతకం, సెర్ప్ సంస్థాగత నిర్మాణం- సామర్ధ్యాల పెంపు కార్యక్రమానికి వెండి పతకం లభించింది. శనివారం న్యూఢిల్లీలో జరిగినకార్యక్రమంలో సెర్ప్ సిఇఒ యండి. ఇంతియాజ్ ఈఅవార్డులను అందుకున్నారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల ఆధ్వ ≫2



స్కోచ్ అవార్డు అందుకుంటున్న సెర్ప్ సిఇఓ ఇంతియాజ్

# 'ఫైబర్' నిందితుల ఆస్తుల జప్తుపై తీర్పు రేపటికి వాయిదా

**విజయవాడ,నవంబరు 18,ప్రభాతవార్తప్రతినిధి:** విపక్షనేత చంద్రబాబునాయుడు కీలక నిందితునిగా ఉన్న ఫైబర్‌నెట్ కేసులో నిందితుల ఆస్తులను జప్తు చేయాలని సిఐడి అధికారులు దాఖలు చేసిన పిటిషన్‌పై విజయవాడ ఎసిబి కోర్టు తన తీర్పును ఈ నెల20వ తేదికి వాయిదా వేసింది. ఈ కేసులో నిందితులుగా ఉన్న ఏ-7 తుమ్మలప్రమీల, ఏ-9గా తుమ్మల గోపిచంద్, ఏ-11 టెరాస్టాప్ కంపెనీ, ఏ-23 నెట్‌టాప్ కంపెనీఎండి కనుమూరి కోటేశ్వరరావులకు చెందిన ఆస్తులను జప్తు చేయాలని కొద్ది రోజుల కితం సీఐడీ పిటిషన్ దాఖలు చేసింది. రాష్ట్రంలో గుంటూరు, విశాఖపట్టణం, తెలంగాణలో హైదారాబాద్‌లో ఉన్న రూ.114 కకోట్ల ఆస్తులను జప్తు చేయాలని కోరింది. సీఐడీ తరపున్యాయవాది చైతన్య ఎసిబి కోర్టులో వాదనలు వినిపించారు. ఏయే ఆస్తులను జప్తు చేయదలిచింది తెలిపారు. నిధుల దుర్వినియోగం 2014లో జరిగితే అంతకు ముందు ఉన్న ఆస్తులను ఎలా జప్తు చేస్తారని న్యాయమూర్తి హిమబిందు ఈ సందర్భంగా సిఐడి న్యాయవాదిని ప్రశ్నించారు. దుర్వినియోగమైన నిధుల మొత్తానికి సంబంధించిన ఆస్తులను జప్తు చేసే అధికారం కోర్టు ఉందని చైతన్య బదులిచ్చారు. సిఐడి వాదనలు ముగియడంతో ఈ కేసులో తీర్పును ఈ నెల 20కి వాయిదా వేస్తున్నట్లు న్యాయమూర్తి హిమబిందు తెలిపారు.

## ఆరోగ్యశ్రీ బిల్లులు రూ..300కోట్లు విడుదల 2లో



శనివారం గుంటూరు జిల్లాలో ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

# గుంతల ఏపికి దారేది?

### టిడిపి-జనసేన ఉమ్మడి ఆందోళన

### రాష్ట్ర వ్యాప్తంగా రోడ్ల పరిస్థితిపై నిరసనలు

**అమరావతి, నవంబరు 18, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర రోడ్ల దుస్థితికి నిరసనగా టిడిపి-జనసేన ఆధ్వర్యంలో రెండు రోజులపాటు 'గుంతల ఆంధ్ర ప్రదేశ్‌కు దారేది' కార్యక్రమానికి శ్రీకారంచుట్టారు. కాగా మొదటి రోజులో భాగంగా శనివారం రాష్ట్ర వ్యాప్తంగా టిడిపి-జనసేన నాయకులు, కార్యకర్తలు ఉమ్మడిగా ఆందోళనలు చేశారు. గుంతల రోడ్లపై ప్రయాణించలేక ప్రజలు ఎంత ఇబ్బందులు పడుతున్నారోకళ్లకు కట్టినట్టు వైఎస్సార్సీ ప్రభుత్వానికి చూపెట్టారు.. పలు చోట్ల ధర్నాలు, పాదయాత్రలు, ర్యాలీలు నిర్వహించి తమ నిరసన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో రోడ్లు దారుణంగా తయారై గుంతలు పడి ప్రజలు అవస్థలు పడుతున్నారని, అయినా పాలకులు ఇవేమీ పట్టించకుకోకుండా ఏమి పట్టనట్టు వ్యవహరిస్తున్నారని నాయకులు ధ్వజమెత్తారు. ఇతర రాష్ట్రాల వారు ఆంధ్రప్రదేశ్‌కు రావాలంటేనే భయపడుతున్నారని పేర్కొన్నారు. నవ్యాంధ్ర ప్రదేశ్‌ను సమస్యల ఆంధ్రప్రదేశ్‌గా జగన్‌రెడ్డి మార్చారని ఆందోళన చేట్టారు.

**రాష్ట్ర వ్యాప్తంగా సాగిన నిరసన కార్యక్రమాలు:** ఎన్టీఆర్ జిల్లా జి.కొండూరులో మాజీ మంత్రి దేవినేని ఉమ, రామ్మోహన్‌రావు ఆధ్వర్యంలో టిడిపి- జనసేన నాయకులు రహదారిపై పాదయాత్ర చేసి నిరసన తెలిపారు. నందిగామ నియోజకవరనగం కంచికచర్లలో మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య, నియోజకవర్గ జనసేన సమన్వయకర్త తంబళ్లపల్లి రమాదేవి ఆధ్వర్యంలో రహదారిపై గుంతలను పరిశీలించి జిఎస్పి డస్ట్‌తో పూడ్చి తమ నిరసన వ్యక్తం చేశారు. విజయవాడ 'తూర్పు'లో ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్, జనసేన నేత అమ్మిశెట్టి వాసు ఆధ్వర్యంలో టిడిపి-జనసేన నేతలు, కార్యకర్తలో ఆందోళనలోపాల్గొన్నారు. పశ్చిమ గోదావరిజిల్లా అత్తిలి మండలం కేసముద్ర పుగట్టులో మాజీ ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ, రామచంద్రరావు ఆధ్వర్యంలోమూడు కిలోమీటర్ల మేర పాదయాత్ర చేసి రహదారి గుంతల ధర్నా చేపట్టారు. అనపర్తిలో నల్లిమల్లి, మర్రెడ్డి ఆధ్వర్యంలో టిడిపి-జనసేన సంయుక్తంగా సైకిల్ ర్యాలీనిర్వహించారు. అచ్చంపేటలో ≫2

# బడుగుల జీవితాలకు వెలుగు



శనివారం పత్తికొండ సావజిక సాధికార బస్సుయాత్ర బహిరంగ సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శ్రీదేవమ్మ

### అణగారిన వర్గాలకు అన్నీ తానైన సిఎం జగన్: డిప్యూటీ సిఎం అంజాద్ బాషా

### సామాజిక, మహిళా సాధికారతలకే పెద్దపీట : మంత్రి ఉషాశ్రీ చరణ్

### బిసిలను బ్యాక్‌బోన్‌గా మార్చిన సిఎం జగన్ : మంత్రి గుమ్మనూరు జయరాం

### కులవివక్షను రూపు మాపిన ఘనత జగనన్నదే : ఎంపి సంజీవ్‌కుమార్

**పత్తికొండ,నవంబరు 18,ప్రభాతవార్త:** కర్నూలు జిల్లా పత్తికొండ నియోజకవర్గంలో సామాజిక సాధికారయాత్ర విజయవంతమైంది. వేలాదిగా జనం తరలివచ్చారు. ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి ఆధ్వర్యంలో బహిరంగసభ జరిగింది. పత్తికొండ బహిరంగసభలో డిప్యూటీ సిఎం అంజాద్ భాషా, మంత్రులు గుమ్మనూరు జయరాం, ఉషశ్రీ చరణ్, ఆది మూలపు సురేష్, ఎంపి సంజీవ్‌కుమార్, మాజీ ఎంపి బుట్టారేణుక, ఎమ్మెల్సీలు మధుసూదన్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.
డిప్యూటీ సిఎం అంజాద్ భాషా మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75ఏళ్లు దాటిపోయాయి. సామాజికన్యాయం మాత్రం నినాదంగానే మిగిలి పోయింది. మనరాష్ట్రంలో జగనన్న ముఖ్యమంత్రికాగానే పరిస్థితి మారిపోయింది. సామాజిక సాధికారత అన్నది ఒక విధానం అయింది. తన మంత్రి వర్గంలో 17మందిని అంటే 70శాతం మందికి పైగా ఎస్సి, ఎస్టి, బిసి, మైనార్టీ వర్గాలకు చోటిచ్చిన జగనన్న. ఐదుమందికి డిప్యూటీ సిఎం పదవుల్లో.. నాలుగింటిని బిసి, ఎస్సి, ఎస్టి, మైనార్టీలకు కేటాయించారు. అణగారిన వర్గాలను చేయిపట్టి ముందుకు నడిపిస్తున్న జగనన్న, నేనున్నానంటూ అండగా నిలుస్తున్నారు. 14ఏళ్ల ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబుకు ఏనాడు బిసిలు ఎస్సి, ఎస్టిలు గుర్తుకు రాలేదు. అలాంటిది ఇప్పుడు బాబు ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ అంటే నమ్మేదెవరు..?హామీలిచ్చి ఎగ్గొట్టే నైజం చంద్రబాబుదన్నారు.
మంత్రి ఉషశ్రీ చరణ్ మాట్లాడుతూ.. మన రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగనన్న సామాజిక సాధికారతకు ఎంతోప్రాధాన్యత ఇస్తున్నారు. బిసిల కులగణనకు అంగీకరించిన జగనన్న.. బిసిలందరికి న్యాయం చేయాలని భావిస్తున్నారు. చంద్రబాబు హయాంలో మన ఎస్సి, ఎస్టి, బిసి, మైనార్టీ వర్గాల వారిని చులకనగాచూశారు. నేడు జగనన్న పాలన మంచికి, మానవత్వానికి ప్రతీకగా నిలుస్తోందన్నారు.
మంత్రి ఆదిమూలపు సురేష్ మాట్లాడుతూ.. జగనన్న పాలనలో అవినీతి రహిత సమాజాన్ని చూస్తున్నాం. జగనన్న నాలుగున్నరేళ్ల పాలనలో మన తలరాతలు మారాయి. చట్టసభల్లో ఎప్పుడూ అడుగుపెట్టని కొన్ని కులాలను పార్లమెంటు వరకు తీసుకెళ్లిన ఘనత జగనన్నది. అంబేద్కర్, పూలే ఆదర్శాలతో మన చేతులు పట్టుకుని రాజ్యాధికారం వైపు నడిపిస్తున్న మనసున్న నాయకుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి. ఈ పాలనలో అందుతున్న సంక్షేమ పథకాలు పేద, బడుగు, బలమీన వర్గాల ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతు ≫2

## ప్రత్యేక ఆకర్షణగా ఫైనల్ మ్యాచ్ -'ఆట'లో

19-11Pg2exHMNWJQEBPGOL:Layout 1 1/1/02 7:17 AM Page 1





శనివారం సింగపూర్‌లోని శ్రీనివాస పెరుమాళ్ ఆలయంలో ప్రత్యేక పూజలు జరిపిన రక్షణ మంత్రి రాజ్‌నాథ్

# ఆలయాల్లో అవినీతికి చెక్

≫ వైభవం తీసుకుని వస్తామన్నారు.దేవాలయాల అభివృద్ధితో పాటు సిబ్బంది సమస్యలపైన దృష్టి పెట్టామన్నారు.అర్చకుల ఇబ్బందులను గుర్తించి కనీస వేతన మొత్తాలను పెంచామన్నారు. ఇందుకు సంబంధించి కార్యచరణను అమలు చేస్తున్నామన్నారు. దేవాదాయ,ధర్మాదాయ పనుల టెండర్లల్లో .పారదర్శకతకు పెద్దపీటవేసే విధంగా పలు నిర్ణయాలు తీసుకున్నామన్నారు.రాష్ట్రంలోని పలు దేవాలయా అభివృద్ధికి రూ.వందల కోట్లు వ్యయం చేస్తున్నామన్నారు. రూ.225 కోట్లుతో విజయవాడ శ్రీకనకదుర్గమ్మ ఆలయాన్ని, రూ.150కోట్లు శ్రీశైలం భ్రమరాంబిక మల్లిఖార్జునస్వామి వారి ఆలయం అబివృద్ధి చేస్తున్నా మన్నారు,శ్రీకాళహస్తి,కాణిపాకం,అన్నవరం దేవాలయాలను అభివృద్ధి చేస్తున్నామన్నానరు. రాష్ట్రంలో 3వేల చిన్న దేవాలయాలను ఒక్కోటి రూ.10లక్షలతో అభివృద్ధి చేస్తామన్నారు. రాష్ట్రంలో 175 ఆలయాలను ఆన్‌లైన్ చేసామన్నారు. శ్రీశైలంలో ఆర్టీసీ డిపో నిర్మాణానికి 4 ఎకరాల కేటాయించా మన్నారు. గదులు కట్టించడానికి దాతల సహకారం తీసుకుంటామన్నారు.స్థలం కేటాయిస్తే అన్నదాన సత్రాలు,భక్తులకు విశ్రాంతి గదులు నిర్మిస్తామని 18 మంది ముందుకు వచ్చినట్లు చెప్పారు. దుర్గగుడిలో కేశఖండనశాల, దుర్గాఘాట్ అభివృద్ధికి శాశ్వత ప్రతినపాదికన చర్యలు తీసుకుంటామని తెలిపారు.రా ష్ట్రంలోని ప్రతి దేవాలయంలో భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక సదుపాయాలు అందుబాటులోకి తీసుకుని వస్తామన్నారు.ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ధార్మిక సంస్థల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారన్నారు. రాష్ట్రంలో జీర్ణోద్దరణ స్థితికి వచ్చిన ఆలయాలకు అభివృద్ధి చేస్తామన్నారు.

# ఆరోగ్యశ్రీ బిల్లులు రూ..300కోట్లు విడుదల

**విజయవాడ,నవంబరు18,ప్రభాతవార్తప్రతినిధి:** పెండింగులో ఉన్న ఆరోగ్యశ్రీ బిల్లుల మొత్తాలను ప్రభుత్వం విడుదల చేసింది.రూ.300కోట్లుకుపైగా నిధులను విడుదల చేసింది. ఎపి ప్రభుత్వం ప్రతి త్రైమాసికం లోపుగా ఆరోగ్యశ్రీ నెట్ వర్కు ఆస్పత్రులకు బిల్లులు విడుదల చేస్తూ వస్తోంది.పిన్‌టుపిన్ వేసే ఆరోగ్యశ్రీ నెట్ వర్కు బిల్లుల చెల్లింపులో జాప్యం ఉండకూడదనే ప్రభుత్వం నిర్ణయం.క్యాన్సర్ వ్యాధి గ్రస్తులకు అపరిమిత సేవలను అందిస్తోంది.ఈ క్రమంలో ఆరోగ్యశ్రీ పరిధిలోకి సిఎం జగన్ 3600వరకు ప్రొసిజర్లు అమలులోకి తీసుకుని వచ్చారు.వీటిని తగిన రీతిలో ప్యాకేజీతో కూడిన బిల్లులు చెల్లించాలని ఆరోగ్యశ్రీ నెట్‌వర్కుల ఆస్పత్రుల అసోషియేషన్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది.ఈ క్రమంలో ఆరోగ్యశ్రీ బిల్లులు రూ.1100కోట్లు చెల్లించాల్సి వుందని,ఈ నెల 27వ తేదిలోపు వాటిని చెల్లించకపోతే,ఆరోగ్యశ్రీ సేవలను నిలిపివేస్తామని అసోషియేషన్ హెచ్చరించినట్లు కథనాలు అందుబాటులోకి వచ్చాయి.ప్రభుత్వ వైద్య, ఆరోగ్య శాఖ ఈ అంశాన్ని తీవ్రంగా ఖండించింది.బిల్లుల చెల్లింపులు,అంత భారీ మొత్తాల్లో బకాయిలు లేవనే విషయం తెలిపింది.తమకు బిల్లుల చెల్లింపు అంశానికి ప్రభుత్వానికి ఎటువంటి హెచ్చరిక చేయలేదని కొన్ని నెట్‌వర్కు ఆస్పత్రులు నేరుగా ప్రకటించాయి.డెడ్‌లైన్లు ఇచ్చామనడం నిజం కాదని స్పష్టం చేసాయి.

# నాలుగున్నరేళ్లలో మెరుగైన పాలన

≫ మీదుగా ఎంవిపి కాలనీ ఏఎస్ రాజా గ్రౌండ్స్‌లో భారీ బహిరంగ సభకు విచ్చేశారు. అనంతరం పలువురు మంత్రులు ఎమ్మెల్యేలు, ముఖ్యనాయకులు డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలే చిత్రపటానికి నివాళులర్పించి అంజలి ఘటించి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా మంత్రులు సిదిరి అప్పలరాజు, గుడివాడ అమర్నాధ్, విశ్వరూప్, మూడు జిల్లా రీజనల్ కో ఆర్డినేటర్ వైవి సుబ్బారెడ్డి, ప్రభుత్వవిప్ మాజీ మంత్రి ఎమ్మెల్యే అనిల్ కుమార్ యాదవ్, విఫ్ కరణం ధర్మశ్రీ, ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ తదితర ముఖ్యులు ఈ సభలో పాల్గొన్నారు.
ఈ సందర్భంగా సభలో మంత్రి విశ్వరూప్ మాట్లాడుతూ 14 యేళ్లు ఎంగా పని చేసిన చంద్రబాబు పాలనకు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పాలనలో నాలుగున్నర యేళ్ల పాలనకు తేడా చూడండన్నారు. సామాజిక న్యాయానికి ఛాంపియన్ సిఎం వైఎస్ జగన్ అని కొనియాడారు. జగన్ పాలన దేశానికి ఆదర్శంగా నిలుస్తుందని తెలిపారు. రైతు డ్వాక్రా రుణమాఫీ చేస్తామని చెప్పి చంద్రబాబు ప్రజలను మోసం చేశారన్నారు. రైతు రుణ మాఫీకి చంద్రబాబు తూట్లు పొడిచారన్నారు. ఇచ్చిన మాట ప్రకారం డ్వాక్రా రుణమాఫీ జగన్ చేశారన్నారు.
మంత్రి సిదిరి అప్పలరాజు మాట్లాడుతూ.. దశాబ్దాలుగా బడుగు బలహీనవర్గాల వారు సంక్షేమ అభివృద్ధికి దూరంగా ఉన్నారని, బిసి, ఎస్సీ ఎస్టీలు మైనార్టీలను కూరలో కరివేపాకులా చూసేవారన్నారు. మత్స్యకారులకు చంద్రబాబు బెదిరించారన్నారు. 150 కోట్లతో హార్బర్‌ను ఆదునికరిస్తున్నారని, జగన్ పాలనలో పది హార్బర్‌లు, నాలుగు పోర్టులు నిర్మిస్తున్నారని తెలిపారు. మత్స్యకారులకు రాజ్యసభకు పంపిన ఘనత జగన్‌దేనని, అణగారిన వర్గాల ఆత్మ గౌరవంను జగన్ కాపాడారని తెలిపారు. జగన్ పాలనలో కులాలు, మతాలు అతీతంగా సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నారని, విశాఖ పరిపాలన రాజధానిగా జగన్ చేస్తే ఉత్తరాంధ్ర అభివృద్ధి చెందుతుందని విశాఖను రాజధాని చేశారన్నారు. ఈ సభలో మంత్రి విశ్వరూప్ మాట్లాడుతూ చంద్రబాబు పాలన చేసిన పాలనకు, సిఎం జగన్ నాలుగున్నరేళ్ల పాలనకు మధ్య వ్యత్యాసాన్ని ప్రజలు గుర్తించాలన్నారు. మైనార్టీలకు, గిరిజనులకు మంత్రి పదవి నాలుగున్నరేళ్ల పాటు చంద్రబాబు ఇవ్వకుండా సామాజిక అన్యాయం చేశారన్నారు. జగన్ మరోసారి సీఎం కాకపోతే బీసీలు, ఎస్సీ, ఎస్టీలు , మైనార్టీలు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. ఉమ్మడి ఆంధ్రాలో 14 లక్షల పెన్షన్లును స్వర్గీయ వైఎస్ ఆర్ 60 లక్షలకు పెంచారని, జగన్ సిఎం అయ్యాక వారందరికీ ఫించన్ మొత్తాన్ని 2750కి పెంచి, త్వరలో 3వేల రూపాయలు అందించనున్నారన్నారు. సిఎం జగన్ పాలనలో సంక్షేమానికి దిశ, దశను నిర్దేశం చేశారన్నారు. ఇచ్చిన వాగ్ధానాలను అమలుచేసిన ఘనత సిఎం జగన్‌కే దక్కుతుందన్నారు. ప్రజలకు ఇచ్చిన వాగ్ధానాలను అమలు చేసిన నిజాయితీ గత నేత జగన్ అని ఆయన కొనియాడారు.

**టిడిపిది బ్రాందీ పరిపాలన, మాది గాంధీ పరిపాలన : కరణం ధర్మశ్రీ**

ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ మాట్లాడుతూ, ఉత్తరాంధ్రకు అన్యాయం చేసే వారిని విశాఖ తూర్పు నియోజకవర్గంలోమళ్లీ ఎన్నుకుంటే ఉపాధి కోసం వలస పోవాల్సిన పరిస్థితి వస్తుందని హెచ్చరించారు. విశాఖలోని ముడసర్లోవ, మేఘాద్రి గెడ్డ, రైవాడ రిజర్వాయిర్‌ల నుంచి ప్రజలకు తాగు, సాగు నీరు అందించకుండా మద్యం డిస్టలరీస్ నీరు కేటాయింపులు చేసేందుకు టీడీపీ హయాంలో ప్రయత్నించారన్నారు. ఎమ్మెల్సీ వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ సీఎం జగన్మోహన్ రెడ్డి ఆశలు, ఆశయాలు, సాధనకు బీసీలంతా ఏకమై మళ్లీ వైసీపీ ప్రభుత్వాన్ని గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు.

# 3 స్కోచ్ అవార్డులు

≫ర్యంలో 2000 సంవత్సరంలో మన రాష్ట్రంలో మహిళలు వారి కాళ్ళపై వాళ్ళు నిలబడి స్వయం సంవృద్ధి సాధించాలనే లక్ష్యంతో మహిళాసంఘాలు ఏర్పాటు చేసారు. అప్పటి నుండి మహిళా సంఘాలు బలోపేతం అవుతూ సామాజికంగా, ఆర్థికంగా అభివృద్ధి సాధించారు. 23 సంవత్స రాలుగా విజయపథంలో పయనిస్తూ ఎన్నో విజయాలను నమోదు చేసారు. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా 8.49లక్షల స్వయం సహాయక సంఘాల్లో 90లక్షల మంది సభ్యులు ఉండగా, గ్రామస్థాయిలో 27,420 గ్రామసమాఖ్యలు ఏర్పాటు చేయగా, 660 మండలసమాఖ్యలు, 26జిల్లా సమాఖ్యలు ఏర్పాటు అయ్యాయి. ఈమొత్తం నెట్‌వర్క్ దేశంలోనే అతిపెద్దనెట్‌వర్క్‌గా గుర్తింపు పొందటమే కాకుండా ఇతర రాష్ట్రాల వారికి అదర్శంగా నిలిచింది. అవార్డులు రావటం పట్ల మహిళలు అనందం వ్యక్తం చేస్తున్నారు.

# గుంతల ఎపికి దారేది?

≫ఎన్టీఆర్ విగ్రహం వద్ద టిడిపి-జనసేన నాయకులు కలిసి రోడ్ల దుస్థితికి నిరసనగా ఆందోళన చేపట్టారు.. మండపేట ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు, జనసేన ఇన్‌చార్జి వేగుళ్ల లీలాకృష్ణ రోడ్ల దుస్థితిపై పాదయాత్రగా ర్యాలీ నిర్వహించి నిరసన తెలిపారు. ఉంగుటూరు నియోజకవర్గం నిడమర్రులో ఏలూరుజిల్లా టిడిపి అధ్యక్షుడు గన్ని వీరాంజనేయులు, జనసేన ఇన్‌చార్జి పత్సమట్ల ధర్మరాజు ఆధ్వర్యంలో ఎన్టీఆర్ విగ్రహం వద్ద నుంచి మండలపర్రు కాలువ వరకు గుంతలు పడ్డ రోడ్ల వద్ద ఆందోళన వ్యక్తం చేశారు. రామచంద్రాపురం నియోజకవర్గంలో స్థానిక టిడిపి ఇన్‌చార్జి రెడ్డి సుబ్రహ్మణ్యం, జనసేన ఇన్‌చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో వెల్ల వంతెన నుంచి ద్రాక్షారామ వెళ్లే రోడ్డు వరకు మరియు, తాళ్లపాలెం నుంచి ద్రాక్షారామ వరకు పాదయాత్రచేశారు. రాజానియోజకవర్గం మాజీ మంత్రి కొండ్రు మురళీమోహన్ ఆధ్వర్యంలో రాజాం టిడిపి కార్యాలయం నుంచి డోలపేట జంక్షన్ వరకు టిడిపి-జనసేననాయకులు,కార్యకర్తలతో కలిసి భారీ ర్యాలీచేపట్టారు.. నరసరావుపేట మండలం రావిపాడు గ్రామంలో టిడిపి విభిన్న ప్రతిభావంతుల రాష్ట్ర అధ్యక్షుడు పూదోట ఆంథోనీ ఆధ్వర్యంలో పిడుగురాళ్ల వెళ్లే రహదారిపై ఉన్నగుంతలను కంకర వేసి పూడ్చారు. కళ్యాణదుర్గం నియోజకవర్గంలో టిడిపి ఇన్‌చార్జి మాదినేని ఉమామహశ్వర నాయుడు ఆధ్వర్యంలో బ్రహ్మ సముద్రం మండలం ముప్పలకుంట గ్రామంలో టిడిపి-జనసేన నాయకులు, కార్యకర్తలు పెద్దర్యాలీ చేశారు.



పత్తికొండ బహిరంగసభకు హాజరైన అశేష జనసందోహం

# జీవితాలకు వెలుగు

≫ న్నాయి. జగనన్న లాంటి నాయకుడు మరొకరు లేరు. మళ్లీ రారు. జగనన్నను నమ్మాం. నమ్మినందుకు ఆయన మనకు ఎంతో మేలు చేసి చూపారు. గతంలో చంద్రబాబును నమ్మినందుకు..ప్రజలకు ఎంత మోసం చేశారో అందరికి తెలుసు అన్నారు.
మంత్రి గుమ్మనూరు జయరాం మాట్లా డుతూ.. నేడు ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీలకు పెద్ద పీఠ వేసింది జగనన్నే. మన తల రాతలు మారుస్తోంది జగనన్నే. అట్టడుగు వర్గాలకు చెందిన మనకు నాయకులయ్యే అవకాశం జగనన్న వచ్చాకే వచ్చింది. స్వాతంత్ర్యం వచ్చినప్పుడు రాలేదు. మన రాష్ట్రంలో బిసి, ఎస్‌సి, ఎస్‌టి, మైనార్టీలకు మాత్రం జగనన్న వచ్చాకే స్వాతంత్ర్యం వచ్చింద న్నారు.
ఎంపి సంజీవ్‌కుమార్ మాట్లా డుతూ.. ఇది పేదల రాజ్యం. బిసిల రాజ్యం, ఎస్‌సి, ఎస్‌టి, మైనార్టీల రాజ్యం. ఇప్పుడు మన తలరాతలు మారుతు న్నాయి. మన పెద్దలు కులవివక్షతో ఎన్ని బాధలు పడ్డారో మనకు తెలుసు. పనుల కోసం మనల్ని అగ్రవర్గాల వారు వాడుకున్నారు. కానీ ఇప్పుడు కాలం మారింది. మనకు జగనన్న ఉన్నారు. బిసి,ఎస్‌సి,ఎస్‌టి, మైనార్టీలకు కథలు చెప్పి మోసం చెయ్యడానికి చంద్రబాబు మళ్లీ వస్తున్నాడు. వారిని తరిమేద్దాం. అణగారిన వర్గాల ప్రభుత్వాన్ని నిలుపు కొందామన్నారు.ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి మాట్లాడుతూ.. సామాజిక సాధికారత జగనన్న వల్లే సాధ్యమైంది. బిసి, ఎస్‌సి, ఎస్‌టి, మైనార్టీ వర్గాలకు అండగా నిలిచి, అధికారంలో భాగస్వామ్యం కల్పించిన ఏకైక సిఎం జగన్ మోహన్‌రెడ్డి. సంక్షేమ పథకాల వెల్లువతో బలహీన వర్గాల కుటుంబాల్లో వెలుగులు నింపారన్నారు.

## హైదరాబాద్‌లో ఆరు కార్లు..

# ఏడున్నర కోట్లు

## సినీ ఫక్కీలో వెంటాడి పట్టుకున్న పోలీసులు

## ఖమ్మం జిల్లానేతకు చెందినట్లు సమాచారం

## ఓఆర్ఆర్‌పై మరింత పకడ్బందీగా నిఘా






**హైదరాబాద్, (మొయినాబాద్) నవంబర్ 18, ప్రభాతవార్త:** రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలకు ఇంకా 11 రోజుల గడువు వున్న వేళ నగర శివార్లలోని మొయినాబాద్ మం డలం అజీజ్‌నగర్ వద్ద శనివారం మధ్యాహ్నం ఆరు కార్లలో తరలిస్తున్న ఏడు కోట్ల 40 లక్షల రూపాయల నగదును గస్తీ పోలీసులు పట్టుకున్నారు. ఈ నగదు ఖమ్మం జిల్లాకు చెందిన ఓ ముఖ్య నాయకుడికి చెందినవిగా పోలీసులు భావిస్తున్నారు. ఈ దిశగా పోలీసుల విచారణ సాగుతోంది. నగర శివార్లలోని మొయినాబాద్ మండలం అజీజ్‌నగర్‌లో ఆరు కార్లలో తరలిస్తున్న ఏడున్నర కోట్ల రూపాయలను పోలీసులు సినీ పక్కీలో వెంటాడి పట్టుకున్నారు. పోలీసులకు ముందస్తుగా వున్న సమాచారం ప్రకారం అవుటర్ రింగు రోడ్డు మీదుగా వెళుతున్న ఆరు కార్లలో కోట్లాది రూపాయల నగదు తరలి వెళుతోంది. దీంతో పోలీసులు శంషాబాద్ వైపుతో పాటు గచ్చిబౌలి వైపులోనూ వరుసగా కార్లపై నిఘా వుంచారు. మధ్యాహ్నం రెండున్నర గంటల సమయంలో ఆరు కార్లు వేగంగా రాగా వీ టిని పోలీసులు గమనించి ఓఆర్ఆర్‌పైనే నిలిపేందుకు యత్నించగా అవి ఆగకుండా నేరుగా తెలంగాణ పోలీసు అకాడమి జంక్షన్ (టిఎస్‌పిఎ) జంక్షన్ వద్ద వేగంగా దిగి మొయినాబాద్ మండలంలోని అజీజ్‌నగర్ వైపు వెళ్లాయి. దీంతో పోలీసులు కూడా వేగంగా ఆ కార్లను వెంటాడి అజీజ్‌నగర్ వద్ద బలవంతంగా ఆపి తనిఖీలు చేబట్టగా వాటిలో ఏడు కోట్ల 40 లక్షల రూపాయల నగదు పట్టుబడింది. ఈ వాహనాలలో డ్రైవర్లతో పాటు సహాయకులు వున్నారు. ఈ నగదు ఎవరిదనే విషయం వారు చెప్ప లేక పోయారు. ఇదే సమయంలో నగదు ఎక్కడి నుంచి ఎక్కడికి తరలిస్తున్నారనే దానిపైనా సమాధానం ఇవ్వలేక పోయారు. నగదుకు సంబంధించిన ఎలాంటి పత్రాలు కూడా చూపలేక పోయారు. దీంతో తనిఖీలు నిర్వహించిన పోలీసులు ఆరు వాహనాలతో పాటు వాటిలో వున్న నగదును జప్తు చేశారు. దీనిపై మొయినాబాద్ పోలీసు స్టేషన్‌లో కేసు నమోదు చేసి విచారణ చేబట్టారు. కార్లలో వున్న వారిని పోలీసులు విచారిస్తున్నారు. పట్టుబడ్డ నగదును ఆదాయపు పన్ను శాఖ అధికారులకు అప్పగించా రు. అసెంబ్లీ ఎన్నికలకు నగారా మోగిన తరువాత శివార్లలో ఒకేసారి ఆరున్నర కోట్ల రూపాయల నగదు పట్టుబడడం ఇదే తొలిసారి కావడం గమనార్హం. అయితే ఈ నగదు ఖమ్మం జిల్లాకు చెందిన ఓ ముఖ్య నాయకుడికి చెందినవిగా వార్తలు వస్తుండడంతో ఆ దిశగా పోలీసులు విచారించసాగారు.

## వారం - వర్జ్యం

తేది : 19-11-2023, ఆదివారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
కార్తీకమాసం, దక్షిణాయనం,
శరదృతువు, శుక్లపక్షం
షష్ఠి ఉ.7.23, సప్తమి తె.5.21,
శ్రవణం రా.10.48,
వ.రా.2.34-4.05,
దు.సా.4.01-4.46, విశాఖ కార్తె
శుభసమయం ఉ.6.00-6.40
రాహుకాలం సా.4.30-6.00 వరకు

## వార్తాఫలం

**మేషం :** రాజకీయ, పారిశ్రామిక వర్గాలలోని వారికి ప్రోత్సాహం లభిస్తుంది. స్వల్ప ధనలాభ సూచన.

**వృషభం :** ఒకటికి రెండుసార్లు ఆలోచించి జాగ్రత్తగా నిర్ణయాలు తీసుకుంటారు.

**మిథునం :** ఆర్థిక పరమైన విషయాలు ప్రధాన ప్రస్తావనాంశాలవుతాయి. కీలకమైన నిర్ణయాలను తీసుకుంటారు.

**కర్కాటకం :** గృహంలేక వాహనం మరమ్మత్తులను జరుపుతారు. నడవడిక వలన లబ్ధిని పొందుతారు.

**సింహం :** కుటుంబంలోని పెద్దల, వృద్ధుల విషయమై అధికశ్రద్ధను కనబరుస్తారు.

**కన్య :** అప్రయత్నంగా ఓకార్యంలో సఫలత లభిస్తుంది. నిరుద్యోగులకు నూతన ఉద్యోగావకాశాలు.

**తుల :** స్వల్పమైన విషయాలకు కూడా ఎక్కువగా ఆందోళనపడతారు. విహారయాత్రలు చేస్తారు.

**వృశ్చికం :** గృహోపకర వస్తువులను కొనుగోలు చేస్తారు. సామాజిక సేవా కార్యక్రమాలలో పాలుపంచుకుంటారు.

**ధనుస్సు :** బంధుమిత్రుల సమాగమనం సంతోషం కలిగిస్తుంది. దైవ దర్శనం చేసుకుంటారు.

**మకరం :** విలాసవంతమైన వస్తువులను కొనుగోలు చేస్తారు. ఆశించిన ఋణాలు లభిస్తాయి.

**కుంభం :** మధ్యవర్తి వ్యవహారాలు, రాయబారాలు, చర్చాగోష్టులను సాగిస్తారు.రాజకీయాలు ఆకర్షిస్తాయి.

**మీనం :** ఋణాల మీద వడ్డీని తగ్గించుకోవడానికి చేసే ప్రయత్నాలు కలిసి వస్తాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

SINGAM KUIL WHITE SATURDAY
DrawDate on:18/11/23

| DAY - SINGAM SERIES Dr No:213 | DAY - KUIL SERIES Dr No:213 |
|---|---|
| 1st Prize Rs.100000/- 135153 | 1st Prize Rs.100000/- 573879 |
| 2nd Prize Rs.7000/- 77966 | 2nd Prize Rs.7000/- 74707 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 05240 12414 19981 21923 54937 | 19909 31439 32439 35104 53574 |
| 59199 61856 65491 67893 97034 | 56196 58814 74892 97436 97950 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0268 0881 1137 1744 2708 3670 4290 | 1865 1923 2235 2790 3382 6123 6160 |
| 5330 7067 8541 | 6297 8617 9031 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0267 1667 2140 3603 4591 5916 6540 | 0135 1215 1408 3578 4560 4585 5929 |
| 6694 8177 8397 | 6717 7142 8154 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0002 1132 2141 4054 5724 7642 9220 | 0286 1293 2915 4281 5551 7266 8426 |
| 0039 1139 2295 4089 5893 7842 9284 | 0324 1714 3131 4450 5641 7415 8462 |
| 0057 1223 2439 4127 5969 7907 9298 | 0379 1820 3414 4547 5838 7440 8626 |
| 0134 1226 2701 4131 6149 8006 9311 | 0591 2029 3435 4676 5848 7464 8779 |
| 0221 1260 2935 4389 6322 8164 9317 | 0684 2078 3453 4717 5874 7490 8885 |
| 0240 1367 3041 4482 6444 8274 9491 | 0700 2087 3471 4950 5947 7524 9034 |
| 0354 1401 3047 4826 6604 8366 9533 | 0704 2165 3599 4975 6130 7542 9094 |
| 0388 1515 3146 4952 6842 8384 9687 | 0803 2263 3759 5012 6370 7609 9622 |
| 0583 1516 3158 5186 6934 8568 9766 | 0866 2392 3792 5055 6375 7839 9693 |
| 0679 1534 3165 5304 7153 8573 9841 | 0905 2431 3812 5057 6583 7934 9928 |
| 0817 1651 3205 5452 7187 8758 | 0970 2507 4105 5122 6719 7977 |
| 0820 1719 3360 5514 7415 8909 | 1023 2539 4159 5139 6751 7999 |
| 0822 1762 3430 5573 7461 9009 | 1099 2618 4210 5270 6776 8010 |
| 0907 2072 3639 5582 7507 9152 | 1115 2735 4234 5486 7171 8169 |
| 0934 2138 3786 5593 7590 9180 | 1213 2909 4259 5527 7192 8218 |

ROSA DEAR DIAMOND SATURDAY
DrawDate on:18/11/23

| DAY - ROSA SERIES Dr No:213 | DAY - DEAR SERIES Dr No:213 |
|---|---|
| 1st Prize Rs.100000/- 186316 | 1st Prize Rs.100000/- 176238 |
| 2nd Prize Rs.7000/- 50580 | 2nd Prize Rs.7000/- 32612 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 01291 05984 07530 08061 11611 | 00089 04798 04852 40896 61162 |
| 36597 58096 65855 74316 77849 | 66368 67120 76222 81655 82145 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0101 1625 3646 3731 3910 5170 5996 | 0260 0320 1431 1723 1933 2086 2839 |
| 7300 7939 8641 | 3726 7034 7743 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0835 1041 2471 2540 2732 3156 5078 | 1200 1564 2832 3566 3900 4672 4961 |
| 6776 9683 9941 | 5841 7833 9656 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0179 1439 2706 4335 5669 7652 9133 | 0010 0718 1596 3347 5036 6824 8751 |
| 0328 1481 2868 4572 5709 7710 9157 | 0094 0799 1600 3475 5101 7033 8910 |
| 0336 1490 3067 4605 6428 7722 9164 | 0126 1015 1643 3503 5120 7069 9133 |
| 0384 1508 3110 4697 6750 7860 9232 | 0143 1020 1751 3824 5157 7077 9214 |
| 0444 1610 3195 4751 6786 7935 9370 | 0227 1044 1861 3968 5167 7145 9215 |
| 0450 1652 3312 4764 6791 8216 9754 | 0243 1067 1888 4071 5273 7422 9271 |
| 0529 1756 3457 4772 6908 8350 9805 | 0244 1155 1958 4211 5673 7622 9392 |
| 0570 2237 3630 4848 6918 8567 9920 | 0250 1179 1971 4303 5682 7649 9613 |
| 0622 2393 3695 4997 6919 8595 9974 | 0292 1300 2375 4315 5923 7817 9837 |
| 0959 2423 3760 5105 7164 8605 9998 | 0301 1359 2662 4328 5985 8388 9904 |
| 1063 2438 3829 5128 7209 8663 | 0336 1377 2697 4416 6196 8389 |
| 1204 2505 3840 5139 7252 8823 | 0468 1387 2698 4501 6235 8405 |
| 1216 2547 3889 5457 7461 8848 | 0522 1443 2705 4855 6611 8439 |
| 1235 2666 4108 5584 7642 8917 | 0573 1529 2745 4858 6627 8533 |
| 1349 2684 4111 5648 7647 9124 | 0654 1546 3018 4863 6721 8564 |

THANGAM VAIRAM SKILL SATURDAY
DrawDate on:18/11/23

| DAY - THANGAM SERIES Dr No:213 | DAY - VAIRAM SERIES Dr No:72 |
|---|---|
| 1st Prize Rs.100000/- 599595 | 1st Prize Rs.50000/- 214456 |
| 2nd Prize Rs.7000/- 67919 | 2nd Prize Rs.7000/- 91254 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 08211 12540 25022 44083 53021 | 04269 11625 21568 22803 25129 |
| 55288 62574 67315 74039 99573 | 30212 31637 33414 44776 69199 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1438 2790 3544 4870 5203 5631 6880 | 1096 1595 3888 4444 6362 6903 7151 |
| 7670 7746 9769 | 8744 8954 9608 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1601 2467 2995 3139 4119 4702 7677 | 0095 0707 0860 1072 1892 3265 4064 |
| 7714 8256 8479 | 4574 4920 9411 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0029 1373 2991 5219 6028 7526 8282 | 0053 1487 3165 4988 6388 7815 9617 |
| 0043 1684 3104 5333 6205 7544 8351 | 0055 1547 3256 5163 6513 8077 9673 |
| 0093 1841 3257 5354 6300 7581 8637 | 0088 1555 3280 5173 6614 8093 9711 |
| 0117 1985 3383 5380 6363 7582 8654 | 0117 1661 3307 5340 6617 8171 9761 |
| 0254 2085 3432 5388 6451 7652 8745 | 0313 1662 3527 5352 6653 8434 9799 |
| 0295 2087 4011 5592 6466 7733 9292 | 0417 2078 3557 5368 6811 8446 9852 |
| 0298 2473 4249 5706 6556 7750 9360 | 0559 2097 3604 5421 6825 8470 9862 |
| 0380 2474 4356 5729 6602 7784 9575 | 0582 2186 3653 5443 6970 8641 9886 |
| 0393 2511 4524 5801 6716 7827 9578 | 0728 2205 4131 5634 6992 8736 9926 |
| 0509 2694 4569 5804 6980 7871 9989 | 0729 2512 4192 5706 7155 8926 9963 |
| 0559 2752 4692 5821 7027 8000 | 0778 2620 4393 5735 7191 9041 |
| 0585 2773 4718 5869 7095 8164 | 0799 2672 4419 6018 7248 9256 |
| 1166 2804 4880 5878 7132 8180 | 1203 2723 4745 6021 7503 9407 |
| 1211 2811 4967 5931 7472 8199 | 1222 2905 4932 6174 7627 9559 |
| 1299 2820 5062 5988 7480 8242 | 1307 3118 4951 6329 7637 9585 |

NALLANERAM MANI SKILL SATURDAY
DrawDate on:18/11/23

| DAY - NALLANERAM SERIES Dr No:213 | DAY - MANI SERIES Dr No:72 |
|---|---|
| 1st Prize Rs.50000/- 255811 | 1st Prize Rs.50000/- 514678 |
| 2nd Prize Rs.7000/- 64098 | 2nd Prize Rs.7000/- 69972 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 02522 19320 28022 34732 46188 | 13629 25216 25958 26680 34194 |
| 73842 83105 90966 93574 98940 | 37760 60912 67668 84416 84517 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1377 2104 2223 3994 4952 6571 7257 | 1398 2031 3575 6066 6449 8022 8614 |
| 7903 9313 9845 | 9039 9624 9910 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0266 1348 3664 4435 4577 6744 7143 | 1029 2215 3106 3615 3795 5831 6269 |
| 8332 9087 9204 | 7683 9503 9847 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0236 1807 2453 4365 5223 7016 8888 | 0016 1190 2715 4563 5925 6895 8183 |
| 0445 1843 2498 4387 5246 7196 8906 | 0060 1206 2812 4613 5977 6994 8294 |
| 0527 1913 2583 4507 5291 7392 9110 | 0114 1415 2858 4908 5993 7023 8715 |
| 0615 1976 2618 4570 5488 7870 9285 | 0122 1420 2898 4929 6021 7052 8916 |
| 0618 2008 2771 4635 5508 7889 9396 | 0189 1516 3353 4930 6203 7097 9356 |
| 0944 2059 3068 4670 5644 7953 9472 | 0507 1623 3393 5002 6327 7146 9375 |
| 1059 2110 3160 4694 5694 7973 9486 | 0571 1665 3434 5021 6330 7274 9399 |
| 1110 2176 3221 4848 5744 8089 9532 | 0606 1765 3583 5083 6377 7279 9426 |
| 1139 2301 3423 4871 5851 8238 9598 | 0744 1772 3609 5092 6466 7312 9656 |
| 1238 2303 3468 4877 5905 8280 9720 | 0812 1919 3749 5149 6479 7556 9984 |
| 1242 2305 3514 4948 5922 8330 | 0830 2122 3993 5492 6589 7762 |
| 1260 2341 3543 5095 6279 8353 | 0896 2160 4038 5571 6638 7896 |
| 1308 2359 3582 5123 6288 8422 | 0961 2316 4088 5667 6648 8034 |
| 1441 2363 3829 5139 6517 8781 | 1113 2411 4162 5705 6671 8116 |
| 1683 2400 4309 5194 6997 8879 | 1178 2413 4410 5812 6718 8148 |

KUMARAN VISHNU WAVE SATURDAY
DrawDate on:18/11/23

| DAY - KUMARAN SERIES Dr No:213 | DAY - VISHNU SERIES Dr No:213 |
|---|---|
| 1st Prize Rs.50000/- 158427 | 1st Prize Rs.50000/- 335892 |
| 2nd Prize Rs.7000/- 36498 | 2nd Prize Rs.7000/- 43167 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 11558 33354 36199 55737 63398 | 01220 05127 06640 09329 23257 |
| 66875 77254 79124 84339 94264 | 39921 62445 65608 68562 73396 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0397 1153 2133 3724 4205 5213 5867 | 0588 0909 1939 2618 4206 5737 7071 |
| 7323 7927 8405 | 7639 8903 9358 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 2102 3059 3308 3338 4720 5359 6852 | 0558 1445 1738 2326 2775 3268 6643 |
| 6970 9320 9918 | 6834 8773 9566 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0140 1046 2659 4073 5686 7481 9110 | 0148 0954 2765 3436 4926 7408 9029 |
| 0143 1069 2775 4442 5758 7654 9138 | 0191 0982 2835 3611 4943 7457 9048 |
| 0180 1243 2823 4455 5776 7670 9154 | 0254 1025 2849 3710 5122 7681 9174 |
| 0210 1388 2848 4474 6302 7672 9209 | 0259 1056 2872 3748 5271 7870 9188 |
| 0513 1434 2985 4525 6383 7709 9306 | 0342 1114 2940 3789 5695 8025 9300 |
| 0589 1629 3058 4666 6483 7781 9325 | 0393 1217 3032 3958 5725 8036 9454 |
| 0598 1698 3224 4762 6502 7858 9608 | 0446 1269 3042 4269 5800 8157 9489 |
| 0693 1776 3312 4900 6708 7868 9653 | 0447 1389 3057 4392 6167 8421 9584 |
| 0814 1786 3352 5100 6915 7911 9856 | 0459 1550 3105 4469 6257 8422 9725 |
| 0845 1868 3404 5195 7048 8122 9947 | 0503 2274 3143 4481 6274 8486 9747 |
| 0851 2001 3504 5255 7064 8321 | 0531 2344 3185 4491 6445 8603 |
| 0939 2032 3534 5350 7076 8334 | 0700 2524 3198 4600 6454 8751 |
| 0953 2213 3557 5459 7226 8632 | 0768 2575 3239 4809 6526 8789 |
| 1013 2382 3613 5578 7384 8717 | 0878 2652 3292 4858 7288 8872 |
| 1042 2385 3645 5645 7414 8894 | 0902 2729 3358 4916 7405 8920 |

SWARNALAXMI LION GOLD SATURDAY
DrawDate on:18/11/23

| SWARNALAXMI SERIES Dr No:213 | DAY - LION SERIES Dr No:72 |
|---|---|
| 1st Prize Rs.50000/- 672430 | 1st Prize Rs.50000/- 469574 |
| 2nd Prize Rs.7000/- 94620 | 2nd Prize Rs.7000/- 71245 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 11567 14769 23378 34738 38758 | 13542 24894 31789 33245 42734 |
| 66478 69425 74939 96502 97974 | 54839 56803 69710 84661 94638 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0325 3140 3653 4247 4810 5117 5238 | 1124 1527 1664 4160 6465 6734 7698 |
| 7794 8881 9594 | 8058 8141 9396 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1231 2664 3264 4629 5641 7660 8582 | 0048 0796 1388 2624 2983 3048 3383 |
| 8925 9040 9457 | 3604 3736 5187 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0016 1131 2914 4795 5566 7455 8661 | 0173 1400 2589 4134 5668 6992 9017 |
| 0020 1182 2923 4874 5570 7461 8777 | 0235 1541 3034 4268 5671 7285 9046 |
| 0171 1281 3013 4901 5676 7663 8924 | 0242 1592 3167 4337 5705 7355 9289 |
| 0301 1312 3265 4902 5734 7685 8997 | 0294 1623 3170 4374 5726 7376 9334 |
| 0474 1315 3528 4993 5826 7743 9277 | 0718 1845 3221 4468 5823 7397 9546 |
| 0494 1342 3667 4997 5844 7835 9294 | 0724 2035 3389 4621 5825 7441 9632 |
| 0496 1614 3876 5002 5905 7889 9371 | 0765 2145 3472 4630 5864 7460 9698 |
| 0533 1775 3944 5010 6015 7911 9501 | 0772 2189 3526 4782 6165 7577 9746 |
| 0575 1958 4126 5072 6056 7944 9532 | 0949 2295 3660 5281 6294 8170 9828 |
| 0681 2012 4209 5199 6246 7950 9993 | 0976 2296 3668 5285 6378 8264 9996 |
| 0882 2165 4252 5241 6329 7954 | 1149 2349 3814 5352 6627 8309 |
| 0892 2189 4421 5300 6639 8086 | 1180 2400 3945 5401 6736 8690 |
| 0982 2196 4489 5350 6889 8597 | 1217 2406 4028 5444 6819 8942 |
| 0984 2460 4514 5478 6912 8619 | 1238 2509 4036 5540 6886 8957 |
| 1099 2568 4765 5483 7086 8635 | 1315 2554 4091 5615 6914 8970 |

19-11Pg3exHMNWJQEBPGOL:Layout 1 1/1/02 7:14 AM Page 1



# సాయినామస్మరణతో పులకిస్తున్న పుట్టపర్తి

## వేణుగోపాలస్వామి రథోత్సవంతో ప్రారంభమైన జయంతి ఉత్సవాలు, రాష్ట్రపతి పర్యటన ఏర్పాట్లపై సమీక్షించిన సిఎస్ జవహార్ రెడ్డి



వేణుగోపాల స్వామి ఉత్సవ విగ్రహాన్ని పల్లకీలో తీసుకెళుతున్న రత్నాకర్, ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి తదితరులు



రాష్ట్రపతి పర్యటించే ప్రదేశాలను పరిశీలిస్తున్నట్లు జిల్లాకలెక్టర్, అరుణ్‌బాబు, ఎస్‌పి మాధవ రెడ్డి, ఆర్.జె.రత్నాకర్ తదితరులు

**శ్రీసత్యసాయి జిల్లా, నవంబర్ 18, ప్రభాతవార్త ప్రతినిధి:** ఆధ్యాత్మిక క్షేత్రమైన పుట్టపర్తిలో భగవాన్ సత్యసాయి జయంత్యుత్సవాల వేడు కలు శనివారం వేణుగోపాలస్వామి రథోత్సవంతో వైభవంగా ప్రారంభమయ్యాయి. పచ్చటి తోరణాలు, శోభాయమానంగా తీర్చిదిద్దిన ప్రశాంతి నిలయం దేదీప్యమానంగా వెలిగిపోతూ పండుగ వాతావరణంలో జరిగిన రథోత్సవానికి భక్తులు వేలాదిగా తరలిరావడంతో పుట్టపర్తి పురవీధులు సాయినామస్మరణతో మారుమ్రోగాయి. శ్రీసత్య సాయి సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ ఆర్.జె. రత్నాకర్ పుట్టపర్తి శాసనసభ్యులు దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, సేవాదళ్ సభ్యులు, బాబా భక్తులు సాయినామ్మరణ చేసుకుంటూ ఉదయం 09:20 గంటలకు పెదవెంకమరాజు కల్యాణ మండపం నుండి వేణుగోపాల స్వామి రథాన్ని లాగుతూ ఉత్తర గోపురం వద్దకు తీసుకొని వచ్చారు. ప్రశాంతి నిలయం నుండి సీతారా ములు, వేణుగోపాల స్వామి ఉత్సవ విగ్రహాలను ఊరేగింపుగా తీసుకువచ్చి రథంలో కొలువు తీర్చారు. పట్టణ ప్రధాన వీధిలో రథోత్సవం సాగుతుండగా, ఇరు వైపుల నుండి భక్తులు పెద్ద ఎత్తున పూలుచల్లి మొక్కులు తీర్చుకున్నారు.రథం ముందు గరాటా నృత్యాలు, కీలు గుర్రాలు, గురువయ్యలు, కోలాటం, నెమలినృత్యం, బాలవికాస్ మరియు సాయిగీత పాఠశాల విద్యార్థులు, శ్రీకృష్ణగోపికల వేషధారణలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. సుమారు 11:30 గంటలకు రథయాత్ర హనుమాన్ సర్కిల్‌లో పాత మందిరానికి చేరుకోగా, వేద పండితులు నిర్వహించిన మహా మంగళ హారతితో రథోత్సవం ముగిసింది. సాయికుల్వంత్ సభామండపంలో సత్యసాయి మహాసమాధిని శోభాయమానంగా తీర్చిదిద్ది ఘనంగా సత్యనారాయణ వ్రతం నిర్వహించారు. ఈ వ్రతాన్ని భక్తులు భక్తిశ్రద్ధలతో ఆచరించారు. ఒకే వేదికపై సత్యసాయి, సత్యనారాయణ స్వామి, సీతారాములు, వేణుగోపాల స్వామి విగ్రహాలను ఉంచి భక్తిశ్రద్ధలతో చేసిన ఈ సత్యనారాయణ వ్రతంగా భక్తులకు నేత్రానందభరితమైంది. ఈ కార్యక్రమంలో పుడా ఛైర్‌పర్సన్ లక్ష్మీనరసమ్మ, మున్సిపల్ ఛైర్మన్ తుంగా ఓబుళపతి, వైఎస్ఆర్‌సిపి రాష్ట్ర సిఇసి సభ్యులు కొత్తకోట సోమశేఖర్ రెడ్డి, వైస్ ఛైర్మన్‌లు శ్రీలక్ష్మి, మాతాంగి తిప్పన్న, నాయకులు నారాయణ రెడ్డి, కౌన్సిలర్లు చెరువు భాస్కర్ రెడ్డి, సాయిగీత, సూర్యగౌడ్, టిడిపి నాయకులు సామకోటి ఆదినారాయణ, సిఐ కొండారెడ్డి, కోటా సత్యం, సేవా సంస్థల రాష్ట్ర కో ఆర్డినేటర్లు కోటేశ్వర రావు, లక్ష్మణరావు, చలం, మొదలగు అధికారలు, సేవాదళ్ సభ్యులు పాల్గొన్నారు.

### రాష్ట్రపతి పర్యటనపై సమీక్షించి సిఎస్

భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్‌లు ఈ నెల 22వ తేది భగవాన్ సత్యసాయి బాబా డీమ్డ్ యూనివర్శిటీ స్నాతకోత్సవంలో పాల్గొనేందుకు పుట్టపర్తి విచ్చేస్తున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహార్ రెడ్డి వీడియా కాన్ఫరెన్స్ ద్వారా ఏర్పాట్లపై సమీక్షించారు. ఈ సందర్భంగా సిఎస్ మాట్లాడుతూ, ద్రౌపది ముర్ము ఈనెల 22న మధ్యాహ్నం 12:30 గంటలకు బెంగళూరునుండి భారత వాయు సేన విమానంలో పుట్టపర్తి విమానాశ్రయం చేరుకుంటారని, అక్కడి నుండి ప్రశాంతినిలయం చేరుకొని శ్రీసత్యసాయి ఇనిస్టిట్యూట్ ఆఫ్ హయ్యర్‌లర్నింగ్, 42వ స్నాతకోత్సవంలో పాల్గొంటున్నందున విస్తృతమైన ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు, ఎస్‌పి ఎస్.వి.మాధవ రెడ్డిలు సిఎస్‌తో మాట్లాడుతూ, రాష్ట్రపతి పర్యటనకు తీసుకుంటున్న ప్రోటోకాల్, నిబంధనల ప్రకారం తీసుకుంటున్న చర్యలకు సిఎస్‌కు వివరించారు. అలాగే బందో బస్తు ఏర్పాట్లపై పోలీస్ డైరెక్టర్ జనరల్ కె.వి.రాజేంద్రనాథ్‌తో ఆయన సమీక్షించారు. రాష్ట్రపతి పర్యటనలో వైద్యఆరోగ్యశాఖ ద్వారా చేపడుతున్న చర్యలను జిల్లాకలెక్టర్, ఎస్‌పిలతో కలిసి పర్యవేక్షించాలని డిఎంఇని ఆదేశించారు. పర్యటన ప్రోగ్రాం సహా ఆహ్వాన కార్డులు సక్రమంగా అందరికీ అందేలా చూడాలని రాష్ట్ర ప్రోటోకాల్ డైరెక్టర్ ఎం.బాలసుబ్రమణ్యం రెడ్డిని ఆదేశించారు. అనంతరం మధ్యాహ్నం పుట్టపర్తిలో రాష్ట్రపతి పర్యటించే ప్రదేశాలు విమానాశ్రయం,సాయి హీరా గ్లోబల్ కన్వెన్షన్ సెంటర్,సాయిశ్రీనివాస్ అతిథి గృహం, సాయిశ్రీనివాస్ అతిథిగృహం తదితర ప్రదేశాలను జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు, ఎస్‌పి ఎస్.వి.మాధవ రెడ్డి, శ్రీసత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ ఆర్.జె.రత్నాకర్, సంయుక్త కలెక్టర్ టి.ఎస్.చేతన్, పెనుకొండ సబ్ కలెక్టర్ కార్తీక్‌లు పరిశీలించారు.

# తిరుమల సమాచారం



## పద్మావతి అమ్మవారికి రూ.2.5కోట్లు విలువైన

# బంగారుకాసుల మాల

## శాస్త్రోక్తంగా శ్రీవారి నుండి దేవేరికి సారె

**తిరుమల,నవంబర్ 18ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి పట్టపురాణి తిరుచానూరులో కొలువైన పద్మావతిఅమ్మవారి కార్తీకబ్రహ్మోత్సవాల్లో చివరిదైన పంచమీతీర్థంకు తిరుమల ఆలయం నుండి శాస్త్రోక్తంగా సారే తిరుచానూరుకు తీసుకెళ్ళారు. శ్రీవారి ఆలయం నుండి 2.5కోట్లు రూపాయలు విలువైన 5కిలోల బరువు ఉన్న కాసులమాల,యజ్ఞోపవీతం అమ్మవారికి కానుకగా సమర్పించారు. కార్తీకమాసంలో తిరుచానూరు పద్మావతి అమ్మవారికి అంగరంగవైభవంగా జరిగే తొమ్మిది రోజుల బ్రహ్మోత్సవాల్లో చివరిఘట్టమైన పంచమీతీర్థం ఉత్సవానికి దేవదేవుడు వేంకటేశ్వరుని నుండి సారే తీసుకెళ్ళడం సంప్రదాయం. ఇదే ఆనవాయితీని కొనసాగిస్తూ శనివారం వేకువజామున 2.30గంటల నుండి నామకోపు, శ్రీచూర్ణం, కస్తూరిపసుపు,పచ్చాకు, గడ్డకర్పూరం, గంధం పొడి, కుంకుమ, కిచిలి గడ్డ తదితర సుగంధద్రవ్యాలు కలగలిపిన పరిమళాన్ని విమానప్రాకారంలో ఊరేగింపు చేశారు. అనంతరం శ్రీవారి వక్షస్థల లక్ష్మిఅమ్మవారికి ఏకాంతంగా తిరుమంజనం నిర్వహించారు. ఉదయం 4.30గంటలకు తిరుమల ఆలయం నుండి పసుపు, కుంకుమ, ప్రసాదాలు, తులసి, వస్త్రాలు, ఆభరణాలతో సారేను ఏనుగు లపై ఆలయ నాలుగు మాఢ వీధుల్లో ఊరేగించి కాలినడకన భక్తితో తిరుమల నుండి తిరుపతి అలిపిరి వద్దకు తీసుకెళ్ళారు. ఊరేగింపుగా తిరుపతి నగరవీ ధుల్లో నుండి తిరుచానూరుకుచేర్చారు. అక్కడ సారేను టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి జెఇఒ వీరబ్రహ్మంకు అందజేశారు. పద్మ పుష్కరిణిలో పద్మావతిఅమ్మవారికి సారే సమర్పించారు. ఈ కార్యక్రమంలో పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్‌స్వామి, టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి దంపతులు, ఢిల్లీ స్థానిక ఆలయాల సలహామండలి ఛైర్‌పర్సన్ వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, అర్చకులు, విఎస్ఒ నందకిశోర్ పాల్గొన్నారు.



# సిరులతల్లికి స్నపనతిరుమంజనం

## వేడుకగా జరిగిన పద్మావతి పంచమీతీర్థం

**తిరుపతి,నవంబర్ 18ప్రభాతవార్తప్రతినిధి:** అమ్మలగన్నఅమ్మ అలిమేలుమంగమ్మకు కార్తీక బ్రహ్మోత్సవాల్లో చివరిఘట్టమైన పంచమీతీర్థం ఉత్సవానికిముందు శనివారం ఉదయం విశేషంగా స్నపన తిరుమంజనం నిర్వహించారు. పంచమీతీర్థం మండపంలో మండపం వద్ద ఒక టన్ను పుష్పాలతో ఏర్పాటుచేసిన మండపం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. పంచమీ తీర్థం మండపంలో అమ్మవారి ఉత్సవ మూర్తికి, చక్రత్తాళ్వార్‌కు పాలు,పెరుగు, తేనే, కొబ్బరినీళ్ళు, పసుపు, చందనంతో వేడుకగా విశేష స్నపనతిరుమంజనం నిర్వహించారు. అమ్మవారికి అలంకరించిన పచ్చచామంతులు, యాలకులు,ఆఫ్రికన్ గ్రేప్స్,ఎరుపు, పసుపు రోజాలు, వట్టివేరు,తులసిమాలలు, కిరీటాలు భక్తులకు కనువిందుచేశాయి. పద్మావతి అమ్మవారు జన్మించిన పంచమితిథిని పురస్కరించుకుని అశేషభక్త జనవాహిని పద్మపుష్కరిణిలో మధ్యాహ్నం 12గంటల నుండి 12.10గంటల వరకు పంచమీతీర్థంవేడుకగా జరిగింది. చక్రత్తాళ్వార్‌తోబాటు భక్తులు పెద్దసంఖ్యలో పుణ్యస్నానాలాచరించారు. ఈ ఘట్టం ప్రశాంతంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి దంపతులు, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి దంపతులు, చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, జెఇఒలు సదా భార్గవి, వీరబ్రహ్మం, టిటిడి సివిఎస్ఒ నరసింహాకిశోర్, తిరుపతిజిల్లా ఎస్‌పి పి.పరమేశ్వరరెడ్డి, బోర్డుసభ్యులు, ఎస్వీబిసి సిఇఒ షణ్ముఖ కుమార్, టిటిడి సిఇ నాగేశ్వరరావు, డిప్యూటీ ఇఒలు గోవిందరాజన్, లోకనాథం,భక్తులు పాల్గొన్నారు.అత్యంత పటిష్ట భద్రత నడుమ పక్కా ప్రణాళికలతో భక్తులకు చిన్నపాటి అసౌకర్యం కలగకుండా ప్రశాంతంగా ముగించారు.



# పటిష్ట ప్రణాళికలు...భక్తుల సహకారం

## పోలీసుల సంయమనంతో పంచమీతీర్థం ప్రశాంతం

**తిరుపతి,నవంబర్ 18ప్రభాతవార్తప్రతినిధి:** వేలాదిగా తరలివచ్చిన అశేషభక్తులు, సుమారు 12-14గంటలపైగా పటిష్టప్రణాళికలు....భారీ పోలీసు బందోబస్తు....వెరసి భక్తుల సహకారంతో తిరుచానూరు పద్మావతిఅమ్మవారి పంచమీతీర్థం పుణ్యస్నానాలు ప్రశాంతంగా ముగిశాయి. సరిగ్గా మధ్యాహ్నం 12-12.10 గంటల మధ్య తిరుచానూరులోని పవిత్రమైన పద్మపుష్కరిణిలో చక్రత్తాళ్వార్‌తో బాటు ఆలయ అర్చకులు, భక్తులు ఒక్కసారిగా పుణ్యస్నానాలాచరించేలా చూడటంలో తిరుపతి జిల్లా పోలీసు యంత్రాంగం, టిటిడి విజిలెన్స్ సిబ్బంది పనితీరు అభినందనీయం. తొమ్మిదిరోజుల అమ్మవారి బ్రహ్మోత్సవాలు శనివారం మధ్యాహ్నం ప్రశాంతంగా ముగియడంతో అందరూ సంతృప్తి చెందారు. ఎక్కడా ఎలాంటి చిన్న ఇబ్బందులు కలగకుండా అవాంఛనీయ ఘటనలు తలెత్తకుండా భద్రతా ఏర్పాట్లను తిరుపతి జిల్లా ఎస్‌పి పరమేశ్వరరెడ్డి, టిటిడి సివిఎస్ఒ నరసింహాకిశోర్, తిరుపతి అదనపు ఎస్పీలు కులశేఖర్, విమలకుమారి, డిఎస్పీలు, సిఐలు భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ప్రశాంతంగా క్యూలైన్ల నిర్వహణ, పుష్కరిణాలో పవిత్ర పుణ్యస్నానాలాచరించేలా చూశారు. అమ్మవారి పంచమీతీర్థంకు అశేషంగా భక్తులు విచ్చేస్తారని ముందుగానే ఊహించిన పోలీసులు హోల్డింగ్ పాయింట్లు ఏర్పాటు చేసి నేరుగా అక్కడ నుండి పుణ్యస్నానం ఆచరించడానికి పంపారు.అనంతరం బయటకు వెళ్లేలా సాఫీగా ప్రవేశ నిష్క్రమణ మార్గాలు నిర్వహించారు. ప్రశాంతంగా సుమారు1.50లక్షలమంది భకులుపుణ్యస్నానాలాచరించినట్లు టిటిడి అంచనా.

# దేశంలోనే నం.1 ఐఐటిగా తిరుపతి: డైరెక్టర్ సత్యనారాయణ

**ఏర్పేడు(శ్రీకాళహస్తిరూరల్), నవంబర్ 18 ప్రభాతవార్త:** తిరుపతి ఐఐటి ఏర్పేడులో శనివారం ఓపెన్ స్కూల్‌డేను నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ యూనిట్,ఉల్లాస్ ట్రస్టు సహకారంతో ఐఐటిలో ఈ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ ప్రొఫెసర్ సత్యనారాయణ మాట్లాడుతూ తిరుపతి పేరుతో వచ్చిన ఈ ఐఐటి విద్యార్థులను జాతీయ స్థాయిలో తీర్చి దిద్ది దేశంలోనే నెంబర్ వన్ ఐఐటిగా తీర్చి దిద్దటమే లక్ష్యంగా పనిచేస్తుందని వివరించారు. శనివారం ఐఐటిలో ఏర్పాటు చేసిన ఓపెన్‌డే స్కూల్ కార్యక్రమాలకు ఆయనముఖ్య అతిథిగా హాజరయ్యారు. తిరుపతి ఐఐటిని భారత దేశంలోనే' నెంబర్ వన్‌గా తీర్చి దిద్దుటకు చర్యలు తీసుకుంటున్నామని, దుస్సాధ్యాలను సుస్సాధ్యాలు చేయటమే లక్ష్యంగా' పని చేస్తున్నామని తెలిపారు.అందుకు ఐఐటి ప్రణాళికలను రూపొందించుకొని ఆచరిస్తుందని వివరించారు.

**విద్యలో పోటీ తత్వం పెంచుకోవాలి: గోల్ సాధించాలి:** తిరుపతి ఐఐటి సామాజిక కార్యక్రమాలతో పాటు విద్యార్థులను ఐఐటికి సంబంధించి అవగాహన, రాబోవు రోజుల్లో విద్యలో పోటీ తత్వాన్ని పెంపొందించుటకు ఐఐటి వినూత్న ప్రయోగాన్ని చేపట్టింది.ఈ నేపథ్యంలో ఐఐటికిసంబంధించి విద్యార్థిదశ నుంచి ఉత్సాహం పెంపొందించుటకు ప్రయత్ని స్తున్నారు. విద్యార్థి వ్యవహారాల డీన్ ప్రొఫెసర్ ఎన్ఎస్ మూర్తి,ఎన్ఎస్ఎస్ ఫ్యాకల్టీ సలహాదారు దేబాశిష్ల్ మోండల్,ప్రోగ్రాంఆఫీసర్ మహేష్‌కుమార్ సారథ్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమాలకు ముఖ్యవక్తగా డైరెక్టర్ కె.ఎన్.సత్యనారాయణ హాజరై ప్రసంగించారు. విద్యలో పోటీతత్వాన్ని పెంచుకొని నెంబర్‌వన్‌గా నిలవాలన్నారు.

**వివిధ పాఠశాలల నుంచి విద్యార్థులు:** ఏర్పేడులోని తిరుపతి ఐఐటిలో ఏర్పాటు చేసిన ఓపెన్ స్కూల్ డేకార్యక్రమాలకు శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని వివిధ పాఠశాలల నుంచి సుమారు 250మందికి పైగా విద్యార్థులు, ఉపాధ్యాయులు హాజరయ్యారు.విద్యార్థులకు ఎన్ఎస్ఎస్ సిబ్బంది ఐఐటిలో సదుపాయాలను వివరిస్తూ ఇక్కడి విద్యావిధానం,రీసెర్చ్ తిలకింపజేసారు. కార్యక్రమాలు ఉల్లాస్ ట్రస్టు కేరీర్ గైడెన్స్ సెషన్‌తో ప్రారంభమైంది.ఈ సెషన్‌లో వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు అధ్యాపకులతో చర్చించారు.స్వల్పకాల వ్యవధిలో తిరుపతి ఐఐటి సాధించిన ప్రగతి ని అడిగి తెలుసుకున్నారు.పిజిక్స్,కెమిస్ట్రీ విభాగాలు వివిధ సైన్స్ ప్రయోగాలను ప్రదర్శించి విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా డైరెక్టర్ ప్రొఫెసర్ సత్యనారాయణ మాట్లాడుతూ తిరుపతి పేరుతో వచ్చిన ఈ ఐఐటి విద్యార్థులను జాతీయ స్థాయిలో తీర్చి దిద్ది దేశంలోనే నెంబర్ వన్ ఐఐటిగా తీర్చి దిద్దటమే లక్ష్యంగా పని చేస్తుందని వివరించారు.విద్యార్థులు తమ కలలను సాకారం చేసుకోవటానికి ఐఐటి ఎంతో దోహదపడుతుందని విద్యార్థులు పోటీ తత్వాన్ని పెంపొందించుకొని పోటీ పరీక్షల్లో విజయం సాధిస్తే ఇక్కడ చేరటం సులభమన్నారు.ఈ ఐఐటిలో అత్యాధునిక సౌకర్యాలు కల్పించబడ్డాయన్నారు.విద్యార్థులు తమ కలలను సాకారం చేసుకోనుటకు కేంద్ర ప్రభుత్వం ఇక్కడ ఓ చక్కటి అవకాశం కల్పించారన్నారు.మన ప్రాంతం విద్యార్థులు విజ్ఞానంలో ఎవ్వరికి తీసి పోరని అయితే ఎపోటీ తత్వంతో ఏదైనా సాధించవచ్చునన్నారు.ఈ సందర్భంగా ఆయన మహాత్మా గాంధీ పట్టుదలను వివరించారు.నేడు అమెరికాలో అందిస్తున్న విజ్ఞానం అంతా మన వాళ్లే అని గుర్తించాలన్నారు.ఎన్ఎస్ఎస్ యూనిట్, ఉల్లాస్ ట్రస్టు సంయుక్త కార్యక్రమాలను సత్యనారాయణ అభినందించారు.

## ఐఐటిలో ఓపెన్ స్కూల్ డే: విశేష సంఖ్యలో విద్యార్థులు



సమావేశంలో మాట్లాడుతున్న ఐఐటి డైరెక్టర్ సత్యనారాయణ

## పలాస రైల్వే స్టేషన్ వద్ద విషాదం

# రైలు కింద పడి ప్రేమికుల ఆత్మహత్య

**శ్రీకాకుళం, నవంబర్ 18 ప్రభాతవార్త ప్రతినిధి:** పలాస రైల్వేస్టేషన్ వద్ద విషాదం చోటు చేసుకుంది. గూడ్సు రైలు కింది పడి ప్రేమికులు ఆత్మహత్య చేసుకున్నారు. ప్రేమికులను పశ్చిమ బెంగాల్ రాష్ట్రం డార్జిలింగ్ ప్రాంతానికి చెందిన షేరింగ్ తాషి సెప్రా, రంజనారాయ్‌గా పోలీసులు గుర్తించారు. ఇద్దరు ప్రేమికులు శుక్రవారం రాత్రి గూడ్సు రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నారు. పలాస రైల్వే పోలీసుల కథనం ప్రకారం వివరాలిలా ఉన్నాయి. పశ్చిమ బెంగాల్ రాష్ట్రం డార్జిలింగ్ ప్రాంతానికి చెందిన షేరింగ్ తాషి సెప్రా, రంజనా రాయ్ పలాస రైల్వే స్టేషన్ మూడో ప్లాట్‌ఫాంపై చాలా సేపు వేచి ఉన్నారు. అనంతరం శుక్రవారంరాత్రి గంటల సమయంలో విశాఖపట్నం నుంచి పలాస వైపు వస్తున్న గూడ్సు రైలు కింద ఇద్దరు ప్రేమికులు తలపెట్టి ఆత్మహత్యకు పాల్పడ్డారు.

మృతదేహాలు గూడ్సు రైలు పక్కన పడి ఉండడాన్ని చూసిన కొంత మంది రైల్వేపోలీసులకు సమాచారం అందించారు. మృతులు ఎక్కడ నుంచి వచ్చారు? ఏ ప్రాంతానికి చెందిన వారు? ఎందుకు ఆత్మహా త్యకు పాల్పడ్డారు తదితర అంశాలపై పోలీసులు ఆరా తీశారు. చివరకు మృతుల లగేజ్ పరిశీలిం చినప్పుడు వారి ఆధార్ కార్డు ఆధారంగా పశ్చిమ బెంగాల్ రాష్ట్రం డార్జిలింగ్ ప్రాంతానికి చెందిన వారిగా గుర్తించారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం పలాసప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై షరీఫ్ తెలిపారు.

## పసిడి పతకాలను సాధించిన వారిని అభినందించిన సిఎస్



ఆసియా రోలర్ స్కేటింగ్‌లో పసిడి పతకాలను సాధించిన పి,చైత్రదీపిక, కె.కైవల్యలను అభినందిస్తున్న సీఎస్ జవహార్‌రెడ్డి

**విజయవాడ,నవంబరు18,ప్రభాతవార్తప్రతినిధి:** ఆసియా రోలర్ స్కేటింగ్‌లో పసిడి పతకాలను సాధించిన పి,చైత్రదీపిక, కె.కైవల్యలు శనివారం విజయవాడలో ప్రభుత్వ ప్రధానకార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డిని ఆయన మజిలీ కార్యాలయంలో కలుసుకున్నారు.ఇటీవల బీజింగ్‌లో జరిగిన 19వ ఆసియా రోలర్ స్కేటింగ్ చాంఫి యన్‌షిప్‌లో బంగారు పతకాలను సాధించారు. సీఎం జగన్ ఇప్పటికే ప్రశంసించి. వారు ఈ క్రీడలో రాణించడానికి ప్రభుత్వం అండగా ఉంటుందని, కొన్ని క్రీడాప్రోత్సహకాలను అందిస్తోందని వెల్లడించారు.ఈ నేపథ్యంలో వారు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవ హార్‌రెడ్డిని కలుసుకున్నారు. తాము రోలర్ స్కే టింగ్‌లో సాధించిన బంగారు పతకాలు,ప్రశంసాపత్రాలను ఆయనకు చూపించారు.ఈ సందర్భంగా సీఎం జగన్ సహకారంతో ప్రభుత్వం వారు ఈ క్రీడలో రాణించడానికి మరింత సహకారం అందిస్తుందని సిఎస్ డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి తెలిపారు.

# ఘనంగా కృష్ణవేణి సంగీత నీరాజనం నిర్వహిద్దాం

## కేంద్ర పర్యాటక శాఖ కార్యదర్శి విద్యావతి

**విజయవాడ, నవంబరు 18, ప్రభాతవార్త:** కేంద్ర పర్యాటక సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో డిసెంబర్ 10 నుండి 12 వరకు విజయ వాడలో నిర్వహించనున్న కృష్ణవేణి సంగీత నీరాజనం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించేలా రాష్ట్ర ప్రభుత్వం పూర్తి సహాయ సహకారాలందించాలని కేంద్ర పర్యాటక శాఖ కార్యదర్శి వి విద్యావతి కోరారు. నగరంలోని ఓ హోటల్‌లో రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ ముఖ్యకార్యదర్శి రజిత్ భార్గవ్, జిల్లా కలెక్టర్ ఎస్ ఢిల్లీరావు, సబ్ కలెక్టర్ అధితి సింగ్,మున్సిపల్ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, తదితర ఉన్నతాధికారులతో కలిసి ఈ కార్యక్రమానికి చేస్తున్న ఏర్పాట్లపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యావతి మాట్లాడుతూ సంస్కృతి సంప్రదాయాల్లో తెలుగు భాష గొప్పదనాన్ని వారసత్వాన్ని చాటి చెప్పడానికి పురాతన కళలైన హరికథ, నామసంకీర్తనలపై ప్రజల దృష్టి పునరుద్దరించేలా ఈ కార్యక్రమం నిర్వహించాలని కేంద్ర ప్రభు త్వం నిర్ణయించిందన్నారు. ఇందులో భాగంగా ఆంధ్రప్రదేశ్‌లో జీవం పోసుకున్న కర్ణాటక సంగీతాన్ని సంగీత నీరాజనం ద్వారా తెలుగువారికి చాటి చెప్పేందుకు నిష్ణాతులైన కర్ణాటక సంగీత విద్వాంసులు, కళాకారులతోదాదాపు 30 మంది గురువులు, వారి శిష్యబృందం సంగీత ఉత్సవాలను పండుగ వాతావరణం తలపించేలా నిర్వహిస్తామన్నారు. సంగీత వాయిద్య ప్రదర్శనలతో పాటు తెలుగు వారి వంటకాలతో ఫుడ్‌కోర్డులను రాష్ట్రంలో పేరెన్నిగన్న కలంకారి, ఉప్పాడ, వెంకటగిరి, గద్వాల్, పోచంపల్లి, మంగళగిరి వంటి సంప్రదాయక చేనేత ఉత్పత్తుల ప్రదర్శనలు కూడా ఏర్పాటు చేస్తామన్నారు. తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రం, బెరంపార్క్, దుర్గాఘాట్లు వేదకలుగా వుంటాయన్నారు. విజయవాడతో పాటు విజయనగరం, బొబ్బిలి, విశాఖపట్నం, సామర్లకోట, రాజమండ్రి, ఏలూరు, ఒంగోలు, కర్నూలు నగరల్లో కృష్ణవేణి సంగీత నీరాజనం నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమం ప్రజలందరికి చేరువయ్యేలా పలు ప్రసార మాద్యమాల ద్వారా తెలియజేయాలన్నారు. రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ ముఖ్య కార్యదర్శి రజిత్ భార్గవ మాట్లాడుతూ తెలుగు సంస్కృతి సంప్రదాయాలను కాపాడేందుకు రాష్ట్ర ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుందన్నారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నందుకు కేంద్ర ప్రభుత్వానికి ఆయన అభినందనలు తెలిపారు. 700 సీట్ల సామర్థ్యమున్న తుమ్మలపల్లి కళాక్షేత్రం సంగీత నీరాజనానికి అనువుగా వుంటుందన్నారు. అలాగే బెరంపార్కు, దుర్గాఘాట్లలో నిర్వహించే కార్యక్రమాలు కనువిందు చేస్తాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున అన్ని శాఖల అధికారులు పూర్తి సహాయ సహకారాలందిస్తామన్నారు. అనంతరం కేంద్ర పర్యాటక శాఖ కార్యదర్శి వి విద్యావతి ఇంద్రకీలాద్రి చేరుకుని అక్కడ దుర్గమ్మను దర్శించుకున్నారు. తదుపరి సంగీత నీరాజనం నిర్వహించే తుమ్మలపల్లి కళాక్షేత్రం, బెరంపార్కు, దుర్గాఘాట్లను పరిశీలించారు. సమావేశంలో పర్యాటక శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



కేంద్ర పర్యాటక శాఖ కార్యదర్శి వి విద్యావతికి మెమొంటో అందజేస్తున్న రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ ముఖ్యకార్యదర్శి రజిత్ భార్గవ, కలెక్టర్ ఢిల్లీరావు, సబ్‌కలెక్టర్ అధితిసింగ్

'గత ఏడాది మిరప, పత్తి పంటలు బాగా పండాయి. మాకు పని కూడా దొరికింది. అయితే ఈ సారి వర్షాలు లేక పంటలు వేయలేదు. మాకు పనుల్లేవు. బేల్దారి పని కోసం హైదరాబాద్ వచ్చాం. సంక్రాంతి వరకూ ఈ సారికి అంతే. నేను,నా భార్యకూడా వచ్చేశాం. పిల్లలు మాత్రం మా పెద్దోళ్లతో ఉన్నారు. పొట్ట గడుపుకోవడానికి వలస తప్పడం లేదు. కృష్ణా జిల్లా ఏకొండూరు మండలం మాధవరంగ్రామానికి చెందిన అర్జునుడు. 8,6 తరగతులు చదువుతున్న వారిపిల్లలు ఊళ్లో ఉండగా, తల్లిదండ్రులు మాత్రం పనుల కోసం హైదరాబాద్ వలస వెళ్లారు. ఈవిధంగా ఆ గ్రామం నుండి సుమారు 20కుటుంబాల వారు ప్రస్తుతం హైదరాబాద్‌లో పనిచేసుకుంటున్నారు. "వర్షాభావ పరిస్థితులతో మా ప్రాంతంలో కరవు విలయ తాండవం చేస్తోంది. చుక్కనీరు లేక నేలనెర్రెల ఇచ్చి పంటలు ఎండిపోతున్నాయి. పొలాలు బీలువారి, మొక్కలు జీవంకోల్పోయి ఎండిపోయాయి. ఉరవకొండ మండలం పేక్షానిపల్లి వివిధ పంట సాగుకు పెట్టిందిపేరు. సుమారు 2వేల ఎకరాల్లో మిరప, వేరుశనగ, వరి, మొక్కజొన్నతో పాటు, అనేక పంటలు వేశాం. విత్తు నాటింది మొదలు మాకు వరుణుడు చుక్కలు చూపించాడు. ఖర్చు తడిసి మోపెడై ఆర్థికభారం పెరిగినాపంటలకు తడులు అందలేదు. చేసేదేమీ లేక చాలామంది రైతులు ఎండిన పంటలను తొలగించారని రైతు వెంకటేశ్వరావు కన్నీటి పర్యాంతమయ్యారు. ఇవన్నీ ఆంధ్రప్రదేశ్‌లోని వివిధప్రాంతాల్లో కరవు పరిస్థితుల తీవ్రను చూపుతున్నాయి. ఉపాధి దొరక్కపోవడంతో వర్షాభావ మండలాలనుండి పలువురు దూరప్రాంతాలకు వలసవెళుతున్నారు. తగినన్ని వానలులేక రాష్ట్రంలోని వివిధప్రాంతాల్లో వ్యవసాయ కార్యకలాపాలు నిలిచిపోయాయి. రైతులు అవస్థలు పడుతున్నారు. ఇదే పరిస్థితి రబీసాగకు కూడా తప్పడంలేదు. ఇక తెలంగాణ విషయానికివస్తే అంతతీవ్రంగా లేకున్నా, వర్షాభావ పరిస్థితులు మాత్రంసాగుపై చూపుతోంది. పరిస్థితి ఒక్కవానాకాలనికే కాకుండా ప్రధానంగా యాసంగి సీజనులోకూడా సాగునీటిసమస్య తీవ్ర రూపందాల్చే పరిస్థితులు తప్పడం లేదు.

# ఆంధ్రప్రదేశ్‌లో సాగీసాగని సాగు

**సిహెచ్ వి వి రఘుబాబు**

అన్నదాతలకు వర్షాలు సహకరించడం లేదు. వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో తెలుగు రాష్ట్రాల్లో ఈ సారి సాగు సంక్షోభం తలెత్తే ప్రమాదం ఏర్పడింది. ఆంధ్రప్రదేశ్‌లో ఖరీఫ్ సీజనులో కరవు పరిస్థితులు నెలకొనగా, రబీలోనూ ఇదే పరిస్థితులు తప్పడం లేదు. అలాగే తెలంగాణలో రిజర్వాయర్లలో నీటి నిల్వలు లేక వానాకాలం (ఖరీఫ్)సాగు ఒకింత దెబ్బతినగా, ప్రస్తుత యాసంగి (రబీ)సాగుకు కూడా నీటి సమస్య ఉత్పన్నమవుతోంది. ఖరీఫ్ సీజనులో ఆశించిన వర్షాలు కురియకపోవడంతో ఆంధ్రప్రదేశ్,తెలంగాణ రాష్ట్రాల్లోని రిజర్వాయర్లలో నీటిమట్టాలు గణనీయంగా తగ్గిపోయాయి. వర్షాభావ పరిస్థితులతో ఆంధ్రప్రదేశ్‌లో పలుజిల్లాల్లో కరవు పరిస్థితులు ఏర్పడ్డాయి. నైరుతితో పాటు, ఈశాన్య రుతుపవనాలు కూడా ఆశాజనకంగా లేకపోవడంతో దేశవ్యాప్తంగాతో పాటు, తెలుగు రాష్ట్రాల్లోనూ వర్షాభావ పరిస్థితులు ఏర్పడ్డాయి. ఆంధ్రప్రదేశ్‌లో అధికారిక లెక్క ప్రకారం 17 జిల్లాల్లో లోటు వర్షపాతం నమోదైంది. కేవలం 9జిల్లాల్లో మాత్రమే సగటు వర్షపాతానికి చేరువలో కనిపిస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా 742.22 మిల్లీ మీటర్ల వర్షం కురియాల్సి ఉండగా, ఈ సారి కేవలం 501.57 మిల్లీ మీటర్ల వర్షపాతంతో 32.42శాతం లోటు వర్షపాతం నమోదైంది. 2018 తర్వాత గడచిన ఐదేళ్లలో ఇలాంటి పరిస్థితి ఇదే తొలిసారి. అంతకు ముందు వరుసగా 2015 నుండి 2018 వరకూ యేటా కరవు సమస్య ఉండేది. ఈసారి లోటు వర్షపాతం మూడో వంతు ఉండటంతో సమస్య తీవ్రంగా కనిపిస్తోంది. దీంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అక్టోబరు 31 రాత్రి 103 మండలాల్లో కరవు సమస్య ఉన్నట్లు ప్రకటించింది. 80 మండలాల్లో తీవ్రమైన, మరో 23 మండలాల్లో ఓ మోస్తరు కరవు ఉందంటూ గెజిట్ నోటిఫికేషన్‌లో పేర్కొంది. కర్నూలు జిల్లాలో 22, నంద్యాలలో 5, అనంతపురంలో 28, సత్యసాయిలో 7,అన్నమయ్యలో 2, చిత్తూరు జిల్లాలో 2 మండలాలను తీవ్ర కరవు మండలాలుగా గుర్తించింది. వాటితో పాటు, ఎన్టీఆర్ జిల్లాలో 2, కర్నూలులో 2, నంద్యాలలో 1, అన్నమయ్యలో 2, చిత్తూరులో 2, సత్యసాయి జిల్లాలో 14 మండలాలను ఒక మోస్తరు కరవు మండలాలు ఉన్నాయి. దీంతో రాష్ట్రంలో ఖరీఫ్‌లో 72 లక్షలకు పైగా ఎకరాల్లో వివిధ పంటలు సాగు చేయాల్సి ఉండగా, సుమారు 25 లక్షల ఎకరాల్లో సాగు ముందుకు సాగలేదు. గ్రామీణ ప్రాంతాల్లో తాగు నీటి కొరత, కొన్ని ప్రాంతాల్లో సాగు నీటి సరఫరా సమస్య ఏర్పడుతోంది. పత్తి, పొగాకు, మిరప వంటి పంటలు ఎండిపోయాయి. కృష్ణా డెల్టాలో వరి సాగుదారులకు నీటి కష్టాలు తప్పలేదు. ముఖ్యంగా కృష్ణా, బాపట్ల జిల్లాల్లో ఈ సమస్య ఎక్కువగా



ఉంది. వరి పొలాలు బీటలు వారడంతో ఏలూరు, పల్నాడు జిల్లాల్లో కూడా రైతుల్లో ఆందోళన నెలకొంది. కరవు కారణంగా సాగు లేక, ఉపాధి లభించక కూలీలు వలస వెళ్లాల్సి వస్తోంది. రాయలసీమలో ప్రధాన పంట వేరుశెనగ వర్షాభావంతో లక్షలాది ఎకరాల్లో సాగు తగ్గింది. ఇక ప్రస్తుత రబీ విషయానికి వస్తే రాష్ట్రంలో 23 లక్షల ఎకరాల్లో సాగు చేయాలనే లక్ష్యానికి ఇప్పటి వరకూ 12 శాతం మేర 2,68,177 ఎకరాల్లో వివిధ పంటలు సాగయ్యాయి. గత ఏడాది ఇదే సమయానికి 3,22,947 ఎకరాల్లో సాగైంది. కరవు నేపథ్యంలో ఈ రబీలో వేరుశెనగ, వరి తదితర పంటల సాగు విస్తీర్ణం తగ్గుతుందని అంచనా. ఇక తెలంగాణలో ఆశించిన స్థాయిలో వర్షాలు లేక దాని ప్రభావం వానాకాలం, యాసంగి సాగుపై తీవ్రంగా చూపుతోంది. ప్రధానంగా కృష్ణా నదికి వరదలు రాకపోవడంతో నాగార్జున సాగర్ పరిధిలో పంటల సాగుకు తీవ్ర అవాంతరాలు ఏర్పడ్డాయి. సాగర్‌లో నీరు డెడ్ స్టోరేజీకి చేరడంతో ఎడమ కాలువ పరిధిలోని ఆయకట్టుకు వానాకాలం పంటకు నీటిని అందించలేకపోయారు. ఈ యాసంగిలో కూడా పంటలకు సాగు నీటిని ఇచ్చే పరిస్థితి కన్పించడం లేదు. సాగర్ లెఫ్ట్ కెనాల్ కింద నల్లగొండ, సూర్యాపేట్, భువనగిరి, ఖమ్మం, కొత్తగూడెం జిల్లాలలోని సుమారు 10.40 లక్షల ఎకరాలకు సాగు నీటిని అందించాల్సి ఉంది. అయితే కృష్ణా బేసిన్‌లో వర్షాభావ పరిస్థితులు నెలకొనడంతో పాటు, ఎగువ నుండి వరద నీరు సైతం రాకపోవడంతో రిజర్వాయర్‌లో నీరు డెడ్ స్టోరేజీకి చేరింది. కాగా ఎనిమిది సంవత్సరాలుగా ప్రతీ సీజనులో సాగర్ ఆయకట్టు పరిధిలోని పంటలకు రెండు పంటలకు నీటిని విడుదల చేస్తున్నారు. ఈ ఏడాది అగస్టు, సెప్టెంబరులో తుపానులు, వాయుగుండాల ప్రభావంతో సాగర్‌లోకి నీరు చేరితే మొదటి జోన్ కైనా సాగు నీటిని విడుదల చేయవచ్చని భావించినా సాగర్‌లోకి చుక్క నీరు చేరలేదు. దీంతో ఉమ్మడి ఖమ్మం, నల్లగొండ జిల్లాల్లో దాదాపు 4.10 లక్షల ఎకరాలు పడావు పడ్డాయి. ఇందులో నల్లగొండ, సూర్యాపేట్ జిల్లాల్లో 2.10 లక్షల ఎకరాలు, ఖమ్మం జిల్లాలో మరో 2లక్షల ఎకరాల్లో ఏ పంటలూ సాగు కాలేదు. ఈ యాసంగి సీజనులో కూడా సాగర్ కింద ఆయకట్టుకు సాగుకు నీటిని ఇచ్చే అవకాశం కనిపించడం లేదు. సాగర్‌తోపాటు, మేడిగడ్డ ప్రాజెక్టు పిల్లర్లు దెబ్బతినడంతో రిజర్వాయర్‌లోని నీరంతటినీ వదలివేశారు. అసలే వర్షాభావ పరిస్థితుల్లో రిజర్వాయర్‌లోకి నీటిమట్టం ఆశాజనకంగా లేకపోగా, ఉన్ననీటిని కూడా వృధాగా వదిలివేయడంతో దీనికింద ఆయకట్టుకు యాసంగిలో సాగునీటి సమస్య ఎదుర్కోవాల్సి ఉంటుంది. ఈ పరిస్థితుల్లో తెలుగు రాష్ట్రాల్లో వరి పంట సాగు కన్నా ఇతర పంటలే వేస్తేనే మంచిదని ప్రభుత్వాలు భావిస్తున్నాయి. వరి సాగుకు నీరు, ఖర్చులు, ఎరువులు, పురుగు మందులు తదితర వాటికి కింద ఎక్కువ ఖర్చు చేయాల్సిన అవసరం ఉందని, అదే కూరగాయలు, వాణిజ్య పంటల సాగు అయితే అవన్నీ మిగులుతాయనేది శాస్త్రవేత్తల సూచన. ఎకరంలో వరి సాగుకు అవసరమయ్యే నీటితో సీతాఫలం పంటను 7.50 ఎకరాల్లో వేయవచ్చు. ఈ సాగుకు ఎకరానికి రూ.57,900 ఖర్చవుతుండగా, 65 నుండి 75 క్వింటాళ్ల వరకూ దిగుబడి వస్తుంది. ఎకరానికి రూ.2.80 లక్షల ఆదాయం వస్తుంది. దీంతో ఖర్చులు పోను నికర ఆదాయం రైతుకు ఎకరానికి రూ.2.20 లక్షల వరకూ మిగులుతుంది. అదే వరి సాగు చేస్తే ఎకరానికి నికరఆదాయం రూ.12,500 మాత్రమే వస్తుంది. అంతేకాకుండా వరిసాగుకు ఎకరానికి రోజుకు 60 వేల లీటర్ల నీరు అవసరం ఉండగా, రూ.25వేల వరకూ సాగు ఖర్చవుతుంది. అలాగే పత్తి సాగుకు ఎకరానికి రోజుకు 28 వేల లీటర్ల మేర నీరు అవసరం ఉం దగా, ఎకరానికి రూ.30 వేలు ఖర్చువుతుంది. నికర ఆదాయం రూ.14 వేలు రైతుకు మిగులుతుంది. అల్లం సాగుకు ఎకరానికి రోజుకు 32 వేల లీటర్ల నీరు కావాల్సి ఉండగా, సాగు వ్యయం రూ.69 వేలు అవుతుండగా, ఖర్చులు పోను నికర ఆదాయం రూ.2,16,000 ఉంటుంది. బెండ సాగుకు ఎకరానికి 32 వేల లీటర్ల సాగు నీరు అవసరం ఉండగా, రూ.50 వేలు ఖర్చవుతుండగా, రూ. 1,03,000 నికర ఆదాయం లభిస్తుంది. ఈ విధంగా వర్షాభావ పరిస్థితుల్లో పండ్లు, కూరగాయలు, సుగంధ ద్రవ్యాలు వంటి ఏ ఇతర పంటలు తీసుకున్నా వరి పంట కన్నా తక్కువ నీటితో ఎక్కువ ఆదాయం సంపాదించవచ్చునేది వ్యవసాయ శాస్త్రవేత్తలు సూచిస్తున్నారు. ●

ఢిల్లీ

# నల్ల తెరలు..

**ఎ.వి.వి ప్రసాద్**

నగరాలపై నల్లతెరలు పరచుకొంటున్నాయి. కొన్ని చోట్ల అవి పట్టణాలకూ వ్యాపిస్తున్నాయి. నల్లటి పొగలు నలు దిశలా నర్తిస్తున్నాయి. అవి మాములు పొగలుకాదు. వాయుకాలుష్యం తీవ్రస్థాయికిచేరుతున్న పొగలు. స్వచ్ఛమైన గాలి అనేమాట పుస్తకాలలో చదువుకొనడానికి మాత్రమే పరిమితమైనదనిపిస్తోంది. గతవారం ఢిల్లీతోపాటు ముంబాయి, కోల్‌కతా కూడా వాయుకాలుష్యంతో ఉక్కిరిబిక్కిరయ్యాయి. దీపావళి తర్వాతైనా వాయుకాలుష్యం తగ్గవచ్చని భావించిన ఢిల్లీవాసుల ఆశలు అవిరయ్యాయి. గతవారం ఆరంభం నుంచే ఢిల్లీలో వాయు నాణ్యత సూచి (ఎక్యుఐ) 392 నుంచి 450 దాకా చేరిందంటే అక్కడి ప్రజలు ఎంత దుర్భరమైన జీవనం గడపవలసి వస్తున్నదో అర్థమవుతుంది. స్వచ్ఛమైన గాలికూడా కరవైతే మనుషులు గాని, ఇతర ప్రాణులుగాని ఎలా బతకగలవన్నదే ప్రస్తుతం మిలియన్ డాలర్ ప్రశ్న. ఢిల్లీలో ఏ ప్రాంతంలో చూసినా నల్లతెరలే. ఫలానా చోట మంచిగాలి దొరుకుతుందనే ఆశే లేదు. కృత్రిమంగా ఏ ఆక్సిజన్ ట్యూబులో పట్టుకొని తిరగడం వేరు, మంచి గాలి సహజంగా దొరికే చోట జీవించడం వేరు. కానీ ఢిల్లీలో అటువంటి వాతావరణమే కనిపించడం లేదంటే దేశరాజధాని పరిస్థితి ఎంత శోచనీయంగా ఉన్నదో తెలుస్తుంది. అక్కడి గాలిపీల్చితే రోజుకు పది సిగరెట్లు కాల్చడంతో సమానమని వైద్యులు అంటున్నారంటే పరిస్థితి ఎంతగా చేయిదాటిపోతున్నదో అర్థమవుతుంది. దీర్ఘకాలం ఆ గాలిని పీల్చితే ఊపిరితిత్తుల వ్యాధులు తప్పవని కూడా డాక్టర్లు అంటున్నారు. ఒస్విస్ కంపెనీ ఐక్యుఎయిర్ అంచనా ప్రకారం గతవారం అత్యంత కాలుష్యపూరిత నగరాలుగా ఢిల్లీ,ముంబయి, ఢాకా, లాహోర్ నిలిచాయి. తర్వాత స్థానాల్లోకోల్‌కతా, అహ్మదాబాద్, బెంగళూరు, చెన్నై,హైదరాబాద్ కూడా ఉన్నాయి. అయితే కొన్ని జాగ్రత్తలు తీసుకుంటే బెంగళూరు, హైదరాబాద్ కూడా ఉన్నాయి. అయితే కొన్ని జాగ్రత్తలు తీసుకుంటే బెంగళూరు, హైదరాబాద్‌వంటి నగరాల్లో పరిస్థితిని అదుపులోకి తేవచ్చు. కానీ ఢిల్లీ, ముంబయి నగరాలే ఎక్కువ ఆందోళన కలిగిస్తున్నాయి. ఢిల్లీలో వాయుకాలుష్యాన్ని భరించలేక శ్రీమతి సోనియాగాంధీ గతవారం గోవా వెళ్లారంటే ఎంత హృదయవిదారకరమైన పరిస్థితిలో ప్రజలు అల్లాడుతున్నారో స్పష్టమవుతుంది. వాయు నాణ్యత సూచి500–550 మధ్య ఉంటే ప్రజారోగ్యం అత్యంత ప్రమాదంలో పడిందనిచెప్పవచ్చు. అప్పటికే వివిధ వ్యాధులున్న వారికి ఇది మరింత సమస్యాత్మకం అవుతుంది. ముఖ్యంగా ఆస్మా వంటి దీర్ఘకాలిక రుగ్మతలతో బాధపడుతున్న వారికి ఈ వాయుకాలుష్యం ప్రాణాంతకమవుతుందని కూడా డాక్టర్లు చెబుతున్నారు.



వాహన కాలుష్యం

మనదేశంలోని మొదటి పదిప్రధాన నగరాలలో ఎక్యుఐ 100 నుంచి 450 దాకా ఉన్నదంటే ఆ ప్రాంతాలు ఇక వాసయోగ్యం కావనే భావించవలసివస్తుంది. హర్యానా, రాజస్థాన్, యుపి, పంజాబ్ రాష్ట్రాల్లో పంట వ్యర్థాల కాల్చివేతల కారణంగా ఢిల్లీ నగరం కాలుష్యంతో ఉక్కిరిబిక్కిరయిందనే విషయం కనుగొనడంతో సుప్రీంకోర్టు జోక్యం చేసుకొని ఆయాప్రభుత్వాలకు తక్షణ ఆదేశాలను జారీచేసింది. పంట వ్యర్థాల దహనాన్ని ఆపేందుకు కఠినచర్యలు తీసువాలనీ, అవసరమైతే కొన్ని ప్రోత్సాహకాలు ప్రకటించాలనీ సుప్రీంకోర్టు సూచించింది. దీపావళి రోజున ఢిల్లీలో బాణాసంచా కాల్చవద్దని కూడా హెచ్చరించింది. అయితే ఢిల్లీ ప్రభుత్వం ఈ నివారణ చర్యలలో సరైన విధంగా వ్యవహరించలేదనే విమర్శలు వస్తున్నాయి. రాజధానిలో వాహన కాలుష్యాన్ని తగ్గించడానికి ఎటువంటి చర్యలను తీసుకొంటున్నారో చెప్పాలని ఢిల్లీ ప్రభుత్వాన్ని సుప్రీంకోర్టు ప్రశ్నించింది. దానిపై ఢిల్లీ ప్రభుత్వం గతవారం ఒక నివేదిక సమర్పించింది గాని, సుప్రీంకోర్టు దానిపై పెదవి విరిచింది. ఇంతేనా?అని ప్రశ్నించింది. ఆ వెంటనే ఢిల్లీ ప్రభుత్వం వాహనాలకు సరి, బేసి విధానం ప్రవేశపెడుతున్నట్లు ప్రకటించింది. ఆ విధానం గతంలో ఒకసారి ప్రవేశపెట్టినప్పుడు తీవ్ర విమర్శలపాలైంది. దానివల్ల వాతావరణ కాలుష్యం తగ్గకపోగా, మరింత గజిబిజి పరిస్థితులేర్పడ్డాయంటూ విమర్శలు వచ్చాయి. ఇప్పుడు మళ్లీ అటువంటి గందరగోళ పరిస్థితే ఢిల్లీలో నెలకొంది. కాలుష్య తీవ్రత వల్ల చిన్నపిల్లలు తీవ్ర అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటుండడంతో విద్యాసంస్థలకు ఓవారం రోజులు సెలవులు కూడా ప్రకటించారు. కానీ పరిస్థితి ముదరడంతో ఆ సెలవుల్నిపొడిగించాలని అనుకుంటున్నారు. కాలుష్య నియంత్రణకు కృత్రిమవానలు కురిపించాలని కొందరు నిపుణులు సూచించడంతో ఢిల్లీప్రభుత్వం ఆ ప్రయత్నమూ చేస్తోంది. కానీ ఈ ప్రక్రియకు ఖర్చు ఎక్కువ అవుతుంది. ఇవన్నీ తాత్కాలిక చర్యలే. నియంత్రణ చర్యలు తీసుకొంటున్నారని చెప్పడానికి మినహా వాటి వల్ల ఎక్కువ ప్రయోజనం లేదని నిపుణులు కూడా పేర్కొంటున్నారు. వాయు కాలుష్య సమస్యకు 'అత్యవసర పరిష్కారం' కనుగొనడానికి ఎన్ని మార్గాలున్నాయో అన్నిటిని పరిశీలించాలని సుప్రీంకోర్టు చేసిన సూచన ఎన్ని రాష్ట్రప్రభుత్వాలకు వినిపించిందోమరి! కేంద్ర వైద్య, ఆరోగ్యశాఖ కూడా తక్షణమే స్పందిస్తూ వాయుకాలుష్యాన్ని అరికట్టడానికి రాష్ట్రస్థాయి, జిల్లా స్థాయి ప్రణాళికలు కూడా రూపొందించుకోవాలని సూచించింది. దానిని మరింత ముందుకు తీసుకువెళ్తూ నగర, పట్టణస్థాయి ప్రణాళికలు కూడా రూపొందించుకోవడం అవసరం. 'సూక్ష్మ'స్థాయిలో కృషి జరిగినప్పుడే రాష్ట్రస్థాయిలో పరిస్థితి మెరుగుపడుతుంది. అలాగే వాయుకాలుష్య సంబంధ ఆరోగ్యసమస్యలకు చికిత్స అందించే ఆస్పత్రులను కూడా విస్తరించాలి. అటువంటి ఆస్పత్రులు ఎంత ఎక్కువగా ఏర్పాటైతే అంత చక్కని వైద్య సదుపాయాలు ప్రజలకులభిస్తాయి. వాయుకాలుష్యాన్ని ఎదుర్కొనడానికి యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకొనకపోతే చాలా దగ్గరలోనే తీవ్ర పరిస్థితులేర్పడి మరణాలు కూడా పెరుగుతాయి. ●

బ్రిటన్

# లాభమా! నష్టమా?

**గన్ని మోహన్**

అగ్రరాజ్యమే అయినా, అంతగా వార్తలలోకి రాని బ్రిటన్ ప్రధాని గతవారం మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ పేరుతో కొందరు మంత్రులను తొలగించడం, మరికొందరిని చేర్చుకోవడం ద్వారా సంచలనం సృష్టించారు. ఇటీవలే యేడాది పాలన పూర్తి చేసుకొన్న రిషీసునాక్ ఆకస్మికంగా తీసుకొన్న ఈ చర్య ఆయన కన్జర్వేటివ్‌పార్టీకి లాభమా, లేక దేశానికి ప్రయోజనమా? అనే అంశంపై విశ్లేషకులు రకరకాలుగా వ్యాఖ్యానిస్తున్నారు. కానీ జాగ్రత్తగా పరిశీలిస్తే, సునాక్ ఏదో 'అభద్రతా వాతావరణం'లో ఉన్నట్లు స్పష్టమవుతుంది. ఆ అభద్రత ఆయనకు పార్టీలోని సీనియర్ల వలన వస్తున్నదా, లేక విదేశాంగ విధానం లోపభూయిష్టంగా ఉండడం వల్ల వస్తున్నదా అన్నది పరిశీలించవలసి ఉంది. ఆయన తొలగించిన కీలక మంత్రి సుయెలా బ్రేవర్మన్ ఇటీవల 'తిరుగుబాటుదారు'గా పార్టీలో చర్చనీయాంశమవుతున్నారు. కొద్ది రోజులుగా ఆమె చేస్తున్న వివాదాస్పద ప్రకటనలు పార్టీని మరోమారు రెండు వర్గాలుగా చీల్చే ప్రమాదాన్ని కూడా సూచించాయి. ఈ దశలోనే ప్రధాని సునాక్ ఆమెను తొలగించినట్లుగా చెబుతున్నారు. యుకెలో తొలిహిందూ ప్రధానిగా పేరుతెచ్చుకున్న సునాక్‌కు మొదటి నుంచి పెద్ద వ్యతిరేక వర్గమే ఉంది. కానీ బ్రెగ్జిట్ రిఫరెండం తరువాత దేశంలో ఏర్పడిన అనిశ్చిత పరిస్థితి వల్ల ఏ ఒక్కప్రధాని పూర్తికాలం పదవిలో కొనసాగలేకపోతున్నారు. బ్రెగ్జిట్ ఫలితంగా ప్రధాని పదవి నుండి వైదొలగిన డేవిడ్ కామెరాన్ తాజా పునర్వ్యవస్థీకరణలో విదేశాంగ మంత్రిగా నియమితులు కావడమూ విశేషమే. హౌజింగ్ మంత్రి రేచల్ మెక్లీన్‌ను కూడా సునాక్ పదవి నుంచి తప్పించారు. మరో ఆరుగురు జూనియర్ మంత్రులు రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. అయితే ఈ మార్పులలో బ్రేవర్మన్‌ను తొలగించడం, కామెరాన్‌ను తీసుకోవడమే ఎక్కువ సంచలనం సృష్టించింది. సునాక్ మాదిరే, భారతీయ మూలాలున్న మరో నేత బ్రేవర్మన్. ఆమెకు ఇటువంటి ఉద్వాసన ఇది రెండోసారి. గాజా–ఇజ్రాయెల్ యుద్ధంలో పాలస్తీనా తీరుపై ఆమె చేసిన వ్యాఖ్యలు ఇటీవల చాలా సంచలనం సృష్టించాయి. కన్జర్వేటివ్ పార్టీ విధానాలకు విరుద్ధంగా ఆమె వ్యవహరిస్తున్నారనే విమర్శలు కూడా వినిపించాయి. లండన్‌లో జరిగిన పాలస్తీనా మద్దతుదారుల ర్యాలీని నియంత్రించడంలో పోలీసులు విఫలమయ్యారంటూ ఒక విమర్శా వ్యాసాన్ని 'దిటైమ్స్' పత్రికలో బ్రేవర్మన్ ప్రచురించడంతో అది మరింతగా సంచలనం సృష్టించింది. ఇంటా బయటా మళ్లీ విమర్శలువెల్లువెత్తాయి. హోంమంత్రిగా ఉండి ఇలాంటి వ్యాఖ్యలు బాహాటంగా చేయడం



రిషీ సునాక్

మంచిది కాదంటూ విపక్షాలతోపాటు అధికార కన్జర్వేటివ్ సీనియర్ నాయకులు కూడా మండిపడ్డారు. అప్పటి నుంచి సునాక్‌పై ఒత్తిడి పెరిగింది. ఆమె రాజీనామా చేయాలనే డిమాండ్ అధికార పార్టీ నేతల నుండి సైతం వచ్చింది. గతవారం సునాక్ ఆమెకు ఫోన్ చేసి రాజీనామా చేయవలసిందిగా కోరారనీ,అందుకు ఇచ్చిన 48గంటల గడువు పూర్తికాగానే ఆయన ఆమెను తొలగించారనీ చెబుతున్నారు. సునాక్‌కు ముందు లిజ్‌ట్రస్ ప్రధానిగా ఉన్నప్పుడు కూడా బ్రేవర్మన్ (43)మంత్రిగా ఉన్నారు. అప్పుడు కూడా ఇటువంటి వివాదాలలోనే చిక్కుకొని ఉద్వాసనకు గురయ్యారు. ట్రస్‌కు, బ్రేవర్మన్‌కు పడేదికాదనీ, అందుకే ప్రధానిని ఆమె తీవ్రంగా వ్యతిరేకించేవారనీ అప్పట్లో అనుకొనేవారు. ఆ తర్వాత లిజ్‌ట్రస్ కూడా ప్రధాని పదవికి రాజీనామాచేయడం, ఆస్థానంలో సునాక్ ప్రధాని పదవి చేపట్టడం, మళ్లీ బ్రేవర్మన్‌నే హోంమంత్రిగా నియమించడం జరిగాయి. మొదట్లో బ్రేవర్మన్ సునాక్‌కు చాలా సన్నిహితంగా ఉన్నట్లు కనిపించినా, ఎందుకో కొద్ది కాలానికే విభేదాలు మొదలైనట్లుగా చెబుతున్నారు. బ్రేవర్మన్‌ను తొలగించడానికి సునాక్ చాలా ఆలోచించారనీ, భవిష్యత్తులో ఆమెనుంచి ఎదురయ్యే సవాళ్లను స్వీకరించడానికి సిద్ధపడే తొలగించారనీ అంటున్నారు. ఉద్వాసనకు గురైన తర్వాత ఆమె చేస్తున్న విమర్శలను చూస్తే భవిష్యత్తులో సునాక్‌కు మరిన్ని సమస్యలు ఎదురు కావచ్చనే అనిపిస్తుంది. మరో విచిత్రమైనఅంశం –బ్రెగ్జిట్ రిఫరెండంలో ఓటమి తర్వాత 2016జూన్‌లో ప్రధానిపదవికి రాజీనామా చేసిన డేవిడ్ కామెరాన్ ఏడేళ్ల 'నిశ్శబ్దం' తరువాత సునాక్ కేబినెట్‌లోవిదేశాంగ మంత్రిగా చేరడం, అప్పట్లో కామెరాన్ కేబినెట్‌లో సునాక్ మంత్రిగా ఉండగా,ఇప్పుడు సునాక్ కేబినెట్‌లో కామెరాన్‌మంత్రి అయ్యారు. అప్పట్లో వారిద్దరి మధ్య చాలావిభేధాలు వెలుగులోకి వచ్చాయి. ఒక మాజీ ప్రధానిని ఇలా మంత్రివర్గంలోకి తీసుకోవడం కూడా బ్రిటన్‌లోచాలా అరుదనేచెప్పాలి. నిజానికి ప్రస్తు తం ఆయన ఎంపీ కూడా కాదు. అయినా ఆయనను ఎగువసభ అయిన 'హౌస్‌ఆఫ్ లార్డ్స్'లోకి తీసుకొన్నారు. ఇలా ఎగువసభ నుంచి విదేశాంగ మంత్రిని నియమించడం కూడా 40 యేళ్ల తరువాత ఇదే మొదటిసారి. 'గతంలో రిషితో నేను విభేదించిన మాట వాస్తవమే. కానీ ఇప్పుడాయన సమర్థవంతంగా ప్రధాని పదవిలో ఉన్నాడు'అంటూ ఇటీవలే కామెరాన్ చేసిన ఒక ప్రకటన తర్వాత కొద్ది రోజులకే విదేశాంగ మంత్రి సీటులో కూర్చున్నారు. ఇక సునాక్, కామెరాన్ కలిసి పనిచేస్తారా, లేక పార్టీలో గట్టిపట్టున్న కామెరాన్ తరిగిచక్రం తిప్పుతారా అన్నది చూడవలసి ఉంది. కేబినెట్‌లో సునాక్ చేసిన తాజా మార్పుల వల్ల ఆయనకు లాభమా, నష్టమా? అనే చర్చ ఇప్పుడు ఎక్కువగా జరుగుతోంది. మరో యేడాదిలో సాధారణ ఎన్నికలు జరగనుండడంతో సునాక్ తనస్థానాన్ని పదిలం చేసుకొనడానికే ఈ మార్పులు చేపట్టారని మెజారిటీ విశ్లేషకులు భావిస్తున్నారు. విపక్ష లేబర్ పార్టీకి ప్రజాదరణ పాయింట్లు పెరిగిన నేపథ్యంలో కన్జర్వేటివ్‌లను ఎన్నికలవైపు తీసుకువెళ్తున్న సునాక్ ఎంతవరకు సఫలీకృతులవుతారో చూడాలి. పార్టీలో గట్టిపట్టు ఉన్న బ్రేవర్మమన్ ఏం చేయబోతున్నారన్నదికూడాఆసక్తికరమైన విషయమే. ●

# నిట్టనిలువుగా చీలుతున్న ఆర్థిక ప్రపంచం

**బి. లలితానంద ప్రసాద్**

పోరు నష్టం పొందులాభం, కలిసి ఉంటే కలదు సుఖం, ఐక్యమత్యమే మహాబలం, ఏకకాలంలో కుటుంబానికి,వసుధైక కుటుంబానికి ఇవి వర్తిస్తాయి. ప్రపంచీకరణ పేరుతో ఏక ధ్రువ ప్రపంచం కలిసినట్లే కలిసిమరల విడిపోతున్న విపరిణామాలు మానవాళిని విపత్తుల దిశగా పయనింపచేస్తుంది. రకరకాల రూపు, స్వభావాల సంకుచితత్వంతో విశ్వమానవుడు ఖండ ఖండాలుగా విడిపోతున్నాడు. ఒకే మనిషి రాజకీయ దృష్టిలో కేవలం ఓటరు. వర్తకం దృష్టిలో వినియమదారి. ఉన్మాదులకు శలభం. దోపిడీదారులకు బలిపశువు. కపట కబంధహస్తాలలో కీలుబొమ్మ. పీడకుల చేతిలో తోలుబొమ్మ. వెరసి ప్రాణుల్లో ఉత్కృష్టుడల్లా కొందరి నీచ ప్రవృత్తులతో నికృష్టుడుగా రూపాంతరం చెందటం ఎంతైనా విచారకరం. ఇవి అనేక రూపాల్లో అనునిత్యం మనకు సాక్షాత్కరిస్తున్నాయి. వీటన్నింటికి మించి మనిషిని మారకపు వస్తువుగా చేసిన ఆర్థికం నిట్టనిలువుగా చీలి ఏరీతిలో ప్రభావితం గావిస్తుందో గమనించి సరిదిద్దుకోవడం అత్యంత అవశ్యకం. విభజించి పాలించడం రాజకీయాలకే పరిమితం గాక ఆర్థికానికి విస్తరించడం శోచనీయం. గత నాలుగు దశాబ్దాల స్వేచ్ఛవాణిజ్యంతో చైనా ఓ ముఖ్యమైలురాయిని దాటింది. అది అమెరికా, యూరోప్, జపాన్ల సమిష్టి కన్నా మిన్నగా, చైనా అమెరికా పశ్చిమ దేశాల భిన్న ధ్రువాలవైపు యానానికి ఇది స్పష్టమైన సూచిక. సహజంగానే ఇది బహురూపాల ప్రపంచవ్యాప్తంగా వాణిజ్య, సాంకేతిక, భద్రతపరమైన సంక్లిష్టత తావిచ్చే రీతిలో కొనసాగుతుండడం గమనార్హం. దశాబ్దాల తరబడి అమెరికా పశ్చిమ దేశాలు తమ నేతృత్వంలో చైనా ఓ భాగస్వామిగా, అతిపెద్ద వినిమయదారుగా తమ ఏకైక ఆర్థిక నాయకత్వంలో ఉండాలని ధనిక దేశాలు ఆశించాయి. కానీ ప్రస్తుతం అందుకు భిన్నంగా వాణిజ్యం,పెట్టుబడులు పరస్పర విరుద్ధ దిశగా నూతన పద్ధతుల్లో ఇరువురు పోటీదారుల కేంద్రంగా నిర్మితమవుతున్నాయి. ఈ ద్వైపాక్షిక విడిన ప్రపంచంలో అమెరికా ఉన్నఉద్రిక్తతలవేడి పెంచుతూ పెట్టుబడులపై, చైనా వారి ఎగుమతులపై ఆంక్షలు పెంచుకుంటపోతుంది. దీనికి ప్రతిగా లేక మరో మార్గం లేక చైనా కూడా తన ఆర్థిక విధానాలని, పశ్చిమానికి దూరంగా వర్ధమాన ప్రపంచంపై కేంద్రీకరించడం ప్రారంభించింది. ఈ విభజనతో చైనా సరఫరా గొలుసులపైన ఆధారపడనందున దానిస్థానంలో యూరోప్ అమెరికాలు లబ్ధిపొందాయి. కానీ దీనివలన ప్రపంచం అనేకసవాళ్లను ఎదుర్కోక తప్పని పరిస్థితి ఎదురైంది. వాటిలో వృద్ధి రేటు ప్రపంచవ్యాప్తంగా మందగించడంతోపాటు దీనివలన పొందిన ప్రయోజనాల కన్నానష్టాలే ఎక్కువగా ఉంటాయని ఆర్థికవేత్తలు ఆందోళన చెందుతున్నారు. చైనా ఫ్యాక్టరీలలో రసాయనాలు, యంత్ర పరికరాలు లాంటివి పశ్చిమ దేశాలకు బదులు అభివృద్ధి చెందుతున్న దేశాల నుండి ప్రారంభించాయి. ఆగ్నేయాసియాతో చైనా వాణిజ్యం 2019లో అమెరికాను అధిగమించింది. చైనా ఇప్పుడు రష్యాతో ఇంతకుముందుటి జర్మనీ కన్నా ఎక్కువ వాణిజ్యం చేస్తుంది. కొద్ది కాలంలోనే ఇదే పరిస్థితి బ్రెజిల్ విషయంలోనూ జరగనుంది. ప్రస్తుతం చైనా అధికపెట్టుబడులు వనరులు సమృద్ధిగా గలఇండోనేషియా, మధ్యప్రాచ్యంలకు అమెరికాకి బదులు మరళిస్తుంది. పశ్చిమదేశాల్లో పెద్ద కంపెనీలు అయిన ఆపిల్, స్టెల్లాఆంటీస్, హెచ్‌పి లాంటివి చైనా నుండి తరలించడానికి సంసిద్ధంఅయినాయి. అలాగే ఆర్థికసంస్థలు సెక్కువయా క్యాపిటల్ లాంటివి వారి కార్యకలాపాలను తగ్గించడం లేక చైనాకు సంబంధించి పరిమితులు విధిస్తున్నాయి. చైనాలోని అమెరికా కంపెనీలకు ప్రాతినిధ్యం వహిస్తున్న అమెరికా చైనా బిజినెస్ కౌన్సిల్ సర్వేలో పాల్గొన్న మూడింట ఒకవంతు ప్రకారం వారు చైనాలో గతంలో ఎన్నడూ లేనంతగా గత సంవత్సరం 22 శాతం పెట్టుబడులు తగ్గించడం లేక విరామం ఇచ్చారు. ఈ రెండు అగ్రరాజ్యాల మధ్య ఆర్థికవిభజన ఈసంవత్సరం ప్రపంచ ఆర్థిక రికవరీపై ప్రభావం చూపుతుందని అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ అక్టోబరులో తెలియపరిచింది. ఈ రెండు దేశాలేగాక వారి నేతృత్వంలోని గ్రూపుల కారణంగా ప్రపంచ జిడిపి ఏడు శాతం నష్టపోతుంది. దీనివిలువ ట్రిలియన్ల డాలర్లుగా ఆ సంస్థ రీసెర్చ్ విభాగం సూచించింది. ఈ విభజన వలన ఆయా సంస్థలకు గల అందుబాటులోని సాంకేతిక సహకారం, మార్కెట్లు, పెట్టుబడులు కారణంగా లభించిన లాభాలన్నీ ఈ వృద్ధిమాంద్యంలో కూరుకుపోతాయి. లేక గణనీయంగా తగ్గుతాయి. ఇప్పటికీ పెద్ద కంపెనీలకు ఖర్చులు అధికమయ్యాయి. అందునా జర్మనీ లాంటి యూరోపి



యన్ దేశాలకు మరింతగా. అవి ఇటీవలి దశాబ్దాల్లో చైనాలో ఆటో మొబైల్, పెద్ద యంత్రాలు తయారీ పెంచాయి. జర్మనీ, జపాన్ వారి వోక్సావ్యాగన్, టొయెట, చైనా ఆటోమార్కెట్లో 30 శాతం కలిగి ఉన్నాయి. మూడు సంవత్సరాల క్రితం అయితే 50 శాతం. ఇది చైనా వారి బ్రాండ్స్ పెరిగినందున. చైనా ఆటోమొబైల్ అసోసియేషన్ ప్రకారం. చైనా వారిప్రకారం వారి ఆర్థికవృద్ధి ప్రభావం ఆశించినంత అధికంగా లేకపోవడానికి దాని కేంద్రీకృత విధాన ప్రభావం, దీర్ఘకాల స్తబ్దత, బర్త్‌డేట్ తగ్గటం, అధిక ఋణభారంగా అంచనా లేస్తున్నారు. చైనా విజయాల వెనుక పశ్చిమ దేశాలు అధిక వినియోగదారులతోపాటు వారి సాంకేతికత అందుబాటులో ఉండటం కారణంగా నిపుణులు భావిస్తుంటారు. 2018లోఅమెరికా మొత్తం దిగుమతుల్లో చైనావి 22శాతం ఉండేవి. ఇంతకు ముందు 12 నెలల్లో గత ఆగస్టుకి 14 శాతానికి తగ్గాయి. డాలర్ రూపంలో ద్వైపాక్షిక్ష వాణిజ్యం పెరిగినప్పటికీ ఇవిసెన్సస్‌బ్యూరో ప్రకారం పశ్చిమ దేశాల పెట్టుబడులు, ఫ్యాక్టరీలు, ఆఫీసులలోని కొన్ని చైనా నుండి మరలి మెక్సికోకి, ఇండియాకి వెళ్తున్నాయి. ఇవి గత సంవత్సరం చైనాకి వెళ్లిన వాటికన్న నాలుగు రెట్లు ఎక్కువ. ఫిన్లాండ్‌కు చెందిన 'కేంప్వర్' విద్యుత్ ఫాస్ట్ ఛార్జర్స్ తయారీకి అమెరికాలో ఐదుసంవత్సరాల్లో 40 మిలియన్ డాలర్ల పెట్టుబడులకు ప్రణాళికలు వేస్తుంది. ఆ సంస్థ ప్రకారం అమెరికా వారికి యూరోప్ లాంటిదే. వారు చైనా విద్యుత్ వాహనాలు మార్కెట్లో ప్రవేశించదలచలేదు. అక్కడ రాజకీయ వాతావరణం మారిపోయింది. చైనాలో తాము కేంద్రీకరించి దలచలేదు అని స్పష్టం చేశారు. అలాగే జర్మనీ కేంద్ర ఫోర్లిఫ్ట్ ట్రక్‌తయారీ కంపెనీ తన వ్యూహాత్మక ఎజెండాలో 2020లో ప్రకటించిన దానిలో తన విస్తరణలో అధిక ప్రాధాన్యత చైనాకిఇచ్చింది. తాజాగా దానిస్థానంలో అమెరికా వచ్చింది. ఇదే సమయంలో చైనా పెద్దమొత్తంలో ఇండోనేషియాలో నికిల్ ఫ్యాక్టరీలో పెట్టుబడి పెడుతుంది. వారి విద్యుత్ వాహనాల నిమిత్తం. అక్కడి సాంకేతిక సంస్థలైన టెన్సెంట్, ఆలీబాబాలు ఆసియా, ఆఫ్రికా, లాటిన అమెరికాలకు విస్తరించాయి. లాటిన్ అమెరికా, ఆఫ్రికా, ఆసియా అభివృద్ధి చెందుతున్న మార్కెట్లో మొత్తం చైనా వాణిజ్యం వాటా 36 శాతం. అదే అమెరికా వాణిజ్యం యూరోప్, జపాన్లలో 33శాతం. ఇది చైనీస్ కస్టమ్స్ డేటా ప్రకారం వాల్‌స్ట్రీట్ జర్నల్ విశ్లేషణ. ఇటీవల లాగానే గత వేసవిలో కూడా ఈ అడ్వాన్స్ మార్కెట్లలో చైనా వాటా గరిష్టంగా ఉంది. దీనికి కారణం చైనాలో ఫ్యాక్టరీలు వియత్నాం, ఇండియా, మెక్సికో లాంటి చోట్లకు తరలివెళ్తున్నాయి. అమెరికా వినియోగదారుల అవసరాలు తీర్చేందుకు, వారి సుంకాల బరువు తగ్గించుకునేందుకు ప్రత్యామ్నాయ మార్గాలు అన్వేషించుకుంటున్నాయి. కానీ చైనా నైపుణ్య సామర్థ్యం, చౌక ధరలు, వారి స్మార్ట్‌ఫోన్లు, కార్లు, యంత్రాలు లాంటివి వర్ధమాన దేశాల వినియోగదారులను ఆకర్షిస్తున్నాయి. వారి పశ్చిమ పోటీదారులకు అవకాశాలు లేకుండా చేస్తున్నాయి. ఈనిట్టనిలువుచీలిక గండి విస్తృతి పెరిగే ముందు దశాబ్దాల ఐక్యతఉంది. చైనా విశాల ప్రపంచానికి ద్వారాలు తెరిచిన 1980 అనంతరం 2001లో ప్రపంచ వాణిజ్యసంస్థల్లో ప్రవేశంతో ప్రపంచీకరణ కొత్తపుంతలు తొక్కింది. ఇక చైనాలోకి ప్రపంచ పెట్టుబడులు వెల్లువలా వచ్చిపడ్డాయి. అదే సందర్భంలో పశ్చిమ వినియోగదారులకి అతిచౌకగా సమస్తము చేతుల్లోకి వచ్చాయి. ఇది ఇలావుంటే ఎప్పుడైతే పశ్చిమ దేశాల్లో ఉద్యోగ, ఉపాధి అవకాశాలపై ఈ ప్రభావం చూపడం ప్రారంభం అయిందో అవి ప్రశ్నించడం ప్రారంభించాయి. మరోపక్క సంపన్న దేశాల కంపెనీలు తమ సాంకేతిక పరిజ్ఞానాన్ని చైనాకి వారి మార్కెట్ అవకాశాలు వినియోగించుకోవడానికి ఇవ్వక తప్పడం లేదని ఆరోపించడం ప్రారంభించాయి. ఈ చీలిక కారణంగా ఏర్పడిన భిన్నకూటముల కారణంగా ఆయా వస్తు,సేవలు వినియోగదారులకు గతంలోలాగా సరైన నాణ్యత గల, సరైనధరలకు, సరైన సమయంలో, కావలసిన అవసరాలకు తగినంతగా లభించవు. వీటిలోఅనేకం ప్రాణావసర, నిత్యావసర, అత్యవసరాలుంటాయి. వీటికొరత అలభ్యతల ప్రభావం, పర్యవసానాలు, ఫలితాలు ఎన్నెన్నో విధాల విపరీత పరిణామాలకు దారితీస్తాయి. నిష్కారణంగా వారి ప్రమేయం ఏమాత్రం లేకున్నా అమాయక ప్రజలు అన్ని చోట్ల అలవిగాని అవస్థల పాలవుతారు. ఇంతకాలం సునాయాసంగా లభించేవి ఇకముందు కష్టంగా మారుతాయి. అత్యంత ఖరీదు అవుతాయి. అందుబాటులో ఉండవు. వీటిపై ఆధారపడ్డ అనేక కార్యకలాపాలు అనిశ్చితిని ఎదుర్కొంటాయి. అనంతరం అత్యవసర ఉత్పత్తి పంపిణీలు నిలిచిపోతాయి. తన అత్యవసరాలు తీర్చుకోవడంలో మనిషి విఫలమవుతాడు. సర్వత్రా మనిషి తనకు తెలియని కారణాలతో సంక్షోభానికి గురై క్షణక్షణం ఉక్కిరిబిక్కిరి అవుతాయి. దైనందిన జీవితం దుర్భరం అవుతుంది. ●

19-11Pg5exHMNWJQEBPGOL:Layout 1 1/1/02 5:57 AM Page 1



# గాజాలో 12వేలు దాటిన మృతులు

## పలు ప్రాంతాల్లో బాంబుల వర్షం కురిపిస్తున్న ఇజ్రాయెల్

## దక్షిణ ప్రాంతంలోనూ దాడులు ఉధృతం



**గాజా, నవంబరు 18:** హమాస్‌ను సమూలంగా నాశనం చేయడమే లక్ష్యంగా భీకర దాడులకు పాల్పడుతున్న ఇజ్రాయెల్ సైన్యం (ఐడిఎఫ్).. ప్రస్తుతం దక్షిణ గాజా ప్రాంతంపై దృష్టి సారిస్తోంది. ఈ క్రమంలోనే కీలకమైన ఖాన్ యూనిస్, రఫా, అల్-షిఫా ఆస్పత్రి ప్రాంతాల్లో పలుచోట్ల బాంబుల వర్షం కురిపిస్తోంది. శనివారం జరిపిన దాడుల్లో దాదాపు 32 మందికిపైగా పాలస్తీనియన్ల ప్రాణాలు కోల్పోయినట్లు గాజా ఆరోగ్య విభాగం వెల్లడించింది. దక్షిణ ప్రాంతంలో దాడులను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించిన ఇజ్రాయెల్ సైన్యం.. ఆ ప్రాంతంలోని పాలస్తీనీయులు వెంటనే పశ్చిమ ప్రాంతం వైపు వెళ్లిపోవాలని హెచ్చరికలు జారీ చేసింది. దీంతో ఖాన్ యూనిస్ పట్టణంలో నివసిస్తున్న దాదాపు 4 లక్షల మంది ప్రజలు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. 'సాధారణ ప్రజలకు ముప్పు పొంచిఉన్న తరుణంలో వాళ్లను ముందే హెచ్చరించాం. సురక్షిత ప్రాంతాలకు వెళ్లిపోవాలని సూచించాం. హమాస్‌తో జరుగుతున్న యుద్ధంలో సామాన్యులు బలవ్వకూడదు. క్రాస్‌ఫైర్‌లో వాళ్ల ప్రాణాలు కోల్పోకూడదు.' అని ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహుకు అత్యంత సన్నిహితుడు మార్క్ రెజెవ్ మీడియకు తెలిపారు. మరోవైపు ఇజ్రాయెల్ దాడులు ప్రారంభించిన తర్వాత శుక్రవారం వరకు 12 వేల మందికిపైగా ప్రాణాలు కోల్పోయినట్లు గాజా ఆరోగ్య విభాగం వెల్లడించింది. ఇందులో 5వేల మంది చిన్నారులు ఉన్నట్లు తెలిపింది. ఈ గణాంకాలను ఐక్యరాజ్య సమితి విశ్వసించినప్పటికీ.. సమాచారాన్ని సేకరించడంలో ఇబ్బందులు తలెత్తుతున్న కారణంగా ఎప్పటికప్పుడు వివరాలు నమోదుకావడం లేదని అభిప్రాయపడింది. మరో వైపు శుక్రవారం రాత్రి కాన్ యూనిస్ పట్టణంలోని రెండు అపార్ట్‌మెంట్‌లపై జరిగిన దాడుల్లో 26 మంది పాలస్తీనీయులు ప్రాణాలు కోల్పోగా.. 23 మంది తీవ్రంగా గాయపడినట్లు అక్కడి వర్గాలు వెల్లడించాయి. రాత్రిపూట దాడులకు పాల్పడుతుండటం వల్ల భారీ సంఖ్యలో సామాన్యులు ప్రాణాలు కోల్పోతున్నట్లు తెలుస్తోంది.

మరోవైపు అల్-షిఫా ఆస్పత్రిలో మృత్యు ఘంటికలు మోగుతున్నాయి. ఇంటెన్సివ్ కేర్ యూనిట్ (ఐసియు)లో చికిత్స పొందుతున్న 22 మంది రోగులు మృత్యువాత పడినట్లు ఆస్పత్రి డైరెక్టర్ మహమ్మద్ అబు సల్మియా తెలిపారు. మిగిలిన రోగులూ త్వరలోనే చనిపోయే అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. అల్-షిఫా మరణాలకు అమెరికా అధ్యక్షుడు జోబైడెనే బాధ్యుడని హమాస్ ఒక ప్రకటన విడుదల చేసింది. ఆహార సంక్షోభం దిశగా గాజా ప్రయాణిస్తోందని ఐక్యరాజ్య సమితి సంస్థలు హెచ్చరించాయి. ఈ నేపథ్యంలో ఇజ్రాయెల్ యుద్ధ కేబినెట్ కీలక నిర్ణయం తీసుకుంది. రఫా సరిహద్దు గుండా గాజాలోకి రోజుకు రెండు డీజిల్ ట్యాంకర్ల ప్రవేశానికి అంగీకరించింది.

**గాజా కిండర్‌గార్టెన్‌లో రాకెట్ లాంచర్లు!**

ఇజ్రాయెల్-హమాస్ యుద్ధం ఇప్పట్లో ఆగేలా లేదు. యుద్ధం ప్రారంభమై నెల రోజులు గడిచిపోయింది. గాజాస్ట్రిప్‌లో ఇజ్రాయెల్ దాడులు మరింత తీవ్రం చేస్తున్నది. ఇప్పటివరకు 12 వేల మందికిపైగా ప్రాణాలు కోల్పోయారు. అయితే, ఐక్యరాజ్య సమితి, పాలస్తీనా ప్రభుత్వం గాజాస్ట్రిప్‌లో మానవతా సాయం అందించేందుకు కాల్పుల విరమణను ప్రకటించాలని ఇజ్రాయెల్‌పై ఒత్తిడి తెస్తున్నాయి.

ఇటీవల ఐడిఎఫ్ గాజాలో అల్ షిఫా ఆస్పత్రిని ఆధీనంలోకి తీసుకున్నాయి. ఆస్పత్రిలోకి సైన్యం ప్రవేశించడంపై విమర్శలు వ్యక్తమయ్యాయి. అయితే, ఆస్పత్రి, పాఠశాలల్లో హమాస్ కార్యకలాపాలు కొనసాగిస్తుందంటూ ఆస్పత్రిలో పెద్ద ఎత్తున ఆయుధాలను దాచిపెట్టినట్లు పేర్కొంది. ఈ మేరకు ఆయుధాలకు సంబంధించిన ఫొటోలను విడుదల చేసింది. తాజాగా కిండర్ గార్టెన్‌లోనూ రాకెట్ లాంచర్లు, మోర్టార్ షెల్స్ ఉన్న ఫొటోలను ఇజ్రాయెల్ సైన్యం విడుదల చేసింది. 'కిండర్‌గార్టెన్‌లలో బొమ్మలు భద్రపరచాలి.. మారణాయుధాలు కాదు' అంటూ ఇజ్రాయెల్ సైన్యం విడియోను సోషల్ మీడియాలో పోస్టు చేసింది. విడియోలో ఇరుకైన గది మూలలో మోటార్ షెల్స్ కనిపించాయి. మరోపాఠశాలలో రాకెట్ లాంచర్లు, మందుగుండు సామగ్రి కనిపించాయి. అయితే, యుద్ధం నేపథ్యంలో వందలాది మంది ఆస్పత్రుల్లో ఆశ్రయం పొందుతున్నారు. హమాస్ పౌరులను మానవ కవచంగా ఉపయోగించుకుంటోందని, పాఠశాలలు.. ఆస్పత్రుల్లో దాచిపెడుతుందని ఇజ్రాయెల్ ఆరోపిస్తున్నది.



# ఇక భారత్‌లోనే ఎల్‌సిఎ మార్క్-2 ఫైటర్ జెట్ ఇంజిన్ల తయారీ

## జనరల్ ఎలక్ట్రిక్‌కు అమెరికా గ్రీన్ సిగ్నల్!

**న్యూఢిల్లీ, నవంబరు 18:** భారత్‌లో ఎల్‌సిఎ మార్క్-2 ఫైటర్ ఎయిర్ క్రాఫ్ట్ జెట్ ఇంజిన్ల తయారీకి మార్గం సుగమమైంది. జనరల్ ఎలక్ట్రిక్ సహకారంతో ఇకపై దేశంలో ఫైటర్ జెట్ల ఇంజిన్ల తయారీకి అమెరికా అన్ని వసతులు జారీ చేసింది. ఈ సందర్భంగా డిఆర్‌డిఒ చైర్మన్ డాక్టర్ సమీర్ వి కామత్ మాట్లాడుతూ ఎల్‌సిఎ మార్క్-2 ఇంజిన్లు స్వదేశీ అధునాతన మీడియం కంబాట్ ఎయిర్ క్రాఫ్ట్‌లోని మొదటి రెండు స్క్వాడ్రన్‌లను అమెరికన్ కంపెనీ జనరల్ ఎలక్ట్రిక్ సహకారంతో హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ తయారు చేస్తుందని తెలిపారు. ఇందుకు సంబంధించిన అన్ని అనుమతులను అమెరికా ఇచ్చిందని పేర్కొన్నారు. జూన్‌లో ప్రధాని మోడీ అమెరికా పర్యటన సందర్భంగా రక్షణ తయారీ రంగంలో ఇరు దేశాల మధ్య పలు ముఖ్యమైన ఒప్పందాలు జరిగిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా భారతీయ కంపెనీ హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్‌తో కలిసి అమెరికా కంపెనీ జనరల్ ఎలక్ట్రిక్ ఫైటర్ ఎయిర్‌క్రాఫ్ట్ ఇంజిన్లను తయారు చేయనుంది. జనరల్ ఎలక్ట్రిక్ సంయుక్తంగా యుఎస్ కాంగ్రెస్‌లో ఫైటర్ ఇంజిన్లను తయారుచేసేందుకు అనుమతి కోరుతూ దరఖాస్తు చేసింది.

ఇప్పుడు అమెరికా ప్రభుత్వం అనుమతులు ఇచ్చిందని డిఆర్‌డిఒ చీఫ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ సహకారంతో జనరల్ ఎలక్ట్రిక్ ఎఫ్-414జెట్ ఇంజిన్లను తయారీ చేయనున్నది.

రెండు కంపెనీలు కలసి భారత్‌లో 99 ఇంజిన్లను తయారు చేయనున్నాయి. దీని ధర బిలియన్ డాలర్ల కంటే తక్కువగా ఉంటుందని అంచనా. ఎల్‌సిఎ ఎంకె-2ను సిద్ధం చేయడానికి హిందుస్థాన్ ఏరోనాటిక్స్‌కు మూడేళ్లు పట్టే అవకాశం ఉందని అంచనా.

## రాహుల్‌గాంధీపై పరువు నష్టం దావా వేసిన బిజెపి నేతకు అధిష్ఠానం కీలక పదవి



**న్యూఢిల్లీ,నవంబరు 18 :** మోడీ ఇంటి పేరు వ్యవహారంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై పరువునష్టం కేసు పెట్టిన బిజెపి నేతకు కీలక పదవి దక్కింది. రాహుల్‌పై సూరత్‌కోర్టులో పిటిషన్ దాఖలు చేసిన పూర్ణేశ్ మోడీని దాద్రా నగర్ హవేలీ -ధామన్ దయ్యూలో పార్టీ రాజకీయ వ్యవహారాల ఇన్‌ఛార్జిగా అధిష్టానం నియమించింది. ఈ విధంగా మరో బిజెపి నేత దుష్యంత్ పటేల్‌కు కో -ఇన్‌చార్జీగా పదవి లభించింది. బిజెపి జాతీయాధ్యక్షుడు జెపి నడ్డా ఈ నియామకాన్ని చేపట్టినట్లు పార్టీ ఓ ప్రకటనలో పేర్కొంది. 2019లో కర్ణాటలోని కొల్లార్‌లో జరిగిన ర్యాలీలోరాహుల్ గాంధీ మోడీ ఇంటిపేరును ప్రస్తావిస్తూ చేసిన వ్యాఖ్యలు తీవ్రదుమారం రేపాయి. దాంతో రాహుల్‌పై బిజెపి ఎమ్మెల్యే పూర్ణేశ్ మోడీ సూరత్ న్యాయస్థానంలో పరువునష్టం దావా వేశారు. ఈ కేసులో రాహుల్ న్యాయస్థానం రెండేళ్ల శిక్ష విధిస్తూ తీర్పు ఇచ్చింది. దీంతో లోకసభ సచివాలయం ఆయనపై అనర్హత వేటువేసింది. తర్వాత దిగువస్థాయికోర్టు విచారించి జైలుశిక్షపై కోర్టు స్టే విధించడంతో రాహుల్ లోక్‌సభ సభ్యత్వాన్నిపునరుద్దరించారు.

# ధూమపానంతో యేటా 13 లక్షల కేన్సర్ మరణాలు!



**న్యూఢిల్లీ, నవంబరు 18:**ధూమపానం కారణంగా కేన్సర్ బారినపడి భారత్ సహా ఏడు దేశాల్లో 13 లక్షల మంది ప్రాణాలు కోల్పోతున్నట్లు తాజా అధ్యయనంలో వెల్లడైంది. ఈ వివరాలు ప్రముఖ వైద్య పత్రిక 'ద లాన్సెట్స్ ఇ క్లినికల్ మెడిసిన్ జర్నల్‌లో ప్రచురితమయ్యాయి. ఇంటర్నేషనల్ ఏజెన్సీ ఫర్ రీసెర్చ్ ఆన్ కేన్సర్, క్వీన్స్ మేరీ యూనివర్సిటీ ఆఫ్ లండన్, కింగ్స్ కాలేజ్ శాస్త్రవేత్తలు ఈ పరిశోధనలో పాలుపంచుకున్నారు. ప్రపంచవ్యాప్తంగా యేటా సంభవిస్తున్న కేన్సర్ మరణాల్లో సగానికి పైగా..భారత్, చైనా, రష్యా, అమెరికా, బ్రిటన్, బ్రెజిల్, దక్షిణాఫ్రికా దేశాల్లోనే సంభవిస్తున్నాయని ఈ కథనం తెలిపింది. ధూమపానం, మద్యపానం, ఊబకాయం తోపాటు హ్యూమన్ ప్యాపిలోమా వైరస్ (హెచ్‌పివి) ఇన్‌ఫెక్షన్లు వంటి ముప్పు అంశాల వల్ల యేటా 20 లక్షల మందికిపైగా బలవుతున్నట్లు వివరించింది. ఇవి నివారించదగ్గ కారణాలేనని పేర్కొంది. వీటితో చోటుచేసుకుంటున్న అకాల మరణాల వల్ల యేటా 3 కోట్ల యేళ్ల జీవన కాలానికి గండిపడుతున్నట్లు శాస్త్రవేత్తలు తెలిపారు. కేవలం ధూమపానం వల్లే 2.08 కోట్ల సంవత్సరాల జీవన కాలాన్ని ప్రజలు కోల్పోతున్నారని పేర్కొన్నారు.

**నివేదికలోని ముఖ్యాంశాలు ఇవీ..**

ప్రపంచ వ్యాప్తంగా గర్భాశయ ముఖద్వార కేన్సర్‌తో ప్రతి రెండు నిమిషాలకు ఒకరు చొప్పున చనిపోతున్నారు. ఇందులో 90 శాతం మరణాలు అల్ప, మధ్యాదాయ దేశాల్లోనే సంభవిస్తున్నాయి. సమగ్ర స్క్రీనింగ్, హెచ్‌పివి, టీకా కార్యక్రమాలతో వీటిని బాగా తగ్గించొచ్చు. భారత్‌లో పురుషుల్లో తల, మెడ కేన్సర్‌తో ఎక్కువ మంది చనిపోతున్నారు. మహిళల్లో పునరుత్పత్తి వ్యవస్థల్లో సంభవించే కేన్సర్లతో అధిక శాతం మంది ప్రాణాలు కోల్పోతున్నారు. మిగతా దేశాలు, ధూమపానం కారణంగా సంభవిస్తున్న కేన్సర్లతో ఎక్కువ జీవన కాలాన్ని నష్టపోతున్నాయి. అమెరికా, బ్రిటన్ వంటి దేశాలతో పోలిస్తే భారత్, దక్షిణాఫ్రికాల్లో గర్భాశయ ముఖద్వార కేన్సర్ స్క్రీనింగ్ తక్కువగా జరుగుతోంది.

# కాంగ్రెస్ ఎక్కడికి వెళితే అక్కడ నేరాలు, ఘోరాలు

## ప్రధాని మోడీ సంచలన వ్యాఖ్యలు

**జైపూర్,నవంబరు 18 :** భారత ప్రధాని నరేంద్ర మోడీ మరోసారి కాంగ్రెస్ పార్టీపై సంచనల వ్యాఖ్యలు చేశారు. ఆ పార్టీ ఏ రాష్ట్రంలో అడుగు పెడుతుందో.. అక్కడ నేరాలు, అవినీతి రాజ్యమేలుతాయని ఆరోపణలు చేశారు. ఓవైపు భారత్ ఈ ప్రపంచానికి ఒక నాయకుడిలా ఎదిగితే రాజస్థాన్ మాత్రం అవినీతి, అల్లర్లు నేరాలు పెచ్చు మీరిపోయాయని పేర్కొన్నారను. డిసెంబర్3వ తేదీన రాజస్థాన్ నుంచి కాంగ్రెస్ పార్టీ కనుమరుగవుతుందని జోస్యం చెప్పారు. రాజస్థాన్ ఎన్నికల ప్రచారంలో భాగంగా భరత్‌పుర్‌లో నిర్వహించిన ర్యాలీలో మోడీ ఈమేరకు వ్యాఖ్యానించారు. రాజస్థాన్ ముఖ్యమంత్రి అశోక్ గెహ్లాట్‌ని ప్రధాని మోడీ టార్గెట్ చేస్తూ.. మంత్రగాడు అయిన అశోక్ గెహ్లాట్‌కు ఓటు వేయకూడదని రాజస్థాన్ ప్రజలు నిర్ణయించుకున్నారనిఈ ఎన్నికల తర్వాత కాంగ్రెస్ పార్టీ రాష్ట్రం నుంచి మాయమవుతుంది. ఏ విధంగా ఒక మంత్రగాడు తన మ్యాజిక్ ట్రిక్స్‌తో వస్తువుల్ని మాయం చేస్తాడో, అలాగే రాజస్థాన్ నుంచి కాంగ్రెస్ కనుమరుగవుతుంది. ఒకవైపు భారత్ ప్రపంచంలోనే అగ్రగామిగా ఎదుగుతుంటే.. మరోవైపు రాజస్థాన్ రాష్ట్రాన్ని గత ఐదేళ్ల అవినీతి, అల్లర్లు, నేరాల్లో కాంగ్రెస్ అగ్రగామిగా నిలిపింది. అందుకే.. రాజస్థాన్ మాంత్రికుడు గెహ్లాట్‌కు ఈ సారి ఓట్లు పడవని రాజస్థాన్ ప్రజలు చెప్తున్నారు' అని అన్నారు.



# చిన్నారుల మృతి పట్ల ఎర్డోగన్ ఆందోళన

## ఇజ్రాయెల్‌పై మండిపాటు



**ఇస్తాంబుల్,నవంబరు 18 :** గాజాపై దాడులు కొనసాగిస్తున్న ఇజ్రాయెల్‌పై తుర్కియే అధ్యక్షుడు ఎర్డోగాన్ మండిపడ్డారు. యుద్ధకారణంగా చిన్నారులు మరణిస్తుండడంపై ఆందోళన వ్యక్తం చేశారు.ఇజ్రాయెల్ చేస్తున్న దాడులతో గాజా ప్రజలు ప్రాణ భయంతో వణికిపోతున్నారు. హమాస్‌ను లక్ష్యంగా చేసుకున్న ఇజ్రాయెల్ దళాలు ఆస్పత్రులపై కూడా దాడులు కొనసాగిస్తున్నాయి. ఫలితంగా ఇప్పటివరకు ఎంతో మంది మృత్యువాత పడ్డారు. మృతుల్లో చిన్నారులు కూడా ఉండడంపై తుర్కియే అధ్యక్షుడు ఎర్డోగాన్ ఆందోళన వ్యక్తం చేశారు. అంతే కాకుండా, ఇజ్రాయెల్ చర్యలను తీవ్రంగా తప్పు బట్టారు. 'ప్రార్థనా మందిరాలు, పవిత్ర స్థలాలు, ఆస్పత్రులపై ఇజ్రాయెల్ దాడులు చేయడం బాధాకరం. యుద్ధంలో భాగంగా ఆస్పత్రులను లక్ష్యంగా చేసుకుని దాడులు చేసి చిన్నారులను చంపడం ఏమాత్రం సమంజసం కాదు. అలా చేయాలని పవిత్ర గ్రంథాల్లోనూ చెప్పలేదు. ఈ చర్యలు మానవ హక్కులకు హాని కలిగించడమే అవుతుంది' అని ఎర్డోగాన్ అన్నారు. ఇజ్రాయెల్‌కు మద్దతుగా ఉన్న జర్మనీపై కూడా ఆయన విమర్శలు గుప్పించారు. యుద్ధం ప్రారంభమైనప్పటి నుంచి ఇజ్రాయెల్ ప్రభుత్వానికి జర్మనీ మద్దతిస్తోంది. ఇజ్రాయెల్‌కు రుణపడి ఉన్నామని భావించే వారు దాని చర్యలపై స్వేచ్ఛగా మాట్లాడలేరని ఎర్డోగాన్ అన్నారు. 'మేము ఏ విషయంలోనూ ఇజ్రాయెల్‌కు రుణపడి లేము. ఎందుకంటే మానవత్వం పట్ల మాకున్న గౌరవం భిన్నమైంది. అందుకే స్వేచ్ఛగా మా అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నాం' అని తుర్కియే అధ్యక్షుడు అన్నారు. ఇదిలా ఉండగా.. ఇప్పటి వరకు ఉత్తర గాజాపై దాడులు కొనసాగిస్తున్న ఇజ్రాయెల్ దక్షిన గాజాపై కూడా విరుచుపడుతోంది. దీంతో ప్రజలను పశ్చిమ ప్రాంతానికి పారిపోవాలని హచ్చరికలు జారిచేసింది.

# క్రికెట్ సహా అన్నింటినీ కాషాయీకరిస్తున్న బిజెపి

## పశ్చిమబెంగాల్ సిఎం మమతా బెనర్జీ

**కోల్‌కతా, నవంబర్ 18:** కేంద్రంలోని బిజెపి సర్కార్ భారత క్రికెట్ జట్టుతోపాటు దేశంలోని పలు సంస్థలను కాషాయీకరిస్తున్నదని పశ్చిమ బెంగాల్ సిఎం మమతా బెనర్జీ విమర్శించారు. భారత క్రికెట్ జట్టు సభ్యులు ఆరెంజ్ కలర్ జెర్సీ ధరించి ప్రాక్టీస్ సెషన్‌లో పాల్గొంటున్నారని చెప్పారు. అదేవిధంగా మెట్రో స్టేషన్లను కూడా భారతీయ జనతాపార్టీ జెండా రంగులోకి మారుస్తున్నారని ఆరోపించారు.

దేశం మొత్తాన్ని ఆరెంజ్ రంగులోకి మార్చడానికి ప్రయత్నిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రపంచకప్‌లో మన జట్టు బాగా ఆడుతున్నదని, తప్పకుండా కప్పు గెలుస్తుం దని ఆశాభావం వ్యక్తంచేశారు. మొత్తం జట్టులోని సభ్యులు ఉత్తమమైన ప్రదర్శన కనబరుస్తున్నారని, వారిని చూస్తే గర్వంగా ఉందన్నారు. అయితే వారు ప్రస్తుతం కాషాయ రంగులో ఉన్న జెర్సీతో ప్రాక్టీస్ చేస్తున్నారని ఇది ఎంత మాత్రం సమ్మతం కాదన్నారు. కేంద్రంలోని పాలకులు తమ విగ్రహాలను పెట్టుకోవడం పట్ల తనకేమీ అభ్యంతరం లేదన్నారు. కానీ ప్రతిదాన్ని కాషాయీకరిస్తున్నారని



విమర్శించారు. అప్పుడెప్పుడో మాయావతి తన విగ్రహాలను పెట్టుకోవడాన్ని తాను చూశానని, మళ్లీ చూడలేదన్నారు. ఇలాంటివి ఎప్పుడూ ఉపయోగపడవని చెప్పారు. అధికారం శాశ్వతం కాదని, అది వస్తుంది పోతుందని విమర్శించారు. దేశం ప్రజలదని, జనతాపార్టీ కాదని బిజెపిపై ఆగ్రహం వ్యక్తం చేశారు.



# పాక్‌నూ కాటేస్తున్న వాయుకాలుష్యం

**ఇస్లామాబాద్, నవంబరు 18:** భారత్ మాత్రమే కాదు, పాకిస్తాన్‌లోనూ గాలి అత్యంత విషపూరితంగా మారింది. పాక్‌లోని రెండో అతిపెద్ద నగరమైన లాహోర్ పొగమంచు సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. నగరంలోని లక్షలాది మంది ప్రజలు అనారోగ్యం బారిన పడుతున్నారు. పలువురి జీవనోపాధి దెబ్బతింటోంది. స్విస్ ఎయిర్ క్వాలిటీ టెక్నాలజీ కంపెనీ తెలిపిన వివరాల ప్రకారం లాహోర్‌లో గాలి నాణ్యత ప్రపంచంలోనే అధ్వాన్నంగా ఉంది.

ఇక్కడి ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ ప్రమాదకర స్థాయిని సూచిస్తూ 470 వద్ద ఉంది. పాక్ మీడియా డాన్ పేర్కొన్న వివరాల ప్రకారం వాహన ఉద్గారాలు, పారిశ్రామిక కాలుష్యం, పంటలను కాల్చడం కారణంగానే కాలుష్యం కమ్ముకుంది. పొగమంచు కారణంగా లాహోర్ నగరంలో దృశ్యమానత తగ్గింది. వైమానిక కార్యకలాపాలకు అంతరాయం ఏర్పడింది. లాహోర్‌కు చెందిన పలువురు విషపూరితమైన గాలి కారణంగా శ్వాసకోశ సమస్యలు, కంటి ఇన్ఫెక్షన్లు, చర్మ వ్యాధుల బారిన పడ్డారని తెలుస్తోంది. పొగమంచు నుండి తప్పించుకునేందుకు కొందరు నగరాన్ని విడిచిపెట్టారు.

పాక్‌లోని లాహోర్, పంజాబ్‌లలో పొగమంచు సంక్షోభం కొత్త విషయం కాదు. ప్రతి సంవత్సరం అక్టోబర్, నవంబర్, డిసెంబర్‌లలో ఇటువంటి పరిస్థితులే కనిపిస్తుంటాయి.

# ఛత్తీస్‌గఢ్‌లో బాంబు పేలి జవాను మృతి

**రాయపూర్,నవంబరు 18 :** మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్‌లో శాసన సభ ఎన్నికలు ముగిశాయి. మధ్యప్రదేశ్‌లో మొత్తం 230 అసెంబ్లీ స్థానాలుండగా ఒక దశలో,ఛత్తీస్‌గఢ్‌లో చివరిదశలో భాగంగా 70 అసెంబ్లీస్థానాలో శుక్రవారం పోలింగ్ నిర్వహించారు. రెండు రాష్ట్రల్లో అక్కడక్కడా ఘర్షణలు చోటు చేసుకున్నాయి. ఛత్తీస్‌గఢ్‌లో నక్సలైట్లు అమర్చన బాంబు పేలి ఐటిబిపి హెడ్ కానిస్టేబుల్ మరణించాడు. సాయంత్రం 5గంటకు మధ్యప్రదేవ్‌లో 76శాతం, ఛత్తీస్‌గఢ్‌లో 70.59శాతం పోలింగ్ నమోదైందని కేంద్ర ఎన్నికల సంఘం ప్రటించింది. మారుమూల ప్రాంతాలనుంచి సమాచారందలేని పోలింగ్ శాతం మరింత పెరిగేఅవకాశం ఉందని తెలియ జేసింది. మధ్యప్రదేశ్‌లో 230స్థానాల్లో సాయంత్రం 6గం.కు పోలింగ్ ముగిసింది. సీఎం శివరాజ్‌సింగ్ చౌహాన్, మాజీ సీఎం కమల్‌నాథ్, పలువురు కేంద్ర మంత్రులు, ఎంపీలతో సహా 2,533 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. ఎన్నికల సందర్భంగా రాష్ట్రాలో హింసా కాండ చోటు చేసుకుంది. మేగావ్ నియోజక వర్గపరధిలోని మనహాడ్ పోలింగ్‌కేంద్రం బయట పరస్పరం రాళ్ల రువ్వుకున్నారు. దిమాని స్థానంలో కాంగ్రెస్, బిజెపి కార్యకర్తలమధ్య జరిగిన గొడవల్లో ఇద్దరు గాయపడ్డారు. ఇండోర్‌లోనూ ఉద్రిక్తత చోటు చేసుకుంద.ఇ ఇరుపార్టీల కార్యకర్తలు ఘర్షణతోపోలీసులు చెదరగొట్టారు. బిజెపి నేతల వాహనాలు గుర్తు తెలియని వారు ధ్వంసం చేశారు. జబల్పూరులో ఘర్షణలు జరిగాయి. ఛత్తీస్ గఢ్‌లో పోలీసు బలగాలు పోలింగ్ సామాగ్రి తో తిరిగి వెళ్తుంటే ప్రైజర్ బాంబు పేలి ఒక జవాను మృతి చెందారు, మరోజవానకు తీవ్రగాయాలయ్యాయి. ఛత్తీస్ గఢ్‌లోని గరియాబంద్ జిల్లాలో ఈఘటన చోటు చేసుకుంది. అటవీ మార్గంద్వార వస్తుండగా పోలీసు బలగాలను లక్ష్యంగా చేసుకుని నక్సలైట్లు ఏర్పాటుచేసిన ప్రెజర్‌బాంబు ఐటిబిపి చెందిన హెడ్‌కానిస్టేబుల్ పొరబాటున తొక్కడంతో తీవ్ర గాయాలై అక్కడిక్కడే మరణించాడు. వెనకనున్న జవానుకు గాయాలయ్యాయి.

# గవర్నర్ తిరస్కరించిన బిల్లులకు తమిళ అసెంబ్లీ 'ప్రత్యేక' ఆమోదం



**చెన్నై, నవంబరు 18 :** అసెంబ్లీ తీర్మానించిన బిల్లులకు ఆమోదం తెలపకుండా గవర్నర్ జాప్యం చేస్తున్నారంటూ గత కొంతకాలంగా ఆరోపిస్తున తమిళనాడు ప్రభుత్వం కీలక ముందడుగు వేసింది. అసెంబ్లీని ప్రత్యేకంగా సమవేశ పరిచి గత తీర్మానించిన 10 బిల్లులను ఏకగ్రీవంగా మరోసారి ఆమోదించింది. ఎలాంటి కారణాలు చెప్పకుండా గవర్నర్ ఆర్.ఎన్.రవి వెనక్కి పంపిన బిల్లులను ఆమోదించిన గవర్నర్‌కు తిరిగి పంపాలని ముఖ్యమంత్రి స్టాలిన్ నిర్ణయించడంతో అసెంబ్లీని ప్రత్యేకంగా సమావేశపరిచారు. తాజాగా ఆమోదం పొందిన బిల్లులలో 2022లోనే ఆమోదించినవి ఉన్నాయి. ఇందులో వైస్ ఛాన్సలర్ల నియామకంలో గవర్నర్ అధికారాలను తొలగించేలా తీసుకొచ్చిన తీర్మానం కూడా ఉంది. వర్శిటీల వీసీలను రాష్ట్ర ప్రభుత్వమే నియమించేలా తమిళనాడు విశ్వవిద్యాలయాల చట్టంలో సవరణలు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఈ బిల్లు తీసుకొచ్చింది. బిల్లులపై చర్చ సందర్భంగా ముఖ్యమంత్రి స్టాలిన్ మాట్లాడుతూ .. గవర్నర్‌పై విమర్శలు గుప్పించారు. ఎలాంటి కారణం చూపకుండా బిల్లులను నిలిపివేయడం ఆమోదయోగ్యం కాదని అన్నారు. 'కేవలం ఆయన వ్యక్తిగత కారణాలతోనే బిల్లులకు ఆమోదం తెలపకుండా వెనక్కి పంపారు. ఇది అప్రజాస్వామికం.

ప్రజా వ్యతిరేకం' అని స్టాలిన్ అన్నారు. బిజెపి యేతర పార్టీలు అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో గవర్నర్లను అడ్డం పెట్టుకొని కేంద్రం కక్షసాధింపు చర్యలకు పాల్పడుతోందని విమర్శించారు. తమిళనాడులో అధికార డీఎంకే ప్రభుత్వానికి, గవర్నర్ ఆర్.ఎన్. రవికి గత కొంతకాలంగా పొసగడం లేదు. జనవరి4న చెన్నైలో నిర్వహించిన ఓ కార్యక్రమంలో గవర్నర్ చేసిన వ్యాఖ్యలు పెద్ద దుమారాన్ని రేపాయి. 'దేశం మొత్తానికి వర్తించేదాన్ని తమిళనాడు మాత్రం కాదని చెబుతుంది. ఇది ఓ అలవాటుగా మారిపోయింది' అంటూ తీవ్రంగా వ్యాఖ్యానించారు. అప్పటి నుంచి మొదలైన వివాదం ఇప్పటికీ కొనసాగుతూనే ఉంది. అసెంబ్లీ తీర్మానించిన బిల్లును పెండింగ్‌లో ఉంచడంతో తమిళనాడు ప్రభుత్వం సుప్రీం కోర్టును కూడా ఆశ్రయించింది. దీనిపై నవంబర్ 10న విచారణ చేపట్టిన అత్యున్న న్యాయస్థానం గవర్నర్ తీరుపై అసహనం వ్యక్తం చేసింది.12 బిల్లుల పెండింగుకు సంబంధించి తమిళనాడు ప్రభుత్వం చేస్తోన్న ఆరోపణలపై ప్రతిస్పందన తెలపాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఈ నేపథనయంలో అసెంబ్లీ ప్రత్యేకంగా సమావేశపరిచి గత బిల్లును ఆమోదించడం ప్రాధాన్యత సంతరించుకుంది.

# పరిశోధనా రంగంలో నూతన ఆవిష్కరణలు అవసరం: బెంగళూరు ఐఐఎస్సి సీనియర్ ప్రొఫెసర్ శివ ఉమాపతి

**మంగళగిరి,నవంబర్ 18,ప్రభాతవార్త :** పరిశోధనా రంగంలో నూతన ఆవిష్కరణలు దేశ పురోగతికి దోహదపడతాయని,ఆ దిశగా యువ శాస్త్రవేత్తలు,పరిశోధనరంగ విద్యార్థులు అడుగులు వేయాలని ఐఐఎస్సీ సీనియర్ ప్రొఫెసర్ డాక్టర్ శివ ఉమాపతి సూచించారు.ఏపి ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో శనివారం మధ్యాహ్నం ఏడో రీసెర్చ్ డే వేడుకలు జరిగాయి.యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ఆచార్య మనోజ్‌కుమార్ అరోరా జ్యోతి ప్రజ్వలన చేసి రీసెర్చ్ డే కార్యక్రమాన్ని ప్రారంభించారు. దృశ్య మాధ్యం పద్ధతిలో జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా హాజరైన డాక్టర్ శివ ఉమాపతి పరిశోధన రంగ విద్యార్థులకు పలు కీలక సూచనలు చేశారు.శాస్త్రీయ పరిశోధనలు విద్యార్థులు ఉజ్వల భవిష్యత్తుకు పునాదులుగా మారుతాయని ఆయన పేర్కొన్నారు.ఈ సందర్భంగా అండర్ గ్రాడ్యుయేట్ స్టడీస్‌లో పరిశోధనల ప్రాముఖ్యతను వివరించారు. పరిశోధనలు విస్తృత పరిచేందుకు యూనివర్సిటీ చేస్తున్న కృషిని వైస్ చాన్సలర్ మనోజ్‌కుమార్ అరోరా తన ప్రసంగంలో వివరించారు. అనంతరం వర్సిటీ రీసెర్చ్ డీన్ డాక్టర్ రంజితాబా వర్సిటీ పరిశోధన ప్రగతి వేదికలను ప్రకటించారు.అనంతరం పరిశోధనలకు సంబంధించిన ప్రత్యేక పుస్తకాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా పేపర్ ప్రజెంటేషన్ పోటీల్లో విజేతలైన పరిశోధన రంగ విద్యార్థులకు బంగారు,రజిత పతకాలు అందజేశారు.ఎస్ఆర్ఎం యూనివర్సిటీతోపాటు, వివిధ యూనివర్సిటీల విద్యార్థులు ఉత్సాహంగా పోటీల్లో పాల్గొన్నారు. 33మందికి బంగారు పతకాలు,26మందికి రజిత పతకాలు లభించాయి.కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆర్.ప్రేమ్‌కుమార్,డీన్ డాక్టర్ విష్ణు పద్దు,కార్యక్రమ కన్వీనర్ డాక్టర్ రాజపాండ్యన్,డాక్టర్ సునీల్ చినదొరై,డాక్టర్ మంజుల,ప్రొఫెసర్ జయశీలన్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో జగన్ సర్కార్ నెత్తుటి దాహం

## వైఎస్సార్సీకి రోజులు దగ్గరపడే టీడీపి కార్యకర్తలపై దాడులు, హత్యలు: నారా లోకేష్ విమర్శ

**అమరావతి, నవంబర్ 18, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో వైకాపా నెత్తుటి దాహానికి అడ్డూఅదుపులేకుండా పోతోందని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ విమర్శించారు. పల్నాడుజిల్లా గురజాల నియోజకవర్గం కొత్త అంబా పురంలో టిడిపి నేత పత్తి రామారావును వైకాపా రౌడీమూక దారుణంగా హతమార్చిందని దుయ్యబట్టారు. వివాదరహితుడైన రామారావును హత్యచేయటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నానని తెలిపారు. పల్నాడును నెత్తుటిమయంగా మార్చేయటమంటే రక్త పాతం చటామా జగన్‌రెడ్డి? అంటూ ప్రశ్నించారు.. వైకాపా రోజులు దగ్గరపడే టిడిపి కార్యకర్తలపై రోజుకో దాడి హత్యలకు పాల్పడుతోందని అన్నారు. రామారావు హత్యకు కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తున్నానని లోకేష్ శనివారం రాత్రి పొద్దుపోయాక ప్రకటించారు.. రామారావు కుటుంబానికి టిడిపి అన్నివిధాలా అండగా ఉంటుందని లోకేష్ పేర్కొన్నారు.



ప్రజా కవిత కొమ్మవరపు విల్సన్‌రావునాగి కుడా ఆయుధమే' ఆవిష్కరిస్తున్న విజయబాబు తదతరులు

# 'నాగి కూడా ఆయుధమే'కవితా సంపుట ఆవిష్కరణ

**విజయవాడ,నవంబరు18,ప్రభాతవార్తప్రతినిధి:** గుండె కింద తడిని స్పృశించే అసలైన కవిత్వం,సమాజాన్ని చదివి నిజాలు పలికించే రచనలు దాదాపుగా మృగ్యమవుతున్నాయని ఏపీ అధికార భాషా సంఘం అధ్యక్షుడు పి.విజయబాబు స ్పష్టం చేసారు.సాహిత్యంతో అతనకు అత్యం సాన్నిహిత్యం ఉందన్నారు. గ్రంధాలయాలు దేవాలయాలకన్న మిన్న అన్నారు.అసమాజిక అసమానతపై మనిషి ఎక్కుపెట్టే దిశలో ముందుకు నడిపించాయన్నారు.జాతీయోద్యం పునాదులుగా గ్రంధాలయన్నారు.స్థానిక ఠాగూర్‌లో 56వ జాతీయ గ్రంధాలయోత్స వాల్లో నవమల్లె తీగ సాంస్కృసాహిత్య సాంస్కృతిక వ్యవస్థాపకుడు కలిమిశ్రీ ఆధ్వర్యంలో సుప్రసిద్ధ ప్రజా కవిత కొమ్మవరపు విల్సన్‌రావు రచించినే ం నాగలి కుడా ఆయుధమే" అనే కవిత సంపుటను ఆవిష్కరించారు.విల్సన్ కవిత్వలో నిజాయితీ ఉందన్నారు.అందుకే ఆయన రాసింది మూడు పుస్తకాలైన ప్రపంచ తెలుగు సాహిత్యం ఆణిముత్యాలన్నారు.అరసవిల్లి కృష్ణ తన ఉద్యాక్షోపన్యాసంంలో వాస్తవాన్ని కవితా ్మత వ్యక్తికరించే విధానం అత్యంత ప్రస్దిద్ధంగా నిలుస్తుందన్నారు.పుస్తక సమీక్షను సమగ్రంగా విశ్లేషిస్తూ వివరించారు.ఏపీ మేధావుల సంఘం అధ్యక్షుడు ఘంటా విజయకుమార్ మాట్లాడుతూ సామాజిక కవిత్వం మరుగుపుడుతదన్నారు.ఇతర భాషాలను అనుసృజన పేరిట తీసుకుని వచ్చి.వాటి సొంత కవిత్వంగా చెలామణి చేసుకునే పెద్దమనుషుల ప్రభావానికంగా దూరంగా ఉండాన్నారు.ఇతిహాసాల్లో మట్టికి మనిషికి సంబంధాన్ని వివరించారన్నారు అహల్య కథకు అందుకు నిదర్శనంగా ఉందన్నారు.అనిల్ డేని కొమ్మవరపు కవిత్వం గుండె,అంతరాల నుంచి రావడం గ్రేట్ అన్నారు.నవ్యాంధ్ర రచయిత సంఘంఅధ్యక్షుడు కలిమికొం సాంబశివరావు(కలిమిశ్రీ),ప్రముఖ కవులు శ్రీరాంకవచం సాగర్,చొప్పా రాజశేఖర్,కృష్ణా జిల్లా గ్రంధాలయ చైర్మన్ జమలా పూర్ణమ్మ, గ్రేడ:వన్ గ్రంథాయాదికారిణి కె.రమాదేవి తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# సంక్షేమపథకాలు అమలులో సిఎం జగన్ ఆదర్శం

## -సచివాలయాలు, కొత్తజిల్లాలతో విప్లవాత్మక ప్రజాసంక్షేమం: మీడియా అకాడమీ చైర్మన్ కొమ్మినేని



**తిరుమల,నవంబర్ 18ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శమని, ప్రభుత్వం అమలుచేస్తున్నవివిధ కార్యక్రమాలను మీడియా ద్వారా ప్రజలకు తెలియజేశానని ఏపి సిఆర్ మీడియా అకాడమీ చైర్మన్ కొమ్మినేని శ్రీనివాస రావు తెలిపారు. ఈ రాష్ట్రానికి వ ఏపీ నీడ్స్ జగన్ అనే అంశాన్ని, ప్రభుత్వం చేస్తున్న పలు సంక్షేమ అభివృద్ధిపథకాలు 90శాతం అమలు చేసిందన్నారు.పేదలపట్ల తనకున్న అంకిత భావాన్ని జగన్ చాటుకున్నారన్నారు. ఎక్కడా ఎలాంటి అవతవకలు లేకుండా, అవినీతికి తావు లేకుండా 2.50లక్షల కోట్లు పేదప్రజలకు ,అర్హులైన లబ్ధిదారులకు పంపిణీ చేశారన్నారు. రాష్ట్రంలో సచివాలయ వ్యవస్థ,వాలంటీర్లు, కొత్త జిల్లాల ఏర్పాటుతో అనేక విప్లవాత్మకమైన ప్రజా సంక్షేమ కార్యక్రమాలు అమలుచేస్తున్నారని కొమ్మినేని తెలిపారు.శనివారం ఉదయం కుటుంబ సభ్యులతో కలసి తిరుమలకు చేరుకుని విఐపి బ్రేక్‌దర్శనంలో స్వామివారిని దర్శించుకున్నారు. టిటిడి అధికారులు ప్రసాదాలు అందజేశారు.

# పుష్పయాగానికి శాస్త్రోక్తంగా అంకురార్పణ



**తిరుమల,నవంబర్ 18ప్రభాతవార్తప్రతినిధి:** ఈ ఏడాది రెండు బ్రహ్మోత్సవాలు పూర్తవడంతో దేవదేవుడు వేంకటేశ్వరునికి పుష్పయాగ మహోత్సవం ఆదివారం జరగనుంది. ఈ యాగానికి ముందు శనివారం రాత్రి "అంకురార్పణ" కార్యక్రమం ఆలయ అర్చకులు వేదోక్తంగా జరిపించారు. సాయంత్రం నిత్యకైంకర్యాలు పూర్తయిన తరువాత మలయప్పస్వామి సేనాధిపతి విశ్వక్సేనులవారు ఆలయం నుండి వెలుపలకు వచ్చి మంగళవాయిద్యాల నడుమ ఆలయానికి నైరుతివైపు ఉన్న వసంతోత్సవ మండపంకు చేరుకున్నారు. ఇక్కడ సర్వసేనాధిపతి పర్యవేక్షణలో ఆలయ అర్చకులు పుట్టమన్నుసేకరించి ,దాంతో నవధాన్యాలు మొలకెత్తించే కార్యక్రమం శ్రీకారం చుట్టారు. ఆలయ ప్రధాన అర్చకులు వేణుగోపాలదీక్షితులు, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, ఆలయ పేష్కారు శ్రీహరి, అర్చకులు పాల్గొన్నారు.

# ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు ఐక్యతో హక్కుల సాధన కోసం కృషి చేయాలి

## డిసెంబర్ 10న జరిగే మహాసభను జయప్రదం చేయండి

## ఎపి జెఏసి రాష్ట్ర చైర్మెన్ బొప్పరాజు వేంకటేశ్వర్లు



**తిరుపతిరూరల్, నవంబర్18 ప్రభాతవార్త:** ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు తమ హక్కుల సాధన కోసం ఐక్యతతో పోరాడాలని ఏపి జెఏసి రాష్ట్ర చైర్మెన్ బొప్పరాజు వేంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. శనివారం తిరుపతి అర్బన్ తహాశీల్ధార్ కార్యాలయ మొదటి అంతస్తులో ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా విచ్చేసిన బొప్పరాజు వేంకటేశ్వర్లు మాట్లాడుతూ డిసెంబర్ 10న ఔట్ సోర్సింగ్ మహాసభ విజయవాడలో జరుగునని, ఈ సభకు ముఖ్యఅతిధులుగా రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి, ప్లానింగ్ వైస్ చైర్మెన్ మల్లాది విష్ణు పాల్గొంటారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఆప్కాస్ సంస్థను ఏర్పాటు చేసి చిరుద్యోగులకు రక్షణనిస్తూ భరోసా కల్పించిందని తెలియజేసారు. అయితే నిత్యవసర ధరల పెరుగుదలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల పట్ల ఉదారంగా వ్యవహరించి, న్యాయం చేయాలని కోరారు. చిరు ఉద్యోగుల పట్ల ఏపి జెఏసి ఎప్పటికి అండగా ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుందని తెలిపారు. 2018లో కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు మట్టి ఖర్చులు, చనిపోయిన ఉద్యోగి కుటుంబానికి నష్ట పరిహారం, ప్రసూతి సెలవులు, మహిళా ఉద్యోగులు, ప్రత్యేక సెలవులు ఇలా అనేక జీవోలు తెచ్చిన ఘనత ఏపి జెసిఏకే దక్కుతుందన్నారు.

ఈ సమావేశంలో రాష్ట్ర రెవెన్యూ అసోసియేషన్ నాయకులు కృష్ణమూర్తి, శివప్రసాద్, అశోక్‌రెడ్డి, రాష్ట్ర అవుట్ సోర్సింగ్ జెఏసి కార్యదర్శి అల్లం సురేష్, పద్మజ, ఉదయ్‌కుమార్, రామాంజులు, చంద్రశేఖర్, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రాంతాల్లో ఎక్కడా ప్లాస్టిక్ వేస్ట్ బాటిల్స్ కనపడరాదు

**రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి చైర్మెన్ సమీర్ శర్మ**

**తిరుపతిరూరల్, నవంబర్ 18 ప్రభాతవార్త:** ప్లాస్టిక్ వినియోగం అనంతరం, ప్లాస్టిక్ ఉత్పత్తిదారులే రీసైక్లింగ్ కొరకు ప్లాస్టిక్‌ను తిరిగి సేకరించే బాధ్యతను తీసుకోవాలని, రోడ్లపై, గ్రామీణ ప్రాంతాల్లో ఎక్కడ ప్లాస్టిక్ వెస్ట్, బాటిల్స్ కనబడరాదని రాష్ట్ర ముఖ్యమంత్రి చీఫ్ ఎగ్జిక్యూటివ్, రాష్ట్ర కాలుష్యనియంత్రణ మండలి చైర్మెన్ సమీర్ శర్మ ఆదేశించారు. శనివారం స్థానిక శ్రీపద్మావతి అతిధి గృహంలో చైర్మెన్ మండలి సమావేశంలో పాల్గొని పలు ఆదేశాలు జారీ చేసారు. రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి చైర్మెన్ సమీర్ శర్మ మాట్లాడుతూ రహదారుల్లో, రహదారుల పక్కన ప్లాస్టిక్ సంబంధిత బ్యాగులు, వస్తువులు, ప్రధానం బాటిల్స్ కనబడరాదని, నిర్లక్ష్యం వహిస్తే భారీ అపరాధ రుసుములు సంబంధిత పరిశ్రమలే చెల్లించాలని, మునిసిపల్, పంచాయతీ అధికారులు దృష్టి పెట్టాలన్నారు.



పరిశ్రమలు తమ ఉత్పత్తులను వినియోగం అనంతరం రీ సైక్లింగ్ సేకరించాల్సిన బాధ్యత ఉందన్నారు. ఇపిఆర్ అమలు చేయాలనే చట్టం చెబుతున్నదని, లేదంటే అపరాధ రుసుము చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో ప్రభుత్వ ఆసుపత్రులు 165, ప్రవేట్ ఆసుపత్రులు 834, పశువైద్య శాలలు 36, మొత్తం 1035కు పైగా ఉన్నాయని తెలిపారు. బయోమెడికల్ వేస్ట్‌రూల్స్ 2016 తప్పనిసరి అమలు కావాలని, జిల్లాలో అనుమతి పొందిన బయో వేస్ట్ రీ సైక్లింగ్ కంపెనీదారులు తప్పనిసరి సేకరణ సమయంలో క్యూఆర్‌కోడ్, బ్లూటూత్ విధానంతోనే ఎంత బరువువాడిన బయోవేస్ట్ తీసుకువెళ్ళుతుందన్నారు. యాప్ నందు రోజువారి నమోదు జరగాలని సూచించారు. తిరుపతి నగరపాలక వేస్ట్ మేనేజ్మెంట్ సిస్టం బాగుందని,, ప్రెసిడెన్సియల్ అవార్డు అందుకోవడం అభినందనీయమని అన్నారు. పోల్యుషన్ హాట్ స్పాట్లలో ఈ మధ్య ఏర్పాటు చేసిన ఫ్రీ లెఫ్ట్‌ల వద్ద ఎఇకమ్ సంస్థ ప్రతిపాదనలు తీసుకుని పచ్చదనం పెంచాలన్నారు. అమెజాన్, ఫ్లిప్‌కార్ట్, స్విగ్గీ, జమోటో వంటి సంస్థలు సరఫరా చేసే పాల ఫ్యాకేట్స్ వేస్ట్ సంబంధిత వారే సేకరణ చేపట్టటానికి చర్యలు చేపట్టి అమలు చేయాలనేది ఇపిఆర్ చట్టం చెబుతుందన్నారు. ప్రధానంగా శానిటరీ ఇన్‌స్పెక్టర్లు ఏఏ బ్రాండ్ ప్లాస్టిక్, బాటిల్స్ వంటివి ఉంటాయో తెలుస్తుందని, ప్రణాళికబద్ధంగా సూచనలు ఇవ్వడం, సేకరణపై దృష్టి పెట్టాలన్నారు. మల్టీనేషన్ కంపెనీలు కోక్, థమ్సఅఫ్ వంటి వినియోగం వివరాలు, రీ సైక్లింగ్‌కు సేకరించిన వివరాలు ఉండాలన్నారు. రీ సైక్లింగ్ స్థానిక సంస్థలకు ఇవ్వగలిగితే త్వరగా ప్రాసెస్ తెలుస్తుందన్నారు. వాహనాలకు సంబంధించి బై బ్యాక్ విధానంతో బ్యాటరీలు సేకరణ, ఇ-వేస్ట్ ఎలక్ట్రానిక్ సంస్థల వస్తువులు విడిభాగాలు మార్చే లెక్కలు, వాటి సేకరణ, రీ సైక్లింగ్ వివరాలు ఉండాలని సూచించారు. స్పందనలో కాలుష్యంపై అందిన అర్జీలు సకాలంలో పరిష్కారం కావాలన్నారు. ఇక శబ్ధకాలుష్యం, వాహన కాలుష్యం విషయంలో పోలీసు, పిసిబి సంయుక్తంగా తనిఖీలు నిర్వహించి వాహనదారులకు జరిమానాలు విధించాలని సూచించారు. తిరుపతి నగరపాలక సంస్థలో అమలవుతున్న వేస్ట్ మేనేజ్మెంట్ విధానంపై నగరపాలక డి.సి చంద్రమౌళీశ్వరరెడ్డి వివరించారు. ఈ సమీక్షలో పిసిబి కర్నూల్ జాయింట్ కమిషనర్ రమేష్, పిసిబి ఈఈ నరేంద్ర, ప్రధాన ఆసుపత్రుల ప్రతినిధులు, ప్లాస్టిక్ ఉత్పత్తిదారులు, ప్లాస్టిక్‌తో ముడిపడివున్న డ్రింక్స్ సంస్థలు, అనుమతి పొందియున్న రీ సైక్లింగ్ పరిశ్రమల ప్రతినిధులు పాల్గొన్నారు.

# దుర్గమ్మ సేవలో కేంద్ర సాంస్కృతిక, పర్యాటక శాఖ ప్రధాన కార్యదర్శి విద్యావతి

**ఇంద్రకీలాద్రి, నవంబర్ 17, ప్రభాతవార్త:** బెజవాడ దుర్గమ్మను కేంద్ర సాంస్కృతిక, పర్యాటక శాఖ ప్రధాన కార్యదర్శి వి విద్యావతి శనివారం దర్శించుకున్నారు. అనంతరం ఇఒ కెఎస్ రామారావు విద్యావతి దంపతులకు దుర్గమ్మ చిత్రపటం, ప్రసాదం, శేషవస్త్రం అందజేయగా, వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు.

**నమక, చమకాలతో సహస్ర లింగార్చన:** శ్రీ మల్లేశ్వర స్వామివార్లను అర్చకస్వాములు నమక చమక మంత్రపఠనంతో అర్చించారు. దుర్గమ్మ ఆలయంలో కార్తీకమాసంలో సహస్ర లింగార్చనలో భాగంగావేదపండితులు రుద్రం, శ్రీసూక్తం, పుష్పసూక్తం పఠిస్తూ ఉదయం 9 గంటల నుండి నిర్వహించారు. పాలు, పెరుగు, పంచామృతాలు, పండ్లరసాలతో అభిషేకించిన తరువాత వర్ణమయ పుష్పాలతో అలంకృతులను చేసి ధూప, దీప నివేదనలందించారు. ఈ సహస్ర లింగార్చన ఆర్జిత సేవా టికెట్టు రు.500 లు, నెలకు రు.5,116ల టికెట్టు, అలాగే ఊంజల్ సేవకు రు.50ల టికెట్టు చెల్లించి భక్తులు పాల్గొనవచ్చు. సాయం సంధ్యాకాలంలో శ్రీ స్వామి అమ్మవార్లకు పల్లకీ సేవ నిర్వహించారు. అలాగే సాయంసంధ్యాకాలంలో సహస్ర దీపాలంకార సేవను నిర్వహించారు. సహస్ర దీపకాంతులతో శోభిల్లుతూ శ్రీ స్వామి అమ్మవార్లు భక్తులను అనుగ్రహించారు.



కేంద్ర సాంస్కృతిక, పర్యాటక శాఖ ప్రధాన కార్యదర్శి వి విద్యావతికి దుర్గమ్మ చిత్రపటం అందజేస్తున్న ఇఓ


**రమ్యంగా నృత్య నీరాజనం:** దుర్గమ్మను కీర్తిస్తూ రమ్యంగా సాగిన నృత్య నీరాజనం భక్తులకు ఆకట్టుకుంది. వాతాపి గణపతింతో ప్రారంభమై అయిగిరి నందిని, శివఅష్టకాలతో సాగి, కొలువై వున్నాడే, తిరువీధుల వెలసే, అయ్యప్ప దేవాయ నమ:, చూడరమ్మ సతులాల అని కీర్తిస్తూ సాగిన కీర్తనలకనుగుణంగా కళాకారులు రోజ, దీక్ష, గౌతమి, జాహ్నవి, మోక్ష, భావ్య, మనస్విని, అఖిల, భార్గవి, సుదీప్తి లు బి అంకాలరావు నేతృత్వంలో అందించిన నృత్యానికి ఆహుతులు జేజేలు పలికారు.

# అభివృద్ధి-సంక్షేమాలకు చిరునామ వైఎస్సార్సీ

## ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను

**జగ్గయ్యపేట, నవంబర్ 18, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్‌లో సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి పరిపాలనలో జరిగిన మేలు, సంక్షేమం, అభివృద్ధి గురించి ప్రజలకు వివరించేందుకు, వాస్తవాలు చెప్పేందుకు సామాజిక సాధికార యాత్ర చేపట్టగా సాధికార స్ఫూర్తితో తమ పార్టీలోకి తెలుగుదేశం నుండి చేరికలు పెరిగిపోతున్నాయని ప్రభుత్వవిప్, టిటిడి పాలకమండలి సభ్యులు ఎంఎల్ఏ సామినేని ఉదయభాను అన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని ఎస్‌జిఎస్ కళాశాల క్రీడామైదన ప్రాంగణంలో ఏర్పాటుచేసిన సామాజిక సాధికార యాత్ర సమాయత్త సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగిస్తూ చంద్రబాబు పాలనలో జరుగని సంక్షేమం, అభివృద్ధిని నేడు జగనన్న పాలనలో జరుగుతున్న సంక్షేమాభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు తెలియజెప్పటమే లక్ష్యంగా జరుగుతుందన్నారు. ఇప్పటికే ప్రజలు వైఎస్ఆర్ కాంగ్రెస్ పట్ల విశ్వాసం ప్రకటిస్తుండగా ఈయాత్ర ద్వారా వాస్తవాలు మరింతగా తెలుస్తాయన్నారు. అభివృద్ధికి చిరునామాగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చరిత్ర సృష్టిస్తుందని, ఇది సహించలేక ప్రతిపక్షాలు అబద్ధాలు ప్రచారంచేస్తూ జగనన్న ఇమేజ్‌ను భంగపర్చాలని ప్రయత్నిస్తూ అవే భంగపడే పరిస్థితులు తెచ్చు కున్నాయన్నారు. అన్ని విధాలుగా జగ్గయ్యపేట ప్రాంతంలో అభివృద్ధి చేసిన ఘనత, చరిత్ర తమదేనని ధీమాగా ప్రకటించారు. ప్రజా సంక్షేమానికి మళ్ళీ జగనన్నే కావాలి ఆంధ్రాలో ప్రజా సంక్షేమానికి మళ్ళీ జగనన్నే కావాల్సిన ఆవశ్యకత ఉన్నదని వైఎస్ఆర్‌సిపి యువనేత సామినేని వెంకటకృష్ణప్రసాద్, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర అన్నారు. గతంలో చంద్రబాబు 650కి పైగా హామీలిచ్చి ఏ ఒక్కటి అమలుచేయలేదని, సిఎం జగన్మోహనరెడ్డి 2019 ఎన్నికల్లో ఇచ్చిన హామీలను 99 శాతం నెరవేర్చారని అన్నారు. అందుకే జగనన్న మళ్ళీ ముఖ్యమంత్రి కావాలని అన్నారు. కాగా వైఎస్ఆర్‌సిపి కార్యాలయానికి మాజీ కౌన్సిలర్ చారుగుండ్ల కొండ మైక్‌సెట్‌ను ఉదయభానుకు వితరణగా శనివారం అం దజేశారు. చిల్లకల్లు బిసి కాలనీకి చెందిన టిడిపి బిసి నాయకు లు సభలో వైఎస్ఆర్‌సిపిలో చేరగా ఉదయభాను పార్టీ కండు వాలతో స్వాగతించారు. కార్యక్రమాల్లో కెడిసిసి బ్యాంక్ మాజీ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు,మున్సిపల్ వైస్‌చైర్మన్ తుమ్మల ప్రభాకర రావు, పార్టీ నాయకులు, కౌన్సిలర్లు, తుమ్మెపల్లి నరేంద్రరావు, బాజీ, ఎం శ్రీనివాసగౌడ్, కొండ తదితరులు పాల్గొన్నారు.





# ప్రపంచ బ్లాక్ అండ్ వైట్ ఫొటో కేటగిరీలో ప్రథమ బహుమతి సాధించిన రవికాంత్

**మామిడికుదురు, నవంబర్ 18, ప్రభాతవార్త:** దుబాయ్ దేశంలో నిర్వహించిన అంతర్జాతీయ ఫోటోగ్రఫీ పోటీల్లో మామిడికుదురు మండలం మొగలికుదురు గ్రామానికి చెందిన కూర్మా రవికాంత్ ప్రథమ బహుమతి సాధించినట్లు తండ్రి సత్యానందం తెలిపారు. ఈ పోటీల్లో ప్రపంచ వ్యాప్తంగా అనేక మంది పాల్గొనగా భారతదేశం తరుపున రవికాంత్ విజేతగా నిలిచాడన్నారు. కంప్యూటర్ ఆన్‌లైన్‌లో పోటీలు జరిగాయని, దీనిలో రవికాంత్ మొదటి స్థానం సాధించినట్లు పేర్కొన్నారు. బహుమతి తీసుకోవడానికి దుబాయ్ రావాలని ఆహ్వానం రావడంతో రవికాంత్ అక్కడికి వెళ్ళి అక్కడ నవంబర్ 16వ తేదీన జరిగిన కార్యక్రమంలో పాల్గొని హమదాన్ బిన్ మొహమ్మద్ బిన్ రషీద్ ఆల్ మక్తూమ్ అంతర్జాతీయ ఫోటోగ్రఫీ అవార్డుతో పాటు రూ.12.50 లక్షల ప్రైజ్ మనీ అందుకున్నాడన్నారు. అంతర్జాతీయ స్థాయిలో అవార్డు అందుకున్న రవికాంత్‌ను పలువురు స్నేహితులు, బంధువులు, గ్రామస్థులు, ఫోటోగ్రాఫర్లు అభినందించారు.




# దొమ్మేరులో మహేంద్ర కుటుంబాన్ని పరామర్శించిన పురందేశ్వరి

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, నవంబర్ 18, ప్రభాతవార్త :** తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరు మండలం దొమ్మేరు గ్రామంలో దళిత యువకుడు మహేంద్ర కుటుంబాన్ని రాష్ట్ర బిజెపి అధ్యక్షురాలు పురందేశ్వరి శనివారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహేంద్ర మృతి పట్ల అతని కుటుంబ సభ్యులకు ఎన్నో అనుమానాలు ఉన్నాయని వాటిని తీర్చవలసిన బాధ్యత ప్రభుత్వంపైన పోలీసుల పైన ఉందని అన్నారు. అదేవిధంగా ముఖ్యమంత్రి జగన్ మాట్లాడితే నా ఎస్సీలు నా బీసీలు నా మైనార్టీలు అని చెప్పుకునే అతను ఆధ్వర్యంలో ప్రభుత్వం అతను పార్టీకే చెందిన యువకుడు మృతిచెందితే ఈ పాలన ఎలా నడుస్తుందో తెలుసుకోవచ్చా అన్నారు. ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరించి నిజా నిజాలను బయటికి తీసి దోషులపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. అంతేకాకుండా హైకోర్టు సిటింగ్ జడ్జితో విచారణ చేయించి బాధ్యత కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా జాతీయ ఎస్సీ కమీషన్‌కు ఫిర్యాదు చేస్తామని అన్నారు. ఆమె వెంట రాజమండ్రి పార్లమెంటరీ బిజెపి అధ్యక్షులు పరిమిరాధా, మున్సిపల్ బిజెపి నాయకుడు ప్రముఖ న్యాయవాది పిల్లలమర్రి మురళీకృష్ణ, ఇతర బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# ఖనిజ సంపదను దోచుకుంటున్న సీఎం: పురందేశ్వరి

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, నవంబర్ 18, ప్రభాతవార్త:** ఉభయ గోదావరి జిల్లాల్లో సహజ సిద్ధంగా లభిస్తున్న ఖనిజ సంపదను సీఎం జగన్మోహనరెడ్డి అక్రమంగా దోచుకుపోతున్నాడని ఏపీ బిజెపి అధ్యక్షురాలు దగ్గుపాటి పురందేశ్వరి దుయ్యబట్టారు.తూర్పుగోదావరి జిల్లా రాజమండ్రి రూరల్ బుర్రిలంక ఇసుక ర్యాంపులో ఉభయ గోదావరి జిల్లాల జనసేన పార్టీ అధ్యక్షుడు కందుల దుర్గేష్, స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ ర్యాంపులో అవినీతి భారీగా జరుగుతున్నట్లు ఆరోపించారు. ఎక్కడా డిజిటల్ పేమెంట్లు లేవని పేర్కొన్నారు. ఇచ్చే బిల్లులో రాష్ట్రప్రభుత్వం పేరు లేదని గుర్తించామన్నారు. స్థానిక రైతులను ఇబ్బందులకు గురిచేస్తూ వారికి దారి లేకుండా చేసు ్తన్నారని ఆరోపించారు. ఇసుక ర్యాంపు నిర్వాహకులకు అధికార యంత్రాంగం సహకరిసు ్తన్నారని ఆమె అన్నారు.

# అభయ వెంకటేశ్వరునికి ప్రత్యేకాలంకారాలు

## శనీశ్వరునికి షోడశాభిషేకాలు

## శ్రీకాళహస్తీశ్వరాలయంలో భక్తుల సందడి

**శ్రీకాళహస్తి, నవంబరు 18 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయం శనివారం భక్తులతో కిట కిట లాడింది. కార్తీక మాసం కావటంతో స్థానిక భక్తులతో పాటు తమిళనాడు,కర్నాటకల నుంచి వచ్చిన భక్తులతో ఆలయం కిట కిట లాడింది. ఉదయం నుంచి ఆలయంలో ఎటు చూసినా భక్తుల శివనామస్మరణతో పునీతమైంది. శని వారం శనీశ్వరుని ఆలయం వద్ద భక్తులు విశేష సంఖ్యలో పాల్గొన్నారు. కాగా ఆలయంలో అభయ వెంకటేశ్వరస్వామి నిలువెత్తు విగ్రహం వెలసింది. ఇక్కడ స్వామికి ప్రత్యేక ఆలంకారాలు భక్తుల్ని ఇట్టే ఆకట్టుకుంటున్నాయి. సాధారణంగా వెంకటేశ్వరస్వామి హస్తం కిందకు చూపుతుం టుంది. కానీ శ్రీకాళహస్తీశ్వరాయంలో వెలసిన వెంకటేశ్వరస్వామి విగ్రహం అభయమిస్తున్నట్లు ఉంటుంది. దీని ప్రాశస్త్యంను బాగా ప్రచారం చేస్తున్నారు.వేదపండితులు,అర్చకులు స్వామి సన్నిధిలో వేద మంత్రాలను పఠిస్తూ షోడషాభిషేకాలు జరిపారు. ఇక రాహుకేతుదోష నివా రణ పూజలు కూడా రికార్డు స్థాయిలో జరిగాయి. ముఖ్యంగా రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించుకుంటున్న వారి సంఖ్య గణనీయంగా



శ్రీకాళహస్తీశ్వరాలయంలో శనీశ్వరస్వామికి విశేష అలంకరణ దృశ్యం

పెరిగింది.శనివారం ఓ వైపు సామాన్యభక్తుల తాకిడి మరోవైపు అతిధులతో కళ కళ లాడింది. రాహుకేతుదోష నివారణ పూజలుసుమారు 5వేలు జరిగాయి. ఇక అభిషేకాలు విశేష సంఖ్య లో జరిగాయి.వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఇఒ కెవి సాగర్‌బాబు, ఆలయ సిబ్బంది ఆలయంలోనే తిష్టవేసి పర్యవేక్షించారు.

**శివానంధైక నిలయం జనంతో కిట కిట:** దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి గాంచిన శివానంధైక నిలయం శనివారం భక్తులతో కిట కిట లాడింది. దక్షిణ కైలాసంలో వెలసిన వాయులింగేశ్వరుడు భక్తులు తమ ఇష్టదైవం ముక్కంటీశునికి దర్శించుకొని శుభాలు పొందాలని పరుగులు తీశారు. ఓ వైపు సామాన్యభక్తుల తాకిడి మరో వైపు అతిధుల తాకిడితో ఆలయం కిట కిట లాడింది.అడుగు తీసి అడుగు వేయలేని స్థితి చోటు చేసుకుంది. అయితే వచ్చిన భక్తులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా ఆలయ ఇఒ వికె సాగర్‌బాబు ఆదేశాలతో వారి సిబ్బంది పరుగులు తీసారు.మరో వైపు ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు క్యూలైన్లను పర్యవేక్షించారు. తిరుమలేశుని దర్శనానికి వచ్చిన భక్తులకు దర్శనం ఆలస్యం అవుతుండటంతో సమీపంలోని ఆలయాల దర్శనానికి రద్దీ ఏర్పడింది. ఒక్కసారిగా జనం తండోపతండాలుగా కదలి తరంగాల్లా కదలి వచ్చారు. రెండు రోజులుగా శ్రీకాళహస్తీశ్వరాల యంలో భక్తుల రద్దీ అధికమైంది. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని ఎలాంటి ఇబ్బంది లేకుండా సిబ్బంది ఆలయ డెప్యూటీ ఇఒ వెంకట సుబ్బయ్య, ఎఇఒ ఏకే ధనపాల్, సతీష్ మాలిక్, లోకేష్‌రెడ్డి, టెంపుల్ ఇన్స్‌పెక్టర్లు సుద ర్శనం, సుబ్రమణ్యం, హరియాదవ్, సూపరిం టెండెంట్ నాగభూషణం యాదవ్ వారి సహ చరులు ఏర్పాట్లు పర్యవేక్షించారు.

**శనీశ్వరునికి షోడషాభిషేకాలు:** శ్రీకాళహస్తీశ్వ రాలయంలో వెలసిన శనీశ్వరునికి విశేషంగా షోడశాభిషేకాలు నిర్వహించారు. దక్షిణభారత దేశంలో ఎక్కడా లేని విధంగా వాయులింగేశ్వ రుడు స్వయంభువుగా వెలసినదివ్యక్షేత్రంలో శనీశ్వరుడు విగ్రహ రూపంలో వెలసి భక్తుల కొంగుబంగారంగా వరాలిస్తున్నారు. ఈ నేపథ్యం లో శనీశ్వరునికి షోఢశాభిషేకాలు అందించారు.అభిషేకాలు సుమారు 90 మమాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలు 30 జరిగాయి. రాహుకేతుదోష నివారణ పూజలు 3581లు జరిగినట్లు దేవస్థానం అధికారులు ప్రకటించారు. ఈ ఆలయం వద్ద భక్తుల తాకిడి అధికంగా కనబడింది. అయితే దళారుల అట కట్టించుటకు అధికారులు సిసి కెమెరాలను పరిగణలోకి తీసుకున్నారు.



## ఓటరు నమోదుపై ప్రత్యేక దృష్టిసారించాలి : ఆడారి



11లో

## బాధితులకు నాలుగు రెట్ల టీడీఆర్

- భీమిలి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు



విశాఖపట్నం, నవంబర్ 18, ప్రభాతవార్త:

సింహాచలం బీఆర్‌టీఎస్ రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా గృహాలను కోల్పోవాల్సి వచ్చిన వారికి స్ట్రక్చరల్ కాంపోజిషన్ మొత్తం, నాలుగు రెట్ల టీడీఆర్ ఇవ్వనున్నామని భీమిలి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు తెలిపారు. ఈ సందర్భంగా శనివారం ఆయన మాట్లాడుతూ తమది పేదల సంక్షేమ ప్రభుత్వమని, జగన్ పాలనలో ప్రతిఒక్కరికీ న్యాయం జరుగుతుందన్నారు. ఇళ్లు కోల్పోయిన ప్రతిఒక్క బాధితుడ్ని తమ ప్రభుత్వం ఆదుకుంటుందన్నారు. ఏ ఒక్కరూ చింతపడాల్సిన అవసరం లేదన్నారు. త్వరలో టీడీఆర్ అమౌంట్లు అందజేస్తామన్నారు.



11లో

## తూర్పులో ఫుల్ జోష్..

-విజయవంతంగా సామాజిక సాధికారిక బస్సుయాత్ర

- పెద్ద ఎత్తున పాల్గొన్న యువత, మహిళలు- మూడు వేల బైక్‌లతో భారీ ర్యాలీ



## బడుగుల బలం, బలగం జగనే

- ఎమ్మెల్సీ వరుదు కల్యాణి వెల్లడి



విశాఖపట్నం, నవంబర్ 18, ప్రభాతవార్త

బీసీల తోకలు కత్తిరిస్తానంటే మీకు అవమానంగా అనిపించలేదా.. ? బీసీలను చంద్రబాబునాయుడు అవమానించినప్పుడు నోరెత్తని అచ్చెన్నాయుడు ఆ పార్టీ బీసీ నాయకులు..ఎన్నికలొస్తున్నాయని రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్వహిస్తున్నారంటూ...బీసీలంతా నవ్వుకుంటున్నారని, జయము జయము చంద్రన్న అంటూ...భజన చేసింది టీడీపీ బీసీ నాయకులు కాదా అని ఆ పార్టీ బీసీ నాయకులను ఎమ్మెల్సీ వరుదు కల్యాణి శనివారం ఘాటుగా ప్రశ్నించారు. చంద్రబాబు అధికారంలో ఉండి అహంకారపూరితంగా బీసీల తోకులు కత్తిరిస్తానని బెదిరించి అవమానిస్తే .. ఇదే అచ్చెన్నాయుడు, ఆ పార్టీ బీసీ నాయకులు ఎందుకు ప్రశ్నించలేకపోయారని, బీసీలను అవమానించినట్టు మీకు అనిపించలేదా..? అని ఎద్దేవా చేశారు. విశాఖ వచ్చి మత్స్యకారుల తోలు తీస్తానని, అంతు చూస్తానని చంద్రబాబు అంటే టీడీపీలోని ఏ ఒక్క బీసీ నాయకులు ఎందుకు ప్రశ్నించలేదన్నారు. ఎవరు దద్దమ్మలు అచ్చెన్నాయుడు... మీరు కాదా మీ పదవుల కోసం చంద్రబాబు కాలు కింద చెప్పులా ఉన్నారనే విషయం మరిచిపోవద్దు చంద్రబాబు తన ఐదేళ్ళ పాలనలో రాజ్యసభకు ఒక్క బీసీని కూడా పంపలేదు బీసీ ప్రతినిధులు అని చెప్పుకునే మీరు ఏం చేశారు..? ఎందుకు రాజ్యసభకు ఒక్క బీసీని కూడా నామినెట్ చేయలేదని ఎందుకు ప్రశ్నించలేదు. మరి ఎవరు దద్దమ్మలు? బీసీలు జడ్జీలుగా పనికారారని కేంద్రానికి లెటర్ రాస్తే - మిగతా 11లో

## వాగ్దానాలు అమలు చేసిన ఘనత జగన్‌దే

- మంత్రులు సీదిరి, విశ్వరూప్



11లో

## ఆరోగ్యాంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దేందుకు సీఎం కృషి

- జెడ్పీ సర్వసభ్య సమావేశంలో మంత్రి అమర్నాథ్



11లో



## కమిషనర్ దృష్టికి గాజువాక ప్రధాన సమస్యలు : ఎమ్మెల్యే







11లో

## 23న భారత్-ఆస్ట్రేలియా టీ 20

- ప్రత్యేక టికెట్ల కౌంటర్ల ఏర్పాట్లు పరిశీలించిన ఏసీఏ కార్యదర్శి గోపీనాథ్‌రెడ్డి



11లో

## కార్తీక శనివారం పూజలు



10లో

## గుంతల రోడ్లపై టీడీపీ, జనసేన నిరసన

విశాఖపట్నం, నవంబర్ 18, ప్రభాతవార్త



భవులవాడ, దర్జీ నగర్ కాలనీలో టీడీపీ, జనసేన పార్టీల ఆధ్వర్యంలో గుంతల రోడ్లపై నిరసన చేపట్టారు. ఈసందర్భంగా మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ, జనసేన ఇన్‌చార్జి పరుచూరి భాస్కరరావు పాల్గొని మాట్లాడుతూ రోడ్లపై గుంతలు పుడ్చలేని ముఖ్యమంత్రి మూడు రాజధానులు ఎలా కడతారని, మంత్రి గుడివాడ అమర్నాథ్ అనకాపల్లిని గుంతుపల్లిగా మార్చారని రోడ్లపై గుంతలు పూడ్చకపోతే టీడీపీ, జనసేన శ్రేణులు భిక్షాటన చేసి మరమ్మతులు చేస్తామన్నారు. 30 రోజుల్లో రోడ్లను మరమ్మతులు చేయకపోతే మంత్రి గుడివాడ అమర్నాథ్‌ను రోడ్లపై తిరగనివ్వమన్నారు. నియోజకవర్గం టీడీపీ పరిశీలకులు బొర్రా నాగరాజు పార్టీ రాష్ట్ర కార్యదర్శి కోట్ని బాలజీ పార్టీ నాయకులు కొణతాల శ్రీనివాసరావు, కాయల మురళి, మాజీ సర్పంచ్ కొట్ని సరోజిని, ఈశ్వరరావు, ఎంపీటీసీ తోతాడ విజయ్ క్రి బాబీ పచ్చికూర రాము తలారి కాశీ నాయుడు బత్తుల లక్ష్మీరమేష్, చొప్పా రమణ జనసేన నేతలు బుద్ది రెడ్డి చిన్నా మజ్జి అర్జున్‌రావు మంగా ఈశ్వర్ గెంజీ సత్యారావు, పావాడ కామారాజు గంగుపాం జగదీష్ సీతా, సాయి టిడిపి నాయకులు చెక్కల శ్రీను, తులసి, అమరావతి, రెహ్మాన్ పరమేష్, వేపాడ కాసు, నాగేశ్వరరావు, పిల్లా కొండబాబు పాల్గొన్నారు.

వరల్డ్ కప్ ఫైనల్ మ్యాచ్ వీక్షించేందుకు

## తెర ఏర్పాటు చేస్తున్న కెకె రాజు

విశాఖపట్నం, నవంబర్ 18, ప్రభాతవార్త



భారత్, ఆస్ట్రేలియా మధ్య ఆదివారం జరగనున్న వర్దల్ కప్ ఫైనల్ మ్యాచ్ మధ్యాహ్నం రెండు గంటల నుంచి వీక్షించేందుకు విశాఖ ఉత్తర నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త, రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కెకె రాజు నియోజకవర్గం పరిధిలో గల కైలాసపురం డిఎల్‌బి గ్రౌండ్‌లో డిజిటల్ తెర ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. కావున అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన ఒక ప్రకటనలో కోరారు.

గల్లంతైన ఓట్లు పునరుద్ధరించకపోతే

## ఆమరణ నిరాహార దీక్ష

- తెలుగుశక్తి అధ్యక్షుడు బి.వి.రామ్



11లో



చిన్నవాల్తేరు ఈస్ట్ పాయింట్ కాలనీలోని సాయిబాబా దేవాలయంలో శనివారం ఆలయ ప్రాంగణంలో శ్రీ కాలబైరవ స్వామి వారి విగ్రహ ప్రతిష్ట జరిగింది.

- విశాఖపట్నం, ప్రభాతవార్త

## బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారంటీ



విశాఖపట్నం, నవంబర్ 18, ప్రభాతవార్త

విశాఖ జిల్లా టీడీపీ కార్యాలయంలో విశాఖ పార్లమెంటరీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస రావు , తూర్పు నియోజకవర్గ శాసన సభ్యులు వెలగపూడి రామకృష్ణబాబు, పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గణబాబు, దక్షిణ నియోజకవర్గం టీడీపీ ఇంచార్జి గండి బాబ్జి ఐటిడిపి వర్గంతో బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారంటీ అనే కార్యక్రమం మీద చర్చించేందుకు భేటీ అయ్యారు.ఐటిడిపి పార్లమెంట్ అధ్యక్షుడు కోటా నరేష్, పల్లా ఉమారాణి, ఆళ్ళ శ్రీనివాసరావు, మున్నా ఫణి, తదితరులు పాల్గొన్నారు.

## 21న 'కులగణన' శిక్షణాకార్యక్రమం

### కొయ్యూరు ఎంపిడిఒ లాలంసీతయ్య



కొయ్యూరు, నవంబర్18, ప్రభాతవార్త

ఈనెల21న మంగళవారం మండలపరిషత్ కార్యాలయంలో గ్రామసచివాలయాల వెల్ఫేర్అసిస్టెంట్లు, విఆర్వోలు, గ్రామవాలంటీర్లకు కులగణనపై శిక్షణాకార్యక్రమం నిర్వహించనున్నట్టు కొయ్యూరు ఎంపిడిఒ లాలంసీతయ్య శనివారం ఒకప్రకటనలో తెలిపారు. జిల్లాకలెక్టర్ ఆదేశాలమేరకు నిర్వహించనున్న ఈ శిక్షణాకార్యక్రమానికి తప్పనిసరిగా హాజరుకావాలని ఆయన కోరారు. 21న ఉదయం 10గంటలనుండి మధ్యాహ్నం 1గంటల వరకు ఆడాకుల, బకులూరు, కంఠారం, కొమ్మిక, డౌనూరు, చిట్టింపాడు, నడింపాలెం, శరభన్నపాలెం, వెలగలపాలెం, బంగారంపేట-1, బంగారంపేట-2, యు.చీడిపాలెం, మఠంభీమవరం గ్రామసచివాలయాల పరిధిలోని వారికి, అదేరోజు మధ్యాహ్నం 2గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు ఎం.మాకవరం, చీడిపాలెం, మర్రివాడ, మంప, రాజేంద్రపాలెం, కొయ్యూరు, రేవళ్లు, రావణాపల్లి, బూదరాళ్ల, కొండగోకిరి గ్రామసచివాలయాల పరిధివారికి శిక్షణ నిర్వహించనున్నట్టు ఎంపిడిఒ లాలంసీతయ్య వివరించారు.

## 1200లీటర్ల బెల్లంపులుపు ధ్వంసం

### 'ఆపరేషన్ పరివర్తన'లో పోలీసుదాడులు



కొయ్యూరు, నవంబర్18, ప్రభాతవార్త

ఆపరేషన్ పరివర్తన్'లో భాగంగా నాటుసారా నిర్మూలనకు కొయ్యూరుపోలీసుల దాడులు కొనసా గుతున్నాయి. ఇందులోభాగంగా శనివారం మండ లంలోని రాజేంద్రపాలెం పంచాయితీ, సూరేంద్రపాలెం గ్రామశివారులో కొయ్యూరు సిఐ ఎ.స్వామినాయుడు నేతృత్వంలో కొయ్యూరు,మంప ఎస్ఐలు రాజారావు, లోకేష్‌కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు నిర్వహించిన దాడుల్లో 1200లీటర్ల బెల్లంపులుపు, తయారీచేసే సామాగ్రి, డ్రమ్ములు, బట్టీలను ధ్వంసంచేసారు. అంతేగాక నాటుసారా తయారుచేస్తున్న సూరేంద్రపాలెం గ్రామస్థులను గుర్తించి, వారిపై కేసులు నమోదుచేస్తామని హెచ్చరించారు. ఈ సంధర్బంగా సిఐ,ఎస్ఐలు మాట్లాడుతూ-నాటుసారా తయారీ,క్రయవిక్రయాలకు పాల్పడితే కఠినచర్యలు తప్పవని హెచ్చరించారు.

## 20న నడింపాలెం,బట్టపనుకులలో 'గడపగడపకు'

### మండలవైసిపి అధ్యక్షుడు జల్లిబాబులు



కొయ్యూరు, నవంబర్18, ప్రభాతవార్త

ఈనెల20న సోమవారం మండలంలోని బట్టపనుకుల, నడింపాలెం గ్రామసచివాలయాల పరిధిలో 'గడపగడపకు మనప్రభుత్వం' కార్యక్రమం నిర్వహించనున్నట్టు మండల వైసిపిఅధ్యక్షుడు జల్లిబాబులు శనివారం ఒకప్రకటనలో తెలిపారు. పాడేరుఎమ్మెల్యే కొట్టగుళ్లిభాగ్యలక్ష్మి ముఖ్యఅతిధిగా విచ్చేయనున్న ఈ కార్యక్ర మానికి మండలంలోని అందరు ప్రజాప్రతినిధులు, మండలస్థాయి అధికారులు, పార్టీనేతలు, అభిమా నులు, కార్యకర్తలు, సంబంధిత సచివాలయసిబ్బంది, వాలంటీర్లు విధిగా పాల్గొనాలని జల్లిబాబులు కోరారు.

## 20న బాలరేవులలో 'బాబుషూరిటి..భవిష్యత్‌గ్యారంటీ'!



కొయ్యూరు, నవంబర్18, ప్రభాతవార్త

ఈనెల20న సోమవారం మండలంలోని బూదరాళ్లపంచాయితీ, బాలరేవుల గ్రామంలో 'బాబుషూరిటి.. భవిష్యత్‌గ్యారంటీ' అనే కార్యక్రమం నిర్వహించనున్నట్టు మండలపార్టీ అధ్యక్షుడు గొలిసింగిసత్య నారాయణ, ప్రధానకార్యదర్శి తోటదొరబాబు, ఎస్టీసెల్‌నేత కొర్రురామమూర్తి శనివారం ఒకప్రకటనలో తెలి పారు. ఈ కార్యక్రమానికి క్లస్టర్ యూనిట్ ఇన్‌ఛార్జిలు, బూత్‌కన్వీనర్లు, సేవా మిత్రలు, గృహసారధులు, తెలుగుదేశంపార్టీ సీనియర్‌నేతలు, సర్పంచులు, మాజీసర్పంచులు, ఎంపి టిసిలు, మాజీఎంపిటిసిలు, వార్డుమెంబర్లు, కార్యకర్తలు, అభిమానులు విధిగా పాల్గొనాలని వారు కోరారు.

## రాష్ట్ర స్థాయి కత్తిసాము పోటీలలో కాంస్య పతకము

కశింకోట, నవంబరు 18 ప్రభాతవార

ఈ నెల 15వ తారీకు నుంచి 17వ తారీకు వరకు నంద్యాల ఎస్.పి.జి హైస్కూల్ నందు జరిగిన 67వ కత్తి సాము (ఫెన్సింగ్) స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ పోటీలలో డి.పి.ఎన్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి వై.చందు రాజు అండర్ 17 బాలుర విభాగములో కాంస్య పతకము సాధించినట్లులు పాఠశాల ప్రధానోపాధ్యాలు శ్రీ ఎం.ఆర్.వి అప్పారావు తెలిపారు.ఈ విద్యార్థిని పాఠశాల పి.డి.వి ప్రభాకర్,విద్యా కమిటీ చైర్మన్ మేరీ సుజాత,ఉపాధ్యాయులు రామరావు,అప్పారావు,శర్మ,ఆచంట రవి,ప్రసాద్,సునీత ఉపాధ్యాయ బృందం అభినందనలు తెలిపారు.

## కబడ్డీ పోటీలు ప్రారంభించిన దాడి రత్నాకర్

కశింకోట, నవంబరు 18 ప్రభాతవార

మండల కేంద్రం కశింకోట గ్రామంలో నాగుల చవితి వేడుకల్లో భాగంగా నిర్వహిస్తున్న జిల్లా స్థాయి కబడ్డీ పోటీలను వైసీపీ పార్లమెంట్ పరిశీలకులు దాడి రత్నాకర్ మండల సబ్ ఇన్స్పెక్టర్ ఆదినారాయణ రెడ్డి తో కలిసి శుక్రవారం రా త్రి ప్రారంభించారు.ఈ సందర్భంగా దాడి రత్నాకర్ మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి ఎంతగానో ఉపయోగపడతాయని క్రీడలను ప్రతి ఒక్కరూ ప్రోత్సా హించాల్సిన అవసరం ఎంతైన ఉందన్నారు.ఈ కార్యక్రమ లో పాల్గొన్నవారు బీసెట్టి కుమార్,వేగి సన్యాసిరావు,ఆళ్ల శ్రీను,దాడి నాగరాజు,దాడి రాము,వేగి దొరబాబు,వేగి పవన్ కుమార్,దాడి కృష్ణ,కోయిలాడ నాగు,ఫీర్,వెంకటేష్,అధిక సంఖ్యలో యువత తదితరులు పాల్గొన్నారు.

## జగనన్నకు చెబుదాంపై జనం అసహనం



గాజువాక నవంబర్18,ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న చెబుదాం కార్యక్రమాన్ని క్షేత్రస్థాయి సిబ్బంది నీరుగారుస్తున్నారు. జోన్-6 గాజువాక కార్యాలయంలో శనివారం నిర్వహించిన జగనన్న కు చెబుదాం కార్యక్రమం పై నియోజకవర్గం ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. కేవలం గంట పాటే అధికారులు ఈ కార్యక్రమాన్ని నిర్వహించి తూ.తూ మంత్రంగా అనిపించడంతో స్థానిక ప్రజలు పెదవి విరిచారు. గంపెడు ఆశలతో తమ సమస్యలను పరిష్కారానికోసం జగనన్న కు చెబుదాం కార్యక్రమానికి వచ్చిన వారికి నిరాశే మిగిలింది. కేవలం 12గం లోపే కార్యక్రమాన్ని ముగించడంతో తరవాత వచ్చిన అర్జీదారులు అసహనం వ్యక్తం చేసారు. ప్రతీ సోమవారం నిర్వహించే స్పందన కార్యక్రమానికి సైతం అర్జీదారులు పోటెత్తే సంధర్భంలో ఇటువంటి ప్రజా ప్రయోజనాలకు సంబంధించిన కార్యక్రమాన్ని నిర్వహించిన కేవలం 22 అర్జీలు మాత్రమే రావడంతో జగనన్నకు చెబుదాం కార్యక్రమం ఎంత వరకు ప్రజలకు ఉపయోగపడిందో ప్రభుత్వమే సమాధానం చెప్పాలంటూ ప్రతి పక్షాలు ప్రశ్నిస్తున్నాయి. ఇంత పెద్ద నియోజకవర్గంలో అనేక సమస్యలు తిష్ట వేసాయని, వాటి పరిష్కారానికి ప్రజలు జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని వస్తే అధికారులు ప్రజల వినతులపై శ్రద్ధ పెట్టక పోవడం, ఇది ప్రభుత్వం విఫలం అని స్థానికులు వాపోతున్నారు. ఇమాత్రం దానికి ఇంత హడావిడి ఎందుకో అని అధికారులను ప్రశ్నిస్తున్నారు. మరికొద్ది నెలలలో ఎన్నికలలు జరుగనున్న నేపథ్యంలో వైకాపా ప్రభుత్వానికి మంచి మైలేజ్ ఇచ్చే ఇటువంటి కార్యక్రమాన్ని అధికారులు పూర్తిస్థాయిలో విజయవంతంగా నిర్వహించకపోవడంతో వైకాపా శ్రేణులు సైతం ముక్కున వేలేసుకుంటున్నారు. ఇప్పటికైన జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని విజయవంతం చేసేవిధంగా ప్రజలకు తెలిసేవిధంగా సమాచారం అందించి కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని కలెక్టర్‌ను స్థానికులు కోరుతున్నారు.

## తొలిపావంచా నుండి అడవివరం వరకు నివాసాలు తొలగింపు

### పలవురు నాయకులు అరెస్టు- భయందోళనలో బిఆర్‌టిఎస్ భాదితులు

### ఎటువంటినష్ట పరిహారం ,టిడిఆర్‌లు ఇవ్వకుండా తోలగింపు -భాదితులు

సింహాచలం, నవంబరు 18 ప్రభాతవార్త:



సింహాచలం బిఆర్‌టిఎస్ రోడ్డు విస్తరణలో భాగంగా శనివారము తొలిపావంచా వద్ద నుండి అడవివరం వరకు ఎటువంటి ముందస్తు సమాచారం లేకుండా షాపులు,ఇల్లు తొలిగించడంతో సింహాచలం లో స్థానికులు భయబ్రాంతులకు గురి అయ్యారు. బిఆర్‌టిఎస్ రోడ్లు అభ్యంతరాలు ఉంటే తెలియ చేయాలి అని ప్రకటన చేసిన మూడు రోజులకే నిర్మాణాలు కూల్చడం అంతా చర్చంచశనీయంగా మారింది. కనీసం టిడిఆర్‌లు కాని నష్టపరిహారం గాని ఇవ్వకుండా కూల్చడం న్యాయం కాదు టిడిపి నాయకులు పాశర్ల.ప్రసాద్ ,కార్పోరేటర్ పి.వి.నరసింహం ,పంచదార్ల .శ్రీనివాస్ ,వైఎస్‌ఆర్‌సిపి నాయ కులు బేహర భాస్కరారవు ,క్ర్రి. అప్పలస్వామి, జివిఎంసి అధికారలను ప్రశ్నించిన సమాధానం ఇవ్వ కుండా వారిని అరెస్టు చేశారు. ఉదయం 7 గంటలు నుండి సుమారు 200 మంది పోలీసులు ఎసిపి ,ఆధ్వ ర్యంలో పలువురి అరెస్టు చేశారు. శనివారము కావడంతో పాటు ట్రాఫిక్ అంతరాయం ఏర్ప డింది. బిఆర్‌టిఎస్ ఇల్లు కోల్పోయి రోడ్లు పై రావడంతో అంతా గందరగోళం ఏర్పడింది. ఈ కార్యక్రమం లో స్థానిక నాయ కులు ఎర్ర.వరహనరసింహం ,కోలుసు. ఈశ్వరరావు ,సతివాడ.శంకరరావు పాల్గోన్నారు.

## తెదేపా జనసేనా ఆధ్వర్యంలో 'గుంతల ఆంధ్రప్రదేశ్‌కు దారేది..?'

### -యుద్ద ప్రాతిపదికన నాణ్యమైన రహదారులు నిర్మించాలి - -తేదేపా జనసేన నేతలు పల్లా .....కోన.. డిమాండ్



గాజువాక నవంబర్ 18, ప్రభాతవార్త

నియోజకవర్గంలోని జనసేనపార్టీ, తెదేపా శ్రేణుల ఆద్వర్యంలో గుంతల ఆంధ్రప్రదేశ్‌కు దారేది.....? కార్యక్రమంలో భాగంగా గుంతల రోడ్డుపై మహానిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. శనివారం బిసి రోడ్డులో నిర్వహించిన ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ శ్రేణులు, తెదేపా శ్రేణులు పాల్గొన్నారు. ముందుగా బిసి రోడ్డు నీటి ఏనుగ నుంచి పెదగంట్యాడ వరకు ర్యాలీ నిర్వహించారు. మార్గమద్యలో గుంతల వద్ద నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ నినాదాలు చేసారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే, విశాఖ పార్లమెంటరీ తెదేపా అద్యక్షులు పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ రాజధాని లేని రాష్ట్రాన్ని సృష్టించిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి మాత్రమే దక్కుతుందని అన్నారు. ముఖ్యమంత్రి నిర్ణయాలపై పక్క రాష్ట్రాలు సైతం నవ్వుతున్నా పట్టించుకోకపోవడం దారుణమని అన్నారు. రోడ్డులమీద ముఖ్యమంత్రి జగన్ తిరిగితే కదా రహదారుల పరిస్థితి తెలిసేదని అన్నారు. నిత్యం ఇదే రహదారిలో నియోజకవర్గం ఎమ్మెల్యే తిరుగుతున్నా కనీసం పట్టించుకోకపోవడం దారుణమని అన్నారు. తక్షణమే ప్రజలకు గుంతలు లేని రహదారులను అందుబాటులోనికి తీసుకురావాలని డిమాండ్ చేసారు. జనసేనా గాజువాక సమన్వయకర్త, పిఏసి సభ్యులు కోనతాతారావు మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వం పూర్తిగా అవినీతి, అక్రమాలకు నిలయంగా మారిందని, కనీసం అభివృద్ధికి నోచుకోలేదని విమర్శించారు. ప్రశ్నించేవారిని వేధించడం తప్ప రాష్ట్రంలో అభివృద్ధి ఎక్కడా కానరావడంలేదని ద్వజమెత్తారు. కనీసం మౌళిక సదుపాయాల కల్పనంలో పూర్తిగా విఫలం అయిన్యందని అన్నారు. తక్షణమే నాణ్యతమైన రోడ్లను ప్రజలకు అందుబాటులోనికి తీసుకురావాలని డిమాండ్ చేసారు. లేని యెడల జనసేన, తెదేపా ఆధ్వర్యంలో పోరాటం ఉదృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తేదేపా కార్పోరేటర్లు పల్లా శ్రీనివాసరావు, గంధం శ్రీనివాసరావు, బొండాజగన్, మాజీ కార్పోరేటర్లు,నాయకులు ప్రసాదులు శ్రీనివాసరావు, తెదేపా మహిళా నేత సర్వసిద్ధి అనంతలక్ష్మి, జనసేనా కార్పోరేటర్ దల్లి గోవింద్, నాయకులు గడసాల అప్పారావు, తిప్పల రమణారరెడ్డి, మహిళా నేతలు లంక మురళీ దేవి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా వినతులకు నాణ్యమైన పరిష్కారం చూపాలి

### -'జగనన్నకు చెబుదాం' లోజాయింట్ కలెక్టర్ కె.ఎస్.విశ్వనాథన్ -గాజువాక సమస్యలపై 48వినతులు సమర్పించిన అర్జీదారులు



గాజువాక నవంబర్18,ప్రభాతవార్త

జగనన్నకు చెబుదాం వేదికగా ప్రజల నుంచి వచ్చే వినతులకు నిర్ణీత కాలంలో చర్యలు తీసుకోవాలని, నాణ్యమైన పరిష్కారం చూ పాలని జిల్లా జాయింట్ కలెక్టర్ కె.ఎస్. విశ్వనాధన్ ఆదేశించారు. గాజువాక మున్సిపల్ జోనల్ కార్యాలయ సమావేశమం దిరంలో శనివారం మండలస్థాయి జగనన్నకు చెబుదాం కార్యక్రమం నిర్వహించారు. జాయింట్ కలెక్టర్ కె.ఎస్. విశ్వనాథన్ జీవీయంసీ కమీషనర్ సాయికాంత్ వర్మ, ఆర్డిఓ హుస్సేన్‌సాహెబ్, జీవీయంసీ అధికారులు ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. వివిద సమస్యలపై ప్రజల నుంచి 48 వినతులు అందాయి.ఈ కార్యక్రమంలో గాజవాక నియోజకవర్గం ఎమ్మెల్యే తిప్పల నాగిరరెడ్డి, జోనల్ కమీషనర్ సింహాచలం, తహాశీల్దార్ శ్రీవల్లి, వివిధ విభాగాల జిల్లా స్థాయి అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## గ్రంథాలయ వారోత్సలలో వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలు



చోడవరం, నవంబరు 18, ప్రభాతవార్త

గ్రంథాలయ వారోత్స వాలలో భాగంగా శనివారం చోడవరం గ్రంథాలయంలో సీనియర్స్ విభాగంలో వ్యాసరచన, చిత్రలేఖనం, మరియు రంగోళి ముగ్గులు పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో వివిధ పాఠశాలల నుంచి వచ్చిన విదా ్యర్థిని, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటీలు జిలా ్ల పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు కె.గోవింద మహంతి ఇంగ్లీష్ మీడియాం స్కూలు ఉపాధ్యాయులు మరియు మహాత్మా జ్యోతిరావు పూలే ఆంధ్రప్రదేశ్ వెనుక బడిన తరగతులు సంక్షేమ గురుకుల పాఠశాల ఉపాధ్యాయులు8 సరోజ మరియు పాఠకులు పాల్గొన్నారు. కార్యక్రమంలో గ్రంథాలయాధికారిణి జి.తిరుమల కుమారి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు 20వ తేదీ సోమవారం ఉదయం పదిగంటలకు బహుమతులు ప్రధానం చేయడం జరుగుతుందని తెలియజేశారు.

## ఉచిత గ్యాస్ సౌకర్యానికి 360 అర్జీలు

### : వెలుగు ఏపియం



రాజవొమ్మంగి, నవంబరు 18, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రంప చోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలంలో ఉజ్వల ఉచిత గ్యాస్ పధకానికి 360 మంది అర్జీలు చేసుకోవడం జరిగిందని రాజ వొమ్మంగి మండల వెలుగు ఏపియం ఆదినారాయణ తెలిపారు. శనివారం జెడ్డంగి, రాజవొమ్మంగిలో ఇండియన్ గ్యాస్ ఏజెన్సీస్, గంగవరం నుండి వచ్చిన కంప్యూటర్ సిబ్బంది రాజు, ప్రదీఫ్‌లు అర్జీలను ఎప్పటికప్పుడు అప్‌లోడ్ చేయడం జరిగింది. ప్రదీప్ ప్రభాతవార్తతో మాట్లాడుతూ 170 అర్జీలు అప్‌లోడ్‌తో బాటు పరిశీలన పూర్తయ్యిందని అన్నారు. 100 అప్లికేషన్లు తనిఖీ చేయాలన్నారు. 90 అప్లికేషన్లు అప్‌లోడ్ చేయాల్సి ఉందని వివరించారు. ఉచిత గ్యాస్ సౌకర్యానికి ఇంతకు ముందు గ్యాస్ కనెక్షన్ పొందరాదన్నారు. ఆధార్, రేషన్‌కార్డు, బ్యాంక్ ఖాతా జిరాక్సులు, రెండు పాస్‌పోటోలు, ఎస్టీ, ఎస్సీ అయితే కులధ్రువపత్రం జెరాక్సులను తీసుకుని రావాలన్నారు. కార్యక్రమంలో ఏపియం ఆదినారాయణ, ప్రదీఫ్,రాజు, అర్జీదారులు పాల్గొన్నారు.

## బిసిల రక్షణ చట్టంకు చంద్రబాబు...పవన్ కళ్యాణ్ కృషి

### టిడిపి మాజీ ఎమ్మెల్యే శీతంశెట్టి వెంకటేశ్వరరావు



రాజవొమ్మంగి, నవంబరు 18, ప్రభాతవార్త

బిసిల రక్షణ చట్టం తేవడానికి చంద్రబాబు నాయుడు జనసేన పార్టీ అద్యక్షులు పవన్‌కళ్యాణ్ కృషి చేస్తున్నారని రంపచోడవరం నియోజకవర్గ టిడిపి మాజీ ఎమ్మెల్యే శీతంశెట్టి వెంకటేశ్వరరావు అన్నారు. శనివారం అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలం దూసరపాము గ్రామంలో బాబు ష్యూరిటీ భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమం మండల టిడిపి అద్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు అద్యక్షతన నియోజకవర్గ టిడిపి పార్టీ ఇన్‌చార్జి వంతల రాజేశ్వరి పర్యవేక్షణలో జరిగింది. ఆంధ్ర రాష్ట్రంలో టిడిపి పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే అమలు చేసే సంక్షేమ పథకాలను ఇంటింటా మాజీ ఎమ్మెల్యేలు శీతంశెట్టి వెంకటేశ్వరరావు, వంతల రాజేశ్వరి, అరకు పార్లమెంట్ టిడిపి ఉపాద్యక్షులు దంతులూరి శివరామచంద్రరాజు వివరించారు. అనంతరం పాత్రికేయులుతో వంతల రాజేశ్వరి మాట్లాడుతూ వైసిపి పాలనలో రోడ్లు అద్వాన్నంగా ఉన్నాయన్నారు. శీతంశెట్టి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు పట్ల ప్రజాదరణ చూసి ఓర్వలేక తప్పుడు కేసులుతో అరెస్టు చేసారని ఆరోపించారు. వచ్చే ఎన్నికల్లో టిడిపి పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ధీమాను వ్యక్తం చేసారు. జనసేన పార్టీ అద్యక్షులు పవన్‌కళ్యాణ్ ఎన్నికల మ్యానిఫెస్టో తో మరలా ఇంటింటా వచ్చి వివరిస్తామని వెంకటేశ్వరరావు అన్నారు. ఈకార్యక్రమంలో అరకు పార్లమెంట్ టిడిపి ఉపాద్యక్షులు దంతులూరి శివరామచంద్రరాజు, మాజీ ఎమ్మెల్యేలు ఎస్.వెంకటేశ్వరరావు, వి. రాజేశ్వరి, గొల్లపూడి పెద్దిరాజు, ముప్పన కేశవ్, మండల జనసేన పార్టీ అద్యక్షులు బొదిరెడ్డి త్రిమూర్తులు, నియోజకవర్గ తెలుగు యువత అద్యక్షులు మఠం విజయ్‌బాస్కర్, కనిగిరి శ్రీనివాస్, మాకాడ బుల్లమ్మ, లోతా లక్ష్మణరావు, కోపూరి రత్నం, ముప్పన సావిత్రి, యంపిటిసి నల్లా సత్యనారాయణ, కారం సురేష్‌బాబు, వ్యూర వీరభద్రరావు, ముప్పన మోహన్ బారీ ఎత్తున పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలంటూ నిరసన



రాజవొమ్మంగి, నవంబరు 18, ప్రభాతవార్త

అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించాలంటూ సిఐటియు ఆద్వర్యంలో శనివారం రాజవొమ్మంగి ఐసిడియస్ ప్రాజెక్టు కార్యాలయం వద్ధ సాయంత్రం వరకూ అంగన్వాడీలు బైఠాయింపు, నిరసన కార్యక్రమాలను నిర్వహించారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పి.రామరాజు మాట్లాడుతూ అంగన్వడీలకు తెలంగాణా రాష్ట్రం కంటే అధనంగా వేతనాలను పెంచాలన్నారు. ఉద్యోగ విరమణ తదుపరి రూ. 5లక్షలు ఇవ్వాలన్నారు. అంగన్‌వాడీ యూనియన్ జిల్లా నాయకురాలు కె.వెంకటలక్ష్మి మాట్లాడుతూ మినీ అంగన్‌వాడీ కేంద్రాలను మెయిన్ సెంటర్లుగా మార్పు చేయాలన్నారు. అన్ని యాప్‌లను కలిపి ఒకే యాప్‌గా మార్చాలని డిమాండ్ చేసారు. అద్దె, టి.ఏబిల్లులు, కూరగాయలు, పుల్లల బిల్లుల బకాయిలు చెల్లించాలన్నారు. పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఐసిడియస్ కార్యాలయంలో గల ఉద్యోగులకు అందజేసారు. ఈకార్యక్రమంలో చిన్ని కుమారి, వి.రమణి. సుందరమ్మ, హెచ్.గద్దమ్మ, ఎల్.సత్యవతి, కె.మంగమ్మ, చిన్నమ్ములు, రాజేశ్వరి, అంగన్‌వాడీ వర్కర్లు పాల్గొన్నారు.

## రూ. 9 కోట్లు సంక్షేమ పథకాలు

### : 1.78 కోట్లు అభివృద్ధి పనులు

### : ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఎమ్మెల్సీ అనంత సత్య ఉదయ్‌బాస్కర్, ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి



రాజవొమ్మంగి, నవంబరు 18, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం బడదనాంపల్లి పంచాయతీలో శనివారం గడప గడపకూ మన ప్రభుత్వ కార్యక్రమం జరిగింది. ఈసందర్భంగా ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఎమ్మెల్సీ అనంత సత్య ఉదయ్‌బాస్కర్ మాట్లాడుతూ బడదనాంపల్లి పంచాయతీలో రూ.9 కోట్లు ఇంటింటా సంక్షేమ పథకాలను అందించడం జరిగిందన్నారు. రూ.1.78 కోట్లు లభివృద్ధి పనులను చేయడం జరిగిందన్నారు. కనీస సంక్షేమ పథక లబ్ధి పొందని ఇల్లు లేదన్నారు. కుల, మత, పార్టీలు తేడా లేకుండా నేరుగా లబ్ధిదారుల బ్యాంక్ ఖాతాలోకి పథక లబ్ధి జమ అయ్యిందని అనంతబాబు అన్నారు. కరోనా లాంటి కష్టకాలంలో కూడా ప్రజల ప్రాణాలను కాపాడుతూ, మరొక వైపు సంక్షేమ పథకాలను అందించడంలో ముఖ్యమంత్రి వై.యస్.జగన్మోహన్‌రెడ్డి పాలన ప్రజల మన్ననలను అందుకోవడం జరిగిందన్నారు. అనంతరం ఇంటింటా సంక్షేమ పథకాలను ఎమ్మెల్సీ అనంత సత్య ఉదయ్‌బాస్కర్, రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి లబ్ధిదారులకు వివరిస్తూ, సమస్యలను తెలుసుకున్నారు. ఈకార్యక్రమంలో మండల వైసిపి కన్వీనర్ శింగిరెడ్డి రామకృష్ణ, యంపిపి గోము వెంకటలక్ష్మి, వైసిపి జిల్లా కార్యదర్శి దాట్ల వెంకటేష్‌రాజు, యంపిటిసి సుంద్రు లోవలక్ష్మి, సర్పంచులు కొంగర మురళీకృష్ణ, సవిరాల చంద్రుడు, ఆగూరి శుభలక్ష్మి, కించు వెంకటలక్ష్మి, చీడి శివ, యంపిడిఓ యల్.యాదగిరేశ్వరరావు, డిప్యూటీ తహాశీల్ధారు అల్లి సత్యనారాయణ, వెలుగు ఏపియం ఆదినారాయణ, విద్యుత్ ఏఇ చిన్నబాబు, హౌసింగ్ శ్రీనివాస్, ఐసిడియస్ సూపర్‌వైజర్ అరుణలత, గిరిజన సంక్షేమ ఏఇ వీరభద్రరావు, వైసిపి నేతలు చీడిపల్లి అప్పారావు, మద్దాల వీర్రాజు, తోట రాజేశ్వరరావు, అధికారి సత్యనారాయణ, సప్పా ప్రసాద్, మంతెన మునలయ్య, కనిగిరి వీరబాబు, కనిగిరి దుర్గాప్రసాద్, కమిలి నాగేషు, పోసిన అప్పారావు, నాగులపల్లి కుశరాజు, చీడిపల్లి శాంతకుమారి, మయస్‌బి హెడ్‌కానిస్టేబుల్ దుర్గారావు, సిఐ షేక్ బాజీలాల్, ఎస్ఐ వెంకయ్య, పోలీసులు పాల్గొన్నారు.

## గ్రామీణ హస్త కళాకారులు ప్రోత్సహించడమే మా లక్ష్యం

### -నాబార్డ్ ఆంధ్రప్రదేశ్ డిజిఎం కెవిఎస్ ప్రసాద్



విశాఖపట్నం, నవంబర్ 18, ప్రభాతవార్త

గ్రామీణ హస్త కళాకారులు తయారు చేసిన ఉత్పత్తులను పట్టణాల్లో విక్ర యించి వారిని ప్రోత్సహిం చడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని నాబార్డ్ ఏపీ జిఎం కె వి ఎస్ ప్రసాద్ తెలిపారు. హస్త కళాకా రులు తయారుచేసిన ఉత ్పత్తులనను నాబార్డ్ ఆర్థిక సహకారంతో నేస్తం సంస్థ ఆధ్వర్యంలో స్టాల్ ఇన్ మాల్ పేరిట పట్టణాల్లో స్టాల్స్ ఏర్పాటు చేసి వాటిని సరసమైన ధరలకే విక్రయిస్తున్నట్లు చెప్పారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవంబర్ 18నుంచి ఫిబ్రవరి 15వరకు హస్తకళాకారుల స్టాల్స్ ఏర్పాటు చేయడంతో పాటు ఉచితంగా వసతి సదుపాయం కూడా కల్పిస్తున్నామని తెలిపారు. విశాఖ ప్రజలు హస్త కళాకారుల తయారు చేసిన ఉత్పత్తులను కొనుగోలు చేసి వారిని ప్రోత్సహించాలని కోరారు. ప్రతి 15రోజులకు ఒకసారి స్టాల్స్ లో హస్తకళాకారులు తయారు చేసిన కొత్త ఉత్పత్తులను అమ్మకాలకు పెడతామని తెలిపారు. ఈకార్యక్రమంలో నాబార్డ్ డిజిఎం దిని ఎస్ పింకర్, సిఆర్ అబురాజన్, సమంత్‌కుమార్, జాన్సీ కసరాల మాట్లాడుతూ హస్తకళాకారులను ప్రోత్సహించి వారిని ఆర్థికంగా బలోపేతం చేయాలనే లక్ష్ యంతో నాబార్డు పనిచేస్తుందని చెప్పారు. హస్తకళాకారుల ఉత్పత్తులను ప్రజలు కొనుగోలు చేసి వారిని ఆదరించాలని ఆయన కోరారు. నేస్తం ఎన్జీవో సంస్థ సురేష్ లు మాట్లాడుతూ నాణ్యమైన ఉత్పతు ్తలు ప్రజలకు లభిస్తాయని అన్నారు. గ్రామీణ ప్రాంతల్లో ఉండే కళాకారులను ప్రోత్సహించి వారిని ఆర్థికంగా బలోపేతం చేయాలనే లక్ష్ యంతో నాబార్డు పనిచేస్తుందని చెప్పారు. హస్త కళాకారుల ఉత్పత్తులను ప్రజలు కొనుగోలు చేసి వారిని ఆదరించాలని ఆయన కోరారు.

ప్రభాత వార్త

## రిపోర్టర్లు కావలెను

విస్తృతమైన వార్తా సేకరణ యంత్రాంగం ఉన్న వార్త న్యూస్ నెట్‌వర్క్‌ను మరింత పటిష్టవంతంగా చేయాలనుకుంటోంది. పాఠకులకు మరింత తాజా వార్తలను అందించేందుకు పాత్రికేయులు కావలెను.

### అభ్యర్థులకు కావలసిన అర్హతలు

- 35 ఏళ్ళ లోపు వయస్సు
- స్థానికంగా నివాసం
- ఇంటర్ లేదా డిగ్రీ
- ప్రజల జీవన స్థితిగతులపై అవగాహన

### రిపోర్టర్లు కావలసిన కేంద్రాలు

అల్లూరి జిల్లా పరిధిలో ఖాళీగా ఉన్న
మండల కేంద్రాల వివరాలు జి.మాడుగుల, డుంబ్రిగుడ, దేవీపట్నం, గంగవరం,వై.రామవరం,మారేడుమిల్లి

అర్హులైన అభ్యర్థులు నాలుగు పాస్‌పోర్టు సైజ్ ఫోటోలతో 20-11-2023 సోమవారం ఉదయం 10 గంటలకు వార్త కార్యాలయంలో ఎస్.ఎస్.సి., ఇంటర్, డిగ్రీ సర్టిఫికెట్లతో హాజరుకాగలరు.

'వార్త' కార్యాలయము
సంప్రదించాల్సిన ఫోన్ నెం. 9440084974

## మండల సమావేశంలో రసాభస - సమస్యలుపై సభ్యులు ఏకరువు

మాకవరపాలెం నవంబరు 18 ప్రభాతవార్త :

మాకవరపాలెం మండల పరిషత్ సర్వసభ్యసమావేశం కాస్త ప్రశ్నల వర్షంతో రసాభసగా మారింది.ఈమేరకు శనివారం ఎంపిపి రుత్తల సత్యనా ్నరాయణ అధ్యక్షతన జరిగిన ఇన్‌చార్చి ఎంపిడిఓ సీతామహలక్ష్మి అధ్వర్యంలో సర్వసభ్యసమావేశం జరిగింది. ఈమేరకు మండల విధ్యాశాఖ అధికారి మూర్తి మండల పాఠశాలల నివేదిక వివరిస్తున్న సమయంలో శెట్టిపాలెం సర్పంచ్ అల్లు రామునాయుడు తన గ్రామంలో పాఠశాలలో ప్రజలు తన స్వంత నిధులతో అదనపు ఉపాధ్యాయుని నియమించుకుంటే విధ్యాశాఖ అధికారి మోకాలోడ్డం ఏమిటని ప్రశ్నిం చారు. అక్కడ విద్యార్ధులకు సరిపడా ఉపాధ్యాయులు ఉన్నారని నిబంధలకు విరుద్దంగా అదనపు ఉపాధ్యాయులు ప్రవేటుగా నియమించడం కుదరదని చెప్పడంతో ఒక్కసారిగా సర్పంచ్ నాయుడు తీవ్రస్థాయిలో స్పంధించడం దీనిపై ఎంపిపి కలుకచేసుకోవ డంతో వివాధం కాస్త తీవ్రతరమయ్యింది.గ్రామీణ నీటిపారుదల ఇంజనీర్ శివ మాట్లాడుతుండగా చామంతిపురం సర్పంచ్ బొడ్డు గోవిందరావు మాట్లాడుతూ తన పంచాయితీలో జగనన్న కాలనీలో నిర్మించిన సింథటిక్ వాటర్ ట్యాంక్ పగిలిపోయిందని గుర్తేదారునిపై చర్యతీసుకోవాలన్నారు.ఇదే క్రమంలో శెట్టిపాలెం సర్పంచ్ అదే గుత్తేదారు శెట్టిపాలెం జలజీవన్ మిషన్ పనులు నిలిపివేస్తే అధికార పార్టీ వారికి మంచివాడయ్యాడని చామంతిపురం చెడ ్డవాడు అయ్యాడా అన్నారు. దంతో ఒక్కసారిగా సర్పంచ్ గోవింద నాయుడు మద్య తీవ్రస్థాయిలో వాగ్యవాదం జరిగింది.ఈక్రమంలో ఎంపిపి కలుగ చేసుకొని సర్ధిచెప్పే క్రమంలో అధికారి పార్టీ సర్పంచ్ వంతపాడారంటూ ప్రతిపక్ష పార్టీ చెందిన ఎంపిటిసి సర్పంచ్‌లు సభలో గందరఘోళం చేసారు. శెట్టిపాలెం పంచాయితీ మంజూరయిన జలజీవన్ మిషన్ పధకం తాను ప్రతిపక్ష సర్పంచ్ ఉన్నానన్న నెపంతో పధకం రద్దుచేయడం ఏమిటిని సభలో నిలదీసారు. మండల ఇంజనీర్ తన నివేదికలో భాగంగా వివిదశలో ఉన్న భవనాలు నిర్మాణం విషయం వివరిస్తున్న



సమయంలో రాచపల్లి సచివాలయం భవనం నేటికి నత్తనడకన నడుస్తుందిని టిపిడి నాయకులు స్థానిక ఎంపిటిసి సభ్యులు అర్.వై.పాత్రుడు ఇనీరింగ్ అధికారిని సభలో నిలదీసారు.మూడు సమావేశాల్లో ఇదే ప్రశ్న వేస్తుంటే పొంతనలేని సమాధానం చెప్పడం విడ్డూరంగా ఉందని పాత్రుడు అధికారి సామాధానం పట్ల అసహనం వ్యక ్తపరిచారు.సమావేశంలో ప్రతీ చిన్నవిషయంపై తీవ్రస్థాయిలో ప్రతిపక్షపార్టీ నాయకులు ఎంపిపి మద్య నిర్విరామంగా వాగ్యవాధం జరుగుతుంటే గౌరవసభ్యుల్లో కొంతమంతి విసుగు చెందిన సభనుంచి రావడం కనిపించింది. సభలో నిబంధలనకు విరుద్దంగా ఇష్టానుచారంగా జరుగుతుంటే నిర్వహణ భాధ్యత వహించవలసిన ఇన్‌చార్చి ఎంపిడిఓ సీతామలక్ష్మి తనకేమీ పట్టనట్లు వ్యవహరించడం పట్ల గౌరవసభ్యులతోపాటు వివిద శాఖల అధికారులకు సైతం విస్మయానికి గురిచేసింది.కార్యక్రమంలో తహశీల్ధార్ రెవినూ ్య సమస్యలు పట్టించుకోలేదని కనీసం కోర్టు అదేశాలు సైతం అమలు చేయడం లేదని సభలో బూరుగుపాలెం ఎంపిటిసి సభ్యులు రుత్తల య ్రాపాత్రుడు సభలో నిలదీసారు. దీనిపై సమాదానం చెప్పాలని పట్టుపట్టడంతో ఎట్టకేలకు తహశీల్ధార్ ప్రసాద్‌రావు చెప్పిన సమాదానికి సంతృప్తి చెందని యర్రాపాతుడు తహశీల్ధార్‌తో వాగ్యవాదం చేసారు. కార్య క్రమంలో వైస్.ఎంపిపి తుల్లిరాజారావు పిఎసిఎస్ అధ్యక్షులు పాసెపు నాగేశ్వరావు అన్నిశాఖల అధికారులు హాజరయ్యారు.

## పోషకాహార భాగస్వామిగా న్యూట్రిషో, ఎన్జీఒ సర్వానిల ముందడుగు

జగదాంబ,నవంబర్18, ప్రభాతవార్త

పోషకాహారాన్ని లోపాన్ని జయించడానికి చేతులు కలిపిన న్యూట్రిషో, ఎన్జీఒ సర్వానిలు ముందుడుగు వేసాయి. సిఎల్‌ఆర్‌కె ఇండస్ట్రీస్‌ప్రైవేట్‌లిమిటెడ అనుబంధ బ్రాండ్ అయిన నూ ట్రిసో అనేది ఎన్జీఒ సర్వాణితో దాని 'న్యూట్రిషన్ పార్ట నర్‌గా భాగస్వామ్యంలో చేరింది. దాదాపు 120 మంది సర్వాణి పాఠశాల విద్యార్ధులకు బలవర్తకమైన అన్నం అందించడానికి కట్టుబడి ఉంది. శర్వాణి పాఠశాలకు అధికారిక పోషకాహార భాగస్వామిగా ఎన్జీవో సర్వాని తో న్యూట్రిషో తన భాగస్వామ్యాన్ని ప్రకటిం చింది. ఈ సహకారం ప్రఖ్యాత భారతీ మాస్మతీయే తర బియ్యం ఎగుమతి సంస్థ అయిన సిఎల్‌ఆర్‌కె ఇంస్ట్రిస్ అనుబంధ బ్రాండ న్యూట్రిసోతో తయారుచేసిన భోజనాన్ని సర్వాణి పాఠశాలలోని విద్యార్ధులకు అందించేందుకు వీలు కల్పిస్తుంది. దశంలో పోషకాహార లోపం సమస్యను పరిష్కరించడం, పోషకాహార సమస్యను ఎదుర్కోవడానికి ప్రధానమంత్రి మోడి ఇచ్చిన పిలుపునకు మద్దతుగా ఉండడం ఈ కార్యక్రమ లక్ష్యంగా ఎంచుకుంది.

## దత్తత గ్రామాలను కానిస్టేబుల్స్ తరచుగా సందర్శించాలి

**-జిల్లా ఎస్పీ కె వి మురళీకృష్ణ**

విశాఖపట్నం, నవంబర్ 18, ప్రభాతవార్త



జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ కె వి మురళీకృష్ణ నెలవారీ నేర సమీక్షా సమావేశం నిర్వహించి దర్యాప్తు లో ఉన్న సాధారణ తీవ్రమైన ముఖ్యమైన కేసులు, ప్రాపర్టీ కేసులు, పోక్సో యాక్ట్ కేసులను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సమీక్షించి ఆయా కేసుల్లో దర్యాప్తు పెండింగులో ఉండడానికి గల కారణాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకొని త్వరితగతిన దర్యాప్తు పూర్తి చేయుటకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ మిస్సింగ్ కేసులు అన్ ఐడెంటిఫైడ్ డెడ్ బాడీస్ కేసులను త్వరితగతిన దర్యాప్తు చేసేందుకు డిసిఆర్ బి , ఎస్ సి ఆర్ బి లలో గల కేసులతో కంపేర్ చేసి చూసి ముఖ్య కూడళ్ల రైల్వే స్టేషన్ బస్ స్టేషన్ లో మిస్సింగ్ వ్యక్తి అన్ ఐడెంటిఫైడ్ డెడ్ బాడీ ఫోటోస్ , వాటి వివరాలు గల పోస్టర్ లను అతికించి ట్రేస్ చేయాలన్నారు. స్పెషల్ టీంలను ఏర్పాటు చేసి పెండింగ్ నాన్ బెయిలబుల్ వారంట్లను ఎగ్జిక్యూటివ్ చేయడం ద్వారా సంబంధిత ఇతర నేరాలను పాల్పడకుండా అరికట్టవచ్చన్నారు. గంజాయి ఇతర ముఖ్యమైన కేసులలో ఉన్న నిందితులపై త్వరితగతిన దర్యాప్తు పూర్తి చేసి కోర్టులో శిక్షలు పడేందుకు చర్యలు చేపట్టాలన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో దత్తత గ్రామ కానిస్టేబుల్ తరచూ సందర్శిస్తూ గ్రామంలో జరిగే సంఘటనలకు సంబంధించిన ముందస్తు సమాచారం సేకరించి ఎప్పటికప్పుడు సమాచారం ఎస్ హెచ్ ఓ లు తెలియజేసే విధంగా ఎటువంటి గొడవలు వర్గ విభేదాలు రాజకీయ సంఘర్షణలు,అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా చూడాలన్నారు. రోడ్డు ప్రమాదాలు నివారించేందుకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం ఎన్ఫోర్స్‌మెంట్ కేసులైన డ్రంక్ అండ్ డ్రైవ్ ఓపెన్ డ్రింకింగ్ తదితర కేసులు నమోదు చేయాలన్నారు. ఈసమావేశంలో ప్రతిభ కనబరచిన 24మంది అధికారులు సిబ్బందికి ప్రశంసా పత్రాలతో జిల్లా ఎస్పీ సత్కరించారు. ఈసమావేశంలో అదనపు ఎస్పీ. బి విజయభాస్కర్ అదనపు ఎస్పీ పి సత్యనారాయణరావు, అసిస్టెంట్ కలెక్టర్ స్వరణ రాజ్, అనకాపల్లి సబ్ డివిజన్ డీఎస్పీ వి సుబ్బరాజు, డిటిసీడీ ఎస్పీ పి శ్రీనివాసరావు ఎ ఆర్ డీఎస్పీ పి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## బీసీలను నమ్మించి ద్రోహం చేసిన జగన్‌రెడ్డి

**-బుద్దనాగజగదీష్ వెల్లడి**

అగనంపూడి, నవంబర్ 18, ప్రభాతవార్త



బీసీలకు జగన్‌రెడ్డి ప్రభుత్వం నమ్మక ద్రోహం చేసిందని వారిని నమ్మించి మోసం చేసిందని తెలుగు దేశం పార్టీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు మాజీ శాసనమండలి సభ్యులు బుద్ద నాగజగదీష్ వైసీపీ ప్రభుత్వం పై విరుచుకుపడ్డారు. నా ఎస్సీలు,నా ఎస్టీలు, నా బీసీలు, అని జగన్‌రెడ్డి ప్రతి సమావేశంలో ప్రస్తావించే మాటల్లోనే తప్ప చేతల్లో నీతి బీసీలలో నెలకు ఎంత ఉంటుందో బీసీలపై అంతే ఉంటుందని కీలకమైన పదవులు బాధ్యతలు పెత్తనం అంత జగన్‌రెడ్డి సామాజిక వర్గం వారికే బదులుగా నామమాత్రం పదవులే బీసీలకు 56 కార్పొరేషన్లు విజయవాడ గొల్లపూడిలో ఒక భవనంలో అన్ని కార్పొరేషన్ లు ఒకే చోట పెట్టి ఒకే ఆఫీస్ లో అందరి చేత ప్రమాణ స్వీకారం చేయిస్తారు. ఇంతకు మించి వారికి నిధులు లేవు వారిని ఉత్సవ విగ్రహాల ఉంచారే తప్ప ఒక్క బీసీకి ప్రయోజనం కలిగించలేదని ఇది జగన్‌రెడ్డి బీసీలపై ఉన్న సవతి తల్లి ప్రేమ అని ఎద్దేవా చేశారు.తెలుగుదేశం ప్రభుత్వంలో బీసీలకు ప్రవేశపెట్టిన పథకాలను పేర్లు మార్చి దాని స్థానంలో జగనన్న వైయస్సార్ పేరుతో ప్రచారం చేసుకుంటున్నారని పేదల సంక్షేమం నికి ఎంతో కృషి చేసిన ఎన్టీఆర్ భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ పేర్లను సైతం తొలగించారని ఈపేర్ల పిచ్చితో రాష్ట్రానికి రావాల్సిన నిధులను జాబీలు కేంద్ర ప్రభుత్వం 5000కోట్లు ఆపేసారని తెలిపారు. రాష్ట్రంలో ముఖ్యమైన కార్పొరేషన్ పదవులు కీలకమైన శాఖలకు తమ రెడ్డి సామాజిక వర్గానికి కేటాయించి బీసీలకు ఎటువంటి ప్రయోజనం లేని కార్పొరేషన్ పదవులు కీలకమైన శాఖలకు తమ రెడ్డి సామాజిక వర్గానికి కేటాయించి బీసీలకు ఎటువంటి ప్రయోజనం లేని కార్పొరేషన్లకు పదవులు ఇచ్చివారిని అవమానించారని జగన్కు తన సొంత సాధికారత తప్ప ఇతర కులాలను ఓట్లు కోసం వినియోగించుకోవడానికి ఎన్ని అభద్దాలు అయినా ప్రచారం చేసుకోవడానికి వెనుకనుంచి వేయ డం లేదని ఇంకా ప్రజలు జగన్‌ని నమ్ముతారని ఆశపడుతున్నారని వ్యాఖ్యానించారు. ఇక రాష్ట్రం లో బీసీలు 44శాతం ఉంటే వారికి రాజకీయం పదవులకు జగన్‌రెడ్డి ప్రభుత్వం పది శాతం కోత విధిం చింది. ఈసమావేశంలో జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు గింజల లక్ష్మణరావు జిల్లా బీసీ సెల్ ప్రధాన కార్య దర్శి రేసపూడి రమణ, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ ఉపాధ్యక్షులు పూతి కోటేశ్వరరావు, స్టేట్ బీసీ సెల్ ఉపాధ్యక్షులు అనకాపల్లి పార్లమెంట్ కోఆర్డినేటర్ గుర్రం నూకరాజు ఎంపిటిసి కనకారావు పాల్గొన్నారు.

## గ్రామీణ హస్త కళాకారులు ప్రోత్సహించడమే మా లక్ష్యం

**-నాబార్డ్ ఆంధ్రప్రదేశ్ డిజిఎం కెవిఎస్ ప్రసాద్**

విశాఖపట్నం, నవంబర్ 18, ప్రభాతవార్త



గ్రామీణ హస్త కళాకారులు తయారు చేసిన ఉత్పత్తులను పట్టణాల్లో విక్రయించి వారిని ప్రోత్సహిం చడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని నాబార్డ్ ఏపీ జీఎం కె వి ఎస్ ప్రసాద్ తెలిపారు. హస్త కళాకారులు తయారుచేసిన ఉత ్పత్తులనను నాబార్డ్ ఆర్థిక సహకారంతో నేస్తం సంస్థ ఆధ్వర్యంలో స్టాల్ ఇన్ మాల్ పేరిట పట్టణాల్లో స్టాల్స్ ఏర్పాటు చేసి వాటిని సరసమైన ధరలకే విక్రయిస్తున్నట్లు చెప్పారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవంబర్ 18నుంచి ఫిబ్రవరి 15వరకు హస్తకళాకారుల స్టాల్స్ ఏర్పాటు చేయడంతో పాటు ఉచితంగా వసతి సదుపాయం కూడా కల్పిస్తున్నామని తెలిపారు. విశాఖ ప్రజలు హస్త కళాకారుల తయారు చేసిన ఉత్పత్తులను కొనుగోలు చేసి వారిని ప్రోత్సహించాలని కోరారు. ప్రతి 15రోజులకు ఒకసారి స్టాల్స్ లో హస్తకళాకారులు తయారు చేసిన కొత్త ఉత్పత్తులను అమ్మకాలకు పెడతామని తెలిపారు. ఈకార్యక్రమంలో నాబార్డ్ డిజిఎం దిని ఎస్ పింకర్, సిఆర్ అబురాజన్, సమంత్‌కుమార్, జాన్సీ కసరాల మాట్లాడుతూ హస్తకళాకారులను ప్రోత్సహించి వారిని ఆర్థికంగా బలోపేతం చేయాలనే లక్ష్యంతో నాబార్డు పనిచేస్తుందని చెప్పారు. హస్తకళాకారుల ఉత్పత్తులను ప్రజలు కొనుగోలు చేసి వారిని ఆదరించాలని ఆయన కోరారు. నేస్తం ఎన్జీవో సంస్థ సురేష్ లు మాట్లాడుతూ నాణ్యమైన ఉత్పతు ్తలు ప్రజలకు లభిస్తాయని అన్నారు. గ్రామీణ ప్రాంతల్లో ఉండే కళాకారులను ప్రోత్సహించి వారిని ఆర్థికంగా బలోపేతం చేయాలనే లక్ష్యంతో నాబార్డు పనిచేస్తుందని చెప్పారు. హస్త కళాకారుల ఉత్పత్తులను ప్రజలు కొనుగోలు చేసి వారిని ఆదరించాలని ఆయన కోరారు.

## వారోత్సవాలలో వ్యాసరచన పోటీలు

నక్తపల్లి, నవంబర్ 18,ప్రభాతవార్త



పెదబోదుగల్లం హైస్కూలులో నిర్వహి స్తున్న కార్యక్రమాలు ఉత్సాహంగా 5వరోజుకు చేరుకున్నాయి. హెచ్ఎం సిహెచ్‌సత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈకార్యక్రమంలో శనివారం చిన్నారులకు తెలుగు ఉపాధ్యాయుడు ఎన్‌విఎస్‌ఆచార్యులు తదితర ఉపాధ్యాయులు వ్యాసరచన చిత్రలేఖనం పోటీలను నిర్వహించారు. చరవాణి వాడుటవలన కలిగే ఉపయోగాలు అలాగే నష్టాలు గురించి విద్యార్థులకు పోటీలు నిర్వహించారు. ఈసందర్భంగా ఊహాజనితంగా చిన్నారులు వేసిన చిత్రాలు పలువురిని ఆకర్షించాయి. జూనియర్ విభాగంలో గ్రామీణవాతవరణం ఉట్టిపడేవిధంగా సృజనాత్మకంగా వేసిన చిత్రాలు అందరినీ ఆకర్షించాయి. సీనియర్‌ల విభాగంలో ప్రపంచశాంతి అంశంపై చిన్నారులు ఊహాజనితమైన చిత్రలను గీసి ప్రదర్శించారు. విజేతలను ఎంపికచేసారు. ఈనెల20వతేదీన మద్యాహ్నం ముగింపు సమావేశంలో వివిధపోటీలలో గెలుపొందిన వారికి ప్రముఖుల చేతులమీదుగా బహుమతులను అందచేయనున్నారు. చిన్నారులలో అంతర్గతంగా దాగిఉన్న శక్తులను బయటకు వెలికి తీయడానికి ఈపోటీలను వారోత్సవంలో భాగంగా నిర్వహిస్తున్నామని వారు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు ఆచార్యులు, కుమారి, ఫల్గుణరావు, చిన్నారావు, శ్రీదేవి, కొండారమేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.




**రిపోర్టర్లు కావలెను**

విస్తృతమైన వార్తా సేకరణ యంత్రాంగం ఉన్న న్యూస్ నెట్‌వర్క్‌ను మరింత పటిష్టవంతంగా చేయాలనుకుంటోంది. పాఠకులకు మరింత తాజా వార్తలను అందించేందుకు అనకాపల్లి జిల్లాలో అనకాపల్లి, అనకాపల్లి టౌన్, అచ్చుతాపురం, రోలుగుంట, దేవరాపల్లి, చీడికాడ, రావికమతం, రాంబిల్లి, బుచ్చియ్యపేట, కె. కోట పాడు, సబ్బవరం, పెందుర్తి, నాతవరం, విలేకరుల యంత్రాంగాన్ని విస్తృతపరచాలని నిర్ణయించింది.

**అభ్యర్థులకు కావలసిన అర్హతలు**

– 35 ఏళ్ళ లోపు వయస్సు
– స్థానికంగా నివాసం
– ఇంటర్ లేదా డిగ్రీ
– ప్రజల జీవన స్థితిగతులపై అవగాహన

అర్హులైన అభ్యర్థులు నాలుగు పాస్‌పోర్టు సైజ్ ఫొటోలతో 20-11-2023 సోమవారం ఉదయం 10 గంటలకు వార్త యూనిట్ కార్యాలయంలో ఇంటర్వ్యూలకు, ఎస్.ఎస్.సి., ఇంటర్, డిగ్రీ సర్టిఫికెట్లతో హాజరుకాగలరు.

**'వార్త' కార్యాలయము**
ఎన్ఆర్ఐ వెనుక, సీతమ్మధార, విశాఖపట్నం
ఫోన్ నెంబర్ 9052142215, 94906 60993


## రేపు సుప్రసిద్ధ దర్శకులు కుప్పిలి వెంకటేశ్వరరావు శత జయంతి వేడుకలు

జగదాంబ, నవంబర్ 18,ప్రభాతవార్త



ఆంధ్రవిశ్వకళాపరిషత్ ,రైటర్స్ అకాడమి సంయుక్త ఆధ్వర్యంలో తెలుగు నాటక రంగ ప్రయోక్త , సుప్రసిద్ధ దర్శకులు ఆంధ్రవిశ్వకళాపరిషత్ రంగస్థల విభాగ తొలి స్టేజ్ డైరెక్టర్ స్వర్గీయ కుప్పిలి వెంకటేశ్వరరావు శత జయంతి వేడుకలను ఈనెల 20వ తేదీ సాయంత్రం 6 గంటలకు మద్దిలపాలెం కళాభారతి ఆడిటోరి యంలో సాయంత్రం 6 గంటలకు ఘనంగా నిర్వహించనున్నట్టు రైటర్స్ అకాడమి వ్యవస్థాపకులు, లీడర్ దినపత్రిక సంపాదకులు ఇవి రమణమూర్తి తెలిపారు.ఈ కార్యక్రానికి సభాధ్య క్షులుగా రచయిత, ప్రయోక్త, దర్శకులు దాడి వీరభద్రరావు, ముఖ్యఅతిధిగా ఎయు వైస్‌చాన్స లర్, ప్రొఫెసర్ పివిజిడి ప్రసాదరెడ్డి, ప్రత్యేక అతిధులుగా ఎయు ఆర్ట్స్ కాలేజీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎ.నరసింహారావు పాల్గొంటారని తెలిపారు.పురస్కార గ్రహీతలుగా ప్రముఖ రంగస్థల నటులు డాక్టర్ ఆడమ్స్, నాటకరంగ ప్రయోక్త,ప్రముఖ దర్శకుఉ ఎస్.కె.మిశ్రో,మేకప్ ఆర్టిస్ట్ (రిటైర్డ్) ఎయు కె.చిరం జీవి, నాటకరంగ దర్శకులు చలసాని కృష్ణప్రసాద్, కె.వి.మెమోరియల్ ఆర్ట్స్ అధ్యక్షుడు, నటుడు పి.శివప్రసాద్ తదితరులు పాల్గొంటారని రైటర్స్ అకాడమి చైర్మన్ వి.వి.రమణమూర్తి తెలిపారు.

## కళాపీఠం ఆధ్వర్యంలో వ్యకృత్వ పోటీలు

గోపాలపట్నం, నవంబరు 18, ప్రభాతవార్త:



స్థానిక గోపాలపట్నం కళాసేవ పీఠం ఆధ్వర్యం లో బాలల దినో త్సవాన్ని పురస్కరిం చు కుని ఏర్పాటు చేసిన వ్యకృత్వ పోటీలలో గెలు పొందిన విద్యార్థులకు శనివారం బహుమతి ప్రధానం చేసారు. ప్రభుత్వ ఐటిఐ విశ్రాంత ప్రిన్సిపాల్ పి.జాకబ్‌రాజు బహమతులందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులలో సృజనాత్మకతను పెంపొందించడానికి ఈ తరహా కార్యక్రమాలు దోహదం చేస్తాయన్నారు. కార్యక్రమంలో ఎంఎస్‌వి.శ్రీనివాసరావు, సంఘ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎన్.సోములు, కంపర అప్పారావు, గొరకల రామదాస్, మిద్ది అప్పారావు, చందు సుబ్బారావు పాల్గొన్నారు.

## జీవోలో సవరణలు చేయాలని కోరుతూ ఎమ్మెల్యే ఆదిప్‌రాజ్‌కి వినతిపత్రం

**-పరవాడ ప్రెస్ క్లబ్ ప్రతినిధులు**

అగనంపూడి , నవంబర్ 18, ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టులకు ఇచ్చే ఇళ్ల స్థలాలకి సంబందించిన జీవోలో సవరణలు చేయాలని రాష్ట్ర జిల్లా ఏపీయుడబ్ల్యూజే యూనియన్ ప్రతినిధులు నిర్ణయించారు. ఈమేరకు అన్ని నియోజకవర్గాలోని ఎమ్మెల్యేలకు వినతిపత్రం ఇవ్వాలని యూనియన్ ప్రతినిధులు ఇచ్చిన ఆదేశాల మేరకు పెందుర్తి ఎమ్మెల్యే ఆదీప్‌రాజు కి వినతిపత్రం అందజేశారు. జర్నలిస్టులు పేర్కొన్న అంశాలను జిల్లా ఇన్చార్జి మంత్రి ద్వారా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి జర్నలిస్టులు అందరికి న్యాయం జరిగేలా చూస్తామని ఎమ్మెల్యే ప్రెస్ క్లబ్ ప్రతినిధులకు హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే అనకాపల్లి జిల్లా కార్యవర్గ ప్రతినిధి సిహెచ్ లోకేష్, పరవాడ ప్రెస్ క్లబ్ ప్రతినిదులు బివిఎస్ రవికుమార్ కోమటి శివాజీ, విశ్వనాధం ఎం అప్పలరాజుబాబు, ఇతర సంఘాల ప్రతినిధులు ఎండి రాజు తదితరులు పాల్గొన్నారు.

## అగనంపూడి హార్టీకల్చర్ సొసైటీ నూతన పాలకవర్గం ఏకగ్రీవంగా ఎన్నిక

అగనంపూడి, నవంబర్ 18, ప్రభాతవార్త



అగనంపూడి హార్టీకల్చర్ సొసైటీ నూతన పాలకవర్గాన్ని ఎన్ని కల అధికారి బి శ్రీనివాసరావు శనివారం ప్రకటించారు. అధ్య క్షులు నెల్లి శ్రీనివాసరావు, కార్యదర్శి విందుల ఈశ్వరరావు, కోశా ధికారి మింది కన్నా రావు డైరెక్టర్లు కడవల తాతారావు, కాట కొటి అప్పారావు, దాసరి భూషన్న, దాసరి సన్యాసిరావు, దుల్ల రాము నాయుడు, జెర్రిబోతుల కృష్ణ దేగ వెంకట నర్సింగరావు సోలాపు సన్యాసిరావు అనంతరం పాలక వర్గం సొసైటీ అధ్యక్షులు సాలాపు అచ్చిబాబు మరో గౌరవ అధ్యక్షులు గా బలిరెడ్డి సత్యనా రా యణ ని ఎన్నికోవడం జరిగింది. నూతన కమిటీని గ్రామ పెద్దలు శుభాకాంక్షలు తెలిపి సన్మానించారు.

## వెనుకబడిన యాత కులస్తులను ఎస్టీలుగా గుర్తించాలి, రిజర్వేషన్ కల్పించాలి

**-అట్రాసిటీ యాక్ట్ వర్తింపచేయాలి, రాజకీయ ప్రాధన్యత కల్పించాలి**

**-ఉత్తరాంధ్ర రాష్ట్ర సమితి వ్యవస్థపక అధ్యక్షుడు రాజగౌడ్ డిమాండ్**

విశాఖపట్నం, నవంబర్ 18, ప్రభాతవార్త



రాష్ట్రంలో అత్యంత వెనుకబడిన యాత కులస్తులను ఎస్టీలుగా గుర్తించి, ఎస్టీ రిజర్వేషన్ కలి ్పంచాలని, అట్రాసిటీ యాక్ట్ వర్తింప చేయాలని ఉత్తరాంధ్ర రాష్ట్ర సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు రాజుగౌడ్ యాత డిమాండ్ చేశారు. ఈసందర్భంగా ఎంబిసి కులాల సమస్యలను ఆయన వివరించారు. అనంతరం ఎంబిసి యాత కులాలకు న్యాయం చెయ్యాలని కోరుతు అక్కయ్యపాలెంలో గల సంస్థ కార్యాలయంలో జరిగిన సమావేశంలో రాజుగౌడ్ యాత మాట్లాడుతూ ఉత్తరాంధ్ర లో దాదాపు 4లక్షల మంది యాత కులస్తులు ఉన్నారని, వారందరిని ఎస్టీలుగా గుర్తించి రిజర్వేషన్ అమలు చెయ్యాలని ఇంకా 2024 సార్వత్రిక ఎన్నికల్లో ఎమ్మెల్యే, ఒక ఎమ్మెల్సీ స్థానాన్ని కేటాయించాలని చెప్పారు. రాష్ట్రంలో వివక్షకు గురవుతున్న అత్యంత వెనుకబడిన 32కులాలకు అట్రాసిటీ యాక్ట్ వర్తింపచేయాలని పేర్కొన్నారు. ఎంబిసి కులాల్లో ఒకటైన నాయా బ్రాహ్మణులను ఎవరైనా కించపరిచినా కులవివక్ష చూపించినా శిక్షించేలా ఇటీవల ప్రభుత్వం జారీ చేసిన జిఓ ఇతర ఎంబిసి కులాలకు కూడా వర్తించేలా చర్యలు తీసికోవాలని కోరినట్లు తెలిపారు. ప్రభుత్వం అథాకారులతో చర్చించి నా యం జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరాడం జరిగింది. ఈసందర్భంగా యాత సంక్షేమ సంఘం నాయకులు వడిశల సూరిబాబు , గాజువాక ప్రాంతమునుకు సంబంధించి యాత యువజన సంక్షేమ సంఘం నాయకులు గెద్దాడ రమేష్, కడవల ఈశ్వరరావు కడవల నాయుడు అండిబోయిన సన్నీ తదితరులు పాల్గొన్నారు.

## పాడేరు గ్రంథాలయంలో విద్యార్థులకు క్రాఫ్ట్,వ్యాసరచన పోటీలు

పాడేరు,నవంబర్18,ప్రభాతవార్త:



పాడేరు శాఖా గ్రంధాల ంలో 56వ గ్రంధాలయ వారో త్సవాలు ఘనంగా కొనసాగుతున్నారు. ఈ వార్తోస వాల్లో భాగంగా పాడేరు గ్రంధాలయ శాఖ అధికారిణి ఎం.సత్యవతి ఆధ్వర్యంలో విద్యార్థినీ విద్యార్థులకు క్రాఫ్ట్ మరియు వ్యాసరచన పోటీలను శనివారం నిర్వహించారు. ఈ పోటీల్లో విద్యార్థినీ విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.ఈ పోటీల్లో పాల్గొన్న విద్యార్థులకు బహుమతులను అందజేయనున్నామని పాడేరు శాఖ గ్రంధాలయం అధికారిణి ఎం.సత్యవతి పేర్కొన్నారు.



## చిన్నారుల ఫ్యాన్సీ డ్రెస్ పోటీలు

విశాఖసిటీ నవంబర్ 18, ప్రభాతవార్త

బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని నేవల్ అర్మమెంట్ ఆధ్వర్యంలో చిన్నారులకు ఫ్యాన్సీ డ్రెస్ పోటీలు నిర్వహించారు. వైజాగ్ కేజీ పాఠశాల లో నిర్వహించిన ఈ పోటీలకు ముఖ్య అతిథిగా ఎన్ఏడి చీఫ్ జియం పిజె నెవేర్ పాల్గొన్నారు. చిన్నారులు డిజైన్ డిజైన్ డ్రస్‌లలో చూపరులను అలరించారు.

## ప్రభుత్వం అనుమతించిన బార్ ఏర్పాటుకు అడ్డంకులు తొలగించాలి

విశాఖపట్నం, నవంబర్ 18, ప్రభాతవార్త

స్థానిక 37వ వార్డు రెల్లివీధి కమర్షియల్ ఏరియాలో కల్తీ మద్యం విక్రయాలను అడ్డుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతించిన బార్ , రెస్టారెంట్ ఏర్పాట్లకు ఎవరూ ఎటువంటి అడ్డంకులు కలిగించ కుండా గట్టి చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ , పోలీస్ కమిషనర్ , ఎక్సైజ్ శాక సూపరింటెండెంట్ , వన్‌టౌన్ పోలీసులకు స్థానిక కార్పొరేటర్ చెన్నా జానికిరామ్ మత్స్యకార సంక్షేమ సంఘం అధ్యక్షులు పెంటయ్య మాస్టార్, కార్యదర్శి చింతపల్లి అయ్యప్ప రాజు, సంఘం ప్రతినిధులు జయకుమార్, వలిశెట్టి తాతాజీ, నొల్లు పోతుస్వామిలు విజ్ఞప్తి చేశారు. రెల్లివీధిఏరియాలో మద్యం బెల్ట్ షాపులు పెద్ద సంఖ్యలో ఉన్నాయని మరోవైపు గంజాయి నల్లమందు వంటి మత్తు పదార్థాలు విక్రమాలు జోరుగా సాగుతున్నాయని దీని వల్ల ప్రజల ఆరోగ్యం క్షీణిస్తోందని ఆవేదన వ్యక్తపరిచారు. స్థానిక యువత, కార్మికులు చెడు వ్యసనాలకు బానిస అవుతున్నారని ఈపరిస్థితిల్లో ప్రభుత్వం అధికారికంగా అనుమతించిన బార్ , రెస్టారెంట్ ఏర్పాటుకు సహకరించాలని కోరారు.గత నెల 29వ తేదీన ఎక్సైజ్ శాఖ రెల్లివీధిలో బార్ అండ్ రెస్టారెంట్ ఏర్పాటు అనుమతి ఇచ్చిందని ఇందుకు వ్యాపారి నుంచి 76లక్షల రూపాయలు లైసెన్సు ఫీజును పది నెలల కాలానికి వసూలు చేసిందని చెప్పారు. అయితే కొందరు అడ్డంకులు సృష్టించడంతో బార్ ప్రారంభానికి ఇబ్బందులు తలెత్తాయని ఉన్నతాధికారులు జోక్యం చేసుకొని ఈ సమస్యను పరిష్కరించాలని కోరారు. నకిలీ మధ్యం మాదకద్రవ్యాల విక్రయాలు అరికట్టేందుకు పోలీసులు ఎక్సైజ్ శాఖ సహకరించాలని వారు విజ్ఞప్తి చేశారు.

## లెపరోస్కోపిక్,ఎండోస్కోపిక్ శస్త్రచికిత్సలో తాజా పురోగతి

జగదాంబ,నవంబర్18, ప్రభాతవార్త

ఏషియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ నెఫ్రాలజీ అండ్ యూరాలజీ ఆధ్వర్యంలో ఉత్తరాంధ్ర యూరాలజీ సొసైటీ సహకారంతో లాపరోస్కోపిక్, ఎడోస్కోపిక్ శస్త్రచికిత్సలో తాజా పురోగతిని తెలిపే సదస్సును ఘనంగా నిర్వహించింది. శనివారం ఇన్ఫర్మేటివ్‌వర్క్‌షాప్‌తో కూడిన ఈ కార్యక్రమం మెడికల్ థెరపిస్టుల యూ రాలజీ కమ్యూనిటీ నుం డి గణనీయమైన దృ ష్టిని ఆకర్షిం చింది. అధునా తన ఎండో స్కో పిక్, లాపరో స్కోపిక్ శస్త్రచికి త్సలకు అంకి తమై న ఈ వర్క్ షాప్ అభ్యా సకు లకు అత్యాధు నిక పద్ధతులు, మరి యు పద్ధ తులను అన్వే షిం చడానికి ఒక వేది కను అందిం చింది. ఈ రంగం లోని ప్రసిద్ధ నిపు ణులు అం తర్లీన సెష న్లకు నాయ కత్వం వహిం చారు. హాజరైన వారికి విలువైన అభ్యా స అను భవా ని అందించారు.


**వార్త VAARTHA CLASSIFIEDS**

**CHANGE OF NAME**

★ I, THOTA POOJITH S/O THOTA MADHU R/o HIG-93 Road No. 3 Madhavnagar Colony, Bhel Township Ramachandrapuram Cyderabad-Sangareddy changing my name from Thota Poojith to Thota Viswa Sai Poojith S/o Thota Madhu henceforth being called as THOTA VISWA SAI POOJITH for all purposes.

(Ro.No.36267)

**FOR SALE**

★ BUY/SELL Your property Online-No Brokerage @ www.truehomes24.com for Rs10/day. Call:8825553678.

(Ro.No.35616)

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకుసూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.



**यूनियन बैंक ऑफ इंडिया యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**
**షీలానగర్ బ్రాంచ్-15471**
లూథరన్ చర్చి ఎదురుగా, షీలానగర్, విశాఖపట్నం-530011. ఫోన్: 0891-2546822

**[రూల్ 8(1)] స్వాధీనత ప్రకటన** (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారం **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ప్రాంతీయ కార్యాలయం, విశాఖపట్నం** అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002, అందలి రూలు 3 తో కలిపి చదవవలసిన సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ 01/08/2023వ తేదీన జారీచేసిన డిమాండ్ నోటీసు మీకు అందిన తేది నుండి 60 రోజుల లోపు నోటీసులో పేర్కొనబడిన సదరు బకాయి **రూ. 18,07,578.52 (అక్షరాల పద్దెనిమిది లక్షల ఏడు వేల ఐదు వందల డబ్బై ఎనిమిది రూపాయలు మరియు యాభై రెండు పైసలు)** మొత్తమును తిరిగి చెల్లించవలసినదిగా **ఋణగ్రహీత(లు)/హామీదారు(లు): కత్తి అన్నపూర్ణ సత్య రామ సుజాత** వారిని కోరుతూ డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.

ఋణగ్రహీత మరియు హామీదారులు బకాయి మొత్తమును చెల్లించుటలో విఫలమైనందున, దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని సెక్షన్ 13(4) కు అనుబంధమైన సదరు రూల్ 8 ప్రకారము సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ దిగువ వివరించిన ఆస్తిని **15-11-2023 వ తేదీన స్వాధీనపరచుకున్నారని** ఋణగ్రహీతలు/ హామీదారులు మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా ఋణగ్రహీతలు/హామీదారులను ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా ఈ ఆస్తితో ఎవ్వరూ ఎటువంటి లావాదేవీలు జరుపరాదు మరియు సదరు ఆస్తికి సంబంధించి ఎట్టి లావాదేవీలు జరిపిన అవి **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, షీలానగర్ బ్రాంచ్** వారికి చెల్లించవలసిన బకాయి **రూ. 18,07,578.52 (అక్షరాల పద్దెనిమిది లక్షల ఏడు వేల ఐదు వందల డబ్బై ఎనిమిది రూపాయలు మరియు యాభై రెండు పైసలు)** + వడ్డీ మరియు ఇతర ఛార్జీలు కలిపి మొత్తమునకు లోబడివుంటాయి.

సదరు చట్టం నందలి సెక్షన్ 13(8) ప్రకారం, సెక్యూర్డ్ ఆస్తులను లీజు, అప్పగించుట లేదా విక్రయించుట ద్వారా బదిలీచేయుట కొరకు బహిరంగ వేలం లేదా ప్రజల నుండి కొటేషన్లు లేదా టెండర్లు కోరుట లేదా ప్రైవేటు ఒప్పందం కొరకు అమ్మకపు నోటీసు ప్రచురణ తేదీకు ముందుగా ఏ సమయంలోనైనా పైన తెలిపిన మొత్తంతో పాటు అన్ని ఖర్చులు, ఛార్జీలు మరియు మాకు సంభవించిన వ్యయాలు అన్నింటినీ చెల్లించి సెక్యూర్డ్ ఆస్తులను మీరు విడిపించుకోవలసినదిగా కోరడమైనది.

**స్థిరాస్తి వివరములు:**
**(గాజువాక జాయింట్ ఎస్ఆర్ఓ, డాక్యుమెంట్ నెం. 2020/2019 ప్రకారం శ్రీమతి కత్తి అన్నపూర్ణ సత్య రామ సుజాత పేరునగల ఆస్తి).** గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, విశాఖపట్నం రిజిస్ట్రేషన్ జిల్లా, **గాజువాక** రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా, అక్కిరెడ్డిపాలెం గ్రామం, డి.నెం.1-2-90, పాత అసెస్‌మెంట్ నెం.1088029103, కొత్త అసెస్‌మెంట్ నెం.1086386387, వాటర్ ట్యాక్స్ అసెస్‌మెంట్ నెం.1099651325, కరెంట్ మీటర్ సర్వీస్ కనెక్షన్ నెం.03726.001070, ఎస్.నెం. 619 నందు మొత్తం 118 చ॥గ॥ స్థలంలో అవిభాజ్యమ్య మరియు అనిర్దేశపు 59 చ.గ.లు వాటాతో 866 చ॥అ॥ ప్లింత్ ఏరియా కలిగిన 1వ అంతస్తు ఆర్‌సిసి శ్లాబ్ ఇల్లు. **హద్దులు:** తూర్పు: పి. ఆచారి ఎసిసి షీట్ ఇల్లు – 50.33 అ॥, దక్షిణం: ఇతరుల స్థలం – 21 అ॥, పడమర: కె. మోహన్ రావు ఆర్‌సిసి ఇల్లు – 50.33 అ॥, ఉత్తరం: 12 అ॥ వెడల్పు రోడ్డు –21 అ॥.

తేది: 15.11.2023
ప్రదేశం: విశాఖపట్నం
సం/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా



**यूनियन बैंक ऑफ इंडिया యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**
**స్టీల్‌ప్లాంట్ టౌన్‌షిప్ బ్రాంచ్-09551**
సెక్టార్-5, ఉక్కునగరం, స్టీల్‌ప్లాంట్ టౌన్‌షిప్, విశాఖపట్నం-530031. ఫోన్: 0891-2546811

**స్వాధీనత ప్రకటన**
[రూల్ 8(1)] (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారం **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ప్రాంతీయ కార్యాలయం, విశాఖపట్నం** అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002, అందలి రూలు 3 తో కలిపి చదవవలసిన సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ 08/08/2023వ తేదీన జారీచేసిన డిమాండ్ నోటీసు మీకు అందిన తేది నుండి 60 రోజుల లోపు నోటీసులో పేర్కొనబడిన సదరు బకాయి **రూ. 7,89,000.00 (అక్షరాల ఏడు లక్షల ఎనభై తొమ్మిది వేల రూపాయలు)** మొత్తమును తిరిగి చెల్లించవలసినదిగా ఋణగ్రహీత(లు)/ హామీదారు(లు): **శ్రీమతి గడమల శాంత కుమారి** వారిని కోరుతూ డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.

ఋణగ్రహీత మరియు హామీదారులు బకాయి మొత్తమును చెల్లించుటలో విఫలమైనందున, దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని సెక్షన్ 13(4) కు అనుబంధమైన సదరు రూల్ 8 ప్రకారము సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ దిగువ వివరించిన ఆస్తిని **15-11-2023 వ తేదీన స్వాధీనపరచుకున్నారని** ఋణగ్రహీతలు/హామీదారులు మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా ఋణగ్రహీతలు/హామీదారులను ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా ఈ ఆస్తితో ఎవ్వరూ ఎటువంటి లావాదేవీలు జరుపరాదు మరియు సదరు ఆస్తికి సంబంధించి ఎట్టి లావాదేవీలు జరిపిన అవి **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, స్టీల్‌ప్లాంట్ టౌన్‌షిప్ బ్రాంచ్** వారికి చెల్లించవలసిన బకాయి **రూ. 7,89,000.00 (అక్షరాల ఏడు లక్షల ఎనభై తొమ్మిది వేల రూపాయలు)** + వడ్డీ మరియు ఇతర ఛార్జీలు కలిపి మొత్తమునకు లోబడివుంటాయి.

సదరు చట్టం నందలి సెక్షన్ 13(8) ప్రకారం, సెక్యూర్డ్ ఆస్తులను లీజు, అప్పగించుట లేదా విక్రయించుట ద్వారా బదిలీచేయుట కొరకు బహిరంగ వేలం లేదా ప్రజల నుండి కొటేషన్లు లేదా టెండర్లు కోరుట లేదా ప్రైవేటు ఒప్పందం కొరకు అమ్మకపు నోటీసు ప్రచురణ తేదీకు ముందుగా ఏ సమయంలోనైనా పైన తెలిపిన మొత్తంతో పాటు అన్ని ఖర్చులు, ఛార్జీలు మరియు మాకు సంభవించిన వ్యయాలు అన్నింటినీ చెల్లించి సెక్యూర్డ్ ఆస్తులను మీరు విడిపించుకోవలసినదిగా కోరడమైనది.

**స్థిరాస్తి వివరములు:**
**(పెదగంట్యాడ ఎస్ఆర్ఓ, డాక్యుమెంట్ నెం. 823/2013 ప్రకారం శ్రీమతి గడమల శాంత కుమారికి చెందిన ఆస్తి):** విశాఖపట్నం జిల్లా, జివిఎంసి, పెదగంట్యాడ సబ్ రిజిస్ట్రేషన్, గాజువాక మండలం, పట్లపూడి గ్రామం, సర్వే నెం.57/2P, ఉడా అప్రూవ్డు శివాజీనగర్ లే-అవుట్ నందు ఎల్‌పి. నెం. 4/2004, ప్లాట్ నెం. 82,83,84 & 85, మొత్తం 888 చ.గ.లలోనున్న 532.80 చ.గ.ల విస్తీర్ణంలో అవిభాజ్యమ్య మరియు అనిర్దేశపు 35.52 చ.గ.లు వాటాతో పాటు "సిరి మణికంఠ రెసిడెన్సీ III" 4వ అంతస్తులో ప్లింత్ ఏరియా 1000 చదరపు అడుగుల విస్తీర్ణం (ఉమ్మడి ఏరియాలు మరియు అన్ని సౌకర్యాలతో కలుపుకొని), స్టిల్ట్ ఫ్లోర్‌లోని కారు పార్కింగ్ 80 చదరపు అడుగుల కలిగిన ఫ్లాట్ లెవల్‌లో గల రెసిడెన్షియల్ ఫ్లాట్ నెం. 503. **స్థలానికి హద్దులు:** తూర్పు: 40 అ॥ రోడ్డు, దక్షిణం: ప్లాట్ నెం.86, పడమర: ఇతరుల స్థలం, ఉత్తరం: ప్లాట్ నెం.81. **ఫ్లాట్ నెం.503కు హద్దులు:** తూర్పు: ఉమ్మడి వరండా మరియు మెట్లు, దక్షిణం: ఫ్లాట్ నెం. 502 ఉమ్మడి గోడ మరియు మెట్లు, పశ్చిమం: ఓపెన్ సెట్ బ్యాక్ స్పేస్, ఉత్తరం: ఫ్లాట్ నెం. 504 ఉమ్మడి గోడ.

తేది: 15.11.2023
ప్రదేశం: విశాఖపట్నం
సం/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా



**పంజాబ్ నేషనల్ బ్యాంక్**
(భారత ప్రభుత్వ రంగ సంస్థ) ... విశ్వాసానికి మరో పేరు !

**CIRCLE SASTRA CENTRE : VIZAG**
డి.నెం.9-13-45/2/9/1, 8వ అంతస్తు, ఎంవిఆర్ వినాయగర్ సెంటర్, విఐపి రోడ్డు, విశాఖపట్నం-530003.
ఫోన్ : 81144 35036, E-Mail: cs8333@pnb.co.in

**స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన**

**(సెక్యూరిటీ ఇంటరస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(6)లోని నిబంధనలతో చదువుకోవలసిన సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన)**

ఇందుమూలముగా నోటీసు జారీచేస్తూ, యావన్మంది ప్రజానీకానికి మరియు ప్రత్యేకంగా ఋణగ్రహీత(లు) & హామీదారు(లు)కు నోటీసు జారీచేస్తూ తెలియజేయునది ఏమనగా, దిగువ సెక్యూర్డు క్రెడిటార్ గారికి తనఖా ఉంచిన / ఛార్జిలో ఉన్న స్థిరాస్తులను నిర్మాణాత్మకంగా / భౌతికంగా / లాంఛనాత్మకంగా బ్యాంకు అధీకృత అధికారిగారు సెక్యూర్డు క్రెడిటార్ గారు స్వాధీనత తీసుకుని వాటిని **"ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలానే పద్ధతి, అక్కడ ఏమున్నదో అదే పద్ధతిపై"** దిగువ పట్టికలో తెలిపిన తేదీలలో బ్యాంకు / సెక్యూర్డు క్రెడిటార్ గారు సదరు ఋణగ్రహీత(లు) / హామీదారు(లు) నుండి రావలసిన బకాయిలను వసూలు నిమిత్తం ఈ నోటీసు జారీచేస్తున్నారు. ప్రతి ఆస్తికి ఎదుట దిగువ పట్టికలో రిజర్వు ధర & ధరావత్తు వివరములు తెలుపబడినవి.

**బ్రాంచ్ ఆఫీస్: పంజాబ్ నేషనల్ బ్యాంక్, ఎల్‌ఐసి బిల్డింగ్(046200), విశాఖపట్నం : ఋణగ్రహీత పేరు/బ్యాంకుకు మొత్తం బకాయిలు: మెస్సర్స్ వసుంధర గ్రాండ్ (ఖాతా నెం. 046200IC00000727, 046200IL00000032 & 046200IS00000068),** మెస్సర్స్ వసుంధర గ్రాండ్ (**ప్రొప్రయిటర్ : శ్రీ పట్టా అమర్నాథ్, తండ్రి : శుభాకరరావు**), పద్మాపురం జంక్షన్, యండపల్లి వలస, అరకు వ్యాలీ, అరకు – 531151. **శ్రీ పట్టా అమర్నాథ్, మెస్సర్స్ వసుంధర గ్రాండ్ యొక్క ప్రొప్రయిటర్,** డి.నెం.3-235, పద్మాపురం, యండపల్లివలస, అరకు వ్యాలీ, అరకు – 531151. **శ్రీ పట్టా అమర్నాథ్,** డి.నెం.3-229, పద్మాపురం, యండపల్లివలస, అరకు వ్యాలీ, అరకు – 531151.

**డిమాండ్ నోటీసు తేది.03-05-2023, బకాయి మొత్తం: తేది.02-05-2023 నాటికి రూ.45,04,516/-** మరియు **తేది.03.05.2023** నుండి తదుపరి వడ్డీ మరియు ఇతర ఛార్జీలు మొదలగునవి. (డిమాండ్ నోటీసు తరువాత ఏవైనా చెల్లింపు ఉన్న యెడల మినహాయించబడును). **లాంఛనాత్మక స్వాధీనతా తేది : 08-08-2023**

| బయానా చెల్లింపునకు ఆఖరు తేది : 18-12-2023, సాయంత్రం 4 గం॥ల లోపు | బిడ్ పెంపుదల మొత్తం : 25,000/- |
| --- | --- |

**ఇ -వేలం తేది మరియు సమయం : 19-12-2023 ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 5.00 గం॥ల వరకు**

| సెక్యూరిటీ / ఆస్తుల వివరాలు మరియు ఆస్తుల యజమాని / తనఖా పెట్టిన వ్యక్తి పేరు | రిజర్వు ధర | బయానా (ఇఎమ్‌డి) |
| --- | --- | --- |
| **శ్రీ పట్టా అమర్నాథ్ గారి పేరున గల ఆస్తి:** అరకు వ్యాలీ మండలం, పాడేరు డివిజన్, పద్మాపురం పంచాయితీ, యండపల్లివలస గ్రామం వద్ద పట్టా నెం.28, సర్వే నెం.74-1 లోని ఎ.0.19 సెంట్లు లేదా 919.60 చ॥గ॥ల విస్తీర్ణం గల స్థలం యావత్తు ఆస్తి. **హద్దులు : తూర్పు:** ఎస్.నెం.74-1 లోని పట్టా అప్పల నరసమ్మ గారి ఇల్లు, **పడమర :** ఎస్.నెం.74-1 లోని వేజేటి రాముం, తండ్రి : సీమన్న దొర గారికి చెందిన భూమి, **ఉత్తరం :** ఆర్ & బి రోడ్డు, **దక్షిణం :** ఎస్.నెం.74-1 లోని పట్టా అప్పల నరసమ్మ గారి మిగిలిన భూమి. **(రిజిస్టర్డు గిఫ్ట్ డీడ్ తేది.14.02.2013, డాక్యుమెంట్ నెం.19/2013, రిజిస్టర్డు తేది.16.07.2013)** | రూ. 214.20 లక్షలు | రూ. 21.42 లక్షలు |

సెక్యూర్డ్ క్రెడిటర్ వారికి తెలిసినంత వరకు ఉన్న ఎన్‌కంబరెన్స్ వివరములు : బ్యాంక్ రికార్డ్స్ ప్రకారం ఏవిధమైన ఎన్‌కంబరెన్స్ లేవు

**నియమ నిబంధనలు:**
1. సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 లోని నియమ & నిబంధనలను అనుసరించి దిగువ తదుపరి తెలిపిన నిబంధనలను అనుసరించి అమ్మకం జరుపబడును.
2. ఆస్తులను **'ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలాగే పద్ధతి, అక్కడ ఏమున్నవో అదే పద్ధతిపై"** విక్రయించబడతాయి.
3. అధీకృత అధికారి గారి వద్దగల పైన తెలిపిన షెడ్యూలులోని సెక్యూర్డు ఆస్తికి సంబంధించిన ఉత్తమ వివరముల మేరకు తెలుపబడినవి. కాని సదరు వివరములలోని తప్పులకు, తప్పుడు వివరములకు, వదిలివేయబడుటలకు అధీకృత అధికారి గారి సమాధానం తెలుపవలసిన అవసరం లేదు.
4. అమ్మకం ఇ-వేలం పోర్టల్ https://www.mstcecommerce.com ద్వారా ఆన్‌లైన్‌లో దిగువ సంతకందారు **తేది.19.12.2023న ఉదయం 11.00 గం॥ల నుండి సా॥ 5.00 గం॥ల** వరకు నిర్వహించబడును.
5. అమ్మకం యొక్క పూర్తి వివరములతో నియమ నిబంధనల కొరకు దయజేసి www.ibapi.in, www.mstcecommerce.com, https://eprocure.gov.in/epublish/app & www.pnbindia.in వెబ్‌సైటులు చూడవలెను.

తేది : 14-11-2023
ప్రదేశం : విశాఖపట్నం
**SARFAESI చట్టం 2002 లోని రూలు 8(6) ప్రకారం చట్టబద్ధమైన అమ్మకం ప్రకటన**
సం/- అధీకృత అధికారి, పంజాబ్ నేషనల్ బ్యాంక్

## డాక్టర్ సౌమ్యను కలసిన పాస్టర్ ఫెలోషిప్ సభ్యులు...



నక్కపల్లి, నవంబర్ 18, ప్రభాతవార్త

నక్కపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి వైద్యులుగా నియమితులైన ఏపీ సర్వీస్ కమిషన్ సభ్యులు సోనీ వుడ్ సతీమణి డా.సౌమ్యను నక్కపల్లి మండల పాస్టర్ ఫెలోషిప్ సభ్యులు శనివారం కలసి కృతజ్ఞతలు తెలిపారు. మీ సేవలు అనేకమందికి ఉపయోగపడాలని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఆమెను కలిసిన వారిలో పాస్టర్ ఫెలోషిప్ గౌరవ అధ్యక్షులు జాన్ డేవిడ్, అధ్యక్షులు మాసా రాజు, ఆర్. రాజు, కే.ఇసాక్, శాంతరాజు, కే.స్టీవెన్ పాల్, వి.జయరాజు తదితరులు ఉన్నారు.

## బాల్య వివాహాలు నిర్మూలనకు కృషి చేద్దాం : రాష్ట్ర నేత వీసం




నక్కపల్లి, నవంబర్ 18, ప్రభాతవార్త

నేటి సమాజంలో బాల్య వివాహాలు నిర్మూలనకు ప్రతి ఒక్కరం కృషి చేద్దామని రాష్ట్ర పట్టణ మున్సిపల్ అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ వీసం రామకృష్ణ కోరారు. సీడ్ స్వచ్ఛంద సంస్థ అనకాపల్లి జిల్లా శాఖ శనివారం నక్కపల్లి మండల పరిషత్ కార్యాలయంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. వివిధ ప్రభుత్వ శాఖల సిబ్బంది హాజరైన ఈ కార్యక్రమంలో ముందుగా అవగాహన గోడపత్రికను ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం, మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ, అదనపు ఉపాధ్యక్షులు వెలగ ఈశ్వరరావు, తహశీల్దార్ అంబేద్కర్, ఏవో దేందుకూరు సీతారామరాజు, ఐసిడిఎస్ పిఓ శ్రీవిద్యల ఆధ్వర్యంలో




విడుదల చేశారు. అనంతరం సీడ్ సంస్థ నిర్వాహకులు రాజు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో వివాహ వయస్సు రాకముందే బలవంతంగా వివాహాలు జరిపిస్తున్నారని, దానివలన అనేకమైన నష్టాలు ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని వాటిని అధ్యయనం చేసిన మేరకు బాల్య వివాహాలను నిర్మూలించేందుకు కృషి చేయాలని, అందుకు అవగాహన కార్యక్రమాలను అందుకు సంబంధించి చట్టాలను తెలియజేసేందుకు ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు. మండల స్థాయిలో జరిగిన ఈ కార్యక్రమంలో వీసం రామకృష్ణ మాట్లాడుతూ అనకాపల్లి జిల్లాలోని నక్కపల్లి మండలం బాల్య వివాహల విషయంలో ముందడుగు వేస్తున్నట్లు సర్వేల ద్వారా తెలిసిందని, దీని దృష్టిలో ఉంచుకొని చట్టాలు కఠిన తరంగా ఉన్నాయని దాని దృష్టిలో ఉంచుకొని బాల్య వివాహాలను ప్రోత్సహించవద్దని ప్రోత్సహిస్తే ఎటువంటి నష్టాలు ఉంటాయో వారికి తెలియజేయాలని కోరారు. అటువంటి వివాహాలు జరుగుతున్నట్లు ఎవరి దృష్టికి వచ్చిన తక్షణమే సంబంధిత మహిళా పోలీస్ గానీ పోలీస్ స్టేషన్కు గాని ఐసిడిఎస్ సిబ్బందికి గాని తెలియచేయాలని సూచించారు. ఈ బాల్య వివాహాలకు సిద్ధమవుతున్న కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెద్ద తీనార్ల ఎంపీటీసీ మెరుగు నాగేశ్వరరావు మత్స్యకార గ్రామాల్లో ఈ బాల్య వివాహాలపైనా అవగాహన కల్పించాలని కోరారు. సీడ్ ఆర్గనైజేషన్ నిర్వాహకులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## పెదగుమ్ములూరు యువకుడికి ఫిజికల్ ఎడ్యుకేషన్‌లో డాక్టరేట్



ఎస్.రాయవరం,నవంబర్ 18, ప్రభాతవార్త

మండలంలోని పెదగుమ్ములూరు గ్రామానికి చెందిన జుమాల రాములు చిన్న కుమారుడు జుమాల ప్రశాంత్‌కు ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగంలో డాక్టరేట్ లభించింది. శని వారం ఆయన తెలిపిన వివరాల ప్రకారం పెదగుమ్ములూరు గ్రామానికి చెందిన యువకుడు జుమాల ప్రశాంత్ గత పది సంవత్సరాల నుండి విజ్ఞాన్ ఇంజనీరింగ్ కళాశాలలో ఫిజికల్ ఎడ్యుకేటర్‌గా పనిచేస్తూ, కాకినాడ జేఎన్‌టీయు యూనివర్సిటీలో అథ్లెటిక్ విభాగంలో గడచిన ఐదు సంవత్సరాలుగా విజ్ఞాన్ యూనివర్సిటీ విద్యార్థులను ఛాంపియన్షిప్లుగా తీర్చిదిద్దామని డాక్టరేట్ పొందిన ప్రశాంత్ తెలిపారు. ఆంధ్ర విశ్వవిద్యాలయంలో ఫిజికల్ ఎడ్యుకేషన్ మీద పిహెచ్ డి పూర్తి చేయడంతో యూనివర్సిటీ ఆచార్యులు పివిజిడి ప్రసాదరెడ్డి, రిసెర్చ్ డైరెక్టర్ డా.పి పల్లవి, డైరెక్టర్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ బోర్డు కార్యదర్శి డా.ఎస్.విజయ్ మోహన్ చేతుల మీదుగా డాక్టరేట్ పట్టా అందుకున్నట్లు తెలిపారు. మట్టిలో మాణిక్యం లాంటి నేను ప్రపంచంలోనే ఫిజికల్ ఎడ్యుకేషన్‌లో డాక్టరేట్ పొందిన ఘనత ప్రశాంత్‌కే దక్కింది. తమ బిడ్డ డాక్టరేట్ పొందడంతో తల్లి కొండమ్మ భార్య ప్రమీల, కుటుంబ సభ్యులు గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## ఐదు లక్షల వ్యయంతో నిమ్మచెట్టు గ్రామానికి జలజీవన్ మిషన్ మంజూరు

### ఇంటింటికి త్రాగునీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యం దారకొండ సర్పంచ్ నడిగట్ల రాజు



గూడెంకొత్తవీధి, నవంబర్ 17 ప్రభాతవార్త

ప్రతి ఇంటికి త్రాగునీటిని అందించడమే ప్రభుత్వ లక్ష్యమని దారకొండ సర్పంచ్ నడిగట్ల రాజు అన్నారు. శనివారం నిమ్మ చెట్టు గ్రామానికి ఐదు లక్షల వ్యయంతో మంజూరైన జలజీవన్ మిషన్ పనులను ఆయన కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తున్నదని దానిలో భాగంగానే జల జీవన్ మిషన్ వంటి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టాలని ఆయన అన్నారు. ప్రజల పక్షాన నిలబడి ప్రజల బాగోగులను చూసుకునే ఏకైక ప్రభుత్వం వైకాపా మాత్రమేనని అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి వైకాపా ప్రభుత్వం మాత్రమే ప్రజలకు మంచి చేస్తుందని కొనియాడారు. రాబోయే సార్వత్రిక ఎన్నికలలో ప్రజల ఆశీర్వాదం మేరకు వైకాపా మెజారిటీ సాధించడం ఖాయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మాడి రామన్న, బాకూరు కోటేశ్వరరావు, పాండురాజు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ఆసక్తిని కలిగించిన చిత్రకళా ప్రదర్శన



ములగాడ, నవంబర్ 18, ప్రభాతవార్త

మల్కాపురంలోని శాఖ గ్రంథాలయంలో జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా శనివారం చిత్ర కళా పరిషత్ ఆధ్వర్యంలో చిత్ర కళ ప్రదర్శనను ఏర్పాటు చేశారు. ఈ ప్రదర్శనను ప్రముఖ రచయిత కె.సత్తిరాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిత్రాలు సమాజాన్ని ప్రతిబింబిస్తున్నాయని అన్నారు. మన మనోభావాలు తెలియచేయడానికి చిత్రాలు ఎంతో దోహదపడతాయని అన్నారు. ప్రముఖ చిత్రకారులు, చిత్రకళా పరిషత్ అధ్యక్షులు సుంకరి చలపతిరావు మాట్లాడుతూ చిత్రాలలో ఉపయోగించే రంగులు చిత్రకారుని మనోభావాలను ప్రతిబింబిస్తాయని అన్నారు. 64 కళల్లో చిత్రకళకు ప్రత్యేక స్థానం ఉందని అన్నారు. ఈ ప్రదర్శనను ప్రముఖ న్యాయవాది జి.కె.వి. రాజు, పౌరసరఫరాల సంఘం జిల్లా అధ్యక్షులు టి.శ్రీరామమూర్తి, స్థానిక పాఠ్యాయులు, విద్యార్థులు సందర్శించి, చిత్రకారులను శ్రీనివాస మనోహర్ శివ లను అభినందించారు. ద్వారపూడి శ్రీనివాస మనోహర్ మాట్లాడుతూ శనివారం, ఆదివారం ఈ చిత్రకళా ప్రదర్శన మల్కాపురం శాఖా గ్రంథాలయంలో ప్రదర్శించబడుతుందని, స్థానికులు ఈ ప్రదర్శనను ఉదయం, సాయంత్రం ఉచితంగా తిలకించవచ్చని అన్నారు. గ్రంథాలయ అధికారి వి.అజయ్‌కుమార్ చిత్రకారులను సత్కరించారు. అనంతరం పాఠశాల విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించారు.


## 22వేలు ఆర్థిక సాయం అందజేసిన యువకులు



నక్కపల్లి, నవంబర్ 18, ప్రభాతవార్త

బంగారమ్మపేట గ్రామంలో సూరాడ భూలోకమ్మ పూరిళ్ళు అగ్నికి దగ్ధం అయిన విషయం తెలిసిందే. వీళ్ళ పరిస్థితి తెలుసుకున్న బంగారమ్మపేట యువకులు వారికి చేతనైనా సహాయం అందించాలని అనుకొని వారి కుటుంబానికి రూ.22వేలు ఆర్థిక సహాయం అందజేశారు. వారిలో కొవిరి రాజబాబు, యజ్జలకాశి, కొవిరి నల్ల, కొవిరి మల్లి, కొవిరి స్వామి, కొవిరి శ్రీను, కొవిరి వెంకటేష్ తదితరులు ఉన్నారు.

## షిప్ యార్డ్ గుర్తింపు యూనియన్ ఎన్నికల్లో ఐఎన్‌టియుసి ఘనవిజయం



గాజువాక, నవంబర్ 18, ప్రభాతవార్త

హిందుస్థాన్ షిప్ యార్డ్లో శనివారం జరిగిన గుర్తింపు యూనియన్ ఎన్నికల్లో ఐఎన్టీయూసీ ఘనవిజయం సాధించింది. 161 ఓట్ల తేడాతో బిఎంఎస్‌పై ఘనవిజయం సాధించింది. హిందూస్తాన్ షిప్ యార్డ్ గుర్తింపు యూనియన్ ఎన్నికలు ఉదయం 8గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు ప్రశాంతంగా జరిగాయి. 753 ఓట్లు ఉండగా 743 ఓట్లు పోలయ్యాయి. మూడు ప్యానెల్స్ పోటీ చేయగా 161 ఓట్ల తేడాతో బీఎంస్‌పై ఐఎన్‌టీయూసి విజయం సాధించింది. బిఎంఎస్‌కు 267, ఐఎన్‌టీయూసి 428, సిఐటీయూ 42 ఓట్లు పోలయ్యాయి. దీంతో ఐఎన్టీయూసీ కార్మిక నేతలు సంబరాలు చేసుకున్నారు. కార్మికులు తమపై నమ్మకంతో గెలిపించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. కార్మిక సమస్యలు పరిష్కారానికి చిత్త శుద్ధితో పని చేస్తామని గెలుపొందిన అభ్యర్థులు తెలిపారు. త్వరలోనే కార్యచరణ కార్మికులకు వివరిస్తామని ఐఎన్‌టియుసి యూనియన్ తెలిపింది.

## పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల గ్రంథాలయ వారోత్సవాలు

పాడేరు, నవంబర్18, ప్రభాతవార్త

పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల గ్రంథాలయ శాఖ, జాతీయ సేవా పథకం ఎన్ఎస్ఎస్ వారి ఆధ్వర్యంలో శనివారం కళాశాలలో గ్రంథాలయాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాలలో పుస్తక ప్రదర్శనను కళాశాల ప్రిన్సిపాల్ డా.వనం చిట్టి అబ్బాయి ప్రారంభించారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతు గ్రంథాలయాల వలన విద్యార్థినీ విద్యార్థులకు విజ్ఞానాన్ని పెంపొందించడంతోపాటు ఉపాధి అవకాశాలు మెరుగుపరచుకోవడానికి దోదపడతాయని కావున ప్రతి ఒక్కరూ గ్రంథాలయాలకు వెళ్లి పుస్తకపఠనం అలవర్చుకోవాలని తెలియజేశారు. గ్రంధాలయ శాఖ ఇన్‌చార్జ్ కుమారి సిహెచ్ అనిత, మణికుమార్ మాట్లాడుతూ గ్రంథాలయాల వలన కలిగే ఉపయోగాల గురించి సవివరంగా వివరిస్తూ ఈ వారోత్సవాల్లో భాగంగా కళాశాలలో విద్యార్థులకు వ్యాసరచన వక్రతో పోటీలు, క్విజ్ పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. ఇందులో ప్రతిభ కనబరిచిన వారికి చివరి రోజున బహుమతులు ప్రధానము చేయబడుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా.టి.ఎన్.రసూల్, అమిత్ కుమార్ డా.వి.రమేష్ బాబు పి.కోటేశ్వరరావు అశ్వినిరెడ్డి సౌజన్య శంకర్రావు ధర్మారావు అమిత్ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ పి రమేష్ జి గౌరీ శంకర్రావు కళాశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## ఐదు లక్షల వ్యాయాంతో మాడెం గ్రామానికి సీసీ రోడ్డు నిర్మాణం

### కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించిన దామనాపల్లి సర్పంచ్ కుందేరి రామకృష్ణ



గూడెంకొత్తవీధి, నవంబర్ 18, ప్రభాతవార్త

మండలంలో దామనాపల్లి పంచాయితీ మాడెం గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వంలో భాగంగా మన రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి సచివాలయాలకు కేటాయించి నిధులు నుండి 5 లక్షలతో మాడెం సీసీ రోడ్డు నిర్మాణం చేపడుతున్నా మని సర్పంచ్ కుందేరి రామకృష్ణ అన్నారు. శనివారం సిసి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించారు. సర్పంచ్ మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి నియోజకవర్గంలో అన్ని సచివాలయాలను సందర్శించి త్వరగా నిధులు విడుదలయ్యేందుకు కృషి చేసినందుకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. అలాగే అరకు పార్లమెంట్ సభ్యురాలు జి.మాధవి తన నిధులతో పాటు అధికారం సమన్వాయం చేసుకొని అనేక ప్రాంతాల అభివృద్ధికి కృషి చేస్తున్నారు. రాష్ట్రాన్ని సంక్షేమ అభివృద్ధి రాష్ట్రంగా తీర్చుదిద్దటంలో ఏ ముఖ్యమంత్రి చేయలేని విధంగా ముఖ్యమంత్రి రాష్ట్రాన్ని నడిపిస్తున్నారని ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న ప్రభుత్వంలో నేను సర్పంచ్‌గా గెలుపొందినందుకు ఎంతో గౌరవంగా ఉందని ఆయన అన్నారు. ముఖ్యంగా దామనాపల్లి పంచాయతీ సమస్యలపై ప్రత్యేకంగా సహకరిస్తున్న స్థానిక ఎమ్మెల్యేకి ఎంపీకి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. ఈకార్యక్రమంలో వార్డు మెంబెర్ కృష్ణ రావు, నాయకులు దైవసహాయం, వాలంటీర్లు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న వైసీపీ యువ నాయకుల బృందం

### పేద కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత -దాతల కోసం ఎదురుచూస్తున్న నిరుపేద కుటుంబం



గూడెంకొత్తవీధి,నవంబర్ 18, ప్రభాతవార్త

కుటుంబ సభ్యులే కనికరించాలని ఈ రోజుల్లో నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసి మానవత్వం చాటుకున్నారు జీకేవీధి మండల వైసిపి యువ నాయకుల బృందం.రింతాడ పంచాయితీ పరిధిలో పనసలొద్ది గ్రామంలో ఆర్థిక ఇబ్బందులతో తీవ్ర అవస్థలు పడుతున్న కొర్ర త్రినాథ్ కుటుంబ సమస్యను తెలుసుకున్న వారు గ్రామానికి చేరుకుని మేమున్నామంటూ భరోసానిస్తూ తమకు తోచిన ఆర్థిక సహాయం నిత్యవసర సరుకులను అందజేశారు. నలుగురి సంతానంతో కూడిన ఆ కుటుంబానికి ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్న ఆ కుటుంబానికి దాతలెవరైనా ముందుకు వచ్చి సహాయం అందించాలని ఆ కుటుంబం ఎదురు చూస్తుందని వైకాపా యువ నాయకులు చంటిబాబు కోరారు. వారి ఆర్థిక పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని ఎంపీ ఎమ్మెల్యేలు గృహాన్ని మంజూరు చేసి ఆర్థిక భరోసాను కల్పించాలని ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్న కుటుంబానికి 9347781679 నెంబర్‌కి ఫోన్ పే రూపంలో సహాయాన్ని అందించాలని కోరారు.

## ఓటర్ల జాబితాను క్షుణ్ణంగా పరిశీలించాలి : నర్సీపట్నం ఆర్డీవో జయరాం



నర్సీపట్నం, నవంబర్ 18, ప్రభాతవార్త

ఓటర్ల జాబితాను బిఎల్కలు క్షుణ్ణంగా పరిశీలన చేయాలని నర్సీపట్నం ఆర్డీవో హెచ్వి. జయరాం సూచించారు. శనివారం నర్సీపట్నం మున్సిపల్ కార్యాలయంలో ఎన్నికల సిబ్బందితో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముసాయిదా ఓటర్లను పరిశీలించి తది జాబితాలో విడుదల చేయాలన్నారు. ముఖ్యంగా బిఎల్కలు తమ పరిధిలో ఉన్న ఓటర్లను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని పేర్కొన్నారు. అభ్యంతరాలను పరిశీలించి తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రవిబాబు, తహశీల్దార్ అన్నాజీరావు, ఎంపిడిఒ జయమాధవి పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి బేస్ బాల్ పోటీలకు వేములపూడి విద్యార్థులు



నర్సీపట్నం, నవంబర్ 18, ప్రభాతవార్త

ఇటీవల గుంటూరులో జరిగిన రాష్ట్ర స్థాయి బేస్ బాల్ పోటీలలో నర్సీపట్నం మండలం వేములపూడి జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థులు జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. జి.నీలా, జె.దీపిక అనే విద్యార్థినిలు సాధించిన ఘనత పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామకృష్ణ, విద్యా కమిటీ చైర్మన్, ఉపాధ్యాయులు అభినందించారు. వీరి ప్రతిభకు కారణమైన ఫిజికల్ డైరెక్టర్లు రవి, సుమన్లను ప్రత్యేకంగా అభినందించారు.

## ఘనంగా కళంజియం ఉద్యమ దినోత్సవ వేడుకలు



ములగాడ, నవంబర్ 18,ప్రభాతవార్త

ధాన్ ఫౌండేషన్ సంస్థచే ఏర్పాటు చేయబడిన కళంజియ పొదుపు సంఘాల జన్మదినోత్సవ వేడుకలు నగరంలో మల్కాపురం కళంజియ సమాఖ్యలో గల ఎకెసి, కుంచమ్మకాలనీ, నెహ్రూనగర్, ఇందిరాకాలనీ, జనతాకాలనీ, కాకరలోవ, దుర్గానగర్, చింతలలోవ ప్రాంతాల్లో కళంజియం ఉద్యమ దినోత్సవ వేడుకలు అత్యంత ఉత్సాహపూరిత వాతావరణంలో దీపాల వెలుగుల్లో శనివారం నిర్వహించుకోవడం జరిగింది. ధాన్ ఫౌండేషన్ వైజాగ్ రీజియన్ కోఆర్డినేటర్ రామ్ కుమార్ మాట్లాడుతూ కళంజియం పొదుపు సంఘాలు మల్కాపురం ప్రాంతంలో సంఘాలు ప్రారంభించి 19 సంవత్సరాలు అయిందని అన్నారు. ఈ 19 సంవత్సరాల ప్రగతిలో భాగస్వాములైన కళంజియం నాయకులు, సభ్యులకి ఈ సందర్భంగా అభినందనలు తెలిపారు. 62,63వ వార్డు యూసీడీ సిఓ భాను మాట్లాడుతూ కళంజియం సభ్యులందరికీ అభినందనలు తెలియజేశారు. ప్రభుత్వం నుంచి అందించే అన్ని సదుపాయాలు కళంజియం సభ్యులందరి అందించేలా సహకరిస్తానని అన్నారు. అలాగే సమాఖ్య కో ఆర్డినేటర్ సుభాషిణి మాట్లాడుతూ దాన్ ఫౌండేషన్ నిర్వహిస్తున్న ఆరోగ్య, విద్య,జీవనోపాధి కార్యక్రమాలను గురించి వివరించారు. మన ప్రాంతంలో మిగిలిపోయిన పేద వాళ్లందరినీ కళంజియ సభ్యులుగా చేర్చాలని పిలుపునిచ్చారు. సచివాలయం వెల్ఫేర్ సెక్రెటరీ శ్రీనివాస్ మాట్లాడుతూ సమాఖ్య పరిధిలో గల క్లస్టర్లలో ఉన్న పొదుపు సంఘాల మహిళలు వారి కంటే పేదవారు అయిన కుటుంబాలకు బియ్యం, దుప్పట్లు, నిత్యావసర సరుకులు, కొండకర్ల ఇచ్ఛా ఫౌండేషన్ పిల్లలకి వచ్చిన డబ్బులు దానం చేయాలని నిర్యయించడం జరిగిందన్నారు. పొదుపు సంఘల ద్వారా తాము పొందిన లబ్దితో తిరిగి సమాజంలో మిగిలిన వారికీ సేవ చేయాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం నిర్వహించామన్నారు. సమాఖ్య క్లష్టర్ నాయకులు మొదట జ్యోతి ప్రజ్వలన చేసి ఉద్యమ దినోత్సవం గురించి వివరించడం జరిగింది. అనంతరం ప్రతి ఒక్కరూ ఒక దీపం వెలిగించి వాటి సాక్షిగా పేదరిక నిర్మూలన కోసం కలిసికట్టుగా పనిచేస్తాం అనే ప్రతిజ్ఞ చేశారు. కళంజీయం సేవల ద్వారా పేదరికం నుండి బయట పడినవారు, వివిధ రకాలుగా లబ్ధిని పొందినవారు తమ అనుభవాలను పంచుకున్నారు. 40వ వార్డు సిఓ శివ, సచివాలయం సిబ్బంది ఫణీంద్ర, సమాఖ్య నాయకులు, సిబ్బంది, కళంజియం సభ్యులు పాల్గొన్నారు.

## ఆటాడుకుందాం ఆంధ్రప్రదేశ్ కార్యక్రమంపై ఒక్కరోజు శిక్షణ

గొలుగొండ, నవంబర్ 18, ప్రభాతవార్త



గ్రామీణ ప్రాంతాల్లో క్రీడాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ఆటాడుకుందాం ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిందని ఎంపీడీవో ఎస్ డేవిడ్ రాజు అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, సచివాలయం సిబ్బంది, అమ్మ వాలంటీర్లుకు ఈ కార్యక్రమంపై ఒక్కరోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఎంపీడీవో మాట్లాడుతూ అన్ని సచివాలయ పరిధిలో ఆటల పోటీలు నిర్వహించాలని ప్రభుత్వం ఆదేశించిందన్నారు. ఇందుకు ముందుగా గ్రామ వాలంటీర్లకు పాఠశాలల క్రీడా ఉపాధ్యాయులు శిక్షణ ద్వారా అవగాహన కల్పిస్తున్నారని అన్నారు. మండలంలో ఉన్న పాఠశాలల క్రీడా ఉపాధ్యాయులు లో కోఆర్డినేటర్‌గా టీవీ రమణ ను నియమించి వారి పర్యవేక్షణలో సచివాలయ పరిధిలో శిక్షణ ఇస్తార న్నారు. 12 మంది పీడీలు, పిఈటిలు అందుబాటులో ఉన్నారని వారి ద్వారా 20 గ్రామ సచివాలయాల్లో శిక్షణ తరగతులు నిర్వహించి వారి పర్యవేక్షణలో క్రీడా పోటీలు నిర్వహణకు ఏర్పాటు చేస్తున్నట్లు తెలి పారు. ముందుకు ముందస్తుగా ఆన్లైన్ ద్వారా ప్రతి గ్రామ వాలంటీర్ పరిధిలో రిజిస్ట్రేషన్ చేయించు కోవాలని అన్నారు. ఐదు క్రీడలను ప్రభుత్వం నిర్వహించేందుకు సిద్ధం చేస్తున్నారని వీటిలో కబడ్డీ, కోకో, సెటిల్ బ్యాట్మెంటన్, క్రికెట్, వాలీబాల్ క్రీడలను నిర్వహిస్తారు అన్నారు. సిబ్బంది మొత్తం సిద్ధంగా ఉండాలని అన్నారు. ఈవోపీఆర్డి రఘురాం, పీడీలు శ్యామ్‌తో పాటు పిఈటిలు, గ్రామ వాలంటీర్లు పాల్గొన్నారు.

## శివాలయంలో ఘనంగా కార్తీక శనివారం పూజలు



అరకులోయ, నవంబర్ 18, ప్రభాతవార్త

అరకులోయ శ్రీ భ్రమరాంబ సహిత మల్లేశ్వర స్వామి దేవాలయం (శివాలయం)లో కార్తీక శనివారం పూజా కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. కార్తీక మాసం పూజల్లో భాగంగా శనివారం ఆలయ ప్రధాన అర్చకులు వెంకన్న ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు భక్తిశ్రద్ధలతో కన్నుల పండగ జరిగాయి. కాగా కార్తీకమాసం సందర్భంగా శివాలయంలో ప్రతిరోజు ఉదయం ఐదున్నర గంటలకు సుప్రభాత సేవ, శ్రీ లక్ష్మీ గణపతి పూజ భక్తిశ్రద్ధలతో జరిగాయి. అలాగే ఉదయం 6 గంటల 30 నిమిషాల నుండి 7 గంటల 30 నిమిషాల వరకు మహాన్యస పారాయణం, శ్రీ మల్లేశ్వర స్వామి అభిషేకం జరుగుతు న్నాయి. ఇదిలా ఉండగా కార్తీక మాస పూజలు శివాలయంలో వచ్చే నెల 12వ తేదీ వరకు జరుగుతాయని ఆలయ ప్రధాన అర్చకులు వెంకన్న విలేకరులకు తెలిపారు.

## ఆయిల్ ఫామ్ సాగుపై రైతులకు అవగాహన



గొలుగొండ, నవంబర్ 18, ప్రభాతవార్త

రైతులు ఆయిల్ పామ్ పంట సాగు వాటి ప్రాముఖ్యత, యాజమాన్య పద్ధతులు చోద్యంలో ఉద్యానవన శాఖ అధికారిని శిరీష అవగాహన కల్పించారు. శనివారం రైతులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఆయిల్ పామ్ పంట విస్తీర్ణంను ప్రోత్సహిస్తు ప్రభుత్వం అమలు చేస్తున్న ఉద్యాన పథకాలను వివరించారు. పతంజలి కంపెనీ మానేజర్ టి.చంద్రశేఖర్, అసిస్టెంట్ మేనేజర్ రమేష్ అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఉద్యాన శాఖ అధికారి ఎస్ శిరీష మాట్లాడుతూ ఆయిల్ పామ్ మెక్కల మీద నూరు శాతం రాయితీ, ఎరువుల మీద 50%రాయితీనీ 4సం పాటు అందిస్తూ వాటితో పాటు అంతర పంటల మీద 50% రాయితీనీ ప్రభుత్వము అందజేస్తుందని రైతులకు తెలిపారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వియోగం చేసుకోవాలని కోరారు. ఆయిల్ పామ్ కంపెనీ మానేజర్లు మాట్లాడుతూ ఆయిల్ పామ్ యాజమాన్య పద్ధతులను గురించి వివరిస్తూ అధిక దిగుబడులు ఆర్జించే మార్గాలు సలహాలు సూచనలు రైతులు తెలుసుకొని ఆదాయం పెంపొందించేలా కృషి చేయాలని సూచించారు.

## షిప్ యార్డ్ గుర్తింపు యూనియన్ ఎన్నికల్లో ఐఎన్‌టియుసి ఘనవిజయం

గాజువాక, నవంబర్ 18, ప్రభాతవార్త

హిందుస్థాన్ షిప్ యార్డ్లో శనివారం జరిగిన గుర్తింపు యూనియన్ ఎన్నికల్లో ఐఎన్టీయూసీ ఘనవిజయం సాధించింది. 161 ఓట్ల తేడాతో బిఎంఎస్‌పై ఘనవిజయం సాధించింది. హిందూస్తాన్ షిప్ యార్డ్ గుర్తింపు యూనియన్ ఎన్నికలు ఉదయం 8గం.ల నుండి సాయంత్రం 4 గంటల వరకు ప్రశాంతంగా జరిగాయి. 753 ఓట్లు ఉండగా 743 ఓట్లు పోలయ్యాయి. మూడు ప్యానెల్స్ పోటీ చేయగా 161 ఓట్ల తేడాతో బీఎంస్ పై ఐఎన్‌టీయూసి విజయం సాధించింది. బిఎంఎస్‌కు 267, ఐఎన్‌టీయూసి 428, సిఐటీయూ 42 ఓట్లు పోలయ్యాయి. దీంతో ఐఎన్టీయూసీ కార్మిక నేతలు సంబరాలు చేసుకున్నారు. కార్మికులు తమపై నమ్మకంతో గెలిపించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. కార్మిక సమస్యలు పరిష్కారానికి చిత్త శుద్ధితో పని చేస్తామని గెలుపొందిన అభ్యర్థులు తెలిపారు. త్వరలోనే కార్యచరణ కార్మికులకు వివరిస్తామని ఐఎన్‌టియుసి యూనియన్ తెలిపింది.

## జీవీఎంసీ 63వ వార్డులో బాబు ష్యూరిటీ.....భవిషత్తు గ్యారంటీ



ములగాడ నవంబర్ 18,ప్రభాతవార్త

జీవీఎంసీ 63వ వార్డుక్రాంతి నగర్‌లో శనివారం బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే గణబాబు హాజరయ్యారు. ఎమ్మెల్యే గణబాబు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ప్రవేశపెట్టిన మినీ మేనిఫెస్టో పథకాలను గురించి వివరించడం జరిగింది. వార్డ్ కార్పొరేటర్ గల్లాచిన్న,జనసేన నాయకులు అంగ దుర్గా ప్రశాంతి, శివ గౌరిపూటి తదితరులు పాల్గొన్నారు.

## పేట జడ్పీ ఉన్నత పాఠశాలలో ఆడుదాం ఆంధ్ర వాలీబాల్ క్రీడలు

### పోటీలను ప్రారంభించిన ఈవో చంద్రశేఖర్



పాయకరావుపేట, నవంబర్ 18, ప్రభాతవార్త

రాష్ట్ర క్రీడల సమాఖ్య తాజాగా చేపట్టిన ఆడుదాం ఆంధ్ర 2023 కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా ఆరంభించాలన్న రాష్ట్ర క్రీడల సమాఖ్య అధికారుల ఆదేశాల మేరకు స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో పంచాయతీ కార్య నిర్వహణ అధికారి చంద్రశేఖర్ శనివారం వాలీబాల్ పోటీలను ప్రారంభించారు.మండలంలోని పాఠశాలల్లో నాలుగు రకాల క్రీడలకు సంబంధించి పోటీలు నిర్వహించాలన్న అధికారుల ఆదేశాల మేరకు ముందుగా పట్టణంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు వాలీబాల్ పోటీలు నిర్వహించారు.ఈ పోటీలకు నిర్వాహకునిగా మండలంలోని గుంటపల్లి ఉన్నత పాఠశాల పిడి శ్యామ్ ఈ పోటీలకు నిర్వాహకునిగా వ్యవహరించగా పీఈటీలు క్రాంతి కుమార్, రత్నంలు ఈ క్రీడలలో పాల్గొన్న విద్యార్థుల బృందాలకు శిక్షకులుగా వ్యవహరిస్తారని ఈవో చంద్రశేఖర్ తెలిపారు. ఈ పోటీల్లో పలువురు విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు : మండల టిడిపి అధ్యక్షులు పెద్దిరెడ్డి చిట్టిబాబు



పాయకరావుపేట, నవంబర్ 18, ప్రభాతవార్త

ఎందరో మహానుభావుల ఉద్యమాల ఫలితంగా ఏర్పడిన గ్రంథాలయాలు భవిష్యత్తు తరాలకు విజ్ఞాన భాండాగారాలుగా విరాజిల్లుతున్నట్లు మండల టిడిపి అధ్యక్షులు పెద్దిరెడ్డి చిట్టిబాబు అన్నారు. 56వ జాతీయ గ్రంథాలయ వారోత్స వాలలో భాగంగా ఇంచార్జ్ గ్రంధాలయ అధికారి వామాల లక్ష్మణరావు (శ్రీను) ఆధ్వర్యంలో స్థానిక శాఖా గ్రంధాలయం లో శనివారం జరిగిన యోగ శిక్షణా పోటీలలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. చిట్టిబాబు మాట్లాడుతూ సకల సౌకర్యాలతో పట్టణానికి తలమానికంగా ఉన్న శాఖ గ్రంథాలయంలో గల పాఠ్యపుస్తకాల సదుపాయాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో భాగంగా సీనియర్లు, జూనియర్లకు ఏర్పాటు చేసిన యోగ శిక్షణా పోటీ లను మండల టిడిపి అధ్యక్షులు చిట్టిబాబు ప్రారంభించారు. ఈ యోగా పోటీలకు న్యాయ నిర్ణేతలుగా వేములూరు వరప్రసాద్, వెంకటరమణ, ఎస్.సీతారామమూర్తి తదితరులు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు అతి కష్టంతో కూడుకున్న ఆసనాలతో సవికులను రంజింప చేశారు. ఈ పోటీలలో పట్టణంలోని పాఠశాలల విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు. గ్రంథాలయ కమిటీ సభ్యులు ఎన్ని సీతారామయ్య, ఆర్వి రత్నం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పోలీసుల ఆంక్షల పరిధిలోనే ఆనందాన్ని పంచుకోండి

### ఆర్కే బీచ్‌లో క్రికెట్ వరల్డ్ కప్ ఫైనల్ మ్యాచ్ ప్రదర్శన

### -చట్టాన్ని ఉల్లంఘిస్తే కఠిన చర్యలే : డీసీపీ-1 శ్రీనివాసరావు

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)




పోలీసుల ఆంక్షల పరిధిలోనే క్రికెట్ అభిమానులు తమ ఆనందాన్ని పంచుకోవాలని డీసీపీ-1 శ్రీనివాసరావు అన్నారు. ప్రతిష్టాత్మకంగా జరుగుతున్న క్రికెట్ వరల్డ్ కప్ - 2023లో ఇండియా, ఆస్ట్రేలియా మధ్య నేడు జరగబోయే ఫైనల్ మ్యాచ్‌ను క్రికెట్ అభిమానులు వీక్షించడానికి వీలుగా ఆంధ్రప్రదేశ్ క్రికెట్ అసోసియేషన్ ఆర్కే బీచ్‌లో స్క్రీన్ ద్వారా ప్రదర్శిస్తున్న నేపథ్యంలో శనివారం మీడియా సమావేశం ద్వారా పోలీసుల ఆంక్షలను తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరల్డ్ కప్ ఫైనల్ మ్యాచ్‌ను వీక్షించడానికి విశాఖ నగర ప్రజలు, చుట్టుప్రక్కల ప్రాంతాల ప్రజలు, క్రికెట్ అభిమానులు అత్యధిక సంఖ్యలో వచ్చే అవకాశం నేపథ్యంలో ఉదయం 10గంటల నుండి ట్రాఫిక్ ఆంక్షలు విధిస్తున్నట్టు అన్నారు. రిజల్ట్ ఏదైనా ప్రజలందరూ చట్ట పరిధిలోనే సంబరాలను చేసుకోవాలని సూచించారు. అలా కాకుండా బీచ్‌లో ర్యాష్ డ్రైవింగ్, బైక్ ర్యాలీలు, బాణసంచా కాల్చడం వంటివి చేయకూడదని స్పష్టం చేశారు. అలాగే 23న జరగబోయే టీ-20 మ్యాచ్ నేపథ్యంలో టికెట్స్ ఒరిజినల్‌ను చూసి కొనే పరిస్థితి ఉండాలే తప్పా నకిలీలకు దూరంగా ఉండాలని సూచించారు. మ్యాచ్‌కు 2గం.లు ముందుగా అనుమతిస్తామన్నారు. ఆన్లైన్ టిక్కెట్లు కొనుక్కున్న వారు ఉదయం 10గం.లు నుండి టికెట్ ను తీసుకోవాలన్నారు. బైక్‌పై వచ్చేవాళ్ళు జాగ్రత్తలు పాటించాలన్నారు. అనంతరం ట్రాఫిక్ ఏడిసిపి మాట్లాడుతూ నేడు బీచ్‌లో ప్రదర్శించబోయే లైవ్ క్రికెట్ మ్యాచ్ సందర్భంగా ట్రాఫిక్ ఆంక్షలు విధిస్తున్నట్టు చెప్పారు. పార్క్ హోటల్ జంక్షన్ నుండి నోవోటేల్ జంక్షన్ వరకు బీచ్ రోడ్డు మీదుగా ఎటువంటి వాహనములను అనుమతించబడవని తెలిపారు. ఎం.వి.పి.కాలనీ, అప్పుఘర్, చిన్న వాల్తేరు మీదుగా వచ్చే వాహనదారులు ఎం.జీ.ఎం. గ్రౌండ్లో తమ వాహనాలను పార్క్ చేసుకోవాల్సిందిగా తెలిపారు. సిరిపురం సి.ఆర్.రెడ్డి మీదుగా ఆర్కే బీచ్‌కి వెళ్లే వాహనదారులు ఏ.యు ఇంగ్లీష్ మీడియం స్కూల్ జంక్షన్ నుండి వెళ్లి ఏ.యు ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో తమ వాహనాలను పార్క్ చేసుకోవాల్సిందిగా చెప్పారు ఎం.సి.ఆర్. రెడ్డి, ఆల్ ఇండియా రేడియో జంక్షన్ మీదుగా ఆర్కే బీచ్‌కి వెళ్లే వాహనదారులు తమ వాహనాలను ఏ.పీ.ఐ.ఐ.సి గ్రౌండ్లో పార్క్ చేసుకొని ఆర్కే బీచ్‌కి చేరుకోవాలని తెలియజేశారు. పంది మెట్ట జంక్షన్ మీదుగా ఆర్కే బీచ్‌కి చేరుకోదలిచినవారు తమ వాహనాలను ఏ.ఎం.సి వద్ద నిర్దేశించబడిన పార్కింగ్ స్థలాల వద్ద పార్క్ చేసుకొని ఆర్కే బీచ్‌కి చేరుకోవాలని తెలిపారు. తప్పనిసరి పరిస్థితుల్లో ఆర్కే బీచ్ మీదిగా ప్రయాణించదలచిన వాహనదారులు ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా ప్రయాణించి ఎటువంటి అసౌకర్యానికి గురికాకుండా తమ గమ్యస్థానాలను చేరుకొని విశాఖపట్నం సిటీ ట్రాఫిక్ పోలీసులకు సహకరించాలని కోరారు.

## ఓటరు నమోదుపై ప్రత్యేక దృష్టిసారించాలి : ఆడారి

విశాఖపట్నం, నవంబర్ 18, ప్రభాతవార్త :

జీవీఎంసీ 89వ వార్డు పరిధిలో గల సచివాలయ కన్వీనర్లు, నాయకులు కార్యకర్తలతో మర్రిపాలెం ఉడా లేఅవుట్ లోని శివాలయం పార్టీ కార్యాలయంలో క్లస్టర్ మండల పార్టీ అధ్యక్షులు జెవార భాస్కరరావు, జెసిఎస్ క్లస్టర్ కన్వీనర్ గేదెల మురళీకృష్ణ పర్యవేక్షణలో 89వ వార్డు అధ్యక్షులు బతలశెట్టి గోపి ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో వైఎస్ఆర్సీపీ పశ్చిమ నియోజకవర్గ సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటర్ నమోదు ప్రక్రియ పై ప్రతి ఒక్కరు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఓటే ప్రాతిపదికన ఎలాగైనా గెలవాలని ఉద్దేశంతో ప్రతిపక్ష పార్టీలు దొంగ ఓట్లపై ఆధారపడి ఉన్నారని దాన్ని మనం తిప్పి కొట్టాలని ఆయన తెలియజేశారు. కొత్త ఓటర్లను నమోదు చేయడం దొంగ ఓట్లను తొలగించడం డబల్ ఎంట్రీలను గుర్తించి ఆడారి ఆనంద్‌ని ఎమ్మెల్యే చేయడమే లక్ష్యంగా పనిచేయాలన్నారు. బూతు లెవెల్ ఏజెంట్లు నాయకులు అందరూ సమన్వయంతో పనిచేయాలని సూచించారు. సచివాలయ కన్వీనర్లు వార్డు సీనియర్ నాయకులు కార్యకర్తలు, గృహసారథులు పాల్గొన్నారు.

## బడుగుల బలం, బలగం జగనే

7వ పేజీ తరువాయి..

ఎందుకు ప్రశ్నించలేదు? బీసీ కుటుంబాల్లో ఉన్న యువతకు ఉద్యోగలిస్తానని నిరుద్యోగ భృతి ఇస్తానని చంద్రబాబు మోసం చేస్తే ఎందుకు ప్రశ్నించలేదు.?87,612కోట్ల రైతు ఋణమాఫీ చేస్తానని, రూ. 14,200కోట్ల డ్వాక్రా రుణమాఫీ చేస్తానని చంద్రబాబు మోసం చేస్తే ఎందుకు ఏ ఒక్క టిడిపీ నాయకుడు ప్రశ్నించలేదు.?బీసీ ల తరుపున నిలబడని దద్దమ్మలు, చెంచాగాళ్ళు భజనపరులు ఎవరు అచ్చెన్నాయుడు? జగనన్న సీఎం అయ్యాక మంత్రివర్గంలో 67శాతం బీసీ, ఎస్సీఎస్టీ మైనార్టీ వర్గాలకు స్థానం కల్పించారు. అందులో 11మంది బీసీలకు మంత్రిపదవులు ఇచ్చారు. అంతేకాదు ఎనిమిది రాజ్యసభ స్థానాల్లో నాలుగు రాజ్యసభ స్థానాలు బీసీలకు ఇవ్వడం జరిగింది. చంరదబాబు హయాంలో 11మంద బీసీలకు ఎందుకు మంత్రి పదవులు ఇవ్వలేదని ప్రశ్నించలేని దద్దమ్మలు, చవటలు ఎవరు అచ్చెన్నాయుడు? బీసీలకు ఇచ్చిన పదవులు నాలుక గీసుకోవడానికి కూడా పనికిరావు అని అంటున్నారు చంద్రబాబు హయాంలో మంత్రిగా పనిచేసిన మీరు, మీ సహచర మంత్రులు బీసీలను ఏం ఉద్దరించారు? ఎంతమంది నాలుకలు గీశారు అచ్చెన్నాయుడు? బీసీ ఎస్టీ ఎస్సీ మైనార్టీ పక్షపాత ప్రభుత్వం జగన్ ప్రభుత్వం అని ధైర్యంగా చెప్పగలగుతున్నాం కాబట్టి బీసీలకు చేసింది చెప్పడానికి సామాజిక సాధికార యాత్రతో ప్రజల్లోకి వెళ్లడం జరుగుతోంది. మూడు సార్లు సీఎంగా పనిచేసిన చంద్రబాబు ఏనాడు తన పార్టీలోని ప్రజాప్రతినిధులతో ఎందుకు ప్రజల్లోకి వెళ్లలేదు? అంటే ఈవర్గాలకు చంద్రబాబు చేసింది శూన్యం కాబట్టే ప్రజల్లోకి వెళ్లలేకపోయారు వెంటిలేటర్ పై టీడీపీ ఉందని గతంలో ఆపార్టీ అధ్యక్షుడిగా ఉన్న అచ్చెన్నాయుడే చెప్పాడు. మీపార్టీ ఒంటి కన్నుతో నడుస్తోంది అనే విషయం మరిచిపోవద్దు 175స్థానాల్లో అభ్యర్థులను పెట్టలేని పరిస్థితుల్లో టీడీపీ ఉంది మీకు సత్తా లేక, మీ పార్టీ ప్రచారం కోసం పవన్ కళ్యాణ్ బీజేపీ కమ్యూనిస్టుల కాళ్ళు పట్టుకుని ముందుకు నడుస్తున్నారు. మేము 175స్థానాల్లో గెలుస్తామని చెప్తున్నాం ప్రజల మద్దతుతో ముందుకు నడుస్తున్నాం .. మీకు 175స్థానాల్లో అభ్యర్థులను నిలబెట్టే సామర్థ్యం ఉందా...! కులగణనపై అక్కసు ఎందుకు..? అచ్చెన్నాయుడు వ్యాఖ్యలను బట్టి ఆయన చాలా ఫ్రస్టేషన్ లో ఉన్నారు. అనే విషయం అర్థమవుతోంది బీసీ కులగణనను కూడా వ్యతిరేకిస్తున్నారు. బీసీ కులగణన అనేది వందేళ్లక్రితం జరిగింది. కులగణన కోసం బీసీలందరూ కలలు గన్నారు. కులగణన కోసం ఎప్పటి నించో డిమాండ్ చేస్తున్నారు. రాష్ట్రంలో బీసీ కులగణన జరుగుతుంటే హర్షించాల్సిందిపోయి స్వాగతించాల్సిందిపోయిఓట్లు తీసేస్తారు. పథకాలు కట్ చేస్తారు అని అవాకులు చవాకులు పేలుతూ అచ్చెన్నయుడు పచ్చి అబద్దాలు చెబుతున్నారు. ఇటువంటి వ్యాఖ్యలు పచ్చమీడియా, ముందు మాట్లాడారు. కాబట్టి సరిపోయింది అదే పక్కరాష్ట్రాల్లో మాట్లాడితే మీ అజ్ఞానాన్ని చూసి ప్రజలు నవ్వుకుంటారు. మీ వ్యాఖ్యలు రాష్ట్ర ప్రజలను బీసీలను అవమానించే విధంగా ఉన్నాయి అని ఎందుకంటే బీసీ కులగణన అనేది దేశవ్యాప్తంగా ఉన్న బీసీల తాలూకా డిమాండ్...పార్లమెంట్ లోప్రతి బీసీ ఎంపీ కూడా కోరుకుంటున్నారు. బీహార్ లో కులగణన జరగడం కూడా చూశాం బీసీ కులగణన జగన్ చేపడుతున్నారని అక్కసు వెళ్లగక్కడం ఎంతవరకు సమంజసం?రాష్ట్రంలో బీసీ ద్రోహులు అచ్చెన్నాయుడు చంద్రబాబు బీసీల ద్రోహి పార్టీ టీడీపీ బీసీ కార్మికుల ఆరోగ్య కోసం వైద్యం కోసం ఏర్పాటు చేసిన ఈఎస్ఐ మందుల కుంభకోణంలో డబ్బులు కాజేసి జేబులో వేసుకున్న వ్యక్తి అచ్చెన్నాయుడు. బీసీలకు పనియుట్లు ఇచ్చే ఆదరణ పథకంలో కూడా అమ్యామ్యాలు తినేసిన వ్యక్తి అచ్చెన్నాయుడు అటువంటి మీకు బీసీల మీద ప్రేమ, అభిమానం ఉందని అంటే ఎవరూ నమ్మరు. మీరు కానీ మీ తోక పార్టీలు కానీ చౌకబాబు విమర్శలు చేస్తూ ప్రభుత్వంపై అవాకులు చవాకులు, పేలినా ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు.బీసీ లకోసం 1.12లక్షల కోట్లు ఖర్చు చేసిన సీఎం జగన్ బీసీల సంక్షేమం కోసం ఒక లక్షా 13వేల కోట్లు ఖర్చుపెడితే చంద్రబాబు ఐదేళ్ల పాలనలో కేవలం రూ. 30వేల కోట్లు మాత్రమే ఖర్చుపెట్టారు. రాజ్యాంగం ఇచ్చిన పదవుల కంటే అంతకంటే ఎక్కువ పదవులు జగనన్న బీసీలకు ఇవ్వడం జరిగింది.

**పంచాయితీ నుంచి పార్లమెంట్ వరకు బీసీ వాయిస్...**

గతంలో బీసీలు ఎస్సీలు, ఎస్టీలు, మైనార్టీలు చట్టసభల్లో మన సమస్యలను ఎవరు వినిపిస్తారని బేలగా చూసే పరిస్థితి గతంలో ఉండేది కానీ నేడు పంచాయితీ నుంచి పార్లమెంట్ వరకు బీసీ వాయిస్ వినిపిస్తుంది దానికి కారణం జగన్ అనే విషయం ప్రతి ఒక్కరు సగర్వంగా ధైర్యంగా చెబుతున్నారు. చంద్రబాబు బీసీలను బానిసలుగా చూస్తే జగనన్న బాద్‌షాలుగా చూస్తున్నారు. చంద్రబాబు బీసీల తోలు తీస్తానంటే జగనన్న బీసీల్లో అంతులేని ఆత్మవిశ్వాసం నింపారు. 40ఏళ్ళ ఇండస్ట్రీ, 14ఏళ్ళ సీఎంగా పనిచేసిన చంద్రబాబు ఏనాడు బీసీలకు మేలు చేయలేదు. కానీ జగనన్న కేవలం నాలుగున్నరేళ్ళలో గొప్ప మేలు చేశారు. నా ఎస్సీలు, నా ఎస్టీలు నా మైనార్టి నా బీసీలు అనాలంటే ఎంత గొప్ప మనసున్న మన సీఎం జగన్ జగనన్న పాలన..షోషల్ ఇంజనీరింగ్ కు సైంటిఫిక్ ఫార్ములా, సోషల్ జస్టిస్ కు స్పెల్లింగ్, సోషల్ రిఫార్మ్స్ కు అబ్రివేషన్ . అంత చక్కటి పరిపాలన జగనన్న అందిస్తున్నారు.శాసన సభ స్పీకర్ గా ఒక బీసీని, మండలి చైర్మన్ గా ఒక మైనార్టీని, నియమించారు. బీసీ పక్షపాత సీఎం జగన్. జగన్ సీఎం అయ్యాక 43ఎమ్మెల్సీ స్థానాలకు ఖాళీలు ఏర్పడితే అందులో 29స్థానాలు బీసీ ఎస్సీ ఎస్టీ, మైనార్టీలకు ఇచ్చారు. చంద్రబాబు హయాంలో 48ఎమ్మెల్సీలు ఇస్తే అందులో కేవలం 18మాత్రమే బీసీ, ఎస్సీ, ఎస్టీ మైనార్టీలకు ఇవ్వడం జరిగింది. ఒక రాజ్యసభ స్థానం కూడా చంద్రబాబు బీసీలకు ఇవ్వలేదు. చంద్రబాబు, జగన్ పాలనకు తేడా తెలిసి కూడా ప్రజల్ని మభ్యపెట్టాడానికి ప్రజల్లో జగన్ కి వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక ప్రతిపక్షపార్టీల నాయకులు ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారు. పదవులే కాదు గ్రామ వార్డు సచివాలయాల్లో 1.30లక్షల శాశ్వత ఉద్యోగాలు జగనన్న కలిసంచారు అందులో 83శాతం ఉద్యోగాలు బీసీ ఎస్సీ, ఎస్సీ, మైనార్టీ యువతకే ఇచ్చారు. చంద్రబాబు 14ఏళ్ల పాలనలో ఇన్ని ఉద్యోగాలు ఇచ్చారా? అలాగే వాలంటీర్ వ్యవస్థ ద్వారా 2.30లక్షల ఉద్యోగాలు ఇచ్చారు. అందులో 80శాతం బీసీ ఎస్సీ ఎస్టీ వర్గాలవారే 100ఏళ్ళుగా జరగని చేపట్టారు బీసీలకు శ్వాశత బీసీ కమిషన్ ఏర్పాటు చేశారు. అలాగే బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ లకు నామినేటెడ్ పదవుల్లో నామినేటెడ్ పనుల్లో 50శాతం రిజర్వేషన్ కల్పిస్తూ ఏకంగా చట్టమే చేశారు.

## 23న భారత్-ఆస్ట్రేలియా టీ 20

విశాఖపట్నం, నవంబర్ 18, ప్రభాతవార్త

వైజాగ్‌లోని డాక్టర్ వైఎస్సార్ ఏసీఏ వీడీసీఏ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో ఈనెల 23న భారత్-ఆస్ట్రేలియా మధ్య జరగనున్న టీ-20 మ్యాచ్‌కు ఆన్‌లైన్‌లో శుక్రవారం నుంచి టిక్కెట్ల విక్రయం ప్రారంభించారు. పీఎంపాలెంలోని క్రికెట్ స్టేడియం బి గ్రౌండ్ వన్‌టౌన్ లో ఉన్న ఇందిర ప్రియదర్శిని మున్సిపల్ స్టేడియం రాజీవ్ గాంధీ ఇండోర్ స్టేడియంలో పురుషులు, మహిళల కోసం ప్రత్యేక గా కౌంటర్లు ఏర్పాటు చేశారు. టిక్కెట్ల కోసం యువత పోటీ పడ్డారు.పీఎం పాలెంలోని క్రికెట్ స్టేడియంలో ఏర్పాటు చేసిన టిక్కెట్ల విక్రయ కేంద్రాలను ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి ఎస్ ఆర్ గోపినాథ్‌రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా టిక్కెట్లు కొనుగోలుదారులకు అవసరమైన తాగునీరు వసతులను ఏసీఏ సిబ్బందిని ఆదేశించారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రశాంత వాతావరణంలో టిక్కెట్ల విక్రయానికి సహకరించిన కలెక్టర్ మల్లికార్జున, సీపీ రవిశంకర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఆఫ్‌లైన్‌లో రోజుకు 5వేల టిక్కెట్ల చొప్పున విక్రయించేలా ఏర్పాట్లు చేశామన్నారు. శనివారం కూడా టిక్కెట్లు కౌంటర్లలో అందుబాటులో ఉంటాయన్నారు. రూ. 600, రూ 1,500, రూ.2వేల , 3వేలు, 3,500, రూ. 6వేలు విలువ గల టిక్కెట్లు అందుబాటులో ఉంచినట్లు గోపినాథ్‌రెడ్డి వెల్లడించారు. ఆన్‌లైన్ ద్వారా కొనుగోలు చేసిన టిక్కెట్లను వన్‌టౌన్ లో ఉన్న ఇందిర ఇండోర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన కౌంటర్లలో 22వ తేదీ వరకు అదేవిధంగా విశాఖపటనం పీఎంపాలెంలో ఉన్న స్టేడియం బి గ్రౌండ్‌లో ఉన్న కౌంటర్‌లో 23వ తేదీవరకు రెడీమ్ చేసుకోవచ్చని ఆయన తెలిపారు.

## వాగ్దానాలు అమలు చేసిన ఘనత జగన్‌దే

ఆరిలోవ, నవంబర్ 18, ప్రభాతవార్త ప్రతినిధి

ఇచ్చిన వాగ్దానాలను అమలుచేసిన ఘనత సీఎం జగన్‌కే దక్కుతుందని మంత్రులు సీదిరి అప్పలరాజు, పినిపె విశ్వరూప్ అన్నారు. తూర్పు నియోజకవర్గంలో శనివారం సామాజిక సాధికార బస్సుయాత్ర ఉత్సాహంగా సాగింది. ఆరిలోవలోని స్వర్గీయ వైఎస్సాఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నేతలు నివాళులు అర్పించారు. అనంతరం తోటగురువులోని జీవిఎంసీ పాఠశాలలో నాడు -నేడు ద్వారా చేపట్టిన పనులను పరిశీలిం చారు. తర్వాత బస్సుయాత్ర ర్యాలీగా సాగుతూ ఎంవీపీ కాలనీలో ఏఎస్ రాజా కాలేజ్ గ్రౌండ్‌కు చేరుకుంది. ఇక్కడ జరిగిన బహిరంగ సభకు భారీ ఎత్తున జనం తరలివచ్చారు. ఈ బహిరంగ సభలో మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు మాట్లాడుతూ సీఎం జగన్ నాలుగున్నరేళ్ల పాలనలో 10 హార్బర్లు, నాలుగు పోర్టులు ఇచ్చి మత్స్యకారుల ఆత్మగౌరవాన్ని చాటారన్నారు. చంద్రబాబు హయాంలో ఒక్క హార్బర్ అయినా నిర్మాణం చేశారని ప్రశ్నించారు. చంద్రబాబు హయాంలో బడుగు, బలహీన వర్గాల తీవ్ర అన్యాయానికి గురయ్యారన్నారు. మంత్రి విశ్వరూప్ మాట్లాడుతూ చంద్రబాబు పాలన చేసిన పాలనకు, సీఎం జగన్ నాలుగున్నరేళ్ల పాలనకు మధ్య వ్యత్యాసాన్ని ప్రజలు గుర్తించాలన్నారు. మైనార్టీలకు, గిరిజనులకు మంత్రి పదవి నాలుగున్నరేళ్లు పాటు చంద్రబాబు ఇవ్వకుండా సామాజిక అన్యాయం చేశారన్నారు. జగన్ మరోసారి సీఎం కాకపోతే బీసీలు, ఎస్సీ, ఎస్టీలు , మైనార్టీలు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. ఉమ్మడి ఆంధ్రాలో 14 లక్షల పెన్షన్లను స్వర్గీయ వైఎస్ ఆర్ 60 లక్షలకు పెంచారని, జగన్ సీఎం అయ్యాక వారందరికీ పింఛన్ మొత్తాన్ని 2750కి పెంచి, త్వరలో 3 వేల రూపాయలు అందించనున్నారన్నారు. సీఎం జగన్ పాలనలో సంక్షేమానికి దిశ, దశను నిర్ధేశం చేశారన్నారు. ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేసిన నిజాయితీ గత నేత జగన్ అని ఆయన కొనియాడారు.

## ఆరోగ్యాంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దేందుకు సీఎం కృషి

విశాఖపట్నం, నవంబర్ 18, ప్రభాతవార్త ప్రతినిధి :

జగనన్న ఆరోగ్య సురక్ష కార్య క్రమం ద్వారా రాష్ట్రాన్ని ఆరోగ్య ఆంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దేందుకు సీఎం జగన్ కృషి చేస్తున్నారని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ చెప్పారు. ఇటువంటి బృహత్తర కార్యక్రమానికి రూపకల్పన చేసిన సీఎంకి, ఇందులో భాగస్వాములై కార్యక్రమాన్ని విజయవంతం చేస్తున్న వైద్యులకు, సిబ్బంది సభ్యుల తరపున కృతజ్ఞతలు తెలియజేశారు. జిల్లా ప్రజాపరిషత్ చైర్‌పర్సన్ జె.సుభద్ర అధ్యక్షతన శనివారం జిల్లా ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా మంత్రి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం కింద రాష్ట్రంలో అన్ని గృహాలను సందర్శించి కుటుంబసభ్యులుకు పరీక్షలు నిర్వహించి రోగులను గుర్తించి ఉచితంగా పంపిణీచేసి, రాష్ట్రాన్ని ఆరోగ్యాంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దేందుకు సీఎం తపన పడుతున్నారన్నారు. నవంబర్ 3న నాటికి ఈ కార్యక్రమం కింద రాష్ట్రంలో ఒక కోటీ పదిలక్షల గృహాలను సందర్శించారన్నారు. వచ్చేనెలతో ఈ కార్యక్రమం ముగియనుందన్నారు. ఇదీ నిరంతర కార్యక్రమమన్నారు. జనవరి నుంచి మండలాల వారీగా వైద్యులను పంపిస్తారన్నారు. సెప్టెంబర్ లో సగటు కంటే తక్కువ వర్షపాతం నమోదైనందున అనకాపల్లి జిల్లాలో ఏడు మండలాలను కరువు మండలాలుగా గుర్తించి ప్రభుత్వాని పంపించామన్నారు. అక్టోబర్ నాటికి అల్లూరి జిల్లా, విశాఖ జిల్లాల్లో కూడా వర్షపాతం తక్కువ నమోదుకావడంతో పంటలు దెబ్బతిన్నాయన్నారు. ఈ రెండు జిల్లాలోని కూడా కరువు మండలాలను ప్రకటించాలని సభ్యులు తెలిపారన్నారు. సభ్యుల తీర్మానంతో తమకు ప్రతిపాదిస్తే వాటిని, సీఎం దృష్టికి తీసుకువెళ్తామన్నారు.అనంతరం మిగిలిన శాఖలను సమీక్షించారు. జెడ్పీ చైర్‌పర్సన్ సుభద్ర మాట్లాడుతూ గర్భిణీలకు ప్రభుత్వం అందించే ఆరువేల ఆర్థిక సహాయాన్ని వారికే అందించాలని వైద్యాధికార్లుకు సూచించారు. గిరిజన ప్రాంతాల్లో పిహెచ్‌సిల్లో రోస్టర్ పద్ధతిలో ఉద్యోగం నియామకాలపై జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్తామన్నారు. గిరిజన ప్రాంతాల్లో నాణ్యమైన విద్యను అందించేందుకు సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. నాణ్యమైన విత్తనాలు లేక రైతులు నష్టపోతున్నారని సభ్యులు ఆవేదన వ్యక్తంచేశారు. వీటిపై వ్యవసాయ శాఖ చర్యలు తీసుకోవాలని చైర్‌పర్సన్ సుభద్ర సంబంధిత అధికార్లను ఆదేశించారు. ప్రజాప్రతినిధుల ఫోన్లకు కొంత మంది జిల్లా అధికార్లు స్పందించడం లేదని సభ్యులు ఆవేదనపై జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లిఖార్జున మాట్లాడుతూ ఇకపై ప్రజా ప్రతినిధులు కోరిన అంశాలకు సరైన సమాధానం అందించాలని ఆదేశించారు. పంచగ్రామాల మరమ్మత్తుల కోసం గురువారం నుంచి దరఖాస్తులను స్వీకరించి , పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. అనకాపల్లి జిల్లా కలెక్టర్ రవి సుబాష్ పఠాన్ శెట్టి, పాడేరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ జిల్లా పరిషత్ సీఇవో పోలినాయుడు, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ఎస్.గిరిబాబు, జెడ్పీటీసీలు , ఎంపీపీలు, జిల్లా అధికార్లు హాజరయ్యారు.

## తూర్పులో సామాజిక సాధికారిక బస్సుయాత్ర



ఆరిలోవ, నవంబర్ 18, ప్రభాతవార్త

ఎటు చూసినా జనమే.. అందరి ముఖాల్లో ఆనందమే, ఆటోలు, టాటా మ్యాజిక్ వ్యాన్‌లు, ట్రాక్టర్లు, కార్లు, బైకులు ఇలా అందుబాటులో ఉన్న వాహనాలపై కొందరు ... నడకదారిలో మరికొందరు.. ఆరిలోవ చివరి బస్టాండ్ నుంచి మొదలుకొని వేల సంఖ్యలో బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు, సామాజిక వర్గానికి చెందిన ప్రజలు వైఎస్సాఆర్ అభిమానులు, ప్రజా ప్రతినిధులు ఏఎస్ రాజా గ్రౌండ్స్‌లో బహిరంగ సభకు చేరుకున్నారు. విశాఖ పార్లమెంట్ సభ్యులు, తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త ఎంవీవీ సత్యనారాయణ ఆధ్వర్యంలో సామాజిక సాధికర యాత్ర భారీ ర్యాలీ నడుమ విజయవంతంగా జరిగింది. ఆరిలోవ లాస్ట్ బస్టాప్ నుంచి ఎంవీపీ ఏఎస్ రాజా గ్రౌండ్ వరకు పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో భారీ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా తోటగరువు జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో నాడు - నేడు పనులను రీజనల్ కో- ఆర్డినేటర్ వై వి సుబ్బారెడ్డి, అనిల్ కుమార్ యాదవ్, మంత్రి గుడివాడ అమన్నాథ్, వరదు కళ్యాణి, ధర్మశ్రీ, ఎమ్మెల్సీ వంశీకృష్ణ శ్రీనివాస్, మేయర్ గొలగాని హరివెంకటకుమారి పరిశీలించారు. అనంతరం పెదగదిలి జంక్షన్ వద్ద ఉన్న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అక్కడ నుండి ప్రారంభమైన బస్సు యాత్ర హనుమంతవాక జాతీయ రహదారి మీదుగా ఎంవిపి కాలనీ ఏ ఎస్ రాజా గ్రౌండ్స్‌లో భారీ బహిరంగ సభకు విచ్చేశారు. అనంతరం పలువురు మంత్రులు ఎమ్మెల్యేలు, ముఖ్యనాయకులు డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలే చిత్రపటానికి నివాళులర్పించి అంజలి ఘటించి జ్యోతి ప్రజ్వలన చేశారు. ముఖ్యఅతిధులుగా మంత్రులు సిదిరి అప్పలరాజు, గుడివాడ అమర్నాథ్, విశ్వరూప్, మూడు జిల్లా రీజనల కో ఆర్డినేటర్ వై వి సుబ్బారెడ్డి, ప్రభుత్వవిప్ మాజీ మంత్రి ఎమ్మెల్యే అనిల్ కుమార్ యాదవ్, విప్ కరణం ధర్మశ్రీ, ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ తదితర ముఖ్యులు ఈ సభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సభలో మంత్రి విశ్వరూప్ మాట్లాడుతూ 14 ఏళ్ళ సీఎంగా పని చేసిన చంద్రబాబు పాలనకు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పాలనలో నాలుగున్నర ఏళ్ళ పాలనకు తేడా చూడండన్నారు. సామాజిక న్యాయానికి ఛాంపియన్ సీఎం వైఎస్ జగన్ అని కొనియాడారు. జగన్ పాలన దేశానికి ఆదర్శంగా నిలుస్తుందని తెలిపారు. రైతు డ్వాక్రా రణమాఫీ చేస్తామని చెప్పి చంద్రబాబు ప్రజలను మోసం చేశారన్నారు. రైతు రుణ మాఫీకి చంద్రబాబు తూట్లు పొడిచారన్నారు. ఇచ్చిన మాట ప్రకారం డ్వాక్రా రుణమాఫీ జగన్ చేశారన్నారు. మంత్రి సీదిరి అప్పలరాజు మాట్లాడుతూ.. దశాబ్దాలుగా బడుగు బలహీనవర్గాల వారు సంక్షేమ అభివృద్ధికి దూరంగా ఉన్నారని, బీసీ ఎస్సీ ఎస్టీలు మైనార్టీలను కూరలో కరివేపాకులా చూసేవారన్నారు. మత్స్యకారులకు చంద్రబాబు బెదిరించారన్నారు. 150 కోట్లతో హార్బహార్ ను ఆదునికరిస్తున్నారని, జగన్ పాలనలో పది హార్బర్‌లు, నాలుగు పోర్టులు నిర్మిస్తున్నారని తెలిపారు. మత్స్యకారులకు రాజ్యసభకు పంపిన ఘనత జగన్‌దేనని, అణగారిన వర్గాల ఆత్మ గౌరవం ను జగన్ కాపాడారని తెలిపారు. జగన్ పాలనలో కులాలు, మతాలు అతీతంగా సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నారని, విశాఖ పరిపాలన రాజధానిగా జగన్ చేస్తే ఉత్తరా ంధ్ర అభివృద్ధి చెందుతు ందని విశాఖను రాజధాని చేశారన్నారు. ఈ సభలో మంత్రి విశ్వరూప్ మాట్లాడుతూ చంద్రబాబు పాలన చేసిన పాలనకు, సీఎం జగన్ నాలుగున్నరేళ్ల పాలనకు మధ్య వ్యత్యాసాన్ని ప్రజలు గుర్తించాలన్నారు. మైనార్టీలకు, గిరిజనులకు మంత్రి పదవి నాలుగున్నరేళ్లు పాటు చంద్రబాబు ఇవ్వకుండా సామాజిక అన్యాయం చేశారన్నారు. జగన్ మరోసారి సీఎం కాకపోతే బీసీలు, ఎస్సీ, ఎస్టీలు , మైనార్టీలు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. ఉమ్మడి ఆంధ్రాలో 14 లక్షల పెన్షన్లను స్వర్గీయ వైఎస్ ఆర్ 60 లక్షలకు పెంచారని, జగన్ సీఎం అయ్యాక వారందరికీ ఫించన్ మొత్తాన్ని 2750 కి పెంచి, త్వరలో 3వేల రూపాయలు అందించనున్నారన్నారు. సీఎం జగన్ పాలనలో సంక్షేమానికి దిశ, దశను నిర్ధేశం చేశారన్నారు. ఇచ్చిన వాగ్ధానాలను అమలుచేసిన ఘనత సీఎంకే దక్కుతుందన్నారు. ప్రజలకు ఇచ్చిన వాగ్ధానాలను అమలు చేసిన నిజాయితీ గత నేత జగన్ అని ఆయన కొనియాడారు.

**టీడీపీది బ్రాందీ పాలన, మాది గాంధీ పరిపాలన : కరణం ధర్మశ్రీ**

ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ మాట్లాడుతూ, ఉత్తరాంధ్రకు అన్యాయం చేసే వారిని విశాఖ తూర్పు నియోజకవర్గంలోమళ్లీ ఎన్నుకుంటే ఉపాధి కోసం వలసపోవాల్సిన పరిస్థితి వస్తుందని హెచ్చరించారు. విశాఖలోని ముడసర్లోవ, మేఘాద్రి గెడ్డ, రైవాడ రిజర్వాయిర్‌ల నుంచి ప్రజలకు తాగు, సాగు నీరు అందించకుండా మద్యం డిస్టలరీస్ నీరు కేటాయింపులు చేసేందుకు టీడీపీ హయాంలో ప్రయత్నించారన్నారు. ఎమ్మెల్సీ వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ సీఎం జగన్మోహన్ రెడ్డి ఆశలు, ఆశయాలు, సాధనకు బీసీలంతా ఏకమై మళ్లీ వైసీపీ ప్రభుత్వాన్ని గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు.

## ఆమరణ నిరాహార దీక్ష

విశాఖసిటీ , నవంబర్ 18, ప్రభాతవార్త:

అక్రమంగా ఓట్ల తొలగింపునకు కారణమైన అధికారులు ఎవరైనా జైలుకు వెళ్లాల్సిందేనని తెలుగుశక్తి అధ్యక్షుడు బివిరామ్ హెచ్చరించారు. ఇదే విషయమై పాత వెంకోజిపాలెంలోని ఎంవివి ప్రెసిడెన్సీలో మీడియా సమావేశంలో రామ్ మాట్లాడుతూ విశాఖ తూర్పు నియోజకవర్గంలో తన ఓటు తమ తల్లిదండ్రుల ఓటుతో పాటు మొత్తం 40 వేల ఓట్లు గల్లంతయిన నేపథ్యంలో కలెక్టర్‌ను కలిసామన్నారు. ఈ క్రమంలోనే కొందరు అధికారులు తమ ఇంటికి వచ్చారని గరుడ అనే యాప్ సాంకేతిక కారణాలవల్ల ఓట్ల తొలగింపు జరిగిందని తెలిపారన్నారు. అయితే ఫారం 6 ద్వారా మళ్ళీ కొత్తగా ఓటు హక్కు నమోదు చేసుకోవాలని సూచిస్తే తను నిరాకరించినట్లు తెలిపారు. తనకు కొత్తగా ఓటు అవసరం లేదని తనకున్న పాత ఓటునే పునరుద్ధరించాలని లేదంటే డెత్ సర్టిఫికెట్ ఇవ్వాలని చెప్పాడంతో వారు వెనుదిరిగి వెళ్ళిపోయారన్నారు. అయితే అసలు గరుడ యాప్ విషయం ఏమిటో నిగ్గు తేలాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లోనూ భారీ సంఖ్యలో ఓట్లు గల్లంతయిన నేపథ్యంలో కేంద్ర ఎన్నికల సంఘం దృష్టిసారించి బాధ్యులైన అధికారులను జైలుకి పంపించాలని డిమాండ్ చేసారు. దేశంలోని ఏ రాష్ట్రంలోనూ లేనట్టుగా ఓట్ల తొలగింపునకు సంబంధించి అతిపెద్ద స్కామ్ ఇదేనని పేర్కొన్నారు. ఏది ఏమైనప్పటికీ గల్లంతైన ఓట్లను కలెక్టర్ సోమవారం నాటికి పునరుద్దరించాలని లేదా డెత్ సర్టిఫికెట్ మంజూరు చేయాలన్నారు. లేనిపక్షంలో ఆమరణ నిరాహార దీక్షకు దిగుతానని హెచ్చరించారు. 2019 ఎన్నిల్లో కూడా జగన్ అక్రమాలకు పాల్పడి అధికారంలోకి వచ్చారని రామ్ అనుమానం వ్యక్తం చేసారు.

**ఓటర్ల జాబితాలో అక్రమాలను సహించం ..**

ఓటర్లు జాబితాలో అక్రమాలను సహించేది లేదని తూర్పు ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు అన్నారు. ఓటరు జాబితాలో అక్రమాలకు సంబంధించి తగిన ఆధారాలతో త్వరలోనే కలెక్టర్‌ను కలుస్తామని ఆయన తెలిపారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో అత్యంత కీలకమైన ఓటు హక్కును ఎవరు హరించలేరని అయినప్పటికీ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో టిడిపికి చెందిన ఓట్లు గల్లంతు కావడం పట్ల ఆందోళన వ్యక్తం చేశారు. సీనియర్ రాజకీయ నాయకురాలు పాలూరి శేషమాంబ మాట్లాడుతూ బివీరామ్ లాంటి వ్యక్తులు చట్టసభలోకి వెళితే ప్రజలందరికీ న్యాయం చేకూరుతుం దన్నారు. ఈక్రమంలోనే ప్రజలందరూ ఓటు హక్కును ఖచ్చితంగా ఉపయోగించుకోవాలన్నారు. అంతకంటే ముందు ప్రతిఒక్కరూ కూడా తమ ఓటు హక్కు ఉందో లేదో చూసుకోవాలని సూచించారు. ఆ కార్యక్రమంలో ఓట్లు పోయిన మహిళలు, పురుషులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు, తెలుగుశక్తి అధ్యక్షుడు బివి రామ్ తండ్రి బివి.రామారావును కలుసుకున్నారు.

## కమిషనర్ దృష్టికి గాజువాక ప్రధాన సమస్యలు తీసుకెళ్లిన ఎమ్మెల్యే నాగిరెడ్డి

### -గాజువాక జోన్ అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశం

గాజువాక, నవంబర్ 18, ప్రభాతవార్త


గాజువాక జోన్ (6వ జోన్) అభివృద్ధి పనులపై గాజువాక శాసన సభ్యులు తిప్పల నాగిరెడ్డి అధ్యక్షతన ఆ జోన్ కార్పొరేటర్లు, జివిఎంసి అధికారులతో కలసి జివిఎంసి కమీషనర్ సిఎం.సాయికాంత్ వర్మ గాజువాక జోనల్ కార్యాలయంలో శనివారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన శాసన సభ్యులు తిప్పల నాగిరెడ్డి మాట్లాడుతూ, గాజువాకలో గల 17 పంచాయితీలు జివిఎంసిలో విలీనం అయినప్పటి నుండి సుమారు 10 సంవత్సరాల నుండి అభివృద్ధి కార్యక్రమాలు పూర్తి స్థాయిలో జరగలేనందున పలు ప్రధాన సమస్యలు ఇప్పటికి పెండింగులో వున్నాయని జివిఎంసి కమీషనర్‌కు తెలిపారు. 20 వార్డులు గల గాజువాక అభివృద్ధి చాలా వెనుకబడి వుందని, భారీ వర్షాలకు పెద్ద గెడ్డలు పొంగి పొర్లడం వలన ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. ప్రదానంగా గాజువాక పారిశ్రామిక ప్రాంతం అయినందున ఎక్కువ ఆదాయం గాజువాక నుండే జివిఎంసికి చేకూరుతుందన్నారు. గాజువాకలో పలు రోడ్లు, కాలువలు, పార్కు, స్మశాన వాటికలు, క్రీడాప్రాంగణాలు ఇప్పటికే జివిఎంసి కల్పించవలసి వున్నదని, ఆ దిశగా గాజువాక ప్రాంత జివిఎంసి కార్పోరేటర్‌లు వారి వారి వార్డులలో సమస్యలను విన్నవించుకొనుటకు ఈ సమావేశానికి రావడం జరిగినదని కమీషనర్‌కు శాసన సభ్యులు తెలిపారు. గాజువాక కార్పొరేటర్‌లు తెలుపుతున్న సమస్యలను పరిష్కరించమని శాసన సభ్యులు కమీషనర్‌ను కోరారు. అనంతరం కమీషనర్ స్పందిస్తూ, గాజువాకలో అభివృద్ధి పనులను చేపట్టాలని, పెండింగ్లో ఉన్న పలు పనులను పరిష్కరించాలని, అవసరమగు చోట మౌలిక సదుపాయాలు కల్పించాలని గాజువాక శాసన సభ్యులు తనకు పలుమార్లు కలసి సమస్యలను పరిష్కరించమని కోరడం జరిగినదని కార్పొరేటర్లకు కమీషనర్ తెలుపుతూ....కార్పొరేటర్లు వారి వారి వార్డులలో గుర్తించిన సమస్యలను తెలుపమని కార్పోరేటర్లను కమీషనర్ కోరారు. అనంతరం కార్పొరేటర్‌లు తిప్పల వంశిరెడ్డి, దల్లి గోవింద రాజు, ఇమ్రాన్ మొహమ్మద్, పళ్ళ శ్రీనివాస రావు, గుడివాడ సాయి అనుష, కాకి గోవింద రెడ్డి, వురుకుటి రామచంద్రరావు, అప్పరి జోసెఫ్ స్టాలిన్, భూపతిరాజు సుజాత, పులిలక్ష్మి భాయి, గందం శ్రీనివాస్, బట్టు సూర్య కుమారి, బొడ్డు గంగ రావు, రౌతు శ్రీనివాస్, లీల కోటేశ్వర రావు, బోడ జగన్నాధం, మొల్లి ముత్యాలు, మాట్లాడుతూ నేషనల్ హైవే సర్వీస్ రోడ్లునందు, హైవే అనుకొని వున్న రోడ్లపై రవాణా సౌకర్యానికి అంతరాయానికి గురవుతున్న ఆక్రమణలను తొలగించాలని, పలు చోట్ల కొండవాలు ప్రాంతాలు ఉన్నందున మంచి నీటి సరఫరా, విద్యుత్ సరఫరా, ఓపెన్ జిమ్‌లు, పలు చోట్ల త్రవ్విన రోడ్లను పూడ్చి కొత్త రోడ్లు వెయ్యాలని, స్మశాన వాటికలు నిర్మించాలని, ఉన్న స్మశాన వాటికలలో మౌలిక సదుపాయాలను, ఎలక్ట్రికల్ క్రిమినేషన్ మెషిన్ ఏర్పాటు చెయ్యాలని, కణితి రోడ్ల విస్తరణలో డ్రైన్లు వేసి రోడ్లు మరమత్తు చేయాలని, పలు చోట్ల కాల్వర్ట్‌ల క్రింద మంచి నీటి పైప్ లైన్‌లను మార్చి వేసి మంచి నీటి సరఫరాను కలుషితం లేకుండా చూడాలని, 73, 74, 76, 77 వార్డ్ లలో ప్రధాన గెడ్డలు సమస్యలు పరిష్కరించాలని, నడుపూరు రోడ్ పూర్తి చేయాలని జగ్గు జంక్షన్ నుంచి గంగవరం రోడ్ వరకు లైట్‌లు వేయాలని, ఏరాడ బీచ్, అప్పికొండ బీచ్‌అభివృద్ధి చేసి ఆ రహదారిలో ఎలక్ట్రికల్ పోల్స్ వేసి వీధి దీపాలను అమర్చాలని, గంట్యాడ నుండి గంగ వరం వరకు రోడ్ బాగు చేసి విద్యుత్ లైన్ ను వేయాలని, గాజువాక నుండి 65 వ వార్డ్ వరకు కాలువను బాగు చేయాలని, పలు చోట్ల ఉన్న ఖాళీ స్థలాలలో కళ్యాణ మండపాలు, ఇండోర్, ఔట్డోర్ స్టేడియంలు నిర్మించాలని, ఆదర్శ గ్రౌండ్‌ను అభివృద్ధి చేయాలని, నరవలో హైవే రోడ్లో కోనేరును అభివృద్ధి చేసి త్రాగు నీరుకి ఉపయోగపడేలా చూడాలని, విలీన గ్రామాలలో వేలకొలది వున్నా గృహాలకు మౌలిక సదుపాయాలు కల్పిస్తూ రహదారులను విస్తరించాలని, ప్రధానంగా బాలచెరువు రోడ్లో, గాజువాకలో పార్కింగ్ సమస్య ఎక్కువగా ఉన్నందున ఆక్రమణలను తొలగించాలని, గాజువాక ప్రాంతంలో పరవాడ, అగనంపూడి, లంకెలపాలెంలో పరిశ్రమలు ఎక్కువగా ఉన్నందున రోడ్లపై భారీ వాహనాలు రవాణా వలన పోల్యుషన్ ఎక్కువ అవుతుందని, 77వ వార్డ్‌లో 32 గ్రామాలు ఉన్నందున మెయిన్ రోడ్ బాగుచేయలని, మంచి నీటి సరఫరా లేక ఇబ్బందులకు గురవుతున్నారని వంద వీధి కొళాయిలు వేయాలని, అక్కిరెడ్డిపాలెంలో 500 గజాల ఖాళీ స్థలంలో పార్క్‌ను అభివృద్ధి చేయాలని, గాజువాకలో అన్ని వార్డ్‌లలో రోజు మంచి నీటి సరఫరా చేయాలని, పైప్‌లైన్ లీక్‌లు లేకుండా చూడాలని, 86వ వార్డ్‌లో అపార్ట్మెంట్లు ఎక్కువగా ఉన్నందున ఇన్ఫ్రాస్ట్రక్చర్ కావాలని, ఖాళీ ప్రదేశాలలో రైతు బజార్లు, డిజిటల్ లైబ్రరీలు ఏర్పాటు చేయాలని, ఆటో నగర్ వద్ద రైల్వే ట్రాక్‌కు ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలని, తుంగ్లాంలో ఉన్న 2 ఎకరాల స్థలంలో, నాతయ్యపాలెంలో కన్వెన్షన్ సెంటర్లు నిర్మించాలని, నాతయ్యపాలెం చెరువును అనుకోని వున్న స్థలాన్ని అభివృద్ధి చెయాలని, ముస్లింలకు, హిందువులకు, క్రిస్టియన్ లకు స్మశాన వాటికలు ఏర్పాటు చెయ్యాలని, రాజీవ్ మార్గ్ మసీద్ రోడ్ దగ్గర ట్రాఫిక్ అంతరాయం ఎక్కువగా కలుగుతున్నందున అక్కడ వున్నా మార్కెట్ ను మార్చలన్నారు. బ్రిడ్జి పోర్ట్ నుండి వికాస్ నగర్ రోడ్ లో ఇండోర్ స్టేడియం అభివృద్ధి చేయాలనీ, గాజువాక నుండి పేద గంట్యాడ రోడ్‌ను అభివృద్ధి చేయాలని, శ్రీనగర్ లో 2000 గజాలలో ఆక్రమణలకు గురవుతున్న ఫ్యాబ్రికేషన్ షాప్‌ను తొలగించాలన్నారు. వంటిల్లు నుండి జగ్గుజంక్షన్ వరకు నిర్మాణంలో వున్న పనులు పూర్తి చేయాలన్నారు.ఎన్ హెచ్-5 పంతులుగారిమేడ నుండి చేట్టివని పాలెం వరకు సర్వీస్ రోడ్ వేయాలని, గాజువాక జంక్షన్‌లో వద్ద ప్రజల రాకపోకలకు వీలుగా ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మించాలన్నారు. కూర్మన్నపాలెం టోల్ గేటు సమస్యను పరిష్కరించాలని, ఇలా పలు సమస్యలను పరిష్కరించి గాజువాకలో ఉన్న వార్డ్ ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పిస్తూ నిత్యం మంచి నీటి సరఫరా చేస్తూ, వీధి లైట్ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ, గాజువాక జోనల్ అధికారులు కార్పొరేటర్లకు అందుబాటులో ఉంటూ సహకరించాలని శాసన సభ్యులు తిప్పల నాగిరెడ్డికు, కమీషనర్‌కు కార్పొరేటర్లకు విన్నవించారు. అనంతరం కమీషనర్ స్పందింస్తూ ప్రజలకు, ట్రాఫిక్ నకు అంతరాయం లేకుండా షీలానగర్ నుండి అనకాపల్లి వరకు సర్వీస్ రోడ్‌లో అక్రమణ లను తొలగించాలని, పాట్చ్ వర్క్‌లను గురించి పూర్తి చేయాలని చీఫ్ ఇంజనీర్ పి.రవి కృష్ణ రాజును, సూపరింటెండింగ్ ఇంజనీర్ గోవిందరావును, ఎసిపి శ్రీలక్ష్మిని కమీషనర్ ఆదేశించారు. రాజీవ్ స్టేడియం అభివృద్ధికి ఎస్టిమేట్ వేయించి మొదలు పెడతామని, కార్పొరేటర్లు ఇప్పుడు తెలిపిన సమస్యలపై గాజువాకలో అన్ని వార్డ్‌లలో పర్యటిస్తానని, అధికారులతో సమావేశమై గాజువాక అభివృద్ధికి అధిక ప్రాదాన్యతనిచ్చి పనులను పూర్తి చేసి సమస్యలను పరిష్కారిస్తామని, ప్రజలకు అంతరాయం, అసౌకర్యం కలుగ కుండా, పలు రోడ్ లను అభివృద్ధి చేసి, నిత్యం మంచి నీటి సరఫారాను అందిస్తానని కమీషనర్ శాసన సభ్యులకు, కార్పొరేటర్లకు తెలిపారు. ఈ సమీక్షా సమావేశంలో చీఫ్ ఇంజనీర్ పి.రవికృష్ణ రాజు, 6వ జోనల్ కమీషనర్ సింహాచలం, చీఫ్ మెడికల్ ఆఫీసర్ అఫ్ హెల్త్ డా.నరేష్ కుమార్, డిప్యూటీ డైరెక్టర్ అఫ్ హార్టికల్చర్ దామోదర్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ దిలీప్, పలువురు కార్పొరేటర్లు పాల్గొన్నారు.

### పోలీస్ క్వార్టర్స్ అవరణలో ఖాళీ స్థలాన్ని

## పిల్లలు ఆడుకోవడానికి అనుకూలంగా పార్క్‌గా నిర్మించండి


### ఆఫీసర్స్ క్లబ్ మొత్తం పెయింటింగ్ వేయించండి -ఆఫీసర్స్ క్లబ్, పోలీస్ క్వార్టర్స్, కొత్తగా నిర్మిస్తున్న కాన్ఫరెన్స్ హాల్‌ను సందర్శించిన సీపీ రవిశంకర్

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



పోలీస్ క్వార్టర్స్ అవరణలో ఉన్న ఖాళీ స్థలాన్ని పిల్లలు ఆడుకోవడానికి అనుకూలంగా పార్క్‌గా నిర్మించాలని పోలీస్ కమిషనర్ రవిశంకర్ అయ్యాన్నర్ అన్నారు. శనివారం నగర పోలీస్ కమిషనర్ డా.ఏ.రవి శంకర్, ఆఫీసర్స్ క్లబ్, అల్లిపురం పోలీస్ క్వార్టర్స్, ఎ.ఆర్.ఆఫీసు అవరణలో కొత్తగా నిర్మిస్తున్న కాన్ఫరెన్స్ హాల్‌ను, ఇతర భవనాలను, ఆధునీకరించిన మెన్ హౌమ్‌ను, మెన్ వెయిటింగ్ రూమ్‌నూ సందర్శించారు. ఆఫీసర్ క్లబ్‌ను సందర్శించిన ఆయన వసతి గదులను, పరిసరాలను పరిశీలించి ఎల్లవేళలా పరిశుభ్రంగా ఉంచాలని, ప్రతి గదికి ఏసి సదుపాయం కల్పించాలని, ఖాళీగా వున్న ప్రదేశంలో కొత్తగా మూడు వసతి గదులను నిర్మించాలనీ, నూతనముగా ఆఫీసర్స్ క్లబ్ మొత్తం పెయింటింగ్ వేయించాలని తెలిపారు. అల్లిపురం పోలీస్ క్వార్టర్స్‌ను సందర్శించి క్వార్టర్స్‌ను పూర్తిగా గమనించారు. నాలుగవ అంతస్తులో ఉండే గృహాల సీలింగ్ లకు మరమత్తులను తక్షణమే చేపట్టాలని, అన్నీ భవనాలకు కొత్తగా పెయింటింగ్ వేయించాలని అనంతరం ఆర్మ్డ్ రిజర్వ్ అవరణలో నూతనంగా నిర్మిస్తున్న కాన్ఫరెన్స్ హాల్‌ను సందర్శించి కాన్ఫరెన్స్ హాల్‌కు సమీపంలో టాయ్లెట్స్‌ను నిర్మించడం కోసం ఖాళీ స్థలాన్ని పరిశీలించారు, మెన్ హౌమ్, మెన్ వెయిటింగ్ రూమ్లును పరిశీలించిన సీపీ అదనముగా కొన్ని చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ సందర్శనలో సీపీతో పాటుగా అడ్మిన్ ఏ.డీ.సి.పి ఏమార్కే రాజు, అర్మ్డ్ రిజర్వ్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## చీడికాడ గ్రంథాలయంలో డ్రాయింగ్ పోటీలు




మాడుగుల, నవంబర్ 18 ప్రభాతవార్త

జాతీయ గ్రంథాలయ 56వ వారోత్సవాలులో భాగంగా చీడికాడ శాఖ గ్రంథాలయంలో శనివారం విద్యార్థులకు చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. గ్రంథాలయ అధికారిని ఎంఎస్ఎల్ జోగేశ్వరి ఆధ్వర్యంలో ఈనెల 20వ తేదీ వరకు ఈ వారోత్సవాలు నిర్వహిస్తారు.

### పాడేరు పోలీస్ స్టేషన్ వద్ద వ్యాన్ ప్రమాద మృతుడు,

## క్షతగాత్రుల బంధువులు ఆందోళనతో ఉద్రిక్తత

పాడేరు,నవంబర్18, ప్రభాతవార్త



ఈ నెల 16న పాడేరు మండలం సలుగు పంచాయతీ రాయికోట సమీపంలో బొలేరో పికప్ వ్యాన్ లోయలో బోల్తాపడిన ఘటనలో ఒకరు మృతి చెందగా, మరో నలుగురు కాళ్ళు చేతులు, ఎముకలు విరిగిపోయి కదల్లేని స్థితిలో విశాఖ కేజీహెచ్‌లో చికిత్స పొందుతున్నారు. ఈ నేపథ్యంలో క్షతగాత్రుల కుటుంబాలను ఆదుకోవాలని, వీధిన పడ్డ ఐదు కుటుంబాలకు నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తూ సలుగు సర్పంచ్, ఎంపిటిసి ఆధ్వర్యంలో ఆయా గ్రామాల గిరిజనులు, బంధువులు పాడేరు పోలీస్ స్టేషన్ వద్ద శనివారం రాత్రి ఆందోళనకు దిగారు. ప్రమాదంలో మృతిచెందిన మృతుడు కుటుంబాన్ని, కేజిహెచ్‌లో చికిత్స పొందుతున్న బాధితులను వారి కుటుంబానికి ప్రభుత్వం ఆదుకొని న్యాయం చేయాలని కుటుంబసభ్యులు డిమాండ్ చేస్తూ స్టేషన్ ముందు ధర్నా చేస్తున్నారు. రాత్రి పదిన్నర అయినా బాధిత బందువులు, గ్రామస్తులు ఆందోళన చేస్తున్నారు.

## గోపి కుటుంబానికి రాష్ట్ర యువజన కార్యదర్శి చెట్టి వినయ్ ఓదార్పు



పెదబయలు, నవంబర్ 18, ప్రభాతవార్త

పెదబయలు మండల వైఎస్సార్సీపీ పార్టీ అధ్యక్షులు వంతాల ఆనందరావు మావయ్య కోతుల బయలు పాంగి గోపి 55 హఠాత్ మరణం వార్త విని హుటాహుటిన కోతుల బయలు రాష్ట్ర యువజన కార్యదర్శి చెట్టి వినయ్ చేరుకున్నారు. కోతుల బయలు గోపి కుటుంబానికి ఓదార్చి కుటుంబ బానికి మనోధైర్యం కలగాలని దేవుడుని కోరుకొంటునట్టు తెలిపారు. వినయ్ వెంట పెదబయలు మాజీ వైస్ ఎంపీపీ వంతాల అప్పారావు కొమ్మ బాలరాజు హుకుంపేట సోషల్ మీడియా కో-కన్వినర్ కె.కోటిబాబు భారత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన నిరుద్యోగ సమస్యలపై గళం విప్పిన జెడ్పీటీసీ



పెదబయలు, నవంబర్ 18, ప్రభాతవార్త

పెదబయలు జడ్పీటీసీ సభ్యులు కూడా బోంజుబాబు గిరిజన నిరుద్యోగ సమస్య పట్ల గళం విప్పిన జడ్పీటీసీ ఉమ్మడి విశాఖపట్నం జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశంలో అల్లూరి సీతారామరాజు జిల్లాలో ఇటీవల విడుదలైన మహిళ, శిశు సంక్షేమ, సాధికారత మిషన్ వాత్సల్య నందు మంజూరైన పోస్ట్‌లకు భారతదేశం ఆదివాసీ ప్రాంతంలో జిఓ 5 షెడ్యూల్ ప్రాంతం పిశా చట్టం అమలులో ఉన్నప్పటికి భారత రాజ్యాంగం ప్రకారం 1/70 భూబదలాయింపు చట్టం ఉన్నప్పటికీ చట్టాలకు వ్యతిరేకంగా 1/11/2023 తేదీన మహిళా, శిశు సంఘ శాఖ సాధికారత కాంట్రాక్టు పద్ధతిలో ఇచ్చిన నోటిఫికేషన్ రద్దు చేసి మరల ప్రభుత్వం రీ నోటిఫికేషన్ విడదల చేసి పూర్తి గిరిజనులకే కేటాయించి ఆదుకోవాలని కోరుతున్నారు.

## బాబు ష్యూరిటీ భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమం



పీఎం పాలెం, నవంబర్ 18, ప్రభాతవార్త

భీమిలి నియోజకవర్గ ఇంచార్జి కోరాడ రాజబాబు ఆదేశాల మేరకు 7వ వార్డ్ కార్పొరేటర్ పిల్లా మంగమ్మ ఆదేశాల మేరకు భీమిలి నియోజకవర్గం, పరిధిలో 7వ వార్డ్‌లో బాబు ష్యూరిటీ భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమంలో రాష్ట్ర వాణిజ్య విభాగం కార్యదర్శి పిల్లా వెంకటరావు, విశాఖ పార్లమెంటరీ కార్యదర్శి నాగోతి సూర్యప్రకాష్, టిఎన్‌టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగోతి శివాజీ, వార్డు ప్రధాన కార్యదర్శి కానూరి అచ్చుతరావు, జె.పి రాజు, ఐటిడిపి ప్రధాన కార్యదర్శి భీమిలి నియోజకవర్గం, ఆర్.సురేష్ 308 బూత్ ఇంచార్జి పాల్గొన్నారు.

## కెజిహెచ్ ఆవరణలో జాతీయ బాలల దినోత్సవం



పీఎం పాలెం, నవంబర్ 18, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం, కమీషనర్ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ వారి సూచన ప్రకారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.పి.జగదీశ్వర రావు ఆజ్ఞ మేరకు జాతీయ బాలల దినోత్సవం కెజిహెచ్ ఆవరణలో డిఈఐసి విభాగం నందు డా.ఎన్.సమత, జిల్లా కో-ఆర్డినేటర్ వారు నిర్వహించారు. కెజిహెచ్‌లో గల డిఈఐసి విభాగం బాలలకు వివిధ రకాల వైద్య సేవలు అందించబడతాయని అంగ వైకల్యం, మానసిక సమస్యలతో బాధపడుతున్న చిన్నారులకు రోజువారీ కౌన్సిలింగ్ థెరపి, ఫిజియోథెరపి సేవలు జరుగుతాయని అలాగే దంత సమస్యలతో ఇబ్బంది పడుతున్న చిన్నారులకు దంత వైద్య సేవలు అందించబడతాయని వినికిడి సమస్య ఉన్న పిల్లలకు పరీక్షలు నిర్వహించి 33 మంది చిన్నారులకు వినికిడి పరికరాలు ఉచితంగా పంపిణీ చేశారు. మాటలు రాని చిన్నారులకు, మాట స్పష్టత లేని చిన్నారులకు స్పీచ్ థెరపి సేవలు అందించబడతాయని ఇక్కడ కంటి పరీక్షలు నిర్వహించి దృష్టి లోపంతో బాధపడుతున్న 167 మంది చిన్నారులకు ఉచితంగా కళ్ళజోళ్ళు పంపిణీ చేశారు. నెలలు నిండకుండా తక్కువ బరువుతో పుట్టిన పిల్లలకు వచ్చే రేటినోపతియా ప్రీ మెచ్యురిటి అనే కంటి సమస్యలతో ఇబ్బంది పడుతున్న 101 మందికి చికిత్స అందించడం జరిగింది. పెదవి చీలిక, అంగటి చీలికతో ఇబ్బంది పడుతున్న సుమారు 21 మంది చిన్నారులకు డిఐఈసి ద్వారా ఉచిత శస్త్ర చికిత్స అందించబడ్డాయని అలాగే గుండె సమస్యలతో ఇబ్బంది పడుతున్న 20 మంది చిన్నారులకు డిఈఐసి ద్వారా ఉచతంగా గుండె శస్త్ర చికిత్స నిర్వహించబడ్డాయని సుమారు 40 మంది అంగవైకల్యంతో ఉన్న చిన్నారులకు ఉచితంగా డిఈఐసి ద్వారా వీల్ చైర్స్ అందించబడ్డాయని తెలిపారు. బాలల దినోత్సవ వారోత్సవాల సందర్భంగా డిఈఐసిలో చిన్నారుల తల్లితండ్రులకు వారి ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించటం ముఖ్యమని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా చిన్నారులకు ఆటల పోటీలు నిర్వహించి గెలిచిన వారిని అభినందిస్తూ ప్రోత్సాహక బహుమతులు అందచేశారు. డా.ఎన్.వి.సమత, జిల్లా కో-ఆర్డినేటర్, ఆర్‌బిఎస్‌కె విశాఖపట్నం వారు పాల్గొన్నారు.

## కంటి ఆరోగ్యంపై విద్యార్థులకు ప్రత్యేక కళా పోటీలు



పీఎం పాలెం, నవంబర్ 18, ప్రభాతవార్త

పాఠశాల విద్యార్థులకు కంటి ఆరోగ్యంపై అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో శంకర్ ఫౌండేషన్ నేత్ర వైద్యశాల, మద్దిలపాలెం బ్రాంచ్ ఆధ్వర్యంలో శనివారం వివిధ పాఠశాలల విద్యార్థులకు కళాపోటీలు నిర్వహించారు. రంగులు వేయడానికి కళ్ళజోడుతో పాటు వచ్చే డమ్మీ ఫ్రేమ్ లెన్స్‌ను విద్యార్థులకు అందించారు. ఆ డమ్మీ ఫ్రేమ్ లెన్స్‌పై విద్యార్థులు వివిధరకాల కళలను ప్రదర్శించారు. మద్దిలపాలెం బ్రాంచ్ శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రి ఇన్చార్జ్ ఉషా ఆత్మకూరి ఆధ్వర్యంలో ఈ కళా పోటీలు నిర్వహించారు. విద్యార్థులు తమ వినూత్న ఉత్సాహంతో చురుకుగా పాల్గొని కొన్ని ఆసక్తికరమైన కళాకృతులను చేశారు. శంకర్ ఫౌండేషన్ను చెందిన డా.రేష్మి రథ్, డా.ఉష మోహన్, డా. నళిని మాట్లాడుతూ ఆధునిక విద్యార్థులు తమ దైనందిన జీవితంలో కంప్యూటరైజ్డ్ దృష్టి సారించినందున వారి కళ్ళు, కంటి ఆరోగ్యాన్ని ఎలా కాపాడుకోవాలో కొన్ని ముఖ్యమైన సూచనలు విద్యార్థులకు వివరించారు. విద్యార్థుల కళాకృతులను న్యాయనిర్ణేతలుగా డాక్టర్ దిల్లాన్ వ్యవహరించారు. విద్యార్థులకు కంటి ఆరోగ్యం, కళలపై క్విజ్ పోటీలు నిర్వహించారు. పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు డాక్టర్లు, న్యాయనిర్ణేత బహుమతులు, సర్టిఫికెట్లు అందజేశారు.


## జిల్లాలో ముమ్మరంగా వికసిత్ భారత్ సంకల్ప్ యాత్ర



పాడేరు, నవంబర్18, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లాలో ప్రారంభమైన వికసిత్ భారత్ సంకల్ప యాత్రకు విశేష ఆదరణ లభిస్తోంది. వివిధ ప్రభుత్వ పథకాలను ప్రజల వద్దకు చేర్చి వారిని పథకాలపై అవగాహన కల్పిస్తున్నారు. జిల్లాలోని పాడేరు, అరకు, రంపచోడవరం మండలాల్లో ముమ్మరంగా వివిధ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించడానికి అధికారులు పలు కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. పాడేరు మండలంలో నోడల్ అధికారి, ఎంపిడిఓ కె.సాయి నవీన్ ఆధ్వర్యంలో శనివారం విస్తృతంగా పలు కార్యక్రమాలు నిర్వహించారు. ఇంద్రపల్లి, బొడిమేలలో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర క్రింద ఏర్పాటుచేసిన ప్రచారం రథంలో కేంద్ర ఆరోగ్య శాఖకు చెందిన ప్రతినిధులు ప్రజలకు వివిధ వ్యాధులమీద అవగాహన కల్పించారు. జిల్లా వైద్యారోగ్య శాఖాధికారి జమాల్ పాషా ముఖ్యఅతిథిగా పాల్గొని వివిధ వ్యాధులపై ప్రజలను అప్రమత్తం చేశారు. ఈ సందర్భంగా స్థానిక ఆశా వర్కర్లు, ఆరోగ్యశాఖ సిబ్బంది అవగాహన ర్యాలీ నిర్వహించారు. అలాగే మొలికల్లు గ్రామంలో రైతులకు డ్రోన్ వినియోగంపై అవగాహన కల్పించి, వాటి వినియోగంతో కలిగే ప్రయోజనాలను వివరించారు. ఈ కార్యక్రమంలో డిటిఓ డాక్టర్ టి.విశ్వేశ్వరరావు, ఎస్ఓ డాక్టర్ క్రాంతి, కేంద్ర ఆరోగ్య శాఖ ప్రతినిధులు డాక్టర్ అనీల్ పాల్గొన్నారు. అరకులోవేలీ మండలంలో నోడల్ అధికారి, ఎంపిడిఓ సిహెచ్ వెంకటేశ్ ఆధ్వర్యంలో శనివారం వికసిత్ భారత్ సంకల్ప యాత్ర వేదవ్యాస్‌లో పలు కార్యక్రమాలు ఏర్పాటు చేసి ప్రజలకు ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించారు. మండలంలో కొత్తభల్లుగూడలో సచివాలయం సిబ్బంది, గ్రామ పంచాయతీ సిబ్బంది, స్థానిక పాఠశాల విద్యార్థులు, సిబ్బంది ప్రభుత్వ పథకాలపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. పలు గ్రామాల్లో డ్రోన్ ప్రదర్శనలు నిర్వహించి రైతులకు అవగాహన కల్పించారు. స్పెషల్ కె.రాధిక, పిహెచ్‌సి వైద్యాధికారి కిరణ్మణి, ఎపిఎం అప్పయమ్మ, పంచాయతీ సెక్రటరీ బి.విజయకుమార్, సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. రంపచోడవరం మండలంలో నోడల్ అధికారి, ఎంపిడిఓ బి.హరికృష్ణ ఆధ్వర్యంలో వికసిత్ భారత్ సంకల్ప యాత్రలో భాగంగా వివిధ ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. జగరం పల్లె, ఫోక్సు పేట, బీరంపల్లి, పూట్ల గ్రామాల్లో ప్రజలకు ఆరోగ్య విషయాలపై, రైతులకు డ్రోన్ ద్వారా వ్యవసాయ విధానాలపై అవగాహన కల్పించారు. ప్రభుత్వ పథకాల లబ్ధిదారులకు గుర్తింపు కార్డులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ బి.హరికృష్ణ, ఈవో పిఆర్ డి.శాంతి మిల్లన్, ఐటిడిఎ పిఒఓ డాక్టర్ మధన్, కెవికె సైంటిస్టు డాక్టర్ లలిత, వైద్యాధికారులు డా.కవిన్, సుజాతా, నాబార్డు ఎడిఎం నాయుడు, గ్రామ సర్పంచులు, సచివాలయ, వైద్యారోగ్యశాఖ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## డిసెంబర్ 15 నుంచి ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలు



యలమంచిలి, నవంబర్ 18, ప్రభాతవార్త

ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీల నిర్వహణ నిమిత్తం మండలంలోని ఎంపిక చేయబడిన వాలంటీర్లకు వ్యాయామ ఉపాధ్యాయులచే శిక్షణ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం నిర్వహించారు. డిసెంబర్ 15 నుండి జనవరి 26 వరకు రాష్ట్ర వ్యాప్తంగా 5 క్రీడ అంశాలలో 15 యేళ్ళ పైబడి, 25సం.లు లోబడి ఉన్న యువతీ యువకులు సచివాలయ నుండి పోటీలలో పాల్గొన్న వచ్చునని శిక్షణ కార్యక్రమానికి ఎంపీడీవో బి.బి గోవిందం ప్రారంభించారు. ఈ క్రీడా పోటీల నిర్వాహకులు స్పెషల్ ఆఫీసర్ చాముండేశ్వర్ నాథ్, ఎంపీడీవో అప్పలనాయుడు, ఎంఈఓ అరుణ్ కుమార్ వ్యాయామ ఉపాధ్యాయులు వెంకట్రావు షఫీర్ అప్పలరాజు మూర్తి ఇందిరా పాల్గొన్నారు.

## ఐటిడిఏ కార్యాలయంలో బిర్సాముండా విగ్రహం ఆవిష్కరించిన పిఓ



పాడేరు,నవంబర్18,ప్రభాతవార్త

పాడేరు సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ కార్యాలయం ఆవరణలో భగవాన్ బిర్సాముండా విగ్రహాన్ని ఐటిడిఏ పిఓ వి.అభిషేక్ శనివారం ఆవిష్కరించారు. అనంతరం స్వాతంత్ర్య సమరయోధులు బిర్సాముండా, మన్యం వీరులు అల్లూరి సీతారామ రాజు, గాంమల్లుదొర, గాం గంటందొర, కొమరం భీం పేర్ల మీదగా ఐదు మొక్కలను నాటారు. ఈ సందర్భంగా పీఓ మాట్లాడుతూ గిరిజన పోరాటయోధులను నిరంతరం గుర్తు చేసుకునే విధంగా వారి పేర్లమీదగా మొక్కలు నాటుతున్నామని చెప్పారు. ప్రతీ ఒక్కరూ స్వాతంత్ర్య సమరయోధుల జీవితాలను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. అనంతరం జన జాతీయ గౌరవ దివస్ 2023, దీక్షిత్ భారత్ సంకల్పయాత్రపై తయారుచేసిన కీ చైన్లను పంపిణీ చేశారు.

### లబ్ధిదారులకు గ్యాస్ కనెక్షన్లు పంపిణీ...

ప్రధాన మంత్రి ఉజ్వలయోజన పథకం కింద ఐదుగురు లబ్ధిదారులకు ఉచితంగా ఎల్ పిజి గ్యాస్ కనెక్షన్లను పంపిణీ చేసారు. గ్యాస్ కనెక్షన్లను సక్రమంగా వినియోగించు కోవాలని సూచించారు. చేస్తామన్నారు. దరఖాస్తు చేసిన లబ్ధిదారులకు ఉచితంగా గ్యాస్ కనెక్షన్లను పంపిణీ చేశారు. ఐటిడి ఏ సహాయ ప్రాజెక్టు అధికారులు వి.ఎస్.ప్రభాకరరావు, ఎం.వేంకటేశ్వరరావు, ఐటిడిఏ పరిపాలనాధికారి కుమార్, గిరిజన సంక్షేమ శాఖ డి.ఇ.ఇ ఎం.హేమలత, ఎఎఓ శ్రీనివాస అనుదీప్, పద్మాపురం గార్డెన్ మేనేజర్ బొంజుబాబు, పిఎంయు ప్రోగాం అధికారి రాంగోపాల్, ఐటిడిఏ సిబ్బంది పాల్గొన్నారు.

## జెవిడి పథకాలకు జాయింట్ ఎకౌంట్ ఉత్తర్వులు రద్దు చేయాలి

పాడేరు,నవంబర్18,ప్రభాతవార్త

విద్యాదీవెన, వసతి దీవెన పథకాలకు తల్లి ఖాతాతో విద్యార్థికి కూడా ఉమ్మడిగా బ్యాంక్ అకౌంట్ ఉండాలని రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులను ఎస్ఎఫ్ఐ అల్లూరి జిల్లా కమిటీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందన్నారు. వెంటనే ఉత్తర్వులను రద్దు చేయాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేసింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పి.జీవన్ కృష్ణ, పి.చిన్నారావు మాట్లాడుతూ విద్యాదీవెన, వసతి దీవెన పథకాలు ప్రారంభం నుండి తల్లి ఖాతాలో నిధులు జమ చేస్తున్నారని అన్నారు. ఇప్పుడు కొత్తగా విద్యార్థిని కూడా చేర్చి జాయింట్ అకౌంట్ చేయడం వలన కొత్తగా వచ్చే ప్రయోజనం ఏమటని ప్రశ్నించారు. ఇప్పటికే ప్రభుత్వం విద్యాదీవెన పథకంలో నాలుగు దఫాలలో చివరి దఫా గత రెండు సంవత్సరాలు అమలు చేయలదన్నారు. వసతి దీవెన 20 వేలు ఇస్తామని హామీ ఇచ్చి 10 వేలు మాత్రమే ఇస్తున్నారు. దీని వలన రాష్ట్ర ప్రభుత్వం దాదాపు 1600 కోట్ల రూ.మిగల్చుకుందని అన్నారు. ఇవన్నీ చూస్తుంటే కొత్తగా పెట్టిన నిభంధన కూడా పథకాల్లో కోతలు విధించేందుకే అని స్పష్టంగా అర్థం అవుతుందని అన్నారు. పథకాలు అమలు చేయడంలో చిత్తసిద్ధు లేకుండా కోతలు విధించి నిధులు మిగిల్చుకునే కార్యక్రమం చేయడం సిగ్గుచేటన్నారు. కొత్తగా నిబంధన వలన ప్రయోజనం లేకపోగా అనేక నష్టం జరుగుతుందని అన్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం జాయింట్ అకౌంట్ నిబంధనను రద్దు చేయాలని, పెండిరగ్‌లో ఉన్న 1600 కోట్ల బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

## సిఐటియు ఆధ్వర్యంలో సమస్యల పరిష్కారానికి అంగన్వాడీల ధర్నా



వి.ఆర్.పురం, నవంబర్ 18, ప్రభాతవార్త

అపరిష్కృతంగా నెలకొని ఉన్న తమ సమస్యల పరిష్కార సాధన కోసం సిఐటియు ఆధ్వర్యంలో అంగన్వాడీలు శనివారం మండల కేంద్రంలో ర్యాలి నిర్వహించారు. రేఖపల్లి జంక్షన్ నుండి అంగన్ వాడీ కార్యకర్తలు, వర్కర్లు ఎర్ర జండాను చేతబూని తహశీల్దార్ కార్యాలయం వరకు ర్యాలి నిర్వహించారు. తహశీల్దార్ కార్యాలయం వద్ద సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ, పెద్ద ఎత్తున నినాదాలు చేసి నిరసన తెలిపారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహశీల్దార్ శ్రీధర్‌కు సమర్పించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి సిఐటియు జిల్లా నాయకులు పూనెం సత్యనారాయణ మాట్లాడారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం అంగన్వాడీలకు పదోన్నతులు కల్పించాలని, మినీ సెంటర్ల ను మెయిన్ సెంటర్లుగా మార్చాలని, అంగన్ వాడీ కార్యకర్తలకు చెల్లించే వేతనం మినీ వర్కర్లకు చెల్లించాలన్నారు. అలాగే అంగన్ వాడీల రిటైర్మెంట్ బెనిఫిట్స్ పెంచాలని, హెల్పర్ల ప్రమోషన్‌లో నిబంధనలు రూపొందించి, రాజకీయ జోక్యం అరికట్టాలన్నారు. వైఎస్ఆర్ పోషణ మెనుచార్జీలు పెంచాలని, పెండింగ్‌లో ఉన్న అంగన్ వాడీ సెంటర్ల అద్దెలు 2017 బిల్లులు, ఇతర బకాయిలన్నీ చెల్లించాలన్నారు. లబ్ధిదారులకు నాణ్యమైన సరుకులు ఇచ్చి ఎఫ్ఆర్ఎస్‌ను రద్దు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్ వాడి వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు మండల కార్యదర్శి ముసురు రాజేశ్వరి, మండల అధ్యక్షులు గంగమ్మ, జిల్లా సహాయక సభ్యులు సున్నం నాగమ్మ, అంగన్ వాడి కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాసా కిట్లు పంపిణీ



యలమంచిలి, నవంబర్ 18, ప్రభాతవార్త

యలమంచిలి పట్టణంలో శ్రీ చైతన్య పాఠశాలలో నాసా ప్రాజెక్ట్‌లో భాగంగా యలమంచిలి మండల ఎంఈఓ అరుణ్‌కుమార్ చేతుల మీదుగా 16 మంది విద్యార్థులకు నాసా కిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ అరుణ్ కుమార్ మాట్లాడుతూ ప్రస్తుత ప్రపంచంలో స్థల భావన సమస్య అధికంగా ఉన్న తరుణంలో అంతరిక్షంలో మానవుడు నివసించడానికి అవసరమైన ఏర్పాట్లు గురించి విద్యార్థులు ఎవిన్య,అమీన్ పురి కోలనీ అనే ప్రాజెక్టులను తయారు చేయడం అభినందనీయమని అన్నారు. దీనికి విద్యార్థులకు అకుంఠితమైన శ్రమ, పట్టుదల, నమ్మకం ఉండాలని దానికి తల్లిదండ్రులు కూడా ప్రోత్సహించాలని తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యాన్ని అభినందించారు. ఈ కార్యక్రమానికి విశాఖ జోన్ ఏ.జీ.ఎం ఎంవి సురేష్, ఆర్ఐ రమణ ఎ.సి.ఒ వెంకటరమణ, ప్రిన్సిపల్ హృషికేశ్ దాస్, డీన్ దత్తు, ఏవో ప్రకాష్, అసిస్టెంట్ డీన్ శ్రీనివాసరావు, నాసా ఇంచార్జ్ మహేష్, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకం ద్వారా లబ్ధి



మునగపాక, నవంబర్ 18, ప్రభాతవార్త

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి గ్రామసభ సర్పంచ్ దొడ్డి మంగవేణి కోటేశ్వరరావు అధ్యక్షతన తోటాడ సచివాలయంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా పనుల గుర్తింపు, ప్రణాళిక ప్రక్రియ తదితర అంశాలపై చర్చించారు. అనంతరం మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న వారు ఆర్థికంగా నిలద్రొక్కుకోవడానికి అవకాశం కలిగిందన్నారు. పంచాయతీ పరిధిలో అనేక పనులను చేపట్టి ఆదర్శంగా నిలిచామన్నారు.జిల్లా నీటి యాజమాన్య సంస్థ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎంపీటీసీ కాండ్రేగుల వెంకట లక్ష్మీ, పంచాయితీ సెక్రటరీ కాండ్రేగుల లక్ష్మీ నారాయణ, ఎన్ఆర్జీఎస్ ఏపీవో ఎరకయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ కె.నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## 20న అచ్యుతాపురంలో జరిగే సామాజిక సాధికారత యాత్రను విజయవంతం చేయండి

### అనకాపల్లి జిల్లా వైఎస్సార్సీపీ అధ్యక్షులు బొడ్డేడ ప్రసాద్



మునగపాక,నవంబర్ 18, ప్రభాతవార్త

వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సామాజిక సాధికార యాత్రను విజయవంతం చేయాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్, అనకాపల్లి జిల్లా వైసీపీ అధ్యక్షులు ప్రసాద్ కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అచ్చుతాపురంలో బస్సుయాత్ర బహిరంగ సభ సోమవారం మధ్యాహ్నం 3గం.కు ప్రారంభమవుతుందన్నారు. స్థానిక ఎమ్మెల్యే యు.వి.రమణ మూర్తిరాజు (కన్నబాబురాజు) ఆధ్వర్యంలో భారీ ఏర్పాట్లు జరుగుతున్నాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉత్తరాంధ్ర జిల్లాల సమన్వయకర్త వై.వి సుబ్బారెడ్డి, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, పంచాయితీరాజ్ శాఖ మంత్రి బూడి ముత్యాల నాయుడు, ఐటీ శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్, పార్లమెంటు సభ్యురాలు భీశెట్టి సత్యవతి, చోడవరం నియోజక వర్గ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ, పాయకరావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు గొల్ల బాబురావు, నర్సీపట్నం నియోజకవర్గం శాసనసభ్యులు పెట్ల ఉమా శంకర్ గణేష్, పెందుర్తి నియోజక వర్గ శాసనసభ్యులు అదీప్ రాజు, నియోజకవర్గాల పరిశీలకులు పాల్గొంటారాని తెలిపారు. వైఎస్ఆర్సిపి నాయకులు, అభిమానులు, కార్యకర్తలు, ప్రజలను పెద్ద ఎత్తున హాజరయ్యేలా కృషి చేయాలని కోరారు.

## తెల్లవారే ప్రజలతో మమేకమవుతున్న ధర్మశ్రీ

### సమస్యలపై స్పందిస్తున్న వైనం



చోడవరం, నవంబర్ 18, ప్రభాతవార్త

చోడవరం శాసనసభ్యులు ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ గత కొద్ది రోజుల నుంచి తెల్లవారుజామునే నడక పర్యటనలు చేస్తూ ప్రజలతో రోజుకి 8 కిలోమీటర్లు నటక సాగించి మార్గమధ్యంలో నెలకొన్న సమస్యలు తెలుసుకొని ప్రజలతో ముచ్చటించి వాటి పరిష్కారానికి చర్యలు దానిలో భాగంగా శనివారం ఉదయం చోడవరం మండలం నరసయ్య పేట గ్రామంలో పర్యటించారు. అనంతరం అక్కడ స్థానికంగా ఉన్న ప్రజలతో మాట్లాడుతూ తాగునీటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం చేస్తున్న విధివిధానాల గురించి వివరించారు. ఈ నరసయ్యపేట గ్రామానికి ప్రతి ఇంటికి కుళాయి పథకం ద్వారా నిధులు కేటాయించి కుళాయిలు ఏర్పాటు చేశామని తెలిపారు. అలాగే ప్రభుత్వం ఇలాంటివి మరెన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నామని తెలిపారు. ఎప్పుడైనా పరవాలేదు మీకు ఏ సమస్య ఉన్నా నేనున్నానని అక్కడ ఉన్న స్థానిక ప్రజలకు భరోసా ఇచ్చారు. మేము అధికారంలోకి వచ్చాక గడప గడపకు మన ప్రభుత్వం ద్వారా మీ ప్రతి ఇంటికి వచ్చి మీ సమస్యలు తెలుసుకున్నాను. అలాగే అవి పరిష్కారం కూడా చేశానని తెలిపారు. ఇంకా ఏమైనా ఉంటే అవి కూడా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.

## ఘనంగా జగద్గురుపీఠం వ్యవస్థాపక దినోత్సవం



మాధవధార, నవంబరు 18, ప్రభాతవార్త

నవయుగంలో శాంతియుతమైన జీవనాన్ని సాగిస్తూ, నిరాడంబరంగా, నిస్వార్థంగా సమాజానికి సేవ చేయడమే ది వరల్డ్ టీచర్ ట్రస్ట్ (జగద్గురు పీఠం) పరమావధి అని ఆ సంస్థ జాతీయ అధ్యక్షులు డా.కె.ఎస్.శాస్త్రి అన్నారు. శనివారం తాటిచెట్లపాలెంలో గల మాస్టర్ ఇ.కె సంస్కృతి సదన్‌లో నిర్వహించిన ట్రస్ట్ వ్యవస్థాపక దినోత్సవ సభకు ఆయన అధ్యక్షత వహించారు. 1971వ సం.లో నవంబరు 18న విశాఖపట్నం మూల కేంద్రంగా మాస్టర్ ఎక్కిరాల కృష్ణమాచార్య స్థాపించారని, అక్కయ్యపాలెంలో మాస్టర్ హోమియో వైద్యాలయంలో గత నలభై సం.లుగా పలుసేవా కార్యక్రమాలను తాము అందిస్తున్నామన్నారు. సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న బెంగుళూరు ట్రస్ట్ ప్రాంతీయ గణపతి రామప్రసాద్ జోషి మాట్లాడుతూ మాస్టర్ ఇ.కె ప్రబోధించిన ఆజన్మ దీక్షగా సేవ, సమన్వయాత్మక యోగ జీవనానికి తాను ప్రచోదనం చెందానని చెప్పారు. మాస్టర్ పార్వతీకుమార్ అడుగుజాడలలో బెంగుళూరులో తపోవనం, మైసూర్‌లో ఆనంద వనం అనే పేరిట యోగ బృందాలను నిర్వహిస్తున్నామని జోషి పేర్కొన్నారు. ట్రస్ట్ డైరెక్టర్ చింతలపాటి సత్యదేవ్ మాట్లాడుతూ సామాన్యప్రజలకు అందుబాటులో ఉండి వారికి ఉచితంగా సేవల నందించాలనే మాస్టర్ ఇ.కె సూత్రానికి ప్రత్యక్ష నిదర్శనమే మాస్టర్ ఇ.కె సంస్కృతి సదన్ అని అభివర్ణించారు. పార్వతీకిమార్ ఆధ్వర్యంలో 33 దేశాలలో ఆధ్యాత్మక, సేవా కార్యక్రమాలతో ట్రస్ట్ విస్తరించిందని చెప్పారు. ట్రస్ట్ కార్యదర్శి బి.ఆర్.కె.రాజు మాట్లాడుతూ మాస్టర్ ఇ.కె సంస్కృతి సదన్‌లో త్వరలో ఉచితంగా కంప్యూటర్, బ్యూటిఫికేషన్ కోర్సులను ప్రారంభిస్తున్నామన్నారు. మాస్టర్ ఇ.కె రచించిన విష్ణుసూక్తం అనే వ్యాఖ్యాన పుస్తకాన్ని ఈ సభలో అతిధులు ఆవిష్కరించారు. వృత్తి విద్యలలో శిక్షణ పొందిన 30 మంది మహిళలకు సర్టిఫికేట్లను, 18మంది మహిళలకు కుట్టు మిషన్లను డా.కె.ఎస్.శాస్త్రి అందించారు. 20 మంది బాలవికాస్ చిన్నారులకు సదన్ నిర్వాహకులు దాట్ల రాధ, బి.ఉషారాణి దుస్తులను బహూకరించారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ డి.వి.భాస్కరరావు, ఎన్.ఎస్.ఎస్. రాము, ఆంధ్ర విశ్వవిద్యాలయం హోమియో వైద్యులు డా.జి.ఎ.రామేశ్వర్, డా.బి.వంశీకృష్ణ కూడా ప్రసంగించారు. ట్రస్ట్ బృంద సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. మాస్టర్ ఇ.కె నీరాజనంతో కార్యక్రమం ముగిసింది.

## గ్రంథాలయ ఆవశ్యకతపై చర్చ



మాడుగుల, నవంబర్ 18, ప్రభాతవార్త

జాతీయ గ్రంథాలయ 56వ వారోత్సవాలు సందర్భంగా ఐదవ రోజు శనివారం మాడుగుల గ్రంథాలయంలో గ్రంథాలయ అధికారి వై వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో గ్రంథాలయం విద్యార్థులుకు, నిరుద్యోగులకు, ఏవిధంగా ఉపయోగ పడుతున్నది, గ్రంథాలయ ఆవశ్యకత అనే అంశంపై చర్చ కార్యక్రమం నిర్వహించారు. పలువురు వక్తలు ఈ సందర్భంగా విద్యార్థులకు గ్రంథాలయల ఉపయోగం ఆవశ్యకత గురించి తెలిపారు. అనంతరం అన్ని స్కూల్స్ విద్యార్థులకు దేశ భక్తి పాటలు పోటిలు నిర్వహించడమైనది. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆడుదాం ఆంధ్ర వాలంటీర్లకు శిక్షణ సద్వినియోగపరుచుకోండి



చోడవరం, నవంబర్ 18, ప్రభాతవార్త

చోడవరం డిగ్రీ కళాశాలలో శనివారం జరిగిన ఆడుదాం ఆంధ్ర వాలంటీర్ల శిక్షణ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ చోడవరం శాసనసభ్యులు శ్రీకరణం ధర్మశ్రీ ముఖ్య అతిథిగా పాల్గొని శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశం మొత్తంలో ఆంధ్రప్రదేశ్‌లోనే ఇలా స్పోర్ట్స్ క్యాంప్టింగ్స్ పెడుతున్నారన్నారు. ఈ శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగపరుచుకోవాలని వాలంటీర్లకు ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ ఆటల పోటీలలో మండల స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు నిర్వహిస్తారని, ఫైనల్ వైజాగ్‌లో అవుతుంది. ఫైనల్‌కు ముఖ్య అతిథులుగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి హాజరవుతారన్నారు. ఆటలు ఆడటం వలన ఆరోగ్యానికి వాళ్ల జీవన అభివృద్ధికి దోహదం పడుతుందని శాసనసభ్యులు తెలియజేశారు. క్రీడలు ఒక స్ఫూర్తితో ఆడాలని గెలుపు వాటన్ని ముఖ్యం కాదని, ఆడిన ఆటలో మనం ఎంతవరకు ప్రతిభ కనబరిచామన్నదే ముఖ్యమని క్రీడాకారులకు అది అవసరమని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎండిఓ శ్యాంసుందర్ ఈవో ఆర్‌డి చైతన్య, కళాశాల ప్రిన్సిపల్ అధ్యాపకులు పాల్గొన్నారు.


## షుగర్ ఫ్యాక్టరీకి గ్రాంట్ మంజూరుపై ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం



చోడవరం, నవంబర్ 18, ప్రభాతవార్త

గతంలో ఎన్నడూ లేని విధంగా గోవాడ షుగర్ ఫ్యాక్టరీకి రాష్ట్ర ప్రభుత్వం గ్రాంట్ రూపంలో నిధులు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేయడం పట్ల గోవాటి షుగర్స్ చెరుకు సభ్య రైతులు,ఫ్యాక్టరీ ఉద్యోగులు హర్షం వ్యక్తం చేస్తూ శనివారం గోవాడ ఫ్యాక్టరీ గేటు వద్ద పాలాభిషేకం నిర్వహించారు. 12 కోట్ల 30 లక్షల రూపాయలు ముఖ్యమంత్రి మంజూరు చేయడంలో కీలకపాత్ర పోషించిన ఉత్తరాంధ్ర ఇన్‌చార్జి వైవి సుబ్బారెడ్డి, స్థానిక ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీలకు వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ నిధులు విడుదలతో చెరుకు రైతులకు పెండింగ్ బకాయిలు అందజేయడంతో పాటు, సిబ్బంది జీతభత్యాలు కూడా లభ్యం కాగలవన్నారు. గడచిన 2022-2023 సీజనులో ఫ్యాక్టరీకి చెరకు సప్లై చేసిన రైతులకు చెల్లించాల్సిన పేమెంట్ బకాయిలు క్రింద రూ.7.11 కోట్ల రూపాయలు, చెరకు రవాణా చార్జీల క్రింద రూ.2.19 కోట్లు, కార్మికుల జీతాలు బకాయిలు, రిటైర్ అయినా కార్మికుల గ్రాడ్యుటీ బకాయిల నిమిత్తం రూ.3.00 కోట్లు వెరసి రూ.12.30 కోట్ల రూపాయలు గ్రాంటు గా మంజూరు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం తేదీ 16-11-2023న జిఓ ఆర్‌టి నెంబర్.189 క్రింద మంజూరు చేసింది.దీంతో ఈ నిధులు విడుదల చేయడం కోసం ముఖ్యమంత్రి ని ఒప్పించడంలో విశేష కృషి చేసిన ఉత్తరాంధ్ర సమన్వయ కర్త వైవి సుబ్బారెడ్డికి, ఉప ముఖ్యమంత్రి ముత్యాల నాయుడు, పరిశ్రమల శాఖ మంత్రి అమర్నాథ్ సమన్వయంతో విశేషంగా కృషి చేసిన స్థానిక శాసన సభ్యులు, ప్రభుత్వ విప్ ధర్మశ్రీకి కార్మికులు రైతుల అందరి తరఫున హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రైతు ప్రతినిధులు ఏడువాక సత్యారావు, బొద్దేద సూర్యనారాయణ, సేనాపతి సత్యారావు, యర్రా అప్పారావు, కార్లి నాయుడు, దాడి ముత్యాల నాయుడు, సూరి శెట్టి గోవింద్, లక్కవరం శ్రీను, దాడి పవన్ కుమార్(డైరీ డైరెక్టర్) సుగర్ ఫ్యాక్టరీ అధికారులు. శ్రీనివాస రాజు, రవి, పప్పల మురళి, వర్మ కార్మిక నాయకులు కేవీపీ భాస్కరరావు, వై.నారాయణ రావు, తలారి సత్యనారాయన, రాపేటి జగన్నాథ రావు, త్రినాథ్, బండి శ్రీను, రామకృష్ణ రాజు తదితరులు పాల్గొన్నారు. ముఖ్యంగా ఫ్యాక్టరీ చరిత్రలో మొట్టమొదటి సారిగా కార్మికులకు మూడు కోట్ల రూపాయిలు గ్రాంట్‌గా మంజూరు చేసినందుకు జగన్ మోహన్ రెడ్డికి, సుబ్బారెడ్డికి, ముత్యాల నాయుడుకి, అమర్‌నాథ్‌కి, ధర్మశ్రీకి, ఉన్నతాధికారులకు యూనియన్ ప్రధాన కార్యదర్శి కేవీపీ భాస్కరరావు ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు.

## ప్రతి రేషన్ బండిపై ప్రధాని మోదీ ఫోటో ఉండాలని తహశీల్దార్‌కు వినతి




నక్కపల్లి, నవంబర్ 18, ప్రభాతవార్త

ప్రతి రేషన్ బండిపై భారత ప్రధాని మోదీ చిత్రపటం ఉండేటట్లు చూడాలని బిజెపి బిజెవైఎం నాయకులు తహశీల్దార్ అంబేద్కర్‌కు వినతి పత్రం అందజేశారు. శనివారం బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు పోలినాటి నానాజీ ఆధ్వర్యంలో సీనియర్ బిజెపి నాయకులు కొలనాటి అప్పారావు, మండల యువమోర్చా అధ్యక్షులు పక్కుర్తి అప్పలరాజు, బిజెపి సీనియర్ నాయకులు నాగన్న బోయిన సూరిబాబులు వినతిపత్రం అందజేశారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షులు దగ్గుపాటి పురందేశ్వరి, బిజేవైఎంసి రాష్ట్ర అధ్యక్షులు వంశీల ఆదేశాల మేరకు రేషన్ సరుకులను ఉచితంగా కేంద్ర ప్రభుత్వం అందజేస్తుంటే అటువంటిది రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేసే సరుకులు బండిపై మోడీ ఫోటో పెట్టకపోవడం దారుణమని తక్షణమే దీనిపై ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని తహశీల్దారును కోరారు. పరిశీలించి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.

## చోడవరంలో గుంతల ఆంధ్రప్రదేశ్‌కు దారేది

### అధ్వానంగా ఉన్న రోడ్లపై టిడిపి జనసేన పోరుబాట



చోడవరం, నవంబర్ 18, ప్రభాతవార్త

టిడిపి జనసేన గుమ్మడి పోరాటంలో భాగంగా ఆయా పార్టీలు ఇచ్చిన పిలుపుమేరకు శనివారం చోడవరంలో గుంతల ఆంధ్ర ప్రదేశ్‌కు దారేది అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే ఏఎస్ఎన్ ఎస్ రాజు, తెలుగు దేశం నియోజకవర్గ ఇన్చార్జి భత్తుల తాతయ్య బాబు, జనసేన ఇంచార్జ్ పివిఎస్ ఎన్ రాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో భాగంగా చోడవరం డిగ్రీ కళాశాల నుంచి నరసయ్యపేట వరకు ర్యాలీ నిర్వహించి నిరసన తెలిపారు. వారు మాట్లాడుతూ చోడవరం నియోజవర్గంలో రోడ్ల పరిస్థితి అధ్వానంగా ఉందని మండిపడ్డారు. ప్రధాన కేంద్రమైన చోడవరంలో కూడా అదే పరిస్థితి నెలకొందని రాష్ట్రవ్యాప్తంగా రహదారులు అధ్వానంగా ఉండడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవు తున్నారని మండిపడ్డారు. నేపథ్యంలో వాహనదారులు కూడా ఆందోళనకు గురవుతున్నారని పాలకులు పట్టించు కోవడంలేదని మండిపడ్డారు. ఇప్పటికైనా సరే రహదారులు మెరుగుపరచాలని వారు కోరుతు న్నారు. తెలుగు యువత రాష్ట్ర ఉపాధ్యక్షులు జి.మల్లునాయుడు, మాజీ ఎంపీపీ పెదబాబు, పెద అచ్చి బాబు, తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షులు బొడ్డేడ నాగ గంగాధర్, తెలుగుదేశం పట్టణ అధ్యక్షులు దేవరపల్లి వెంకట అప్పారావు, జనసేన పట్టణ అధ్యక్షులు రమేష్, మూలి నాయుడు, అల్లం రామప్ప రావు, సిరిపురపు రమేష్ గోకివాడ కోటేశ్వరరావు, శ్రీరామమూర్తి, రవి, పొట్నూరు అప్పలరాజు, బాలి బోయిన దేవుళ్ళు, దొంకిన అప్పలనాయుడు, లక్ష్మణ్, దేవర అప్పలరాజు, మండలాల కార్యకర్తలు పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం
విజయనగరం
వార్త
25 Glorious years

## పట్టణంలో రోడ్లు పరిస్థితి... బాగుచేయాలని నిరసన



బొబ్బిలి, నవంబర్ 18, ప్రభాతవార్త

తెలుగుదేశం, జనసేన పార్టీల ఉమ్మడి కార్యాచరణలో బాగంగా రోడ్ల దుస్థితి పై నిరసన తెలియజేసారు. శనివారం బొబ్బిలి తెలుగుధేశంపార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జీ ఆర్‌విఎస్‌కెకె రంగారావు,(బేబినాయన) జనసేన పార్టీ గిరడ అప్పలస్వామి ఆద్వర్యంలో తెలుగు దేశంపార్టీ పట్టణ అద్యక్షుడు రాంబర్కి శరత్, అల్లుకిశోర్ జనసేన పార్టీతరుపున వీరమహిళలు పాల్గొన్నారు. పూల్ బాగ్ రోడ్లు హివీవెహికల్స్ వెల్లడంతో రోడ్డు పూర్తిగా గుంతల అయ్యి ఇక్కడ నివాసాలకు దుమ్మి దూళి వచ్చి ఆరోగ్యాలు పాడు అవుచున్నాయిని వర్షం వస్తే ఈరోడ్డు పూర్తి మునిగిపోతాయని, వాహాన దారులకు తీవ్ర అసౌకర్యాలు కలుగుతున్నాయని అన్నారు. మున్సిపల్ అధికార్లు ప్రజా ప్రతినిధులు పట్టించి కొవాలని అన్నారు.

## అయ్యప్ప పడిపూజకు విశేష స్పందన

బలిజిపేట, నవంబర్ 18, ప్రభాతవార్త



మండలంలో మిరి_వలస గ్రామంలో జనసేన పార్టీరాష్ట్ర కార్యనిర్వాహన కార్యదర్శి బాబు పాలూరి అయ్యప్ప పడిపూజలు నిర్వహించారు. ఈకార్యక్రమంకు బొబ్బిలి నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ ఇన్‌చార్జి ఆర్‌విఎస్‌కెకె రంగారావు(బేబినాయన) గజపతినగరం జనసేన ఇన్‌చార్జ్ పడాల అరుణ కుమారి , బలిజిపేట, బర్లి, నారాయణపురం ,అరసాడ ,పక్కి తదితర గ్రామాల నుంచి కాకుండా జన సేనకు చెందిన కొంతమంది యువకులు వచ్చి భక్తి శ్రద్దతో వచ్చి పూజలు అప్పస్వామికి నిర్వహించారు. అయ్యప్పస్వామికి పూజలను చూసిన ఆహుతులను ఆకట్టుకొన్నాయి.

## ఇళ్ల అడ్రస్‌లు మారిపోతున్నాయ్!

విజయనగరం అర్బన్, నవంబర్ 18, ప్రభాతవార్త ప్రతినిధి



కేవలం యాభై మూడు రోజులు జైల్లో ఉన్న చంద్రబాబుని గజ దొంగ అంటే ఏకంగా పదహారు నెలలు జైల్లో ఉన్న వాడిని ఏమనాలి, ఆయన వెనక ఉన్న వాళ్ళని ఇంకేమనాలి అని తెలుగుదేశం పార్టీ నాయకులు ప్రశ్నించారు. అశోక్ గజపతిరాజు, చంద్రబాబు నాయుడి మీద జిల్లా పరిషత్ ఛైర్మన్, వైసీపీ విజయనగరం పార్లమెంటరీ నియోజకవర్గ అధ్యక్షుడు మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) చేసిన కామెంట్స్‌పై టీడీపీ నాయకులు తీవ్రంగా స్పందించారు. ఈమేరకు శనివారం అశోక్ గజపతి రాజు బంగ్లాలో ఏరా ్పటు చేసిన పాత్రికేయుల సమావేశంలో పార్టీ నాయకులు మజ్జి శ్రీనివాసరావుపై ఘాటైన విమర్శలు, ఆరోపణలు చేశారు. ముందుగా పార్టీ విజయనగరం అధ ్యక్షుడు ప్రసాదుల ప్రసాద్ మాట్లాడుతూ చంద్రబాబుపై మోపిన అభియోగాలను, కేసులను ప్రభుత్వం నిరూపించలేకపోయిందని ఆక్షేపించారు. కాబట్టే ఆయన బెయిల్‌పై బయటికొచ్చారన్నారు. అయితే, కేవలం యాభై మూడు రోజులు జైల్లో ఉండి బెయిల్‌పై బయటికొచ్చిన చంద్రబాబుని గజ దొంగ అంటే ఏకంగా పదహారు నెలలు జైల్లో ఉండి మూడు వేలకు పైగా వాయిదాలతో కాలక్షేపం చేస్తున్న జగన్‌ని ఇంకేమనాలని ఆయన ప్రశ్నించారు. భోగాపురం విమానాశ్రయానికి అశోక్ గజపతి రాజు ఏం చేశారని, ఏం చెయ్యగలిగారని ప్రశ్నిస్తున్న వాళ్ళు ఆ విమానాశ్రయానికి కేటాయించిన 2,700 ఎకరాల్లో ఐదు వందల ఎకరాల భూమిని ఏ విభాగంలో ఎందుకు తగ్గించారో చెప్పాలని నిలదీశారు. విజయనగరం నియోజకవర్గ పరిధిలో హై వే రోడ్డు, సంతకాల వంతెన, గాజులరేగ రైల్వే బ్రిడ్జి, బీసీ కాలనీలో ఫుట్ ఓవర్ బ్రిడ్జి, శాశ్వత మంచినీటి పథకాలు, ఆస్పత్రుల అభివృద్ధి అశోక్ గజపతి రాజు చేసింది కాదా, ఇది కనిపించడం లేదా అని మజ్జి శ్రీనివాసరావును ప్రశ్నించారు. రిజర్వేషన్‌లో విజయనగరం జిల్లా పరిషత్‌ని ఎస్సీలకు కేటాయిస్తే బెదిరించి లాక్కుని అడ్డగోలుగా అడ్డదారుల్లో అందలం ఎక్కి పెత్తనం చెలాయిస్తుండడం నిజం కాదా అని ప్రశ్నించారు. టీడీపీ విజయనగరం మండల అధ్యక్షుడు గంటా పోలినాయుడు మాట్లాడుతూ తమ నాయకుడు అశోక్ గజపతి రాజు గత యాభయ్యేళ్ళుగా ఒకే ఊళ్ళో ఒకే ఇంట్లో ఉంటున్నారని, ఆయన గురించి మాట్లాడుతున్న వాళ్ళ ఇళ్ళ అడ్రస్‌లు మారిపోతున్నాయని అపహాస్యం చేశారు. జిల్లా అంతటా కరువు పరిస్థితులు విలయ తాండవం చేస్తుంటే వైసీపీ ప్రజా ప్రతినిధులు, జెడ్పీ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు కాకి లెక్కలతో, కల్లబొల్లి మాటలతో కాలక్షేపం చేస్తూ రైతులను మోసం చేస్తున్నారని ఆరోపించారు. రైతుల గురించి ఊకదంపుడు ఉపన్యాసాలిస్తున్న వైసీపీ ప్రజా ప్రతినిధులు ఇప్పటి వరకూ రైతుల ఖాతాలో భరోసా నిధులు ఎందుకు జమ కాలేదో చెప్పగలరా అని సవాల్ చేశారు. అశోక్ గజపతి రాజుకి సలహాలు ఇవ్వాల్సిన అవసరం లేదని మజ్జి శ్రీనివాసరావుకు సూచించారు. టీడీపీ నగర మాజీ అధ్యక్షుడు కర్రోతు నరసింగరావు మాట్లాడుతూ అశోక్ గజపతి రాజుని విమర్శించే స్థాయి మజ్జి శ్రీనివాసరావుకి లేదని ఎద్దేవా చేశారు. కోడి కత్తి ఉరఫ్ చిన్న శ్రీను గతంలో నీడ నేతగా జిల్లాలో విధ్వంసకర పరిస్థితులు సృష్టించారని ఆరోపించారు. తమ నాయకులు చంద్రబాబు, అశోక్ గజపతి రాజు గురించి మళ్ళీ అనుచిత వ్యాఖ్యలు చేస్తే తగిన శాస్తి చేస్తామని హెచ్చరించారు. పార్టీ నాయకులు కనకల మురళీమోహన్, ముద్దాడ చంద్రశేఖర్, కంది మురళీనాయుడు, కోండ్రు శ్రీనివాసరావు తదితరులు కూడా పాత్రికేయుల సమావేశంలో పాల్గొన్నారు.

## కనీసం రోడ్లయినా వెయ్యలేరా? : టీడీపీ అధ్యక్షుడు కిమిడి నాగార్జున



గరివిడి, నవంబర్ 18, ప్రభాతవార్త

వేల కోట్ల రూపాయలు తెస్తున్న అప్పుల్లో ఓ వెయ్యి లేదా రెండు వేల కోట్ల రూపాయలు వెచ్చించి రోడ్లయినా వెయ్యలేరా అని టీడీపీ విజయనగరం పార్లమెంటరీ నియోజకవర్గ అధ్యక్షుడు కిమిడి నాగార్జున వైసీపీ ప్రభుత్వాన్ని, వైసీపీ ప్రజా ప్రతినిధుల్ని ప్రశ్నించారు. చీపురుపల్లి నియోజకవర్గ పరిధిలోని గరివిడి-గర్భాం మార్గంలో అధ్వాన్న స్థితిలో ఉన్న రహదారుల వద్ద టీడీపీ-జనసేన నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నాగార్జున మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వ తీరు దున్నపోతు మీద వర్షం పడిన చందంగా ఉందని ఎద్దేవా చేశారు. ప్రభుత్వం కనీసం మౌలిక సదుపాయాలు కూడా కల్పించలేని దుస్థితిలో ఉందని, గత నాలుగేళ్ళుగా ఎన్ని పోరాటాలు చేసినా చలనం లేదని విమర్శించారు. అప్పుగా తెస్తున్న సొమ్ము కూడా మీ జేబుల్లోకే వెళ్ళిపోవాలా అని, కనీసం రోడ్లయినా వెయ ్యరా వెయ్యలేరా అని ఆయన వైసీపీ ప్రజా ప్రతినిధుల్ని ప్రశ్నించారు. రాబోయే ఎన్నికల్లో టీడీపీ-జనసేన కూటమిదే విజయమని ఆయన ఈ సందర్భంగా జోస్యం చెప్పారు. పైల బలరామ్, విసినిగిరి శ్రీనివాసరావు, వెన్నె సన్యాసినాయుడు, దన్నాన రామచంద్రుడు, బలగం వెంకటరావు, సారిపాక సురేష్ బాబు, రౌతు కృష్ణవేణి, పెద్ది వెంకటేష్, యడ్ల సంతోష్, తుమ్మగంటి సూరినాయుడు తదితరులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## ఎల్.కోటలో ఘనంగా గౌరీ పరమేశ్వరుల ఊరేగింపు

లక్కవరపుకోట, నవంబర్ 18, ప్రభాతవార్త

మండలంలోని ఎల్‌కోట మేజర్ పంచాయతీ సంగంవీధిలో గత నెల రోజులుగా గ్రామస్తులచే పూజలు అందుకున్న గౌరమ్మ ఊరేగింపు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భాన మధ్యాహ్నం బారీ అన్న సమారాధన ఏర్పాటు చేశారు. ఇదే గ్రామానికి చెందిన స్వర్గీయ సంగం హనుమంతురావు కుమారుడు రామ్‌చంద్ కుటుంబ సభ్యులు ఈ ఏడాది గౌరమ్మను ప్రతిష్టించారు. అమ్మవారి ఊరేగింపులో గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొనగా మేళ తాళాలతో కోలాట ఆటలతో గౌరీ పరమేశ్వరులు నిమజ్జనం కనుల పండువుగా నిర్వహించారు.

## అగ్ని బాధితులకు ఆర్థిక సాయం



శృంగవరపుకోట, నవంబర్ 18, ప్రభాతవార్త

మండలంలోని మూలబొడ్డవర పంచాయతీ మరుపల్లి గ్రామంలో గురువారం చోటుచేసుకున్న బారీ అగ్ని ప్రమాదంలో అయిదు పురిపాకలు దగ్ధమైన సంగతి తెలిసిందే. ఈ మేరకు శనివారం ఎమ్మెల్సీ రఘురాజు సతీమణి మండల వైఎస్ ఎంపిపి సుధారాజు మరుపల్లిలో అగ్నిప్రమాద బాధితులను పరామర్శిం చారు. ప్రమాదం ఎలా సంభవించిందన్న దానిపై ఆరా తీశారు. ప్రమాద ఘటన స్థలాలను పరిశీలించారు. ఈ విషయాన్ని అదికారులతో మాట్లాడి ప్రభుత్వం తరపున సహయం అందిస్తామని అలాగే పక్కా ఇళ్లులు నిర్మాణం జరిగేలా చూస్తామని వైస్ ఎంపిపి సుధారాజు హామీ ఇచ్చారు. అనంతరం ఒక్కొక్క కుటుంబానికి అయిదు వేల రూపాయల నగదు, 20 కేజీల బియ్యం, కూరగాయలు, నూనె, దుప్పట్లు నిత్యావసర సరుకులను వైస్ ఎంపిపి సుధా రాజు బాధితులకు ఆర్థిక సహయం అందజేశారు.ఎంపిపి సోమేశ్వరరావు, గ్రామ సర్పంచ్ దేవాపురపు మీనా, ఎంపిటిసి లగుడు లక్ష్మి, వైస్ సర్పంచ్ అప్పారావు, వైసిపి నాయకులు బుద్దరాజు మురళీరాజు, దేవాపురపు దేముడు, దేవాపురపు శ్రీరాం, డి.శంకర్, నరసింగరావు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్‌కు జగన్ ఎందుకు కావాలి కార్యక్రమం



భోగాపురం, నవంబర్ 18, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్‌కు జగన్ ఎందుకు కావాలి కార్యక్ర మంలో శనివారం ఇంటింటికి వెళ్ళి పార్టీ జెండా ఎగురవేయడం జరిగింది. భోగాపురం మండల వైఎస్సార్ సిపి మండల కన్వీనర్ అయిన ఉప్పాడ సూర్యనారాయణరెడ్డి, ముంజేరు సర్పంచ్ పూర్ నూకరాజు, పార్టీ సీనియర్ నాయకులు అయిన మాజీ ఎంపిటిసి పిడుగు రాంబాబు, వైస్ సర్పంచ్ పిడుగు సత్యనారాయణ, గ్రామ ప్రజలు పెద్దలు, వాలంటీర్లు, గృహ సారథులు పాల్గొన్నారు.

## బొత్స ఆరోగ్యం మెరుగు కోరుతూ పూజలు



గరివిడి, నవంబర్ 18, ప్రభాతవార్త

చీపురుపల్లి శాసనసభ్యుడు, రాష్ట్ర విద్యాశాఖమంత్రి బొత్స సత్యనారాయణ ఆరోగ్యం మెరుగుపడాలని, సంపూర్ణ ఆరోగ్యవంతులుగా రావాలని కోరుతూ శనివారం గరివిడి వెంకటేశ్వర స్వామి ఆలయంలో గరివిడి మండల వైకాపా అధ్యక్షుడు కోణిశ కృష్ణంనాయుడు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేదపండిఉతలు మంత్రోచ్ఛరణ, గోౖత్రనామాలతో శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. వారం రోజులు క్రితం మంత్రి బొత్సకు గుండె సంబంధిత అనారోగ్యానికి గురయ్యారు. హైదరాబాద్‌లో మంత్ర గుండెకు శస్త్ర చికిత్స విజయవంతంగా జరిగింది. ఆయన ఆరోగ్యాన్ని కాంక్షిస్తూ వైకాపా నాయకులు దేవుని సన్నిధిలో ప్రత్యేక పూజలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మీసాల విజయలక్ష్మి, జడ్పీటీసీ వాకాడ శ్రీనివాసరావు, మాజీ ఎఎంసి ఛైర్మన్ మీసాల విశ్వేశ్వరరావు, కాపుశంభాం పిఎసిఎస్ అధ్యక్షుడు లెంక శ్రీరాములునాయుడు, కోనూరు సొసైట అధ్యక్షుడు ఎలకల అప్పలనాయుడు, జేసిఎస్ కన్వనర్ పొన్నాడ కుమార్, డీసీసీబీ డైరెక్టర్ శివుకు కాంతారావు, వైకాపా నాయకులు వలిరెడ్డి లక్ష్మణ్, బమ్మిడి కార్తీక్, పచ్చిపిల్లి కుమార్, గేదెల ఆదినారాయణ, యడ్ల సూర్యరావు, జగదీష్, తదితరులు పాల్గొన్నారు.

## సౌత్ జోన్ వాలీబాల్ పోటీలకు అవంతి కళాశాల విద్యార్థిని

గరివిడి, నవంబర్ 18, ప్రభాతవార్త



స్థానిక అవంతీస్ సెయింట్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన కారు కీర్తి అనే బిటెక్ ఇంజనీరింగ్ విద్యార్థిని సౌత్‌జోన్ వాలీబాల్ పోటీలకు ఎంపికైంది. డిసెంబర్ 8 నుంచి తిరుపతిలో జరగనున్న సౌత్ జోన్ మహిళా వాలీబాల్ పోటీల్లో కీర్తి పాల్గొనుంది. విజయనగరం జెఎన్‌టియు విశ్వవిద్యాలయం పరిధి లో గల వివిధ కళాశాలలకు చెందిన 72 మంది విద్యార్థినులు పోటీల్లో పాల్గొనగా గరివిడికి చెందిన కీర్తి అత్యుత్తమ ప్రతిభ కనబరిచి సౌత్‌జోన్ స్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైంది. తమ కళాశాల విద్యార్థిని కీర్తి సౌత్‌జోన్ వాలీబాల్ పోటీలకు ఎంపికవడం పట్ల కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.జాషువా ప్రసాద్, వైస్ ప్రినిసపాల్ బి.వెంకటరమణ, పరిపాలన అధికారి జి.అనిల్‌కుమార్, వ్యాయామ అధ్యపకులు మంత్రి ఈశ్వర రావు, పి.దనుంజయ్ హర్షం వ్యక్తం చేసి అభినందించారు. కీర్తి జాతీయ స్థాయికి ఎదగాలని వారు ఆకాంక్షించారు.

## పుణ్యక్షేత్రాలను, విహారయాత్రలకు విజయనగరం ఆర్టీసీ ప్రత్యేక బస్సులు

విజయనగరం అర్బన్, నవంబర్ 18, ప్రభాతవార్త



స్థానిక విజయనగరం ఆర్టీసీ కాంప్లెక్స్‌ను విజయనగరం జోనల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సి.రవికుమార్ విజయనగరం డిపోను సందర్శించి పలు విభాగాలను ప్రత్యేకించి తిలకించారు. ఈ సందర ్శనలో భాగంగా డిపో అధికారులకు, సిబ్బందికి తగు సూచనలు, సలహాలు అందజేశారు. డిపోలో ఉత్తమ డ్రైవర్లగా ఎంపికైన డీఆర్, ఎం.రాజు కెఎంపిఎల్ తక్కువ నడిపినందుకు గాను అభినందించి 500 రూపాయలు, 300 రూపాయలు చెక్కులను అందజేశారు. అదేవిధంగా ప్రయాణీలకు ఏపిఎస్ ఆర్టీసీలో సర్వీసులను అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ సేవలను వినియోగించుకోవాలని కోరారు. పుణ్యక్షేత్రాల సందర్శనార్థం ఆర్టీసీ ఏర్పాటు చేసిన వాల్‌పోస్టర్‌ను ఆయన విడుదల చేశారు. పంచరామ దర్శన బాగ్యం, విజయనగర ప్రజలకు ఎంతో అపూర్వ కానుకనే ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ పుణ్యక్షేత్రాల పర్యటన కోసం ప్రత్యేకంగా సూపర్‌లగ్జరీ, అల్ట్రాడీలక్స్, ఎక్స్‌ప్రెస్ బస్సులను నడుపబడతాయన్నారు.ఇందుకోసం ఆన్‌లైన్ ద్వారాగాని, మీ దగ్గరలో ఉన్న డిపో వద్దకు వెళ్ళి టిక్కెట్లను బుక్ చేసుకోవచ్చని తెలిపారు. ఆన్‌లైన్ డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు ఎపిఎస్ ఆర్టీసీ సిఒఎన్ఎల్ఐఎన్ఇ డాట్ ఇన్ అనే లాగిన్ ద్వారా టిక్కెట్లను పొందవచ్చని తెలిపారు.

## క్రమశిక్షణ కలిగిన బాల్యం దేశానికే సంపద



దత్తిరాజేరు, నవంబర్ 18, ప్రభాతవార్త

దత్తిరాజేరు క్రమశిక్షణతో కలిగిన బాల్యం దేశానికి సంపదనిస్తుందని తాత్కాలిక సూపర్‌వైజర్ అపర్ణరాణి అన్నారు. సిడిపిఒ నాగమణి ఆదేశాలతో పాచవలస అంగన్వాడీ కేంద్రం టూ సెంటర్లో బాలల దినోత్సవం, బాలల హక్కుల వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. స్వతంత్ర సమరయోధులు భారతదేశ మొదటి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ 134వ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. చిన్నారులకు నెహ్రూ వేషధారణలు వేయించి పాటల పాడించి జాతీయ నాయకుల సంభాషణ దేశ నాయకులు గొప్పతనం పిల్లలతో మాట్లాడించి వారి దేశానికి చేసిన సేవలు కొనియాడారు. చిన్న పిల్లలు అంటే నెహ్రూకి ఎనలేని ప్రేమ అని అందుకే ఆ పిల్లలు ఆయనను చాచా నెహ్రూని పిలుచుకుంటారన్నారు.న ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్త సుజాత, సహాయకురాలు ఉమామహేశ్వరి, శకుంతల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ధాన్యపు కొనుగోళ్లులో రైతులు నాణ్యతా ప్రమాణాలు పాటించాలి




పాచిపెంట, నవంబర్ 18, ప్రభాతవార్త

ప్రభుత్వం నిర్దేశించిన నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని రైతులు సిద్ధం చేసుకుని ఉంచాలని మండల వ్యవసాయాధికారి కొల్లి తిరుపతిరావు రైతుభరోసా కేంద్రంలో పనిచేసిన సిబ్బంది నమూనాల సేకరణకు రైతు వద్దకే వచ్చి నమూనాల సేకరణ చేపడతారని తద్వారా ధాన్యపు కొనుగోళ్ళు జరుగుతాయని వ్యవసాయ అధికారి అన్నారు. స్థానిక వ్యవసాయ కార్యాలయంలో శనివారం కొనుగోలు సిబ్బందికి, గ్రామ వ్యవసాయ సహాయకులకు సివిల్ సప్లయి శిక్షణ కార్యక్రమం సాంకేతిక శిక్షకురాలు తులసి ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. శిక్షణా క్యాక్రమంలో మాట్లాడుతూ గ్రామాలలో ధాన్యం కొనుగోల విషయమై రైతులకు విస్తృతంగా తెలియపరచాలని రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని కావాల్సివన్ని గోనెసంచులు ఇప్పటికే కొనుగోలు కేంద్రా వద్ద సిద్ధంగా ఉంచాలని వ్యవసాయాధికారి తెలిపారు. సివిల్ సప్లయి శిక్షకురాలు తులసి మాట్లాడుతూ దాన్యపు తమ శాతం 17శాతం లోపాల ఉండాలని మట్టి పిల్లలు రాళ్ళు ఒక్క శాతం లోపల ఉండాలని తొలగింపులు చెత్త ఒక్కశాతం లోపం మాత్రమే ఉండాలని చెడిపోయిన రంగు మారిన ధాన్యం గింజలు ఐదుశాతానికి మించి ఉండకూడదని అపరిపక్వ వంకర తిరిగిన, ముడుచుకుపోయిన గింజలు మూడు శాతం లోపల ఉండాలని, గ్రేడ్ ఎ రకంలో కేలీలు ఆరుశాతం లోపల మాత్రమే ఉండాలని రైతులకు ఈ విషయమై తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్మంలో గ్రామ వ్యవసాయ సహాయకులు, కొనుగోలు సిబ్బంది పాల్గొన్నారు.

## వరల్డ్ కప్ ఫైనల్ కోసం ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో భారీ ఎల్ఈడీ స్క్రీన్ ఏర్పాటు

విజయనగరం అర్బన్, నవంబర్ 18, ప్రభాతవార్త



భారత్-ఆస్ట్రేలియా జట్ల మధ్య జరిగే ప్రపంచకప్ క్రికెట్ ఫైనల్ మ్యాచ్ ప్రత్యక్ష ప్రసారానికి విజయనగరం జిల్లా క్రికెట్ అసోసియేషన్ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిందని అసోసియేషన్ కార్యదర్శి ఎం.ఎల్.ఎన్.రాజు తెలిపారు. ఈ ఏర్పాట్లు ఐస్‌ఫ్యాక్టరీ జంక్షన్ సమీపంలోని ఎగ్జిబిషన్ మైదానంలో క్రికెట్ మ్యాచ్ ప్రత్యక్ష ప్రసారానికి భారీ ఎల్ఈడీ స్క్రీన్ ఏర్పాటు చేశామన్నారు. ఈ ఏర్పాట్లను జిల్లా క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి ఎం.ఎల్.ఎన్ రాజు పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివారం జరిగే ప్రపంచకప్ ఫైనల్ సందర్భంగా జిల్లా కేంద్రంలోని దర్మపురి రోడ్డు, ఐస ఫ్యాక్టరీ జంక్షన్ సమీపంలో ఉన్న మైదానంలో భారీ ఎల్ఈడీ స్క్రీన్‌ను ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, జిల్లా అదికారులు పాల్గొంటారని అన్నారు. క్రికెట్ మా ్యచ్ చూడటానికి ఎటువంటి ప్రవేశ రుసుము లేదని బారీ ఎల్ఈడీ స్క్రీన్‌తో పాటు డి.జె సౌండ్, లైటింగ్స్ ఫుడ్ కోర్టులు ఏర్పాటు చేయడం జరుగుతుందని ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్య క్రమంలో విజయనగరం జిల్లా క్రికెట్ అసోసియేషన్ సెలక్టర్ వర్మ, కోచ్ సుందర్, రమేష్ క్రీడాకారులు కూడా పాల్గొన్నారు.




## ఇసుక ట్రాక్టర్ సీజ్

దత్తిరాజేరు, నవంబర్ 18, ప్రభాతవార్త

మండలంలోని అక్రమంగా తరలిస్తున్న ఇసుకను ఎస్.బూర్జి వలస పోలీసులు తాడేంద్రవలస గ్రామంలో శనివారం ఉదయం పట్టుకున్నారు. అదే గ్రామానికి చెందిన పెద్దిరెడ్ల సతీస్ ఇసుక ట్రాక్టర్లని సీజ్ చేసి సతీష్‌పై కేసు నమోదు చేశామని స్టేషన్ ఎస్.ఐ లక్ష్మిప్రసన్నకుమార్ అన్నారు.

## మాజీ జెడ్పీటీసీ గుండెపోటుతో మృతి

మెంటాడ, నవంబర్ 18, ప్రభాతవార్త



మండలంలోని జక్కువ గ్రామానికి చెందిన కుప్పిరెడ్డి శంకరరావు శనివారం తెల్లవారుజామున గుండెపోటుతో మృతి చెందారు. మూడు నెలల క్రితం ఆయనకు కుటుంబ సభ్యుడు గుండె ఆపరేషన్ చేయించారు. శనివారం ఉదయం హార్ట్ ఎటాక్ రావడంతో నిద్రలోనే మృతి చెందాలని స్థానికులు కుటుంబ సభ్యులు తెలిపారు. కాగా శంకరరావు వైసిపి తరపున జడ్పీటీసీ గెలిచి సేవలందించారు. జడ్పీటీసీ మృతితో గ్రామంలో విషాదచాయలు అలుముకున్నాయి.



## ఉచిత మెగా వైద్య శిబిరం

మెంటాడ, నవంబర్ 18, ప్రభాతవార్త

మండలంలోని గుర్ల తమ్మిరాజుపేట గ్రామంలో జనసేన, తెలుగుదేశం పార్టీ నాయకులు సంయుక్తంగా ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నిమ్స్ వైద్యులు రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులను అందజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకురాలు మీసాల గీత, మాజీ మంత్రి జనసేన పార్టీ నాయకురాలు పడాల అరుణ, మునకాల జగన్, చంటి, శేఖర్, సురేష్, సాగర్, చిన్నంనాయుడు, సబ్బవరపు రాజశేఖర్, సాలూరు జనసేన పార్టీ సమన్వయక కమిటీ సభ్యుడు గేదెల రిషవర్ధన్ తదితరులు పాల్గొన్నారు. ఈ మేరకు అరుణ, గీత మాట్లడుతూ జనసేన, టీడీపీ ఎప్పుడూ ప్రజలకు సేవలందివ్వడంలో ముందుంటాయన్నారు. సమన్వయంతో ముందుకు వెళ్ళామన్నారు.

## గుంతల ఆంధ్రప్రదేశ్‌కు దారిదే

మెంటాడ, నవంబర్ 18, ప్రభాతవార్త

మండలంలోని గురల నుంచి పిట్టాడ గ్రామానికి వెళ్ళే మార్గంలో జనసేన, టీడీపీ నాయకులు నిరసన తెలిపారు. కార్యక్రమంలో మాజీ మంత్రి, జనసేన పార్టీ నాయకురాలు పడాల అరుణ, సాలూరు నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త గేదెల రిషివర్ధన్, తెలుగుదేశంపార్టీ సీనియర నాయకులు మీసాలగీత, మెంటాడ నాయకులు దేవుడుబాబు, రాజశేఖర్, శేఖర్, జనసైనికులు, వీరమహిళలు ఈ కార్యక్రమంలో పాల్గొని నిరసన తెలియజేశారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ రాష్ట్రంలో రోడ్లు అద్వాన్నంగా తయారైందనానరు. ముఖ్యమంత్రి జగన్ ప్లైట్లలో తిరగడం మాని, రోడ్డుపైకి వస్తే విషయం బోధపడుతుందన్నారు. రోడ్లను బాగు చేయాలని డిమాండ్ చేశారు.

## స్క్రాప్ గోదాంలో హత్య

విజయనగరం అర్బన్, నవంబర్ 18, ప్రభాతవార్త

పట్టణంలో వి.టి అగ్రహారం ఇండస్ట్రియల్ ఏరియాలో గల ఓ ప్లాస్టిక్ స్క్రాప్ గోదాంలో శుక్రవారం అర్ధరాత్రి హత్య జరిగింది. వి.టి అగ్రహానికి చెందిన బంటుపల్లి అప్పలనాయుడు (70) బీహార్ రాష్ట్రానికి చెందిన కేశవ అలియాస్ కొనాల్ చేతిలో దారుణహత్యకు గురయ్యాడు. మృతుడు అప్పలనాయుడు గత కొన్ని సంవత్సరాలుగా ఈ గోదాంలో నైట్‌వాచ్‌మేన్‌గా పని చేస్తున్నాడు. ఇదే గోదాంలో నిందితుడు కేశవ్ కూడా పని చేస్తున్నాడు. నిందితుడు కేశవ్ శుక్రవారం రాత్రి గోదాం నుంచి కొన్ని వస్తువులను దొంగలించి బయటకు తరలిస్తున్న సమయంలో మృతుడు అప్పలనాయుడు అడ్డుకోవడంతో నిందితుడు కేశవ్ చేతిలో అప్పలనాయుడు చేతిని కోరికి అక్కడి నుంచి వెళ్ళి పోయాడు. దీంతో అప్పలనాయుడు ఈ విషయాన్ని యజమానికి ఫోన్‌లో సమాచారం అందించాడు. నిందితుడు మళ్ళీ అర్ధరాత్రి సమయంలో గోదాంకు వచ్చి అప్పలనాయుడుపై గునపాంతో పొడిచి చంపాడు. శనివారం ఉదయం గోదాంకు వచ్చిన కొంత మంది కార్మికులు రక్తపు మడుగులో పడి ఉన్న అప్పలనాయుడు చూసి కుటుంబీకులకు సమాచారం అందించారు. కుటుంబీకుల ఫిర్యాదు మేరకు రూరల్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని హత్య జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు. డీఎస్పీ గోవిందరావు సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. క్లూస్ టీం సహకారంతో అవసరమైన ఆదారాలను సేకరించి నిందితుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

### అడ్డుకున్న కుటుంబీకులు...

హతుడు కుటుంబ సభ్యులు ప్లాస్టిక్ గోదాం యజమాని వచ్చేంతవరకు మృతదేహాన్ని తరలించేందుకు వీల్లేదని అడ్డుకున్నారు. దీంతో రూరల్ సి.ఐ తిరుపతిరావు ఎస్.ఐ గణేష్‌లు కుటుంబీకులను వారించే ప్రయత్నం చేసినప్పటికీ యజమాని వచ్చి మాట్లాడేంతవరకు మృతదేహన్ని తీసుకెళ్ళేందుకు నిరాకరించారు. దీంతో పోలీసులకు, హతుని కుటుంబీకులకు వాగ్వివాదం చోటుచేసుకుంది. హైదరాబాద్‌లో ఉంటున్న యజమాని శనివారం సాయంత్రం సంఘటనా స్థలానికి చేరుకుని కుటుంబీకులతో మాట్లాడారు. ఇది ఇద్దరు ఉద్యోగుల మధ్య జరిగిన గొడవని, మాకు సంబంధం ఏమిటని యజమాని చెప్పడంతో బాధిత కుటుంబీకులు మీ గోదాం విధుల్లో సమయంలో హత్యకు గురైతే సంబంధం లేదంటారా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసులు బాధితుల పక్షాన నిలబడకుండా యజమానులకు వత్తాసు పలుకుతున్నారంటూ మండిపడ్డారు. పోలీసులు చర్చల పేరుతో బాధితులను, కుటుంబీకులను ఓదార్చి మృతదేహాన్ని దొడ్డిదారిలో తరలించారని బాధితులు ఆరోపిస్తున్నారు.

## ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలి

సాలూరు, నవంబర్ 18, ప్రభాతవార్త



రాష్ట్రంలో మున్సిపల్ రంగంలో ఉన్న కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ కార్మికులందరినీ పర్మినెంట్ చేస్తామని ఎన్నికలకు ముందు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 20న అన్ని పట్టణాల్లో ప్రదర్శనలు, 21న కలెక్టర్ ఆఫీసుల వద్ద వంటావార్పు చేపడుతూ దర్నాలు చేయాలని యూనియన్ పిలుపు మేరకు అన్ని పట్టణాల్లో చేపడతామని జిల్లా కమిటీ సహా అద్యక్షుడు పి.రాముడు తెలిపారు. శనివారం ఉదయం రపచార పత్రాన్ని యూనియన్ నాయకులు విడుదల చేశారు. అనంతరం రాముడు మాట్లాడుతూ రాష్ట్రంలో పురపాలక సంఘాల్లో ఉన్న ఒక్క కార్మికు డిని కూడా నేటి వరకు పర్మినెంటు చేయలేదని, ప్రభుత్వ నిర్లక్ష్యానికి ఇది నిదర్శనమని కనీసం సమాన పనికి సమాన వేతనం కూడా ఇవ్వని పరిస్థితి నెలకొందన్నారు. అంతేకాకుండా రాష్ట్రంలో కార్మిక వర్గం పని వత్తిడితో తీవ్ర ఇబ్బందులు పడుతున్న కార్మికుల సంఖ్యను పెంచడం లేదన్నారు. ప్రభుత్వం స్పందించి సమస్యలు వెంటనే పరిష్కరించుకుంటే రాబోయే ఎన్నికల్లో పెద్దఎత్తున పోరాటానికి సిద్దపడ తామని, ఈ నెల 20,21 తేదీల్లో జరుగుతున్న ఆందోళన పోరాటాలలో కార్మికులు అంతా పాల్గొని జయ ప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కమిటీ నాయకులు శంకరరావు, ఇందు, పి.బాలరాజు, జి.స్వప్న పాల్గొన్నారు.

## రోడ్లు, అధ్వాన్నం... ప్రయాణం నరకం

### జనసేన నేత గురాన అయ్యలు విమర్శ

విజయనగరం అర్బన్, నవంబర్ 18, ప్రభాతవార్త

విజయనగరం మండలంలోని పలు గ్రామాల మధ్య ఉన్న అంతర్గత రహదారులు అధ్వాన్నంగా తయారయ్యాయని జనసేన నేత గురాన అయ్యలు ఆరోపించారు. రహదారుల దుస్ ్థితిపై డిజిటల్ క్యాంపైన్‌లో భాగంగా సుంకరిపేట, దుప్పాడ, చిల్లపేట రోడ్ల దుస్థితిని పరిశీలించారు. గుంతల ఆంధ్రప్రదేశ్‌కి దారిదే పేరుతో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా అయ్యలు మాట్లాడుతూ ప్రజలు గోతులు పడ్డ రోడ్లువల్ల తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తక్షణమే రోడ్లకు మరమ్మతులు చేయించి అవసరమైన చోట కొత్త రోడ్లు నిర్మాణం చేపట్టాల్సిదింగా కోరుతున్నామన్నారు. పాడైపోతున్న రోడ్లను మరమ్మతులు చేయరా అంటూ పాలకులు, అధికారుల వైఖరిని తప్పుబట్టారు. ప్రమాదాలు జరిగితే గాని స్పందించరా అంటూ ప్రశ్నించారు. వైకాపా పాలకులు కళ్లకు గంతలు కట్టుకున్నారని, వారికి రోడ్డుపై పడిన గుంతులు కనిపించడం లేదని విమర్శించారు. వైపిసి పాలకులు కళ్లు తెరిపించేందుకు గుంతల ఆంధ్రప్రదేశ్‌కు దారిదే అంటూ నిరసన వ్యక్తం చేస్తున్నామన్నారు. జిల్లాలో పేరుకుపోయిన సమస్యలపై టీడీపీ జనసేన కలిసి ఉమ్మడి పోరాటం చేస్తూనే ఉంటామని స్పష్టం చేశారు. ప్రజారంజక ప్రభుత్వాన్ని సాగనంపుతామన్నారు. ఈ కార్యక్రమంలో కాటం అశ్విని, పితాల లక్ష్మి, దుప్పాడ జ్యోతి, టి.రామకృష్ణ, ఎ.రాజేష్, ఎల్,రవితేజ, ఆడబాల వెంకటేష్, నరేష్, ఎం.పవన్‌కుమార్, అబిలాష్, పృద్వీబార్గవ్, సాయి, మధు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారులను అభినందించిన కలెక్టర్

గజపతినగరం, నవంబర్ 18, ప్రభాతవార్త



ఈ నెల 4 నుంచి ఎనిమిదో తేదీ వరకు గోవాలో జరిగిన 27వ నేషనల్ గేమ్స్ ఖోఖో చాంపియన్ షిప్ పోటీల్లో రాష్ట్రం తరపున విజయనగరం జిల్లా నుంచి ప్రాతినిధ్యం వహించిన పి.నరసయ్య (ముంజేరు) ఎల్.సురేష్ (లోగిశ)లను జిల్లా కలెక్టర్ జి. నాగలక్ష్మి అభినందించినట్లు జిల్లా ఖోఖో అసోసియేషన్ సెక్రటరీ చింత సత్యనారాయణ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నేషనల్ గేమ్స్‌లో మన రాష్ట్రం బ్రాంచ్ మెడల్ సాధించగా ఆ మెడల్‌ను ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేతుల మీదుగా అందుకోవడం క్రీడాకారులకు కోచ్‌లకు గొప్ప అనుభూతిని కలిగించిందని పేర్కొన్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని జిల్లా కలెక్టర నాగలక్ష్మిని మర్యాదపూర్వకంగా ఖోఖో క్రీడాకారులు, ఖోఖో అసోసియేషన్ సెక్రటరీ చింత సత్యనారాయణ, ట్రెజరర్ మల్లికార్జునరావు, ఆర్గనైజింగ్ కార్యదర్శి గోపాల్, బైరెడ్డి శ్రీను, రాజు, కె.ప్రభావతి కలవడం జరిగిందన్నారు. జాతీయస్థాయిలో ఉత్తమ ప్రదర్శన చేపట్టిన జిల్లాకు చెందిన ఇద్దరు క్రీడాకారులను కలెక్టర్ నాగలక్ష్మి అభినందించి ఆశీర్వదించినట్లు పేర్కొన్నారు.

# బుర్జ్ ఖలీఫా వద్ద 'యానిమల్' గర్జన



రణబీర్ కపూర్ నటించిన యానిమల్ చిత్రం ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన భవనం బుర్జ్ ఖలీఫా వద్ద అద్భుతం సృష్టించింది. దుబాయ్‌లోని ఐకానిక్ బుర్జ్ ఖలీఫా వద్ద జరిగిన లార్జ్‌దెన్ లైఫ్ గ్రాండ్‌ఈవెంట్‌లో బుర్జ్ ఖలీఫాపై యూనిమల్ స్పెషల్ కట్‌ను ప్రదర్శించారు.. రణబీర్ కపూర్, బాబీ డియోల్‌తో పాటు నిర్మాత భూషణ కుమార్ వేదికపై సందడి చేశారు. ఈ అద్భుతాన్ని చూడటానికి పెద్దఎత్తున అభిమానులు తరలివచ్చారు.. సహనిర్మాతలు శివ చనన, ప్రణయ్‌రెడ్డి వంగా కూడ ఈగ్రాండ్ ఈవెంట్‌లో పాల్గొన్నా రు. ఇటీవలే ఈచిత్రం మాన్‌హటన్ ఐకానిక్ టైమ్స్ స్క్వేర్‌లో సందడి చేసింది.. అక్కడి డిజిటల్ బిల్‌బోర్డ్‌లపై ప్రదర్శించిన టీజర్ అందరినీ ఆకట్టుకోవటంతో యానిమల్ గ్లోబల్ దృష్టిని ఆకర్షించింది. తాజాగా బుర్జ్ ఖలీఫా ఈవెంట్ యూనిమల్ గ్రాండియర్‌కు ప్రతీకగా నిలుస్తూ లార్జ్‌న్ దేన్ లైఫ్ నెరేటివ్‌కు సరైన కాన్వాస్‌ను అందించి సినిమా కోసం మరింత ఎక్స్ యిటింగ్‌గా ఎదురు చూసేలా చేసింది. యూనిమల్‌లో రణబీర్‌కపూర్, బాబీ డియోల్, రష్మిక మందన్న, అనిల్‌కపూర్ కీలకపాత్రల్లో నటిస్తున్నారు. భూషణ్ కుమార్ టి.సిరీస్, మురాద్ ఖేతాని సినీ1 స్టూడియోస్, ప్రణయ్‌రెడ్డి వంగా భద్రకాళి పిక్చర్స్, యూనిమల్ చిత్రాన్ని నిర్మించాయి.. సందీప్‌రెడ్డి వంగా దర్శకత్వం వహించారు.. ప్రేక్షకులకు గొప్ప థ్రిల్ రైడ్‌ని అందించే ఈ క్రైమ్ డ్రామా డిసెంబర్ 1న గ్రాండ్‌గా విడుదల కానుంది.

# శరవేగంగా గోపీచంద్, శ్రీనువైట్ల ప్రాజెక్టు....



టాలీవుడ్ మ్యాచో స్టార్ గోపీచంద్ హీరోగా ఇపుడు చిత్రాలుచేస్తున్న సంగతి తెలిసిందే.. ఈచిత్రాల్లో టాలీవుడ్ ప్రముఖ దర్శకుడు శ్రీను వైట్లతో స్టార్ట్ చేసిన ప్రాజెక్టు కూడా ఒకటి . కొన్నాళ్ల క్రితమే అనౌన్స్‌మెంట్ చేసిన ఈచిత్రంతో శ్రీను వైట్ల చాలా కాలం తర్వాత బౌన్స్ బ్లాక్ ఇవ్వబోతుండగా, గోపీచంద్ కెరీర్‌లో 32వ చిత్రమిది.. తాజా అప్‌డేట్ ఒకటి వచ్చింది. షూటింగ్ ఇపుడు ఫుల్‌స్వింగ్‌లో కంప్లీట్ అవుతోంది.. మేకర్స్ ప్రస్తుతం గోవాలోషూటిగ్ జరుపుతున్నారు. కీలక సన్నివేశాలను తెరకెక్కిస్తున్నారు. దీంతో ఈసినిమా ఎలాంటి గ్యాప్‌లేకుండా ప్లానింగ్‌ప్రకారం సాగుతోందనితెలిసింది..చైతన్ భరద్వాజ్ సంగీతం అందిస్తున్నారు. చిత్రాల స్టూడియోస్ నిర్మిస్తోంది.



**రాహుల్ విజయ్, శివాని రాజశేఖర్ లీడ్ రోల్స్‌లో తేజ మార్ని తెరకెక్కించిన చిత్రం కోటబొమ్మాళి పిఎస్.. శ్రీకాంత్, వరలక్ష్మిశరత్‌కుమార్ కీలకపాత్రల్లో నటించారు. గీతా ఆర్ట్స్2 బ్యానర్‌పై బన్నీవాస్, విద్యా కొప్పినీడినిర్మించారు. నవంబర్ 24న ఈచిత్రం విడుదల అవుతున్న సందర్భంగా రాహుల్ విజయ్ మీడియాతో మాట్లాడారు. ఆయన మాటల్లోనే..**

## నేను తిరిగి కోలుకునేదాకా 4 నెలలు వెయిట్ చేశారు.

## జిఎ2 పిక్చర్స్ గొప్పతనం అలాంటిది..

మంచి కథ కోసం చూస్తున్న సమయంలో గీతా ఆర్ట్స్ నుంచి కాల్ రావటంతో ఆశ్చర్యపోయాను.గీతా ఆర్ట్స్ ఆఫీసుకు వెళ్లేవరకు కూడ నమ్మకం కలగలేదు. నాలాంటి అప్ కమింగ్ యాక్టర్‌కి అవకాశం రావటం అదృష్టంగా భావిస్తా.. నయట్టు చిత్రంలో మంచి పాయింట్ మాత్రమే తీసుకని మిగతాదంతా తెలుగు నేటివిటీకి తగ్గట్టుగా మార్పులు చేశారు. శ్రీకాకుళంలో ఉన్న కోటబొమ్మాళి అనే ఊరిలో ఉన్న పోలీసు స్టేషన్‌లో ఏం జరిగిందనేది మెయిన్‌కాన్సెప్ట్..



కానిస్టేబుల్ రవి పాత్రలో నటించాను.. ఎస్‌ఐ రామకృష్ణగా శ్రీకాంత్ గారు కన్పిస్తారు.. దేశంలో ఉన్న రాజకీయ పరిస్థితులను ఇందులో చూడొచ్చు.. బయట జరుగుతుంది మాత్రమే చూపించాము.. తేజ మార్ని క్లారిటీ ఉన్న దర్శకుడు. ప్రతి ఒకనకరి నుంచి దిబెస్ట్ రాబట్టు కున్నారు.. స్క్రీన్‌ప్లే రేసీగా, సీట్ ఎడ్జ్ థ్రిల్లర్‌గా ఉంటుంది. చివరి అరగంట చాలా ఎమోషనల్‌గా కూడ ఉంటుంది.. శ్రీకాంత్‌గారు అమేజింగ్ హ్యూమన్ బీయింగ్... ప్రతిఒక్కరితోనూ కలిసిపోతారు.. మళ్లీమళ్లీ ఆయనతో కలిసి పనిచేయాలని అన్పిస్తుంది.. వరలక్ష్మీశరత్‌కుమార్ గారు సెట్‌లో చాలా చిల్‌గా ఉంటారు. ఆమెచలా పెర్ఫా ర్మర్..లింగిడి. లింగిడి పాటకు ఇంత హ్యూజ్ రెస్పాన్స్ వస్తుందని ఊహించలేదు. ఈ పాటవల్లే సినిమాకు మరింత బజ్ వచ్చింది. యూనిక్ పాయింట్‌తో బ్యూటిఫుల్ ఎమోషన్స్‌తో రాబోతున్న కోట బొమ్మాళి పిఎస్ చిత్రం ప్రతిఒక్కరికీ నచ్చుతుంది.. ఇక గీతా ఆర్ట్స్‌లో నాన్నగారు అసిస్టెంట్ ఫైటర్‌గా, ఫైట్‌మాస్టర్‌గా వర్క్‌చేశారు . అదే సంస్థలో నేను హీరోగా చేయటం ఆయన హ్యాపీగా ఫీల య్యా రు.. నాకు కూడ ఇది గ్రేట్ ఎక్స్‌పీరియన్స్ లాం టిది. షూటింగ్ మొదలైన వారం రోజులకే నా కాలు ఫ్రాక్చర్ అవటంతో ఈ ప్రాజెక్టు నుంచి నన్ను తప్పిస్తారనుకున్నా..కానీ బన్నీవాస్ గారు విద్యాగారు అలా చేయలేదు.. నేను తిరిగి కోలుకునే వరకు నాలుగు నెలలు వెయిట్ చేయటం వాళ్లగొప్పతనం .ఇలాంటి సంస్థలో సినిమా చేయటం చాలా హెల్తీగా ఉంటుంది.. ఈసినిమా నా కెరీర్‌కు చాలా ప్లస్ అవుతుందని అనుకుం టున్నా... లీడ్‌గానే కాకుండా మంచి పాత్ర దొరికితే ఎలాంటి క్యారెక్టర్ చేయటానికి అయినా సిద్ధంగా ఉన్నా.. ప్రస్తుతం ఆర్యా సంస్థలో ఒక రియాల్టీషో చేస్తున్నా.






## ఇంటర్నెట్‌లో మెరుపులు

వైవిధ్యమైన పాత్రలకు పేరొందిన శ్రుతిహాసన్ ఇటీవల ఒక సంచలన ఫొటోషూట్‌తో ఇంటర్నెట్‌లో ఉరుములు, మెరుపులు కురిపించింది. అందరి దృష్టిని ఆకర్షించింది.. ఆమె ఆన్‌స్క్రీన్ వ్యక్తిత్వానికి మించి, ఆమె ఇటీవల వరుస ఫొటోషూట్లు అసమానమైన ఆకర్షణ, గాంభీర్యాన్ని చాటాయి.. వంపులు తిరిగిన శరీరాకృతిని నొక్కిచెప్పే నల్లటి దుస్తులు ధరించి కాదనలేని మనోజ్ఞతను ప్రదర్శించింది.. ఫుల్‌స్లీవ్స్, క్రాస్ నెగక్‌తో ఆమె ఎంచుకున్న వస్త్రధరణ అధునాతనను తెలియజేసింది. నిండైన పొడవాటిజుట్టు మరింత ఆకర్షణగా నిలిచింది. అందేకాదు ఆమె కెమెరా కోసం చూసిన చూపుల తీవ్రత నిండైన రాజసాన్ని గుర్తుచేసేలా ఉంటూ అభిమానులను ఉక్కిరి బిక్కిరి చేశాయి.

# 'పర్‌ఫ్యూమ్'కు పెద్ద విజయం అందించాలి: చంద్రబోస్

స్మెల్ బేస్డ్ థ్రిల్లింగ్ కాన్సెప్ట్‌తో ఇంత వరకు ఏ సినిమా రాలేదు. అలాంటి ఓ కొత్త కాన్సెప్ట్‌తో పర్‌ఫ్యూమ్ అనే చిత్రం రాబోతోంది.. శ్రీమాన్ మూవీస్ ప్రెజెంట్స్, మిత్ర మూవీ మేకర్స్, ఫరెవర్ ఫ్రెండ్స్ నిర్మిస్తున్న ఈ మూవీలో చేనాగ్, ప్రాచీ థాకర్ జంటగా నటించారు. జెడి స్వామి దర్శకత్వంలో తెరకెక్కగా, జె.సుధాకర్ , శివ.బి, రాజీవ్‌కుమార్ బి. లావురి శ్రీనివాస్, రాజేంద్ర కనుకుంట్ల, శ్రీధర్ అక్కినేని (అమెరికా) సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. అజయ్ సంగీతం అందిస్తునాననరు. ఈచిత్రాన్ని నవంబర్ 24న గ్రాండ్‌గా విడుదల చేయనున్నారు.. ఈసందర్భంగా సినిమ ప్రీరిలీజ్ ఈవెంట్‌ను తాజాగా నిర్వహించారు.. ఈ క్రమంలో ఆస్కార్ అవార్డు గ్రహీత చంద్రబోస్‌ను యూనిట్ ఘనంగా సత్కరించింది.. అసిస్టెంట్ పోలీసు కమిషనర్ ఎస్.విష్ణుమూర్తి, ఐఆర్‌ఎస్ మురళీ మోహన్, గ్రీన్ హార్స్ కంపెనీ అధినేత ప్రవీణ్‌రెడ్డి, ఆచార్య భట్టు రమేష్ ముఖ్య అతిథులుగా విచ్చేశారు. చంద్రబోస్ మాట్లాడుతూ, నేను ఇప్పటి వరకు 3700 పాటలు రాశానని,



ఈ రోజు నా గురించి , నా మీద పాట రాశారు. పాడారుఅన్నారు. నాకు బహుమతిగా ఈ పాటను ఇచ్చిన టీంకు థాంక్స్ అన్నారు. ఆస్కార్ వచ్చిన ఆ మూమెంట్‌ను మళ్లీ చూడటంతో ఎమోషనల్ అయ్యానని అన్నారు. జెడీ ఈసినిమాను అద్భుతంగా తెరకెక్కించారని, నేను రాసిన పాటకు ఎంతో చక్కటి బాణీలను అజయ్ అందించారని అన్నారు.. కెమెరామెన్ అద్భుతంగా తీశారని అన్నారు. ఇందులో ఓ పాటకు కొరియోగ్రఫీ చేసిన నా సతీమణి సుచిత్రకు ఆల్‌దిబెస్ట్ అన్నారు. కార్యక్రమంలో హీరో చేనాగ్ మాట్లాడుతూ,రెండేళ్ల క్రితం జేడీ నాయకు ఈ పర్‌ఫ్యూమ్ ఐడియా చెప్పారన్నారు. చాలా మంది దగ్గరకు వెళ్లామని కానీ కొంత మందికి ఈ కథ అర్ధంకాలేదన్నారు. చివరకు ఈ క్యారెక్టర్‌ను నేనేచేశానని అన్నారు. రావూరి శ్రీనివాస్, శివ, సుధాకర్, రాజీవ్, రాజేంద్ర అన్న ఇలా అందరూ నన్ను ముందుకు నడిపారని అన్నారు. కార్యక్రమంలో అవసరాల శ్రీనివాస్, డాక్టర్ జెడి స్వామి, సంగీత దర్శకుడు, బీమ్స్ సిసిరోలియో, హీరోయిన్ ప్రాచీ థాకర్, సంగీత దర్శకుడు అజయ్, కెమరామెన్ మహేష్ తదితరులు మాట్లాడారు.

# ట్రైలర్‌తోనే 'సౌండ్ పార్టీ' రీసౌండ్

ఇటీవల కాలంలో ట్రైలర్, సాంగ్స్ సినిమా సక్సెస్‌ను ముందే చెప్పేస్తున్నాయి. అలాంటి హిట్ సాంగ్స్‌తో ఇప్పటికే టాలీవుడ్‌లో మంచి బజ్ క్రియేట్ చేసి సౌండ్ పార్టీ మూవీ ట్రైలర్‌ను మేకర్స్ విడుదల చేశారు. రెండున్న నిముషాల నిడివిగల ఈ ట్రైలర్ మొదటి నుంచి ఎండింగ్ వరకు అదిరిపోయే పంచ్ డైలాగులతో ఆకట్టుకుం టోంది.. ముఖ్యంగా హీరో వీజే సన్నీ, శివన్నారాయణకు మధ్య వచ్చే డైలాగులు క్రేజీగా ఉంటూ యూత్‌ను ఎట్రాక్ట్ చేస్తున్నాయి. అందుకు మచునతునకే ప్రస్తుతం యూత్ అంతా జియో.. ఓయో మీదే నడుస్తోంది.. అంటూశివన్నారాయణ చెప్పిన డైలాగ్ వీరితోపాటు ఇందులో సప్తగిరి, థర్టీ ఇయర్స్ పృధ్వీ, ఇంకా టాలీవుడ్ కమెడియన్లు కన్పించారు.. మోహిత్ రెహమానికి మ్యూజిక్ అందించారు. ఫుల్ మూన్‌మీడియా ప్రొడక్షన్స్ పతాకంపై ప్రొడక్షన్ నెం1గా రూపొందుతోంది.. వీజే సన్నీ, హ్రితిక శ్రీనివాస్ జంటగా నటించారు. రవి పోలిశెట్టి, మహేంద్ర గజేంద్ర, శ్రీశ్యామ్ గజేంద్ర నిర్మాతలు.. .జయశంకర్ సమర్పిస్తున్నారు. ఈచిత్రానికి సంజయ్‌శేరి దర్శకుడు.. ఈనెల24న ఈచిత్రం ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది..



# రజనీకాంత్ 'ముత్తు' రీరిలీజ్ డేట్

ఇపుడంతా 4కె రీరిలీజ్‌ల ట్రెండ్ నడుస్తోంది. అప్పట్లో ప్రేక్షకాదరణ పొందిన సినిమాలను హీరోల పుట్టినరోజులకు, సినిమా యానివర్స రీలకు అభిమానులు రీరిలీజ్ చేస్తూ పెద్దఎత్తున సందడి చేస్తున్నారు. ఈనేపథ్యంలో సూపర్‌స్టార్ రజనీకాంత్ నటించిన ముత్తు సినిమాను మళ్లీ విడుదల చేస్తున్నారు.. ఆయన అభిమానులు డిసెంబర్ 12న ఆయన పుట్టినరోజును పురస్కరించుకుని ముత్తు చిత్రాన్ని డిసెంబర్ 2న గ్రాండ్‌గా విడు దల చేస్తున్నారు. తెలంగాణ, ఆంధ్ర, రాయలసీమ, కర్ణాటక నాలుగు ప్రాంతా ల్లోని వేలాది థియేటర్లలో బ్రహ్మాండంగా ముత్తు చిత్రం విడుదలకు సిద్ధం అయ్యింది... తమిళ తలైవా సూపర్‌స్టార్ రజనీకాంత్ కెరీర్‌లో సూపర్‌హిట్ చిత్రాల్లో ముత్తు మొదటి వరుసలో ఉంటుంది. కెఎస్ రవికుమార్ దర్శకత్వంలో 1995లో విడుదలైన ముత్తులో రజనీకాంత్ సరసన మీనా హీరోయిన్‌గా నటించింది. ఎఆర్ రెహమాన్ సంగీత సారధ్యంలో అద్భుతమైన పాటలు నేటికీ శ్రోతలను,తలైవా అభిమానులను ఆకట్టుకుంటున్నాయి.. అక్టోబర్ 23, 1995న విడుదలైన ఈ చిత్రం ఆనాడు సూపర్‌హిట్ చిత్రంగా నిలవటమే కాకుండా బాక్సాఫీసు కలెక్షన్లతో పిక్ చేసింది.. తమిళనాడులోని చాలా థియేటర్లలో 176 రోజులు ఆడి అందరినీ ఆశ్చర్యంలో ముంచెత్తింది.. మన దగ్గర సంచలనం సృష్టించిన ముత్తు 1998లో జపనీస్ భాషల్లో విడుదలై సంచలన విజయం అందుకోవటమే కాకుండా దాదాపు 400 మిలియన్ యన్లను రాబట్టింది..దీంతో రజనీకాంత్ జపాన్‌లోకూడ వీరాభిమానులను సంపాదించుకున్నారు ఇక ఈచిత్రం డిసెంబర్ 2న రీరిలీజ్ అవుతుండటంతో ఆయన అభిమానులు పండుగ చేసుకుంటున్నారు.



# 'దిల్'రాజుచే జయం రవి 'సైరన్' టీజర్ రిలీజ్

'జయం' రవి హీరోగా నటిస్తున్న తాజా చిత్రం సైరన్.. హెమ్ మూవీ మేకర్స్ బ్యానర్‌పై సుజాత విజయ్ కుమార్ ఈచిత్రాన్ని రూపొందిందిస్తున్నారు. అంటోనీ భాగ్యరాజ్ దర్శకత్వం వహిస్తున్నారు. శుక్రవారం ఈసినిమా టీజర్‌ను టాలీవుడ్ సక్సెస్‌ఫుల్ ప్రొడ్యూసర్ దిల్‌రాజువిడుదల చేవారు. కోలీవుడ్‌లో వరుస విజయాలతో సెన్సేషన్‌క్రియేట్ చేస్తున్న జయం రవి మరోసారి సైరన్ వంటి డిఫరెంట్ చిత్రంతో రాబోతున్నారు. ఆయన ఇందులో సరికొత్తగా తొలిసారి సాల్ట్ అండ్ పెప్పర్ లుక్‌లోకన్పించనున్నారు. సైరన్‌సినిమాపై అనౌన్స్‌మెంట్ రోజు నుంచి అంచనాలు పెరుగుతున్నాయి.. సైరన్‌తో వెళ్లే అంబులెన్న, జయం రవి సాల్ట్ అండ్ పెప్పర్ లుక్‌లో ఖైదీగా కన్పించటం క్యూరియాసిటీని పెంచాయి.. పెరోల్‌పై జయం రవి జైలు నుంచి బయటకు వచ్చే సీన్ ద్వారా హీరో క్యారెక్టర్‌ను రివీల్ చేశారు మేకర్స్.. ప్రధానంగా రెండు పాత్రల మధ్య నడిచే



కథనుచూపించారు. ఖైదీ పాత్రలో జయం రవి నటిస్తున్నారు. పోలీసు ఇన్‌స్పెక్టర్ పాత్రలోకీర్తి సురేష్ నటిస్తున్నారు. సినిమాలోడ్రామా, ట్విస్టులు చూస్తుంటే అంచనాలు మరింత పెరుగుతున్నాయి.. ప్రముఖరైటర్ భాగ్యరాజ్ సైరన్‌చిత్రంతో దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ఫ్యామిలీ ఎమోషన్స్, యాక్షన్ థ్రిల్లింగ్ ఎలిమెంట్స్ కాంబినేషన్‌లో ఈచిత్రాన్ని భారీ బడ్జెట్‌తో రూపొందిస్తు న్నారు. జయం రవి తన కెరీర్‌లో ఇప్పటి వరకు చేయని విధంగా రెండు డిఫరెంట్ షేడ్స్‌తో మెప్పించబోతున్నారు. అలాగే జయం రవి సరసన కీర్తిసురేష్ తొలిసారిగా నటించారు. యోగిబాబు తనదైన కామెడీ పంచులతో నవ్వించటానికి సిద్ధమవుతున్నారు.. విలక్షణ నటుడు, దర్శకుడు సముద్రఖని ఇందులో కీలకపాత్రలో నటిస్తున్నారు. పోస్ట్‌ప్రొడక్షన్ పనులు ముగింపుదశకు చేరుకున్నాయి.. త్వరలోనే సినిమా ట్రైలర్, ఆడియో, మూవీ రిలీజన డేట్‌కు సంబంధించిన వివరాలను మేకర్స్ తెలియ జేయనున్నారు.

# సత్యదేవ్ మూవీ 'జీబ్రా' షూటింగ్ కంప్లీట్

టాలెంటెడ్ హీరో సత్యదేవ్, కన్నడ స్టార్ డాలీ ధనంజయ హీరోలుగా ఈశ్వర్ కార్తీక్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న యూనిక్ క్రైమ్ యాక్షన్‌ఎంటర్‌టైనర్ జీబ్రా... పద్మజ ఫిలింస్ ప్రై.లి , ఓల్డ్ టౌన్‌పిక్చర్స్ పతాకాలపై ఎస్‌ఎన్‌రెడ్డి, ఎస్.పద్మజ, బాలసుందరం, దినేష్ సుందరం నిర్మిసునతన్న ఈచిత్రంలోప్రియా భవానీ శంకర్. జెన్నిఫసర్ పిసినాటో హీరోయిన్లుగా నటిస్తున్నారు.. ప్రముఖ నటులు సత్యరాజ్, సునీల్, గరుడ రామ్, రామరాజు ఇతరకీలకపాత్రల్లో నటిస్తున్నారు.. ఇదివవరకు ఎన్నడూ చూడని అర్థికనేరాల నేపథ్యంలో యదార్ధ సంఘటనల



స్ఫూర్తితో రూపొందు తున్న ఈచిత్రం తాజాగా షూటింగ్ పూర్తిచేసుకుంది.. ఈసందర్భంగా సత్యదేవ్, డాలీ ధనంజయ తోపాటు యూనిట్ కేక్ కట్‌చేసి వ్రాప్‌అప్ పార్టీని సెలబ్రేట్ చేసుకున్నారు. ఇప్పటికే ఈ చిత్రం పోస్ట్‌ప్రొడక్షన్ పనులు కూడ శరవేగంగా జరుగుతున్నాయి. ఈచిత్రానికి ప్రముఖ సాంకేతిక నిపుణు లు పనిచేస్తున్నారు. రవి బస్రూర్ సంగీతం అందిస్తున్నారు. శ్రీలక్ష్మి సహనిర్మాతగా వ్యవహరిస్తు న్నారు. తెలుగు, కన్నడ, తమిళ, మలయాళ, హిందీభాషల్లో పాన్‌ఇండియా గా విడుదల కానుంది..

## గోరువాని చెరువుకి నీరు నింపే పనులు ప్రారంభించిన సర్పంచ్



నరసన్నపేట, నవంబర్ 18, ప్రభాతవార్త

కార్తీకమాసం సందర్భంగా నరసన్నపేట స్థానిక సంత వద్ద గోరువాని చెరువుకి నీరు పట్టేందుకు జమ్ము జంక్షన్ నుంచి సంత చెరువు వరకు కాలువ పూడికలు, వ్యర్థాలను జెసిబి సహాయంతో తీసేందుకు పనులను నరసన్నపేట మేజర్ పంచాయతీ సర్పంచ్ బురల్లి శంకర్ ప్రారంభించారు. ప్రతి ఏటా జరిగే తెప్పోత్సవానికి కూడా ముందస్తు పారిశుధ్య పనులు చేయిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సాసుపల్ల కృష్ణబాబు, వార్డు సభ్యులు గనగళ్ల వెంకట శ్రీనివాస్, బంకుపల్లి లోకనాధశర్మ, వండాన లక్ష్మణరావుతో పాటు పెద్దిరెడ్ల రాము పాల్గొన్నారు.

## దానేటి రాధారాణికి ది బెస్ట్ ఎంటర్‌వర్యూర్స్ అవార్డు

ఆముదాలవలస, నవంబర్ 18, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కాన్ఫెడరేషన్ ఆఫ్ ఉమెన్ ఎంటర్‌పరూ న్యూర్స్ (సిఓడబ్ల్యుఈ) విభాగంలో ఉత్తమ ప్రతిభ కనబరుస్తున్న ట్వింకిల్ కిడ్స్ స్కూల్ అధినేత్రి దానేటి రాధారికికి ది బెస్ట్ ఎంటర్‌పర్యూర్స్ అవార్డు ఆంధ్రప్రదేశ్‌లో శ్రీకాకుళం జిల్లా నుంచి ఎంపికైన సందర్భంగా ఈ అవార్డును విజయవాడలో శుక్రవారం అందజేసి సత్కరించారు.

## కులగణనకు పర్యవేక్షకులు వీరే



వీరఘట్టం, నవంబర్ 18, ప్రభాతవార్త

మండలంలో ఈ నెల 27 వ తేదీ నుంచి ప్రారంభమయ్యే కుల గణన సర్వేకు ఎంపీడీఓ వై.వెంకటరమణ పర్యవేక్షకులను నియమించారు. తలవరం, పనస, నందివాడ, నీలానగరం, తెట్టంగి సచివాలయాలకు ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ పవన్‌కుమార్, చలివేంద్రి, దశమంతపురం, సంత నర్సిపురం, చినగోరకాలనీ సచివాలయాలకు ఈఓపిఆర్‌డి టి.ఆర్.ఎం.నాయుడు, రేగులపాడు, హుస్సేన్‌పురం, కత్తుల కవిటి, తూడి సచివాలయాలకు డిప్యూటీ తహశీల్దార్ బి.కుమారస్వామిలను నియమించారు. అలాగే కంబర, కిమ్మి, నడిమికెల్ల, చిట్టపుడివలస సచివాలయాలకు ఎన్‌ఆర్‌ఈజిఎస్ ఏపీఓ జి.సత్యంనాయుడు, నడుకూరు, చిదిమి, బిటివాడ, వండువ సచివాలయాలకు వెలుగు ఎపిఎం ఎం.శివున్నాయుడు, వీరఘట్టం నాలుగు సచివాలయాలకు మండల వ్యవసాయ అధికారి జక్కు సౌజన్యలను నియమించినట్లు ఎంపీడీఓ వెంకటరమణ విలేకర్లకు తెలిపారు. వీరంతా కుల గణన సర్వేను వేగవంతం అయ్యే విధంగా చూడాలన్నారు.

## గ్రంథాలయాల్లో డ్రాయింగ్, క్విజ్ పోటీలు



సంతబొమ్మాళి, నవంబర్ 18, ప్రభాతవార్త

జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా సంతబొమ్మాళి, నౌపడ శాఖా గ్రంథాలయంలో విద్యార్థులకు శనివారం పలు పోటీలు నిర్వహించారు. సంతబొమ్మాళిలో ఎలిమెంట్రీ హైస్కూల్ విద్యార్థులకు వ్యాసరచన, డ్రాయింగ్, డిబేట్, క్విజ్ పోటీలు నిర్వహించారు. అలాగే నౌపడ గ్రంథాలయంలో ఎస్ఎస్‌వి విద్యానికేతన్ విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో విజేతలకు వారోత్సవాలు ముగింపు రోజున బహుమతులు అందజేస్తామని లైబ్రేరియన్ రామకృష్ణ, రూపావతి తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయ నిర్ణేతలుగా ఉపాధ్యాయులు నాగమణి, మనోజ్‌కుమార్, విద్యార్థులు పాఠకులు పాల్గొన్నారు.

## గ్రంథాలయంలో క్రీడలు అంశంపై వ్యాసరచన పోటీలు



వీరఘట్టం, నవంబర్ 18, ప్రభాతవార్త

గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా శనివారం వీరఘట్టం గ్రంథాలయంలో గ్రంథాలయాధికారి ఎం.వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో క్రీడలు అనే అంశంపై హైస్కూల్ విద్యార్థులకు వ్యాసరచన పోటీలను నిర్వహించారు. నేటి తరం విద్యార్థులు కేవలం చదువుకే పరిమితం అవుతున్న తరుణంలో క్రీడలు లేక ఆరోగ్యాలు నిర్వీర్యమవుతున్నాయని, దీనిపై అవగాహన కల్పించాలనే ఉద్దేశ్యంతో క్రీడలు అంశంపై వ్యాసరచన పోటీలను నిర్వహించామన్నారు. ఈ పోటీలకు మండలంలోని పలు హైస్కూళ్ల నుంచి విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారన్నారు. విజేతలకు ఈ సందర్భంగా బహుమతులను కూడా అందజేశారు. ఈ నెల 14వ తేదీ నుంచి ప్రారంభమైన గ్రంథాలయ వారోత్సవాలు ఈ నెల 20వ తేదీ వరకు కొనసాగుతాయని లైబ్రేరియన్ వెంకటేశ్వరరావు విలేకర్లకు తెలిపారు. ఈ వారం రోజులు పాటు వివిధ రకాల పోటీలను నిర్వహించి విద్యార్థుల్లో చైతన్యం తీసుకు రావడంతో పాటు గ్రంథాలయాలు యొక్క ఆవశ్యకతను తెలియజేస్తున్నామన్నారు.

## బాలలు భావి భారతావనికి ప్రతిబింబాలు

### స్ఫూర్తి నింపిన బాలల హక్కుల వారోత్సవాలు - ఏపీ శాసనసభాపతి తమ్మినేని సీతారాం



ఆముదాలవలస, నవంబర్ 18, ప్రభాతవార్త

బాలలు భావి భారతావనికి ప్రతిబింబాలని ఏపీ శాసనసభాపతి తమ్మినేని సీతారాం అన్నారు. శనివారం శ్రీకాకుళం కొత్తరోడ్డు వద్ద శాంతి కన్వెన్షన్‌లో ఏపీ బాలల హక్కుల కమీషన్ సభ్యులు గొండు సీతారాం ఆధ్వర్యంలో జరిగిన బాలల హక్కుల వారోత్సవాల కార్యక్రమంలో సభాపతి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ముందుగా జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలల హక్కులు అమలులో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ముందుందన్నారు. బాలల పరిరక్షణ, అభివృద్ధి విషయాల్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారన్నారు. పాఠశాలల అభివృద్ధి కోసం నాడు-నేడు వంటి బృహత్తర కార్యక్రమంకు శ్రీకారం చుట్టారన్నారు. పాఠశాలల మౌళిక సదుపాయాల కల్పనలో సిఎం చొరవ అమోఘమన్నారు. ఐక్యరాజ్య సమితి సభ్య దేశాల తీర్మానంతో బాలల హక్కుల ఒడంబడికను (కన్వెన్షన్ ఆఫ్ ది రైట్స్ ఆఫ్ ది చిల్డ్రన్) ఆమోదించిన అనంతరం 1992 నుంచి అట్టి నిబంధనలు భారతదేశం అమలు చేస్తుందని గుర్తు చేశారు. జీవించే హక్కు, రక్షణ పొందే హక్కు, అభివృద్ధి చెందే హక్కు, పాల్గొనే హక్కు, ప్రధానమైనవన్నారు. అయితే ఆడపిల్లల పట్ల వివక్ష చూపెడుతూ గర్భస్థ లింగనిర్ధారణ ద్వారా పుట్టబోయేది ఆడా మగ తెలుసుకుని ఆడపిల్ల అని తెలిస్తే భ్రూణ హత్యలకు పాల్పడడం బాధాకరమన్నారు. తద్వారా జీవించే హక్కును కోల్పోతున్నారన్నారు. ప్రపంచం శాస్త్ర సాంకేతిక రంగాల్లో అభివృద్ధి చెందుతుంటే మరో పక్క ఇలాంటి వివక్ష కొనసాగితే లింగ నిష్పత్తిలో వ్యత్యాసం ఉంటుందని, తద్వారా ఆడపిల్లలు లేని సమాజం చూడాల్సి వస్తుందని సభాపతి ఆవేదన వ్యక్తం చేశారు. ఆడ, మగ ఎవరైనా సమాన అవకాశాలు కల్పిస్తే బాలురుతో పాటు బాలికలు రాణిస్తారని అన్నారు. స్వచ్ఛంద సంస్థలు కూడా బాల్య వివాహాల నిర్మూలన, అక్రమ దత్తత నివారణ, బాలల అక్రమ రవాణా నివారించాలని సూచించారు. గ్రామ, మండల, పట్టణస్థాయి బాలల పరిరక్షణ కమిటీలు సమర్ధవంతంగా పని చేయాలని కోరారు. ఎమ్మెల్సీలు నర్తు రామారావు, పాకలపాటి రఘువర్మ, అంబేద్కర్ యూనివర్శిటీ వీసీ నిమ్మల వెంకటరావు, జిల్లా వినియోగదారుల కమిషన్ ప్రెసిడెంట్ రఘుపాత్రుని చిరంజీవి, అంతర్జాతీయ మానవహక్కుల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు పప్పల రామ్మోహన్‌రావు, రామ్ కీ ఫౌండేషన్ రీజనల్ హెడ్ కనుమెట్ట శ్రీకాంత్, డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ యూనివర్శిటీ పాలక మండలి సభ్యురాలు పేడాడ రమణకుమారి, విజయనగరం జేఎన్‌టియు పాలక మండలి సభ్యులు దుప్పల వెంకటరావు, డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్స్ మెట్ట మల్లేశ్వరరావు, జిల్లా వైద్య, ఆరోగ్యశాఖాధికారి బొడ్డేపల్లి మీనాక్షి, జిల్లా చైల్డ్ వెల్ఫేర్ కమిటీ అధ్యక్షురాలు శ్రీలక్ష్మి లైఫ్ మెడికల్ మేనేజింగ్ డైరెక్టర్ సనపల చంద్రశేఖర్, చైల్డ్‌రైట్స్ ప్రొటెక్షన్ ఫోరమ్ ఉత్తరాంధ్ర ప్రతినిధులు కొత్తకోట శ్రీనివాస్, కె.ఎల్లయ్య, బి.లవకుశ, అచ్చిరెడ్డి, మొదలవలస వాసు, చింతాడ అప్పారావు, రాజేష్, ఆనంద్ పాల్గొన్నారు.

## రోడ్ల దుస్థితిపై జనసేన, టీడీపీల ఉమ్మడి నిరసన



ఆముదాలవలస, నవంబర్ 18, ప్రభాతవార్త

నియోజకవర్గంలో ఆదివారం ఆముదాలవలస ప్రధాన రహదారిపై చింతాడ వద్ద జనసేన తెలుగుదేశం పార్టీలు ఉమ్మడిగా 'గుంతల ఆంధ్రప్రదేశ్ కు దారేది' పేరుతో పార్టీ శ్రేణులతో కలిసి నిరసన కార్యక్రమం చేపట్టాయి. ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు కూన రవికుమార్ జనసేన పార్టీ ఆముదాలవలస నియోజకవర్గ ఇన్‌చార్జ్ పేడాడ రామ్మోహన్‌రావు ప్రాతినిద్యం వహించారు. ఈ సందర్భంగా పేడాడ రామ్మోహన్ మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా రోడ్ల పరిస్థితి అధ్వాన్నంగా ఉందని, ఆముదాలవలసలో రహదారులు మృత్యుద్వారాలను తలపస్తున్నాయని, నిత్యం వేలాదిగా రాకపోకాలు సాగించే ఆముదాలవలస, శ్రీకాకుళం ప్రధాన రహదారి గత ప్రభుత్వ హయాంలో నిధుల మంజూరు కాబడినా నేటికి పనులు జరగకపోవడం ఈ ప్రభుత్వ పనితీరుకు నిదర్శమని అన్నారు. స్థానికంగా సభాపతి సీతారాం సొంత నియోజకవర్గంలో ప్రజా సమస్యలను గాలికి వదిలేసి కాలయాపన చేస్తున్నారని ఆరోపించారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిని సాధించేందుకు తెలుగుదేశం జనసేన పార్టీలు సంయుక్తంగా పోరాడి వైసీపీ ప్రభుత్వాన్ని గద్దె దించడమే లక్ష్యంగా పని చేస్తామని అన్నారు. అనంతరం కూన రవికుమార్ మాట్లాడుతూ రాష్ట్ర భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని పవన్‌కళ్యాణ్ ఉమ్మడిగా ఎన్నికలకు సిద్ధమవ్వడం అభినందనీయమని తెలిపారు. అలాగే ఆమదాలవలస నియోజకవర్గంలో జరిగిన అవినీతి, అక్రమాలపై రానున్న రోజుల్లో జనసేనతో కలిసి పెద్దఎత్తున ఆందోళనలు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంఎల్‌సి పీరుకట్ల విశ్వప్రసాద్, జనసేన సీనియర్ నాయకులు పాత్రుని పాపారావు, మండల అధ్యక్షులు కొత్తకోట నాగేంద్ర, పైడి మురళీమోహన్, ఎలకల రమణ, ఎంపీటీసీ అంపిలి విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

## టీమిండియాకు అల్ ద బెస్ట్ ... ప్లే కార్డులతో కంబరవలస విద్యార్థులు



వీరఘట్టం, నవంబర్ 18, ప్రభాతవార్త

వన్డే ప్రపంచకప్ 2023లో అదరగొడుతున్న టీమిండియాకు ప్రధానోపాధ్యాయులు మజ్జి పైడిరాజు ఆధ్వర్యంలో మండలంలోని కంబరవలస ప్రాథమిక పాఠశాల విద్యార్థులు ప్లేకార్డులతో ఆల్‌ద బెస్ట్ తెలిపారు. టీమిండియా తుది పోరుకు అర్హత సాధించింది. సెమీ ఫైనల్‌లో న్యూజిలాండ్‌ను ఓడించి ఈ టోర్నీలో ఫైనల్‌కు చేరిన తొలిజట్టుగా నిలిచింది. ఇందుకు కంబరవలస విద్యార్థులు శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆల్‌ద బెస్ట్ తెలిపారు.

## అనాధాశ్రమానికి పుట్టినరోజు వితరణ



ఇచ్ఛాపురం, నవంబర్ 18, ప్రభాతవార్త

కంచిలి మండలంలో ఉన్న సీతయ్య ఫౌండేషన్ అనాధ ఆశ్రమానికి కౌన్సిలర్ సుగ్గు ప్రేమ్‌కుమార్ సహకారమందించారు. తన మనవుడు సుగ్గు మోక్షిత్ చంద్ర పుట్టినరోజు సందర్భంగా ఆశ్రమంలో అనాధలకు అల్పాహారంతో పాటు 30కిలోల కందిపప్పు, 25 కిలోల బియ్యం అందజేశారు. 132 కెవి సబ్‌స్టేషన్ ఏఈ సుగ్గు హరీష్, దివ్య దంపతుల చేతుల మీదుగా వీటిని అందజేశారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజ్యలక్ష్మి, పట్టణ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బలివాడ ప్రకాశరావు పట్నాయక్, యువసూర్య చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఎం.రాంబాబు, 12వ వార్డు కౌన్సిలర్ ప్రతినిధి బుడ్డెపు త్రినాధరెడ్డి, మాజీ కౌన్సిలర్ సుగ్గు గీతారాణి తదితరులు పాల్గొన్నారు.

## వ్యాసరచన పోటీల్లో విజేతలు వీరే



ఇచ్ఛాపురం, నవంబర్ 18, ప్రభాతవార్త

స్థానిక శాఖా గ్రంథాలయంలో 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఆధునిక కాలంలో గ్రంథాలయాల ప్రాముఖ్యత అనే అంశంపై పోటీలు నిర్వహించారు. స్వర్ణభారతికి చెందిన సంగారు కీర్తి బాలికోన్నత పాఠశాలకు చెందిన ఎం.మౌనిక, లిఖిత మహాపాత్రోలు మొదటి మూడు స్థానాలు కైవసం చేసుకున్నారు. న్యాయనిర్ణేతలుగా సత్యన్నారాయణ, రవిశంకర్ మహాపాత్రో వ్యవహరించారు. లైబ్రేరియన్ పూర్ణచంద్ర బెహరా ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో స్వర్ణభారతి హైస్కూల్ ప్రిన్సిపాల్ ఆశి గౌరీశంకర్‌రెడ్డి పాల్గొన్నారు.

## ఓటర్ల జాబితాను నిశితంగా పరిశీలించాలి



ఇచ్ఛాపురం, నవంబర్ 18, ప్రభాతవార్త

ఓటర్ల జాబితాను నిశితంగా పరిశీలించాలని జిల్లా రెవెన్యూ అధికారి ఎం.గణపతిరావు ఆదేశించారు. నియోజకవర్గ పరిధిలో ఇచ్ఛాపురం, కవిటి, కంచిలి మరియు సోంపేట తహశీల్దార్లు, సూపర్‌వైజర్లు మరియు బిఎల్‌ఓలతో సమావేశం నిర్వహించారు. ఫారం 6, 7 మరియు 8పై చర్యలు ఎలా తీసుకోవాలో వివరించారు. యువ ఓటర్లను అత్యధికంగా ఓటర్ల జాబితాలో చేర్చాలని చనిపోయిన వారిని జాబితానుంచి తొలగించాలని చెప్పారు. చేర్పులు, మార్పులు, తొలగింపులపై సూచనలు చేశారు. వీటి పట్ల అలసత్వం ప్రదర్శిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల అధికారి శివబాల, ఎలక్షన్ డిటి శ్రీహరి, తహశీల్దార్ గురుప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## వరల్డ్‌కప్ ఫైనల్‌లో భారత్ గెలవాలని నినాదాలు



ఇచ్ఛాపురం, నవంబర్ 18, ప్రభాతవార్త

అహమ్మదాబాద్‌లో ఆదివారం జరగనున్న ఆస్ట్రేలియా ఇండియా వరల్డ్‌కప్ ఫైనల్ మ్యాచ్‌లో భారత్ క్రికెట్ టీం గెలవాలని విద్యార్థులు ర్యాలీ చేశారు. ఎం.తోటూరు సత్యసాయి స్కూల్‌లో విద్యార్థులు ఆల్‌ది బెస్ట్ అనే ఆకృతిలో కూర్చుని శుభాకాంక్షలు తెలియజేశారు. విశ్వవిజేతగా గెలవాలని విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో కరస్పాండెంట్ కృష్ణమూర్తి, సాహుకారి లక్ష్మి, కృష్ణతేజ, హెచ్‌ఎం కిరణ్‌లిమాయి, తదితరులు పాల్గొన్నారు.

## బొద్దఖాళీ వెంకటేశ్వరాలయంలో విశేష పూజలు



ఇచ్ఛాపురం, నవంబర్ 18, ప్రభాతవార్త

బొడ్డఖాళి కళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో విశేషపూజలు నిర్వహించారు. కార్తీక శనివారం సందర్భంగా అర్చకులు రేజేటి ప్రభాకర్‌శర్మ, బార్లపూడి సీతారామశర్మ ఆధ్వర్యంలో పూజలు, అభిషేకాలు నిర్వహించారు. సంతోష్‌కుమార్ కుమారి, రమేష్ దమయంతి దంపతుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## క్రీడాపోటీలకు సిద్ధం కావాలి



బూర్జ, నవంబర్ 18, ప్రభాతవార్త

జిల్లా విద్యాశాఖ ఆదేశాల మేరకు ఈనెల 21వ తేదీ నుంచి నిర్వహించనున్న మండలస్థాయి క్రీడా పోటీలకు వ్యాయామ ఉపాధ్యాయులు విద్యార్థులను సిద్ధం చేయాలని మండల విద్యాశాఖాధికారి శ్యాంసుందర్ అన్నారు. శనివారం మండల రిసోర్సు కేంద్రంలో అని ౢ పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ నెల 21వ తేదీన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వేదికగా మండల స్థాయి బాలబాలికల జూనియర్, సీనియర్స్ ఆటల పోటీలు నిర్వహించేందుకు నిర్ణయం తీసుకున్నామన్నారు. అలాగే మండలంలో ఉన్న అని ౢ మేనేజ్‌మెంట్‌ల వ్యాయామ ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు 20వ తేదీన ఫ్రీ మీట్ వర్క్ కోసం విధిగా బూర్జ జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలకు హాజరు కావాలని ఆదేశించడమైనది. ఈ కార్యక్రమంలో ఎంఈఓ 2 ధనుంజయరావు, మండల స్పోర్ట్స్ ఆర్గనైజర్ నెల్లి వెంకటరమణ మండలంలోని అన్ని మేనేజ్‌మెంట్‌ల వ్యాయామ ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బంకులో గిరిజనులకు ఉద్యోగాలు

బూర్జ, నవంబర్ 18, ప్రభాతవార్త

మన్యం జిల్లా పాలకొండలో త్వరలో నిర్వహించనున్న పెట్రోల్ బంకులో ఉద్యోగాలకు గిరిజన అభ్యర్థుల నుంచి ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఐటిడిఎ పీఓ కల్పనాకుమారి ఒ ప్రకటనలో తెలిపారు. గౌరవ వేతనంపై పని చేయడానికి సూపర్‌వైజర్ పోస్టులకు ఏదైనా డిగ్రీ పాసై ఉండాలన్నారు. పంప్‌బాయ్ 7 పోస్టులకు ఇంటర్మీడియెట్ అర్హత ఉండాలన్నారు. పార్వతీపురం మన్యం జిల్లాలో సీతంపేట, పాలకొండ, వీరఘట్టం, భామిని మండలాలు, శ్రీకాకుళం జిల్లాలో కొత్తూరు, హిరమండలం, పాతపట్నం, మందస, మెళియాపుట్టి, కంచిలి, సోంపేట, పలాస, టెక్కలి, నందిగాం, జలుమూరు, బూర్జ, లావేరు, సరుబుజ్జిలి, ఎల్.ఎన్.పేట మండలాలకు చెందిన పరిసర గ్రామాల గిరిజన అభ్యర్థులు మాత్రమే ధరఖాస్తులు ఈ నెల 27లోగా ఐటిడిఎలోని పరిపాలనాధికారి కార్యాలయానికి అందజేయాలని కోరారు.

## స్టూడెంట్ ఐకాన్ ఆఫ్ ది ఇయర్ శ్రేయ



పాతపట్నం, నవంబర్ 18, ప్రభాతవార్త

పాతపట్నం జర్నలిస్ట్ కాలనీకి చెందిన శ్రేయమిశ్రాను స్టూడెంట్ ఐకాన్ ఆఫ్‌ది ఇయర్ 2023 బిరుదుతో సత్కరించారు. శనివారం విజ యనగరం జిల్లా కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో ఆడిటోరియంలో మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన బాలల వారోత్సవాల కార్యక్రమంలో భాగంగా ముఖ్యఅతిథి జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి శ్రేయను సన్మానించారు. బాలల హక్కులను కాపాడుతూ వారికి అన్ని రంగాల్లో తర్ఫీదునిచ్చి ప్రోత్సహించే దిశగా అందరూ కృషి చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ చైర్మన్ డాక్టర్ కేసలి అప్పారావు, సిడబ్ల్యుసి చైర్‌పర్సన్ హిమబిందు, బెజ్జిపురం యూత్‌క్లబ్ ప్రోగ్రాం డైరెక్టర్ ఎం.ప్రసారావులు పాల్గొన్నారు. జిల్లా మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్ బి.శాంతకుమారి అధ్యక్షతన జరిగింది..

## సారవకోటలో గ్రంథాలయ వారోత్సవాలు



సారవకోట, నవంబర్ 18, ప్రభాతవార్త

సారవకోట శాఖా గ్రంథాలయంలో గ్రంథాలయ వారోత్సవాలు సందర్భంగా శనివారం యువత ఓటు హక్కు వినియోగం ఎంత అవసరం అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరిగింది. అలాగే మ్యూజికల్ చైర్ గేమ్ ఆడించడం జరిగింది. రిటైర్డ్ ఉపాధ్యాయులు పి.వి.నరసింహామూర్తి అలుదు గ్రామం పిల్లలకు పెన్‌లు బహుమతిగా అందజేశారు. జెడ్పీహెచ్ స్కూల్ ఉపాధ్యాయులు వై.వి.అప్పారావు, సిబ్బంది, ఆర్. ఢిల్లేశ్వరరావు పాల్గొన్నారు.

శ్రీకాకుళం వార్త 25 Glorious years



## వరల్డ్ కప్ క్రికెట్ ఫైనల్ మ్యాచ్‌లో భారత్ జట్టు గెలవాలి

### నిఖిల కలిశెట్టి విద్య వైద్య చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సంఘీభావ ర్యాలీ



రణస్థలం, నవంబర్ 18, ప్రభాతవార్త

ఆదివారం జరుగబోవు ప్రపంచకప్ క్రికెట్ ఫైనల్ మ్యాచ్‌లో భారత జట్టు విజయం సాధించాలని కోరుతూ శనివారం నిఖిల కలిశెట్టి విద్య వైద్య చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కలిశెట్టి అప్పల నాయుడు అద్వర్యంలో యువత సంఘీభావ ర్యాలీ నిర్వహించింది. ఆదివారం జరుగబోవు ప్రపంచకప్ క్రికెట్ ఫైనల్ మ్యాచ్‌లో భారత జట్టు విజయం సాధిస్తుందని అప్పలనాయుడు ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. క్రీడాకారులకు భారతీయుల ఆశీస్సులు నిండుగా ఉన్నాయని ఖచ్చితంగా ప్రతి భారతీయుడు ఆశలను క్రీడాకారులు నెరవేరుస్తారని ఆయన అభిప్రాయపడ్డారు. గత భారత క్రికెట్ టీమ్ మాజీ కెప్టెన్లు కపిల్‌దేవ్, ఎమ్ఎస్ దోనిలను స్ఫూర్తిగా తీసుకొని ప్రస్తుత కెప్టెన్ రోహిత్‌శర్మ జట్టు కూడా ప్రపంచ కప్‌ను భారతీయులకు అందజేస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం ఆయన ఆద్వర్యంలో యువత రామతీర్థాలు జంక్షన్ నుంచి పాత పోలీస్‌స్టేషన్ మీదుగా సంఘభావ ర్యాలీ జరిగింది. క్రీడాకారులు, యువతీ యువకులు పాల్గొన్నారు.

## బాల సంస్కార కేంద్రాల ఉపాధ్యాయుల శిక్షణ తరగతులు



రణస్థలం, నవంబర్ 18, ప్రభాతవార్త

మత్స్యకార సంక్షేమ సమతి ఆద్వర్యంలో శనివారం నడుకుదిటిపాలేంలోని ఎన్ఇఆర్ స్కూల్ ఆఫ ఎక్సలెన్స్‌లో బాల సంస్కార కేంద్రాల ఉపాధ్యాయుల శిక్షణ తరగతులు జరిగాయి. తొలిత ఈ శిక్షణ తరగతులను ఎమ్ఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు కె పోలయ్య జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ శిక్షణ తరగతుల్లో దేశభక్తి గీలు, సుభాషితాలు, మానవ నైతిక విలువలు, ఆసనాలు, ఆటలు నేర్పిండం జరిగిందన్నారు. ఇవి మానవ జీవనానికి ఎంతో దోహదపడతాయన్నారు. ఎన్ఇఆర్ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ డైరెక్టర్ ఎన్ తేజ, విద్యా విభాగం అధ్యక్షులు యు మహేష్, ఆర్ఎస్ఎస్ డివి రమణమూర్తి, ఎమ్ఎస్ఎస్ జిల్లా అధ్యక్షులు మాగుపల్లి పొట్టివాడు, ఉపాద్యాయులు, సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

## పరామర్శల్లో పాల్గొన్న సిరిపురం తేజేశ్వరరావు



పాతపట్నం, నవంబర్ 18, ప్రభాతవార్త

మండలం శివశంకర్ కాలనీకి చెందిన వస్త్రాల వ్యాపారి బాసిన గౌరీశంకర్ ఇటీవల ప్రమాదవశాత్తు ద్విచక్ర వాహణం నడుపుతూ వాహనం అదుపుతప్పి కిందపడి తలకు గాయమై మరణించారు. విషయం తెలుసుకున్న పాతపట్నం నియోజకవర్గ సీనియర్ నాయకులు సిరిపురం తేజేశ్వరరావు శనివారం ఆ కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఆయనతో పాటు కుటుంబ సభ్యులు భార్య బాసిన శాంతి, బాసిన సంతోష్‌కుమార్, లక్ష్మణ రావు, ఇమ్మార్తి డోలరాజు, సరాలి సర్పంచ్ పడాల షన్ముఖరావు, లింగాల వెంకటకృష్ణ తదితరులు పాల్గొన్నారు. అలాగే హిరమండలం రుగడ గ్రామానికి చెందిన టెక్నికల్ అసిస్టెంట్ ఉంగటి రాంబాబు ఇటీవల అనారోగ్యంతో మరణించారు. విషయం తెలుసుకున్న పాతపట్నం నియోజకవర్గం సీనియర్ నాయకులు సిరిపురం తేజేశ్వరరావు శనివారం ఆ కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయనతోపాటు కుటుంబ సభ్యులు ఉంగటి సింహాచలం, ఉంగటి ఆనంద్, దేవరసింహాచలం, పాల్గొన్నారు.

## రాయితీపై వేరుశనగ విత్తనాలు పంపిణీ



సంతబొమ్మాళి, నవంబర్ 18, ప్రభాతవార్త

రబీలో వేసుకునేందుకు ప్రభుత్వం రాయితీపై అందిస్తున్న వేరుశనగ విత్తనాలు శనివారం రైతులకు అందించారు. సంతబొమ్మాళి, బోరుభద్ర ఆర్‌బికెలకు ప్రభుత్వం చెరో 250 బస్తాలు వేరుశనగ విత్తనాలు సరఫరా చేసింది. బయట మార్కెట్‌లో 4వేలు పైబడి అమ్ముతున్న ఈ వేరుశనగ విత్తనాలను ప్రభుత్వం సబ్సిడీపై 1850 రూపాయలకు అందిస్తుంది. సంతబొమ్మాళి ఆర్‌బికెలో సర్పంచ్ ప్రతినిధి కళింగపట్నం అప్పారావు ఎంపీటీసీ ప్రతినిధి శిమ్మ సోమేష్ రైతులకు అందించగా బోరుభద్రలో ఎంపీపీ ప్రతినిధి మేరుగు అప్పారావు, ఎంపీటీసీ ప్రతినిధి చింతాడ చిన్నారావు రైతులకు అందించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌బికె సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## టీడీపీ హయాంలోనే రహదారులకు ప్రాధాన్యత



కోటబొమ్మాళి, నవంబర్ 18, ప్రభాతవార్త

తెలుగుదేశం ప్రభుత్వంలోనే రహదారులకు అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందని మాజీ ఎంపీపీలు వెలమల విజయలక్ష్మి కామేశ్వరరావు, తర్ర రామకృష్ణ అన్నారు. టీడీపీ జనసేన పార్టీల ఉమ్మడి సారధ్యంలో గుంతల ఆంధ్రప్రదేశ్‌కు దారేది కార్యక్రమంలో భాగంగా శనివారం కోటబొమ్మాళి, లకందిడ్డి వెళ్లే రహదారిలో గుంతలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో రహదారులపై ఏర్పడ్డ గుంతలు పూడ్చే పరిస్థితి కూడా లేదన్నారు. గ్రామీణ రహదారుల్లో ఎక్కడా తట్టెడు మట్టికి నోచుకోలేదన్నారు. టీడీపీ విజయం సాధిస్తుందని మళ్లీ రహదారులు బాగు పడతాయన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బోయిన రమేష్, టెక్కలి నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు కణితి కిరణ్, టెక్కలి నియోజకవర్గం తెలుగు మహిళ అధ్యక్షురాలు పూజారి శైలజ సత్యన్నారాయణ, మాజీ సర్పంచ్ దేవాది సింహాద్రి, కర్రి అప్పారావు, కోరాడ పెద్దగోవింద, లాడి శ్రీనివాసరావు, నక్క కృష్ణారావు, గుండ లక్ష్మణరావు, సుధీర్, తదితరులు ఉన్నారు.


## బాబుతోనే భవిష్యత్తు



కోటబొమ్మాళి, నవంబర్ 18, ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుతోనే ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి సాధ్యమని మండలం చీపుర్లుపాడు పంచాయతీ మాజీ సర్పంచ్ గుండ లక్ష్మణరావు అన్నారు. బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా టీడీపీ మేనిఫెస్టోలో పొందుపర్చిన పథకాలు గూర్చి ప్రజలకు వివరించి ప్రమాణపత్రాలు అందజేశారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే హామీ ఇచ్చిన పథకాలు అన్ని అమలులోకి వస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో ఈయన వెంట మాజీ ఎంపీటీసీ ప్రతినిధి వెలమల చిన్నారావు, బొడ్డురమణయ్య, కొత్తపల్లి గ్రామంలో మాజీ సర్పంచ్ ప్రతినిధి సిమ్మ సింహాచలం, సీతన్నపేట గ్రామంలో ఎం.రాజు ఆధ్వర్యంలో, హరిశ్చంద్రపురంలో హనుమంతు అప్పలరాజు ఆధ్వర్యంలో ఎల్.రామప్పడు తదితరులు కార్యక్రమంలో పాల్గొని పథకాలు గురించి వివరించారు. అలాగే పాకివలస గ్రామంలో బూత్ నెంబర్ 250లో చింతల సింహాచలం, బోర అప్పారావుల ఆధ్వర్యంలో పథకాలు గూర్చి వివరించారు. అలాగే కురుడు గ్రామంలో బోర నాగభూషణరావు ఆధ్వర్యంలో కార్యక్రమం చేపట్టారు.

## గణితంపై ఆసక్తి కలుగుతుంది..



కోటబొమ్మాళి, నవంబర్ 18, ప్రభాతవార్త

గణితంపై భయాన్ని తొలగించి ఆసక్తి కలుగుటకు గణిత దశావధానం ఎంతో దోహదపడుతుందని స్థానిక బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి.గోవిందరావు అన్నారు. కంచిలి మండలం బూరగాం గ్రామానికి చెందిన గణిత అవధాని మద్దు తిరుపతిరావు విద్యార్థులకు వివిధ అంశాలపై అడిగిన ప్రశ్నలకు క్షణాల్లో సమాధానం చెప్పి అందరినీ ఆశ్చర్యపరిచారు. మొదటి నుంచి చివరి వరకు అడిగిన ప్రశ్నలకు సక్రమంలో సమాధానం చెప్పి అందరినీ ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా అవధానికి ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కె.చలపతిరావు, సామ సంజీవరావు, ఎం.దేశిని, శేషాచలం, ఆర్.నీలం, సోమశేఖరరావు, నిర్మల, ఉషారాణి, విజయలక్ష్మి, రమణమూర్తి, నీరజ, సన్యాసమ్మ తదితరులు ఉన్నారు.

19-11Pg10exHMNWJQEBPRCKT:Layout 1 1/1/02 6:03 AM Page 1



# ప్లేయర్ ఆఫ్ ది టోర్నీ ఎవరికో?

## ఇప్పటి వరకూ 8 మందికి దక్కిన అవార్డు



హైదరాబాద్, నవంబరు 18, ప్రభాతవార్త: వరల్డ్ కప్ టోర్నీలో ఉత్తమ ఆటగాడిని ప్లేయర్ ఆఫ్ ది టోర్నీ అవార్డుతో అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) సత్కరిస్తుంది. ఈ నేపథ్యంలో ఈ 2023 వరల్డ్ కప్ టోర్నీలో హీరో ఎవరనేది ఆసక్తికరంగా తయారయింది. ఈ ఎడిషన్‌లో ప్లేయర్ ఆఫ్ ది టోర్నీగా ఏ ఆటగాడికి దక్కుతుందో అనేదానిపై ప్రస్తుతం సర్వత్రా చర్చ జరుగుతోంది. ఈ టోర్నీలో భారత్ బ్యాటర్ విరాట్ కోహ్లీ ఇప్పటికే 711 పరుగులు బాదిటాప్‌లో ఉన్నాడు. ఈ క్రమంలో వరల్డ్ కప్ చరిత్రలోనే అత్యధిక పరుగులు కొట్టిన బ్యాటర్‌గా నిలిచాడు. ఇక కెప్టెన్ రోహిత్ శర్మ 550 పరుగులు చేసి నిలకడగా జట్టుకు అదిరే ఆరంభాలు అందిస్తున్నాడు. వీరితో పాటు, పేస్ బౌలర్ షమీ ఇప్పటికే 23 వికెట్లు తీసి అగ్ర స్థానంలో ఉన్నాడు. ఈ లిస్ట్‌లో ఆస్ట్రేలియా స్పిన్నర్ 22 వికెట్లతో రెండో స్థానంలో ఉన్నాడు. అంతేకాకుండా భారత్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా కూడా నిలకడగా రాణిస్తూ 18 వికెట్లు పడగొట్టాడు. ఈ నేపథ్యంలో ప్లేయర్ ఆఫ్‌ది టోర్నీ ఎవరిని వరిస్తుందనేది ఆసక్తికరంగా మారింది. కాగా అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ ఆధ్వర్యంలో తొలిసారిగా 1975లో వన్డే ప్రపంచ కప్ టోర్నమెంట్‌ను ప్రారంభించింది. అయితే తొలి నాలుగు ఎడిషన్లకు భిన్నంగా 1992 ప్రపంచ కప్ స్టార్ట్ అయింది. ఈ ఎడిషన్ నుంచే టోర్నమెంట్‌లో అత్యుత్తమ ప్రదర్శన కనపరచిన ప్లేయర్‌ను క్రికెట్ కౌన్సిల్ మ్యాన్ ఆఫ్ ది సిరీస్ అవార్డుతో సత్కరిస్తోంది. అప్పటి నుండి వరుసగా 8 ఎడిషన్లలో ఈ అవార్డును ఆయా ఆటగాళ్లకు ప్రదానం చేసింది. అయితే ఎనిమిదిలో భారత్, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ జట్ల ప్లేయర్లు రెండేసి సార్లు ఈ అవార్డులు పొందగా, శ్రీలంక, దక్షిణాఫ్రికా ఆగటాళ్లు ఒక్కోసారి చొప్పన ఈ అవార్డును దక్కించుకున్నారు. 1992లో జరిగిన మ్యాచ్‌లో న్యూజిలాండ్ మాజీ కెప్టెన్ మార్టిన్ క్రోవ్ ప్రపంచ కప్ హిస్టరీలో తొలి మ్యాన్ ఆఫ్‌ది సిరీస్ అవార్డును అందుకున్నాడు. ఆ టోర్నీలో మార్టిన్ 9 మ్యాచ్‌ల్లో 456 పరుగులు చేశాడు. కానీ ఈ ఎడిషన్‌లో కివీస్ సెమీస్‌లోనే నిష్క్రమించింది. అలాగే 1992 మ్యాచ్‌లో శ్రీలంక దిగ్గజ క్రికెటర్ సనత్ జయసూర్య ప్లేయర్ ఆఫ్ ది టోర్నీగా నిలిచాడు. ఈ ఎడిషన్‌లో అతడు 221 పరుగుతో సహా 7 వికెట్లు పడగొట్టాడు. ఈ టోర్నీలో శ్రీలంక విజేతగా కూడా నిలిచింది. ఇక 1999లో జరిగిని వర్డ్ కప్ టోర్నీలో దక్షిణాఫ్రికా మాజీ ప్లేయర్ లాన్స్ క్లూస్‌నర్ ఆల్ రౌండ్ ప్రదర్శనతో అదరగొట్టాడు. బ్యాట్‌తో 281 పరుగులు చేఇన క్లూస్‌నర్ 17 వికెట్లు నేలకూల్చి ఈ టోర్నీలో మ్యాన్ ఆఫ్ ది సిరీస్ అవార్డును సొంతం చేసుకున్నాడు. కాగా 2003 సంవత్సరంలో మాస్టర్ బ్లాస్టర్ సచిన్ తెందూల్కర్ వరల్డ్ కప్‌లో మ్యాన్ ఆఫ్ ది సిరీస్ అవార్డును అందుకున్న తొలి భారత్ జట్టు ప్లేయర్‌గా నిలిచాడు. సచిన్ ఏకంగా ఈ టోర్నీలో 673 పరుగులు బాది రికార్డు నెలకొల్పాడు. ఈ రికార్డును దాదాపు 20 ఏళ్ల తర్వాత ప్రస్తుత 2023 ప్రపంచ కప్ టోర్నీలో విరాట్ కోహ్లీ బద్దలుగొట్టాడు. 2007లో ఆస్ట్రేలియా బౌలర్ గ్లెన్ మెక్‌గ్రాత్ ప్రపంచ కప్‌లో ప్లేయర్ ఆఫ్ ది టోర్నీగా నిలిచాడు. ఇతను టోర్నీలో 26 వికెట్లు పడగొట్టి ఈ అవార్డును అందుకున్న తొలి బౌలర్‌గా నిలిచాడు. అప్పటి వరకూ ఈ అవార్డును బ్యాటర్ లేదా ఆల్ రౌండర్‌లు దక్కించుకున్నారు. అలాగే 2011లో భారత్ రెండో సారి వరల్డ్ కప్‌ను సొంతం చేసుకున్న వేళ భారత్ జట్టు ఆల్ రౌండర్ యువరాజ్ సింగ్ మ్యాన్ ఆఫ్ ది సిరీస్ అవార్డును అందుకున్నాడు. 2011లో భారత్ విశ్వ విజేతగా నిలవడంలో యువరాజ్ పాత్ర కీలకమైంది. ఈ టోర్నీలో యువరజ్ 362 పరుగులు, 15 వికెట్లు తీసి ఆల్ రౌండ్ ప్రదర్శనతో మెరిశాడు. 2015లో ఆస్ట్రేలియా పేస్ బౌలర్ మిచెల్ స్టార్క్ ఆ ఎడిషన్‌లో 22 వికెట్లు తీస ప్లేయర్ ఆఫ్ ది టోర్నీగా నిలిచాడు. అయితే వరల్డ్ కప్ హిస్టరీలో ఈ అవార్డును అందుకున్న రెండో బౌలర్ స్టార్క్ అయితే రెండు సార్లు కూడా ఈ అవార్డు ఆసీస్ బౌలర్లకే దక్కింది. అలాగే 2019లో జరిగిన ప్రపంచ కప్‌లో న్యూజిలాండ్ కెప్టెన్ కేన్ విలియమ్స్‌ను ప్లేయర్ ఆఫ్ ది టోర్నీ అవార్డు వరించింది. ఈ టోర్నీలో కేన్ 578 పరుగులు చేశాడు.

# వరల్డ్ కప్ హై ఓల్టేజ్ మ్యాచ్ అంపైర్ల ఎంపిక

హైదరాబాద్, నవంబరు 18, ప్రభాతవార్త: భారత్, ఆస్ట్రేలియా మధ్య జరుగుతున్న వన్డే వరల్డ్ కప్ ఫైనల్ మ్యాచ్‌కు అంపైర్లను అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ ఎంపిక చేసింది. ఈ హై ఓల్టేజ్ మ్యాచ్‌కు సంబంధించి సమ్మిట్ క్లాస్‌కు ఆన్ ఫీల్డ్ అంపైర్లుగా రిచర్డ్ ఇల్లింగ్ వర్త్ (ఇంగ్లండ్), రిచర్డ్ కెటిల్ బరో (ఇంగ్లండ్)లను ప్రకటించింది. భారత్, న్యూజిలాండ్ మధ్య జరిగిన సెమీ ఫైనల్‌కు ఇద్దరు ఆన్ ఫీల్డ్ అంపైర్లలో ఇల్లింగ్ వర్త్ ఒకరు, ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా మధ్య జరిగిన సెమీ ఫైనల్‌లో కెటిల్ బరో అంపైర్గా వ్యవహరించారు. ఫైనల్‌కు జోయెల్ విల్సన్ (వెస్టిండీస్), క్రిస్టోఫర్ గఫానీ (న్యూజిలాండ్) థర్డ్, ఫోర్త్ అంపైర్లుగా ఉంటారు. విల్సన్, గఫానీలు భారత్ వర్సెస్ న్యూజిలాండ్, ఆస్ట్రేలియా వర్సెస్ దక్షిణాఫ్రికా సెమీ ఫైనల్స్‌కు థర్డ్ అంపైర్లుగా ఉన్నారు.

# ప్రత్యేక ఆకర్షణగా ఫైనల్ మ్యాచ్

## లేజర్ లైట్ షో, బాలీవుడ్ సింగర్స్ పెర్ఫార్మెన్స్

హైదరాబాద్, నవంబరు 18, ప్రభాతవార్త: వన్డే వరల్డ్ కప్ టోర్నీకి ఆతిథ్య భారత్ ఫైనల్‌ను అట్టహాసంగా, ప్రత్యేక ఆకర్షణగా నిర్వహించాలని నిర్ణయించింది. 2023 వరల్డ్ కప్ ఫైనల్ మ్యాచ్ ప్రారంభం, ముగింపు వేడుకలను గ్రాండ్‌గా చేయనుంది. గుజరాత్‌లోని అహ్మదాబాద్ నరేంద్ర మోదీ స్టేడియంలో ఆదివారం ఈ టైటిల్ మ్యాచ్‌లో జరగనుంది. ఈ మేరకు బోర్డ్ ఆఫ్ కంట్రోల్ ఫర్ క్రికెట్ ఇన్ ఇండియా (బీసీసీఐ) వీటికి సంబంధించిన వివరాలను శనివారం అధికారికంగా ప్రకటించింది. ఎప్పుడెప్పుడుఏయేకార్యక్రమాలు ఉంటాయో అనేది షెడ్యూల్‌ను విడుదల చేసింది. మునుపెన్నడూ లేని విధంగా అత్యంత ప్రతిష్టాత్మకంగా ఫైనల్ మ్యాచ్ జరగనున్నట్లు ఒక ప్రకటనలో వెల్లడించింది. వరల్డ్‌కప్‌తుది మ్యాచ్ ప్రారంభమయ్యే 2 గంటలకు ముందు మధ్యాహ్నం 1.35 గంటల నుండి 1.50 గంటల మధ్య వాయుసే విన్యా సాలు జరగనున్నాయి. భారత వైమానిక దళానికి చెందిన సూర్య కిరణ్ ఏవియేషన్ బృందం ఆధ్వర్యంలో ఈ వాయుసేన విన్యాసాలు నిర్వహిస్తుంది. అలాగే తొలుత డ్రింక్స్ బ్రేక్ ఏర్పాటు చేసింది. గుజరాత్‌కు చెందిన ప్లేబ్యాక్ సింగర్ ఆదిత్య గాఢ్వీ పెర్ఫార్మెన్స్ ఉండనుంది. పలు గుజరాతీ సినిమాల్లో పనిచేసిన విశేష అనుభం ఆదిత్య గాఢ్వీకి ఉంది. పలు భాషల్లో సైతం అవలీలగా పాటు పాడిన నైపుణ్యం ఉంది. అలాగే ఇన్నింగ్స్ బ్రేక్ సమయంలో తొలి ఇన్నింగ్స్ తర్వాత బ్రేక్ సమయంలో అద్భుతమైన సాంస్కృతిక కార్యక్రమం ఉండనుంది. ఈ కార్యక్రమంలో పాపులర్ సింగర్స్ ప్రతీమ్ చక్రబొర్తి, జొనితా గాంధీ, నకాశ్ అజీజ్, అమిత్ మిశ్రా, అక్సా సింగ్, తుషార్ జోషి ప్రదర్శన ఏర్పాటు ఉంటుంది. ఇక సెకండ్ డ్రింక్స్ బ్రేక్ టైమ్‌కు సంబంధించి రెండో ఇన్నింగ్స్ విరామ సమయంలో లేజర్ లైట్ షో ఉండనుందని భారత్ క్రికెట్ బోర్డు పేర్కొంది. మరోపక్క ఫైనల్ మ్యాచ్ సందర్భంగా ఫ్యాన్స్ ఇప్పటికే భారీసంఖ్యలో అహ్మదాబాద్ చేరుకుంటున్నారు. ఈ మెగా ఫైనల్ మ్యాచ్‌ను వీక్షించేందుకు దేశంతో పాటు, ప్రపంచ వ్యాప్తంగా పలువురు ప్రముఖులు, విఐపీలు వస్తుండటంతో అందుకు తగినట్లుగా రవాణా సౌకర్యాలకు సంబంధిత కేంద్ర ప్రభుత్వ శాఖలు ఏర్పాట్లు చేశాయి.

# బిగ్ స్క్రీన్లపై టైటిల్ పోరు

## వరల్డ్ కప్‌తో ఓటర్లకు గాలం

హైదరాబాద్, నవంబరు 18, ప్రభాతవార్త: తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్న వేళ రాజకీయ నేతలు ఓటర్లను ఆకర్షించేందుకు వచ్చిన ఏ అవకాశాన్ని వదులుకోవడం లేదు. ఈ క్రమంలోనే ప్రస్తుతం వరల్డ్ కప్ ఫైనల్ మ్యాచ్‌తో ఓటర్లకు గాలం వేసేందుకు వివిధ పార్టీల నేతలు సిద్ధమయ్యారు. ముఖ్యంగా యువను ఊపేస్తున్న వరల్డ్ కప్ ఫీవర్‌నుసొమ్ము చేసకునేందుకు అన్నిపార్టీల నేతలు ప్రయత్నాలు ప్రారంభించారు. ఇండియా ఫైనల్స్‌కు చేరడం, దీనికి ప్రత్యర్థి గట్టి పోటీ ఇచ్చే ఆస్ట్రేలియా కావడంతో ఈ మ్యాచ్‌పై భారీ అంచనాలు ఉన్నాయి.

2003లో భారత్‌ను ఓడంచిన ఆస్ట్రేలియాతో లెక్క సరిచేయడానికి బారత్‌కు 20 ఏళ్ల తర్వా త వచ్చిన అవకాశం కావడంతో ఈమ్యాచ్ ఉత్కంఠ కలిగిస్తోం ది. దీంతో గ్రేటర్ హైదరాబాద్‌తో పాటు, తమ తమ నియోజకవర్గాల పరిధిలో క్రికెట్ అభిమానులు ఎక్కువగా ఉన్న ప్రాంతాలను గుర్తించే పనిలో పార్టీల నేతలు ఉన్నారు. ఆయా ప్రాంతాల్లో పెద్ద పెద్ద ఎల్ఈడీ తెరలను ఏర్పాటు చేసి ఆదివారం మధ్యాహ్నం 2 గంటకు ప్రారంభమయ్యే వరల్డ్ కప్ ఫైనల్ మ్యాచ్‌ను ప్రత్యక్ష ప్రసారం చేసే పనిలో పడ్డారు. ఇలా బిగ్ స్క్రీన్లను ఏర్పాటు చేసి మ్యాచ్‌ను లైవ్ ఇవ్వడం ద్వారా ముఖ్యంగా యువ ఓటర్లకు గాలం వేయవచ్చని నేతలు భావిస్తున్నట్లు తెలియవచ్చింది. మరోపక్క మ్యాచ్ మధ్యలో ఓవర్ పూర్తయినప్పుడు సెకన్ల వ్యవధిలో పలు ప్రకటనలు వస్తుంటాయి. ఆ సమయంలో తమ పార్టీ గుర్తుకు ఓటేయాలంటూ అభ్యర్థించే ప్రకటనలను ప్రసారం చేసే పనిలో నిమగ్నమైనట్లు సమాచారం. కాగా వరల్డ్ కప్ ఫైనల్ మ్యాచ్‌ను ప్రజలు ఒకే చోట వీక్షించేలా ఆంధ్రప్రదేశ్‌లో పెద్ద పెద్ద స్క్రీన్లను ఏర్పాటు చేస్తున్నారు. ఇందులో భాగంగా ఆంధ్రప్రదేవ్‌లో 13 ఉమ్మడి జిల్లా కేంద్రాల్లో భారీ స్క్రీన్లను ఏర్పాటు చేస్తున్నట్లు ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ ప్రకటించింది. దాదాపు 2 లక్షల మందికి పైగా ఈ మ్యాచ్ చూసేలా పెద్ద పెద్ద స్క్రీన్లను వినియోగిస్తున్నట్లు తెలిపింది. ఇందుకయ్యే మొత్తం ఖర్చును అసోసియేషన్ భరిస్తోంది. దేశంలోనే తొలిసారిగా వరల్డ్ కప్-2003 సెమీ ఫైనల్ మ్యాచ్‌ను అభిమానులు వీక్షించే విధంగా విజయవాడ, విశాఖపట్నం, కడపలో ఏర్పాటు చేసిన బిగ్ స్క్రీన్లకు మంచి స్పందన వచ్చిందని, దీన్ని దృష్టిలో ఉంచుకుని ఫైనల్ మ్యాచ్‌ను రాష్ట్రంలోని అన్ని ఉమ్మడి జిల్లా కేంద్రాల్లో క్రికెట్ ప్రియులు వీక్షించే విధంగా అందుబాటులోకి తెస్తున్నట్లు పేర్కొంది.

# సెలక్షన్ కమిటీ ఛైర్మన్‌గా సోహైల్ తన్వీర్

## పాక్ క్రికెట్ మేనేజ్‌మెంట్‌లో కీలక నియామకాలు


హైదరాబాద్, నవంబరు18, ప్రభాతవార్త:ప్రపంచ కప్-2023లో పేలవంగా ప్రదర్శించి ఘోర పరాజయం పాలైన పాకిస్థాన్ క్రికెట్‌కు సంబంధించి కింది నుండి పై స్థాయి వరకూ ప్రక్షాళన చేస్తోంది. వరల్డ్ కప్‌లో ఆడిన తీరుకు బాధ్యత వహిస్తూ జట్టు కెప్టెన్‌తో సహా, సెలక్షన్ బోర్డ్‌లో పలు కీలక వ్యక్తులు తమ తమ పదవులకు ఇప్పటికే రాజీనామా చేశారు. మరోపక్క పాకిస్థాన్ త్వరలో ఆస్ట్రేలియా పర్యటనకు వెళ్ల నుండి. ఈ క్రమంలో ఆస్ట్రేలియాపర్యటనకు ముందే పాకిస్థాన్‌క్రికెట్ బోర్డు పలునియమకాలు చేపట్టింది. ఇందులో భాగంగా రెండు రోజుల క్రితం టీ-20, టెస్టులకు కొత్త కెప్టెన్‌లను ప్రకటించిన పాకిస్థాన్ క్రికెట్ బోర్డు తాజాగా మేనేజ్‌మెంట్‌లోని కీలక పదవుల్లో నియామకాలు చేపట్టింది. ఇందులో భాంగంగా పాకిస్థాన్ జూనియర్ సెలక్షన్ కమిటీ ఛైర్మన్‌గా మాజీ క్రికెటర్ సోహైల్ తన్వీర్‌ను నియమించింది. ఈ సెలక్షన్ కమిటీ పాకిస్థాన్ అండర్ 19 జట్టు సభ్యులను ఎంపిక చేస్తుంది. కింది స్థాయి నుండే సమర్థత కలిగిన వారిని ఎంపిక చేయనుంది. అలాగే చీఫ్ సెలెక్టర్‌కు సంబ్ణంధించి పాకిస్థాన్ మాజీ క్రికెటర్ ఇంజామామ్ ఉల్ హక్ వరల్డ్ కప్ సెమీస్‌లో ఓటమి తర్వాత తాజాగా చీఫ్ సెలక్టర్ పదవికి రాజీనామా చేశారు. దీంతో పాకిస్థాన్ క్రికెట్ బోర్డు మాజీ బౌలర్ వహాబ్ రియాజ్‌కు చీఫ్ సెలెక్టర్ బాధ్యతలను అప్పగించింది. కాగా 2008లో అంతర్జాతీయ అరంగేట్రం చేసిన రియాజ్ 27 టెస్టులు, 91 వన్డేలు, 36 టీ-20 మ్యాచ్‌లు ఆడాడు. మూడు ఫార్మాట్లలో కలిపి 237 వికెట్లు తీశాడు. అలాగే డైరక్టర్ అండ్ హెడ్ కోచ్‌కు సంబంధించి పాకిస్థాన్ పురుషుల జట్టు డైరక్టర్, జట్టు హెచ్ కోచ్‌గా మాజీ క్రికెటర్ మహ్మద్ హాఫీజ్‌ను నియమించింది. హాఫీజ్ ఇది వరకూ బీసీబీ టెక్నికల్ కమిటీలో సభ్యునిగా ఉన్నాడు. ఇక పాకిస్థాన్ తరపున హాఫీజ్ 55 టెస్టులు, 218 వన్డేలు, 119 టీ-20 మ్యాచ్‌లకు ప్రాతనిధ్యం వహించాడు. అన్ని ఫార్మాట్లలలో కలిపి 12,780 పరుగులు చేసి 253 వికెట్లు పడగొట్టాడు. వీటితో పాటు టీ-20 కెప్టెన్‌గా పేస్ బౌలర్ షహీన్ షా అఫ్రిదీని, టెస్ట్ కెప్టెన్‌గా బ్యాటర్ షాన్ మసూద్‌ను నియమించింది.

# హిందూజా చేతికి రిలయన్స్ కేపిటల్

న్యూఢిల్లీ, నవంబరు 18: ఒకప్పుడు దేశంలోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా బిలియనీర్ల జాబితాలో అనిల్ అంబానీ ఒకరుగా నిలిచిన విషయం విదితమే. అయితే వాక్యపారాలు కుప్పకూలడం తో ఆయన కంపెనీలు దివాలా తీశాయి. బిలియనీర్ కూడా పేదవాడిగా మారిపోయారు. అప్పుల ఊబిలో కూరుకుపోయిన అనిల్ అంబానీకి చెందిన రిలయన్స్ కేపిటల్ కంపెనీ రిజల్యూషన్ ప్లాన్‌ను రిజర్వ్ బ్యాంకు ఆమోదించింది. రిజర్వ్ బ్యాంకరు తాజా చర్యతో హిందూజా గ్రూప్ కంపెనీ ఇండస్ ఇండ్ ఇంటర్నేషనల్ హోల్డింగ్స్ లిమిటెడ్ (ఐఐహెచ్ఎల్) రిలయన్స్ కేపిటల్ కొనుగోలుకు మార్గం సుగమ మైంది. మరోవైపు రిలయన్స్ కేపిటల్ స్టాక్ బిఎస్ఇ ఇండెక్స్‌లో ట్రేడింగ్ పరిమితం చేయబడిన విషయం విదితమే. అనిల్ అంబానీకి చెందిన రిలయన్స్ కేపిటల్ స్టాక్ మార్కెట్‌కు అడ్మినిస్ట్రేటర్ నవంబరు 17, 2023 లేఖ ద్వారా రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా నుంచి అందిన గ్రీన్ సిగ్నల్ గురించి వెల్లడించింది. అప్పుల ఊబిలో ఉన్న కంపెనీ కొనుగోలుకు హిందూజా గ్రూప్ రూ.9,650 కోట్లు వెచ్చించేందుకు ఆఫర్ చేసే అత్యధిక బిడ్డర్‌గా నిలిచింది. చెల్లింపుల్లో డిఫాల్ట్ కావడంతో పరిపాలనా సమస్యల దృష్ట్యా రిలయన్స్ కేపిటల్ బోర్డును రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా నవంబరు 29, 2021న రద్దుచేసిన విషయం విదితమే. దీంతో కార్పొరేట్ దివాలా పరిష్కార ప్రక్రియ (సిఐఆర్‌పి)కి సంబంధించి రిజర్వ్ బ్యాంకు నాగేశ్వరరావు వైని నిర్వాహకుడిగా నియమించింది. ఫిబ్రవరి 2022లో రిలయన్స్ కేపిటల్ విక్రయానికి ఆర్‌బిఐ నియమించిన అడ్మినిస్ట్రేటర్ లిక్విడేషన్ ప్రక్రియలో భాగంగా బిడ్లను ఆహ్వానించింది.

# సిఇఒను తొలగించిన ఓపెన్‌ఎఐ

ముంబై, నవంబరు 18: ప్రస్తుతం ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ రంగంలో చాట్‌జిపిటి పెను సంచనలంగా మారిన విషయం విదితమే. ఇది ప్రపంచ దిగ్గజాలైన గూగుల్-మైక్రోసాఫ్ట్ మధ్య పెద్ద పోటీకి తెరదీసింది. తాజాగా కంపెనీలో జరుగుతున్న పరిణామాలు వ్యాపార రంగంలోనే పెద్ద షాకింగ్ వార్తగా నిలిచింది. వాస్తవా అతని పనితీరుతో తృప్తిచెందని కంపెనీ బోర్డు శామ్‌ను బోర్డు నుంచి తొలగిస్తున్నట్లు ప్రకటించింది. ఆయన స్థానంలో తాత్కాలికంగా చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్ మిరా మురాతీ బాధ్యతలు చేపట్టారు. ఈ ప్రకటనతో కంపెనీ సహ-వ్యవస్థాపకుడు గ్రిగ్ బ్రోక్మెన్ కంపెనీని వీడుతున్నట్లు కొన్ని గంటల్లో ప్రకటించడం అందరినీ ఆశ్చర్యానికి గురిచేస్తోంది. ఫుల్‌టైమ్ సిఇఒ కోసం కంపెనీ అధికారిక శోధనను నిర్వహించనున్నట్లు బోర్డు ప్రకటించింది. యాప్‌ను విడుదల చేయాలనే ఆల్ట్‌మాన్ గత సంవత్సరం తీసుకున్న నిర్ణయం అతను ఊహించని విధంగా ఫలించింది. నిష్క్రమణపై స్పందిస్తూ, ఓపెన్ ఏఐలో తాను గడపిన సమయాన్ని




ప్రేమిస్తున్నట్లు మాజీ సిఇఒ సామ్ ఆల్ట్‌మన్ పేర్కొన్నారు. ఆ సమయంలో ప్రతిభావంతులైన వ్యక్తులతో కలిసి పనిచేయడం ఇష్టపడ్డారని పేర్కొన్నారు. అయితే రానున్న కాలంలో ఆయన ప్రత్యర్థి కంపెనీల్లో చేరతారా అనే విషయం తెలియాల్సి ఉంది. ఇదే క్రమంలో నిష్క్రమించిన సహవ్యవస్థాపకుడు గ్రిగ్ కంపెనీ ప్రారంభం గురించి గుర్తుచేసుకున్నారు. 8యేళ్ల కిందట తన అపార్ట్‌మెంట్‌లో కంపెనీని ప్రారంభించినప్పటి నుంచి కలిసి నిర్మించడంపై తాను చాలా గర్వపడుతున్నానని చెప్పారు. బృందంగా కష్టమైన మరియు గొప్ప సమయాలను ఎదుర్కొన్నామని గుర్తుచేసుకున్నారు. అయితే నికి ఓపెన్ ఎఐ సంస్థ చాట్‌జిపిటిని నిర్మించింది. ఈ కంపెనీకి సామ్ ఆల్ట్‌మన్ సిఇఒగా ఉండేవారు.

# నయా వ్యాపారంలోకి ముఖేష్ అంబానీ

ముంబై, నవంబరు 18: రిలయన్స్ జియో ఒక క్లౌడ్ ఆధారిత ల్యాప్‌టాప్‌ను ప్రారంభించాలని యోచిస్తోంది. దీనిని 'డంబ్ టెర్మినల్' అని పిలుస్తారు. దీని ధర సుమారు రూ.15వేలు ఉండనుంది. సాదారణంగా ఒక పర్సనల్ కంప్యూటర్ కొనడానికి ప్రస్తుతం రూ.50వేలు ఖర్చవుతుంది. అందుకే హార్డ్‌వేర్ అమ్మ కాలతో పాటుగా దేశంలో వినియోగదారులకు నెలవారీ క్లౌడ్ పర్సనల్ కంప్యూటర్లను సబ్‌స్క్రిప్షన్ ప్రాతిపదికన అందించాలని జియో యోచిస్తోంది. క్లౌడ్ ల్యాప్‌టాప్ మెమరీని, ప్రాసెసింగ్‌ను జియో క్లౌడ్‌కి మారుస్తుంది. దీని కారనంగా వినియోగదారులు వేగవంతమైన సేవలను



పొందేందుకు వీలు కల్పించబడుతుంది. కొత్త కంప్యూటర్ లేదా ల్యాప్ టాప్ కొనుగోలు చేయకూడదనుకునే వారు కంప్యూటింగ్ ఫీచర్‌లను యాక్సెస్ చేయడానికి క్లౌడ్ పిసి సాఫ్ట్‌వేర్‌ను ఏదైనా డెస్క్‌టాప్ లేదా స్మార్ట్‌టివిలో ఇన్‌స్టాల్ చేయవచ్చు. కేవలం జియో ఓఎస్ మాత్రమే కాకుండా విండోస్ కూడా సపోర్ట్ చేస్తుందా లేదా అనే విషయంపై ఇంకా స్పష్టత లేదు. ఈ క్లౌడ్ ల్యాప్‌టాప్‌ను దేశీయ మార్కెట్లలో తీసుకొచ్చేందుకు జియో ఇప్పటికే ప్రముఖ పిసి తయారీ సంస్థలైన హెచ్‌పి, ఏసర్, లెనోవోలతో కలిసి పనిచేస్తోందని తెలిసింది. అలాగే హెచ్‌పి క్రోమోడబుక్స్‌తో ఇప్పటికే ట్రయల్స్ నిర్వహించింది. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న హైబ్రిడ్ వర్క్ ట్రెండ్, రిమోట్ వర్క్ కోసం డేటా సురక్షితంగా నిర్వహించుకునేందుకు జియో తీసుకొస్తున్న కొత్త సాంకేతికత ఎక్కువగా ఉపయోగపడుతుందని కంపెనీ చెబుతోంది. డిజిటల్ సేవల రంగంలో బలమైన ఉనికిని నెలకొల్పడానికి జియో విస్తృత లక్ష్యంతో భాగంగా తాజా వ్యూహాన్ని తీసుకొస్తోందని నిపుణులు చెబుతున్నారు.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.